# విజయవిహారం

జులై 2001 | యువతరం మాసపత్రిక | రూ.15




విజయవిహారంపై విప్లవ గిరీశాల దాడి



రాయలసీమ వెతలు...

సినిమా కబుర్లు

కంప్యూటర్ క్లాస్‌రూమ్

హ్యూమరాలజీ

గెలుపు కెరటాలు

డి.ఎస్.సి. మోడల్ పేపర్లు








మీతోపాటు మీ ప్రియ నేస్తాల పేరిట విజయవిహారం చందా చెల్లించండి, మైత్రీ కానుకగా విజయవిహారాన్ని అందించండి!

(గత సంచిక తరువాయి)



# వైతాళికుడు అంబేద్కర్

ధారావాహిక ◆ రచన : కీ.శే. మధులిమాయె ◆ అనువాదం : కీ.శే.సురమౌళి

సాంఘిక విప్లవ సూర్యుడి శిఖరాయమాన వ్యక్తిత్వంపై నిబద్ధతగల సోషలిస్టు మేధావి నిష్పాక్షిక విశ్లేషణ

14 కులనిర్మూలన కాంక్షించే ప్రతి ఒక్కరూ చదివితీరాల్సిన రచన!

30వ దశకంలో మతకల్లోలాలకు సంబంధించిన చేదు కథలను వివరించడానికి అంబేద్కర్‌గారి గ్రంథంలో ఒక విస్తృతమైన అధ్యాయం ఉన్నది. హింసా రాజకీయాలనూ, బలప్రయోగ రాజకీయాలనూ ఆయన ఖండించారు. ఉభయ పక్షాలూ ఈ దుర్మార్గాన్ని అనుసరించవచ్చు కనుక ఇవి ప్రమాదకరమైన వైఖరులని ఆయన ఆందోళన చెందారు. పరస్పరం ఆరోపణలు చేసే పద్ధతి, ఒకరి మీద ఒకరు బురద చల్లుకొనే వైఖరిని నిరసిస్తూ ఆయన, సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. నైతిక సూత్రాల ద్వారానే బలాన్ని హక్కుగా మార్చుకోవచ్చునని ఆయన అన్నారు. ముస్లిముల న్యాయమైన ఆకాంక్షల పట్ల సానుభూతి కనపరిచినప్పటికీ, పాకిస్తాన్ కోర్కెను సమర్థించినప్పటికీ, ముస్లింలీగువారు సాగించిన అరాచక రాజకీయాలను ఆయన ఖండించారు. అంబేద్కర్ హేతువాది. సెక్యులరిస్టు (మతాతీతవాది) జిన్నాను ఆయన అభిమానించారు. కాని జిన్నా హేతుబద్ధత నుంచి, హేతురాహిత్యానికి పతనమైతే విచారించారు.

జిన్నా ప్రజాదరణ ఎలా పెంపొందిందీ అంబేద్కర్ వివరించారు. ఆయన ముస్లిం జాతీయవాదానికి (పాకిస్తాన్ కోర్కెకు) ప్రతీకగా పరివర్తనం చెందాడనీ, అలా ప్రజానాయకుడుగా ఎదిగాడనీ వివరించారు.

విభజన విషయంలో అంబేద్కర్ వైఖరి పూర్తిగా, ఆవేశాలకు అతీతమైనది. రోగంతో చెడిపోయిన అంగం విషయంలో శస్త్రచికిత్సా నిపుణుడైన వైద్యుని వైఖరితో పోల్చ తగినదాయన వైఖరి. అలాంటి దుష్టాంగాన్ని తీసిపారేయడమే శ్రేయస్కరం. ఇది నైతికమైన సమస్యా కాదు అనైతికమైన సమస్యా కాదు అని, ఇది కేవలం నైతికాతీత సమస్య అనీ పాపం అన్న మాటకిందులో తావే లేదని ఆయన అన్నారు.

విడిగా పాకిస్తాన్ కావాలన్న ముస్లిముల కోరిక న్యాయమైనదైనప్పుడు, పంజాబ్, బెంగాలు రాష్ట్రాలకు చెందిన ముస్లిమేతర ప్రజలు కూడా, క్షేత్రపరంగా, తాము పాకిస్తాన్ నుంచి విడిగా రాష్ట్రాన్ని కోరడమూ న్యాయపరమేనని అంబేద్కర్ అన్నారు. ఈ రెండు రాష్ట్రాల సరిహద్దులను తిరిగి గీయడం ద్వారా ఈ పనిని సులభంగా చేయవచ్చునని అంబేద్కర్ అన్నారు. ఆయన తర్కాన్ని బ్రిటిష్ పాలకులు కాదనలేకపోయారు. కేబినెట్ మిషన్ (వైస్రాయితో సహా) ఆయన తర్కాన్ని ఆమోదించి, 1946లో ఈ ప్రతిపాదనను జిన్నా ముందుంచారు. పరిమితమైన కేంద్ర ప్రభుత్వాన్నయినా అంగీకరించు, ముక్కలు ముక్కలైపోయిన పాకిస్తాన్‌కైనా ఆమోదించమని. మొదట జిన్నా పరిమిత కేంద్రానికి తలూపారు. చేదుగా ఉండే ప్రత్యామ్నాయం ఇంతకన్న మరొకటి లేదని భావించారు. అయితే కాంగ్రెసువారు మూడంచెల వ్యవస్థకు అంగీకరించకపోయేసరికి, చివరికి అంబేద్కర్ సూచించిన విధంగా జీర్ణమైన పాకిస్తాన్‌కే తలొగ్గవలసి వచ్చింది. సమీపంగా కలిసివుండే ముస్లిం మెజారిటీ ప్రాంతాలు మాత్రమే ఈ పాకిస్తాన్‌లో చేర్చుకోవడానికి అంగీకరించారు. మహాత్మా గాంధీ, కాంగ్రెసూ పాకిస్తాన్ను వ్యతిరేకించాయి. అయితే వారు కూడా సంఘటనల ప్రవాహ ప్రభావానికి లొంగి అంబేద్కర్ పరిష్కారాన్నే ఆమోదించవలసి వచ్చింది.



బ్రిటిష్ ఇండియా పట్లనే కాదు భారత సంస్థానాల పట్ల కూడా ముస్లిములు తమ వైఖరిని హేతువు సిద్ధాంతం పైననే నిర్ణయించుకోవాలని అంబేద్కర్ ముస్లిములను హెచ్చరించారు. స్వయం నిర్ణయాధికారం అనేదాన్ని వినియోగించుకునే హక్కు ప్రజలకే ఉంటుంది కానీ, రాజులకు కాదన్న సిద్ధాంతాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ సిద్ధాంతాన్ని బిగించడం సడలించడం అనే పద్ధతిలో వ్యవహరించ వద్దని ముస్లిం నాయకులను ఆయన హెచ్చరించారు. ముస్లిం ప్రజల మెజారిటీ ఉన్నదని కాశ్మీరు రాష్ట్రాన్ని, ముస్లిం రాజపాలనలో వున్నదని హైదరాబాదు రాష్ట్రాన్ని కోరడం సబబు కాదని ఆయన ముస్లిం లీగు నాయకులకు వివరించారు. ఆయన చెప్పిన వివేకవంతమైన సలహాను పాటించనందువల్ల ఈ రెండింటిని చివరకు కోల్పోయారు.

అధికారమార్పిడి జరగకముందే, లేదా అధికారమార్పిడితోబాటే, భారత విభజనకు అంగీకరించినందుకు ప్యారేలాల్, తదితరులు కాంగ్రెసు నాయకులను విమర్శించారు. మొదట స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని, ఆ తర్వాత విభజన చేసుకోవడానికి వీలుగా గాంధీజీ అద్భుతమైన ప్రతిపాదన చేశారు. అయితే పరిస్థితుల ప్రభావం వల్ల అద్భుతమైన గాంధీ పథకం రూపుదిద్దుకోక ముందే కరిగిపోయింది. ఇది ఫలించదని డాక్టర్‌గారు ముందుగానే పసికట్టారు. రాజాజీ పథకం చిలిపి పథకమని ఆయన భావించారు. రాజాజీ దృక్పథమంతా తాత్కాలిక ప్రభుత్వ స్థాపన (1943-44) పైన ఆధారపడివున్నది. హామీలూ, వాటి అమలూ సంయుక్తంగా వుండాలని జిన్నా పట్టుపట్టవచ్చునని అంబేద్కర్ ముందుగానే వివరించారు. అమలు జరిపిన హామీకి బదులుగా అమలు జరపాల్సిన హామీ స్వీకరించడానికి, జిన్నా వంటి తెలివైన న్యాయవాది అంగీకరిస్తాడా?

డాక్టర్ అంబేద్కర్ ఇలా రాశారు:

నూతన రాజ్యాంగాన్ని రచించడానికి, పాకిస్తాన్‌ను అవతరింప చేయుడానికి సాధనంగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ప్రతిపాదన జిన్నా ఏ పరిస్థితిలోనూ అంగీకరించరు. అది కేవలం స్వప్నం మాత్రమే. పరిష్కారం కాబోదు.

బ్రిటిష్ ఇండియాలోని జాతీయ జీవనంలో ప్రధానమైన శక్తుల అంగీకారంతో, పార్లమెంటులో చేసే చట్టం ద్వారా మాత్రమే రాజ్యాంగం మార్పు సాధ్యపడుతుంది గాని ఇతరత్రా కాదు.

ఇంతకన్నా నిర్దిష్టమైన జోస్యం మరేదైనా ఉండగలదా? దేశ విభజన విషాదకరమైనదే, దానితో బాటు వచ్చిన సామూహిక హత్యాకాండ, రక్తపుటేరులు, భారీ ఎత్తున కొనసాగిన సామూహిక వలసలు అంతకన్నా విషాదకరమైనవే



## పాకిస్తాన్ : అంబేద్కర్ పాత్ర-2

అయినప్పటికీ భారత నాయకులందరిలోనూ ఆశలూ, ఆకాంక్షల సూత్రాల, పరిష్కారాల ఘనపుటడవిలో నుంచి ఈ పరిస్థితిని స్పష్టంగా చూడగలిగినవాడు డాక్టర్ అంబేద్కర్ ఒక్కరేననడంలో సందేహం లేదు. భారతదేశపు స్వాతంత్ర్యం రాజ్యాంగ సమస్యల పరిష్కారం అన్నీ చివరికి అంబేద్కర్ సూచించినట్లుగానే జరిగిపోయాయి.

భారతదేశపు రాజకీయ స్వాతంత్ర్యం వెంటనే సాధించాల్సిన ఆవశ్యకత అని డాక్టరుగారు అంగీకరించారు. దాన్ని వాయిదా వేసుకోవడానికి వీలులేదు. అయితే కమ్యూనల్ సమస్యను పరిష్కరించకుండా దాన్ని సాధించాలన్న ఆతురత కూడా సాధ్యమయ్యేది కాదు.

నిర్దాక్షిణ్యుడైన శస్త్రచికిత్సా నిపుణునివలె కఠినంగా వ్యవహరించినప్పటికీ అంబేద్కర్ అత్యంత మానవతావాది. సమైక్యభారతం పట్ల ఆసక్తి ఉన్నటువంటి స్వచ్ఛమైన భారతీయుడు. ఆయన పథకంలో ఒక భారత కౌన్సిలును ప్రతిపాదించారు. ఈ భారత కౌన్సిలు, సర్వసత్తాక ప్రభుతా శక్తిగల ఉన్నత సంస్థకాక, రెండు సర్వసత్తాక రాజ్యాల ప్రాతినిధ్య సంస్థగా ఉండాలన్నాడు. సమాఖ్యగానో, స్వతంత్ర సమాఖ్యగానో తాను ఈ కౌన్సిలు గురించి భావించడం లేదని, ఒకే రాజ్యాంగం క్రింద అది రెండూ సమైక్యమయ్యే వరకు హిందుస్తాన్ - పాకిస్తాన్ దేశాలను కట్టి ఉంచగల ఒక బంధం రూపంలోనే తాను దీన్ని ఊహిస్తున్నానని ఆయన వివరించారు. విభజనను శాంతియుత వాతావరణంలో, గౌరవప్రదమైన ప్రాతిపదిక పైన అంగీకరిస్తారని ఆయన భావించారు. విభజన తర్వాత హిందుస్తాన్ పాకిస్తాన్ దేశాలు రెండు మిత్రదేశాలుగా కొనసాగగలవని, పరస్పరం ప్రేమాభిమానాలతో ఉంటాయని, పరస్పర ద్వేషాలు ఉండబోవని ఆయన భావించారు. ఈ రెండూ చివరికి ఏకమౌతాయని ఆయన ఊహించారు. అయితే అలా జరుగలేదు. విడిగా పాకిస్తాన్ రాజ్యాన్ని స్థాపించుకున్నందు వల్ల లాభ, నష్టాలను బేరీజు వేసుకొన్న తర్వాత, ఖచ్చితమైన అంచనాలు వేసుకుని, సదవగాహనతో ముస్లిములు పునరైకమత్యం కోసం ఉపక్రమిస్తారని అంబేద్కర్ కన్న కలలు కల్లలైనాయి.

ఏర్పాటు తాత్కాలికమైనదేనని అంబేద్కర్ అంతరాంతరంలో భావించారు. అయితే బలాత్కారాన్ని ఆయన కించిన్మాత్రం కూడా సహించలేదు. ఆ భావనను ఊహించడానికే ఆయన నిరాకరించారు.

భారతదేశపు రాజ్యాంగ సమస్యకు పరిష్కారంగా దేశ విభజనను ప్రతిపాదిస్తూ డాక్టర్ అంబేద్కర్, ఆయన చదివిన భారత దేశపు చరిత్రనూ, భారత రక్షణ సమస్యలకు సంబంధించి తనకున్న అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకున్నారు. భారతదేశంపై ముస్లిముల దురాక్రమణల ఫలితంగా వాయువ్య భారతదేశపు సభ్యతా సంస్కృతులు గణనీయంగా పరివర్తనం చెందాయనీ, పాకిస్తాన్‌గా ఏర్పడబోతున్న ఈ ప్రాంతాలకూ, భారతదేశంలోనే ఇతర ప్రాంతాలకు మధ్య సమైక్యత లేకపోవడమే కాక, నిజానికి ఈ రెండు ప్రాంతాల మధ్య స్పర్థ వైరుధ్యాలు కూడా రూపు దిద్దుకున్నాయి.

స్వతంత్ర భారత దేశపు రక్షణ వ్యవస్థ బలహీనపడగలదేమోనన్న ఆందోళన అంబేద్కర్‌ను వేధించడం రెండవ కారణం. ఒకవేళ అంగీకరించడమంటూ జరిగితే, ముస్లిములు, బలహీనమైన కేంద్ర ప్రభుత్వ వ్యవస్థకు మాత్రమే అంగీకరించి వుండేవారు; దాని వల్లనైతేనేమి, బ్రిటిష్ ఇండియా సైనిక వ్యవస్థ ఉన్న తీరును బట్టిగాని అంబేద్కర్‌కు ఈ ఆందోళన కలిగింది. షెడ్యూలు కులాల సమాఖ్య నాయకునిగా క్యాబినెటు మిషన్‌కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో అంబేద్కర్, ఈ మిషన్ వారు మొదట పాకిస్తాన్ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. బలహీనమైన కేంద్ర ప్రభుత్వ సిద్ధాంతాన్ని అంగీకరించలేదు. బలమైన కేంద్రమే కావాలని ఆయన గట్టిగా విశ్వసించేవారు.

భారతదేశపు భావి రక్షణ వ్యవస్థ గురించి, సాయుధ దళాల నిర్మాణం గురించి అంబేద్కర్ తన తర్కాన్ని, రామానంద చటర్జీగారి మాడ్రన్ రివ్యూలో అచ్చయిన రచనల పునాదుల మీద నిర్మించారు. ఉత్తరభారతాన్ని, వాయువ్య భారతాన్నే కాక, భారతదేశం బయటి ప్రాంతాలు కొన్నింటిని కూడా జయించిన, తిరుగుబాటుకు పూర్వపు బెంగాల్ సైన్యం, ప్రముఖంగా గంగాతీరంలోని బ్రాహ్మణ క్షత్రియుల సైన్యం తిరుగుబాటు సమయంలో ఈ సైన్యం ఛిన్నాభిన్నమైంది. వీటిలో మిగిలిన విభాగాలేమైనా ఉంటేవాటిని రద్దు చేశారు. తిరుగుబాటు అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా బ్రిటిష్ ఇండియాలోని సైనిక స్వభావాన్ని మార్చి పారేసింది. సైనిక జాతులు మార్షల్ రేసెస్ అని కొన్ని పుట్టుకతోనే ఉంటాయన్న బ్రిటిష్ వారి కల్పన, ఒక కుత్రిమ సృష్టి. దీన్ని ఆధారంగా చేసుకొని రూపొందిన బ్రిటిష్ విధానం మోసపూరితమైనదని అంబేద్కర్ అభిప్రాయం సైనిక వర్గాలు అసైనిక వర్గాలు అన్న విభజన, దానికది ఏక పక్షమైనదే కాక కృత్రిమమైనదని ఆయన అభిప్రాయం. గుర్తింపుకు, సామర్థ్యం కాక, జన్మను పునాదిగా గ్రహించడం హిందువుల కులవ్యవస్థ వంటి అనాలోచిత పద్ధతి.

ముస్లిముల ప్రాబల్యం, ప్రధానంగా వాయువ్య ప్రాంతపు సైన్యాల్లో ముస్లిము ప్రాబల్యం భారతదేశానికి ప్రమాదకరమని అంబేద్కర్ అన్నారు. ఇస్లాం ప్రపంచ సిద్ధాంతం భారతదేశానికి వ్యతిరేకంగా ముస్లిం రాజ్యాల సమీకరణ అనే భావనలు ఆయనకు ఆందోళన కలిగించాయి. మతోన్మాదం అంకురించిన ముస్లిముల ప్రాబల్యం ఉండే, భారత సైన్యాలు, భారతదేశపు రక్షణకు ఉపకరించవని ఆయన వాదించారు. విదేశీ దండయాత్ర నుండి దేశాన్ని కాపాడటానికి వాయువ్య ముస్లిం సైన్యాలకు సంపూర్ణ బాధ్యతను అప్పగించడానికి ఆయన అంగీకరించలేదు. ఈ వాయువ్య ప్రాంతపు ముస్లిములకు వారి పరిస్థితి ఏమిటో బాగా తెలుసు. అందుకే వారు తమను తాము, భారతదేశపు ద్వారపాలకులమని సగర్వంగా చెప్పుకుంటారు. భారతదేశపు స్వేచ్ఛాస్వాతంత్రాలను పరిరక్షించుకోవడంలో హిందువులు ఈ ద్వారపాలకులను ఎలా నమ్మడం? అని అంబేద్కర్ వ్యంగ్యంగా ప్రశ్నిస్తారు. దురాక్రమణ దారులను బట్టి ఈ కాపలాదార్ల విశ్వసనీయత ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు దురాక్రమణ దారులు రష్యన్లయితే ఈ కాపలాదార్లు గట్టికాపలాయే కాస్తారు. విధేయంగా, నమ్మకంగా, ఖచ్చితంగా నిలుస్తారు. కాని అఫ్ఘానులు వారికి వారుగా గాని, ఇతర ముస్లిము దేశాలతో కలిసిగాని దురాక్రమణ చేస్తే? వారు గేట్లు తెరచి శత్రువులను లోనికి వదిలిపెట్టరా? అని ఆయన ప్రశ్నించారు. సురక్షితమైన సైన్యం కలిగివుండాలో? సురక్షితమైన సరిహద్దు కలిగి వుండాలో తేల్చుకోవలసిన విచిత్ర పరిస్థితి హిందువులకు దాపురించింది అని అంబేద్కర్ అన్నారు.

(ఇంకావుంది)

---

మొదట స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని, ఆ తర్వాత విభజన చేసుకోవడానికి వీలుగా గాంధీజీ అద్భుతమైన ప్రతిపాదన చేశారు. అయితే పరిస్థితుల ప్రభావం వల్ల అద్భుతమైన గాంధీ పథకం రూపుదిద్దుకోక ముందే కరిగిపోయింది. ఇది ఫలించదని డాక్టర్‌గారు ముందుగానే పసికట్టారు.

---

# అల్లా మెహర్బాన్ తో గధా పహిల్వాన్

## (దేవుడు దయచూపిస్తే గాడిదే పహిల్వాన్) 6

యర్రంశెట్టి శాయి

వ్యాంపాలజీ

గంగారామ్, పాపారావ్ పోలీస్ కమిషనర్ ఆఫీస్‌కి చేరుకున్నారు. కమిషనర్ ఎగిరి సెల్యూట్ కొట్టాడు.

"గుడ్ మాణింగ్ సర్! ఇప్పుడే మీ గురించి న్యూస్ టి.వి. చానెల్లో చూశాను. కంగ్రాచ్యులేషన్స్!"

గంగారామ్ ఉలిక్కిపడి పాపారావ్ వేపు చూశాడు.

"అంటే ఈ పిల్లల దత్తత కేస్‌లో మా మిసెస్‌ని అరెస్ట్ చేశారనో, చేస్తున్నారనో టి.వి.లో చెప్పి ఉంటారంటావా?" నెమ్మదిగా గొంతు తగ్గించి అడిగాడు.

"ఆ న్యూస్ బయటకు అప్పుడే ఎలా వస్తుంది సార్! ముందు పోలీస్ కమిషనర్ గారూ, మనం లోపాయికారీగా బోలెడు విషయాలు చర్చించుకోవాలి కదా! మీ మిసెస్‌ని మీరే పోలీసులకప్పజెప్పినందుకు ఆ పదిలక్షలు మనకు వస్తుందా లేదా, అందులో ఎవరికెంత కమిషన్ పోతుంది. అన్నీ పోను మనకెంత మిగులుతుంది. అందులో బ్లాకెంత, వైటెంత - ఇలాంటివన్నీ మనం కమిషనర్ గారితో మాట్లాడి సెటిల్ చేసుకోవాలి! అప్పుడుగానీ టి.వి. చానెల్స్ వాళ్ళకు న్యూస్ రిలీజ్ చేయరు" అన్నాడు పాపారావ్.

"మరయితే కమిషనర్‌గారు టి.వి.లో చూసిన న్యూస్ దేన్ని గురించి అయుంటుంది?"

"ఆయన్నే అడగండి సార్! రాజకీయాల్లో ఎప్పుడేం జరుగుతుందో ఎవడికి తెలుసు?"

గంగారామ్ గంభీరంగా మాట్లాడ్డానికిప్రయత్నించాడు.

"థాంక్యూ - థాంక్యూ కమిషనర్‌గారూ. ఇంతకూ మీరు నాకు ఏ విషయం గురించి అభినందనలు తెలియజేసినట్లు?"

"అదే సార్. అడవి దొంగ చోరప్పన్ దగ్గరకు మీరు దౌత్యానికి వెళ్తున్నట్లు ఇందాకే టి.వి. న్యూస్‌లో చూశాను. నాకు మాత్రం చాలా సంతోషం కలిగింది సార్! ఎందుకంటే ఇంతవరకూ దౌత్యం అనేది ఇద్దరు శత్రురాజుల మధ్యో, రెండు దేశాల రాజకీయ నాయకుల మధ్యో జరుగుతూండేది. ఇప్పుడు హైజాకర్లకూ ప్రభుత్వాలకూ మధ్య, రౌడీలకూ పోలీస్‌లకూ మధ్య, దొంగలూ, స్మగ్లర్‌లకూ, మినిష్టర్లకూ మధ్య జరుగుతోందంటే అర్థం ఏమిటి సార్? మన డెమొక్రసీ అద్భుతంగా వర్క్ చేస్తోన్నట్లు లెక్క - I love Democracy - I love my India" అంటూ ఆవేశంగా ఉపన్యాసం ఇచ్చాడతను.

పక్కనే నిలబడ్డ కానిస్టేబుల్స్ నలుగురూ ఆనందం పట్టలేక చప్పట్లు కొట్టారు.

"ఆహా ఇంత గొప్ప పోలీసాఫీసరు మన రాష్ట్రంలో ఇంకొక్కరుంటే ఎంత బాగుండేది సార్! రాష్ట్రం శాంతి భద్రతలతో కలకలలాడి పోయేది" అన్నాడు ఒక కానిస్టేబులు కమిషనర్‌కి వినబడేట్లు.

కమిషనర్ కొంచెం ఫీలయ్యాడు.

"నేనూ అదే అనుకుంటున్నానోయ్! కనీసం నాలో సగం కెపాసిటీ అయినా మన స్టేట్‌లో ఎవరికయినా ఉంటే బావుండేది" విచారంగా అన్నాడు.

గంగారామ్‌కి అతని మాటలు చిరాకు కలిగించినయ్ గానీ ప్రస్తుతం తనకు కమిషనర్‌తోనే లావాదేవీలుండటం వల్ల ఆ చికాకుని బయటకు కనిపించనీయలేదు.

"ఇంతకూ ఇప్పుడు నేను మీ దగ్గరకొచ్చిన విషయం గురించి మీకు హోమ్ మినిష్టర్‌గారు చెప్పే ఉంటారు..." అన్నాడతను.

"అవునవును! ఇల్లీగల్ దత్తత వ్యవహారాల్లో మీ భార్యగారిక్కూడా సంబంధం ఉన్నట్లు మాకు కొన్ని ఋజువులు దొరికాయ్. కానీ ఆమె అప్పటికే ఎక్కడికో పరారయి పోయారని మా సి.బి.సి.ఐ.డి. వాళ్ళు చెప్పారు. అందుకని ఆమె ఆచూకీ తెలిపిన వారికి పదిలక్షల రూపాయలు బహుమతిగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇంతకూ మీకయినా ఆమె ఆచూకీ తెలిసిందా?"

"తెలిసింది సార్. అందుకే గంగారామ్ గారు మీ దగ్గరకొచ్చారు" చెప్పాడు పాపారావ్.

"అలాగే ఎక్కడుందామె?"

"మరి ఆచూకీ చెప్పినందుకు ఆ పదిలక్షలూ నాకే ఇస్తారా?"

"పూర్తిగా మీకెలా ఇస్తాం? మాక్కొంచెం, మీక్కొంచెం, ఇంకా మా స్టాఫ్ కొంతమంది పాపం ఆమె ఆచూకీ కోసం విదేశాలకు కూడా వెళ్ళి వచ్చారు. వాళ్ళక్కూడా తృణమో పణమో ఇవ్వాలి కదా"

"అదేమిటి? వాళ్ళకెందుకివ్వటం? వాళ్ళు మా మిసెస్ ఆచూకీ కనుక్కోలేకపోయారు కదా?" ఆశ్చర్యంగా అడిగాడు గంగారామ్.

కమిషనర్ చిరునవ్వు నవ్వాడు.

"అలా అంటారేమిటి? పాపం వాళ్ళు మీ మిసెస్ మీ ఇంట్లోనే ఉందని తెలిసి కూడా నానా కష్టాలూ పడి ఎక్కడెక్కడో తిరిగి రాలేదటండీ?"

పాపారావ్ గంగారామ్ చెవిలో గునగునలాడాడు "మీరూరికే గొడవ చేయకుండా ఒప్పేసుకోండి. మిగతావన్నీ మన హోమ్ మినిష్టర్‌గారే చూసుకుంటారు కదా"

"సరే కమిషనర్ గారూ! మీరేం చెప్తే అదే ఓకే!" ఒప్పుకున్నాడు గంగారామ్.

"అయితే ఆచూకీ చెప్పండి. మీ భార్య ఎక్కడున్నారు?"

"మా ఇంట్లోనే"

కమిషనర్ ఆశ్చర్య పోయారు.

"ఆహా! ఒండర్‌ఫుల్ బ్రెయిన్ మీ మిసెస్‌ది. సాధారణంగా పోలీసులు తనకోసం వెతుకుతున్నారు అని తెలిసినవాళ్ళు ముందు ఇల్లువదిలి బంధువులిళ్ళకో, ఇంకో ఊరికో, దేశానికో పారిపోతూంటారు. కానీ మీ మిసెస్ మీ ఇంట్లోనే ఉండి మా డిపార్ట్‌మెంట్‌ని భలే బోల్తా కొట్టించారు. అయితే ఇప్పుడే ఆమెను అరెస్ట్ చేయడానికి నేను ప్రత్యేక పోలీస్ బృందాలను పంపిస్తాను."

"అంటే ఆమెను నిజంగానే అరెస్ట్ చేస్తారా?" గాబరాగా అడిగాడు గంగారామ్.

"భలేవారే! గొప్పగొప్పోళ్ళను అరెస్ట్ చేయటమంటే ఏమిటో మీకు తెలీదా?" ఆశ్చర్యంగా చూశాడు కమిషనర్. గంగారామ్‌కి అర్థంకాక పాపారావ్ వేపు చూశాడు.

"పదండిసార్ - నేను చెప్తాగా" అన్నాడు పాపారావ్.

గంగారామ్‌కి అర్థంకాక పాపారావ్‌తో బయల్దేరాడు. కారు వెళ్ళి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఆగింది.

"గంగారామ్‌గారి మిసెస్‌ని పోలీసులు అరెస్ట్ చేయబోతున్నారు" అన్నాడు పాపారావ్ డాక్టర్లతో.

"అలాగా! అయితే తక్షణం ఆమెని హాస్పిటల్లో చేర్పించండి. ఇలాంటి అరెస్ట్ కేస్‌ల కోసం ప్రత్యేకంగా ఒక వార్డుంది. అరెస్టవబోయే రాజకీయనాయకులు, గూండాలు, స్మగ్లర్లు, బాగా డబ్బున్న క్రిమినల్స్, బిజినెస్ పీపుల్ - ఇలాంటి వాళ్ళకోసమే ఆ వార్డ్ ఏర్పాటు చేశాం! కోర్ట్‌లో వాళ్ళ మీద కేస్‌లన్నీ కొట్టేసేంతవరకూ వాళ్ళు స్పెషల్ వార్డ్‌లో ఇంట్లో ఉన్నంత హాపీగా ఉండవచ్చు. పైగా పేరుకి హాస్పిటలేగాని వాళ్ళు ఇష్టం వచ్చినచోట తిరగవచ్చు ఉండవచ్చు"

గంగారామ్ ఇంకా ఆశ్చర్యపోయాడు.

"కానీ వాళ్ళకు ఏ జబ్బూ లేందే ఎలా అడ్మిట్ చేసుకుంటారు?"

"అదంతా మేము చూసుకుంటాం గద్సార్. ఎవరికేజబ్బు అంటగట్టాలో ఎవరెంత కాలం హాస్పిటల్లో ఉండాలో అదంతా మాకొదిలేయండి. ఆ సర్టిఫికెట్స్ అన్నీ ఇచ్చే బాధ్యత మాది. అవన్నీ పోలీస్ అధికారులూ మేమూ కలసి చూసుకుంటాం! కాపోతే వాళ్ళకు కొంచెం పెద్ద మొత్తంలో మీరు డబ్బు ఇవ్వాల్సి ఉంటుంది"

"ఏమిటి? లంచం ఇవ్వాలా? ఎమ్మెల్యే దగ్గరే మీరు లంచం అడుగుతున్నారా?" కోపంగా అరచాడు గంగారామ్.

డాక్టర్లు నవ్వారు. ఒకరి మొఖం ఒకరు చూసుకున్నారు.

"ఇలాంటి వెధవ కేసుల్లో ఇరుక్కునేది



ఇంకెవరు సార్? మీరూ, మినిష్టర్లూ, చైర్మన్లు, ప్రెసిడెంట్లూ - బ్యూరోక్రాట్స్ - గూండాలు, స్మగ్లర్లూ, క్రిమినల్స్ - మరి మీలాంటి వాళ్ళివ్వకపోతే ఎవరిస్తారు సార్? ఈ మాత్రమయినా సంపాదన లేకపోతే మా జీతాలతో బ్రతగ్గలమనుకుంటున్నారా? నిజం చెప్పండి సార్! మీకొచ్చే జీతాలు మీగ్గానీ, ఎంపీలకుగానీ, మినిష్టర్లకుగానీ, నిజంగా సరిపోతాయా? మరి మీరంతా అన్నేసి లక్షల ఆస్తి ఎట్లా సమకూర్చుకుంటున్నారు? అన్నేసి లక్షలు ఎక్కడి నుంచి ఖర్చులు పెడుతున్నారు?"

"అంటే? మేమూ మీరూ ఒకటేనా? మమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నారు"

"ఎన్నుకున్నారు గానీ దోచుకోమని పవర్స్ ఇవ్వలేదు కద్సార్? అలాగే మమ్మల్ని గవర్నమెంట్ నియమించింది. దోచుకోమని వేరే స్పెషల్ పర్మిషన్లయితే ఇవ్వరు కదా! మనమే మనకున్న 'డిస్క్రిషన్ పవర్' ఉపయోగించి దోచేసుకోవాలి"

పాపారావ్ మళ్ళీ గంగారామ్ చెవిలో ఊదాడు.

"చూడండి సార్! మనదేశంలో ఒక రూలుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం పోలీసులతోనూ, డాక్టర్లతోనూ గొడవలు పెట్టుకోకూడదు. ఎందుకంటే వాళ్ళు తల్చుకుంటే ఎప్పటికయినా మనకు ప్రమాదమే"

"అయితే ఇప్పుడేం చేద్దామంటావ్?"

"వాళ్ళ లంచం వాళ్ళకిచ్చేద్దాం సార్"

"కానీ ఎమ్మెల్యే అయుండి నేను లంచం ఇవ్వట మేమిటి?"

"ఇవ్వాలి సార్. తప్పదు. యాంటీ కరప్షన్ వాళ్ళు సిటీలో ఎక్కడయినా ప్లాట్ కొనుక్కున్నా రనుకోండి. రిజిస్ట్రేషనాఫీసులో లంచం ఇవ్వరూ? ప్లాన్ శాంక్షన్‌కి మున్సిపాలిటీలో లంచాలివ్వరూ? మనమూ అంతే - లంచాలు ఇవ్వటం, తీసుకోవటం రెండూ నేరమే అని మీరు ప్రజలకు స్టేట్‌మెంట్స్ ఇవ్వవచ్చుగానీ - నిజంగా ఇవ్వాల్సివచ్చినప్పుడు ఇచ్చేయాలి"

గంగారామ్ చిరాకు పడ్డాడు.

"సరే - ముందు ఇంటికెళ్దాం పద. మా మిసెస్‌ని అరెస్ట్ చేయడానికి పోలీసులు వచ్చారో ఏమో"

కారు ఇంటికి చేరుకుంది. అప్పుడే పోలీస్ జీప్ కూడా ఇంటి ఆవరణలోకొచ్చి ఆగింది.

"నమస్తే - మీ భార్యగారిని అరెస్ట్ చేయడానికొచ్చాం సార్" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నమస్కరిస్తూ.

"ఓ అలాగా సరే. అలాగే కానివ్వండి" అంటూ భార్యను పిలిచాడు గంగారామ్.

రాజేశ్వరి హాల్లోకొచ్చింది.

"ఏమిటి?" అంది టైమ్ చూసుకుంటూ.

"అదే. నిన్ను అరెస్ట్ చేయడానికి ఇన్‌స్పెక్టర్ వచ్చాడు"

ఆమె ఆశ్చర్యంగా చూసింది.

"ఇంత త్వరగానా? నాకు ముందే ఎందుకు ఫోన్ చేయలేదు? అపాయింట్‌మెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారు?" అంది కోపంగా.

ఇన్‌స్పెక్టర్ తలగోక్కున్నాడు.

"సారీ మేడమ్! ఎక్కడో ఏదో పొరబాటు జరిగింది. అదంతా పై లెవల్లో చూసుకుంటారని మేమనుకున్నాం! కిందలెవల్లో చూసుకుంటామని వాళ్ళనుకుని ఉంటారు. పోనీ మీకంతగా పట్టింపు ఉంటే మీరే అపాయింట్‌మెంట్ ఇవ్వండి. ఆ టైమ్‌కే వచ్చి అరెస్ట్ చేస్తాం!" వినయంగా అన్నాడతను.

పాపారావ్ కల్పించుకున్నాడు.

"అరెస్ట్ అంటే ఇదేం గంటలు గంటలు పట్టే వ్యవహారం కాదు మేడమ్. కేవలం పది నిమిషాల్లో మొత్తం అయిపోతుంది" అన్నాడు ఆమెను కన్విన్స్ చేయడానికి ప్రయత్నిస్తూ.

ఇన్‌స్పెక్టర్ కోపంగా చూశాడు పాపారావ్ వేపు.

"చూడండి సార్! మేము లంచగాళ్ళు కావచ్చు. మోసగాళ్ళం కావచ్చు. అక్రమంగా కేసులు పెట్టి డబ్బు గుంజే వాళ్ళం కావచ్చు. ఇంకేమయినా కావచ్చు. కానీ అరెస్ట్ చేయడం, తర్వాత వాళ్ళను హాస్పటల్‌కి పంపించడం అంతా పదినిమిషాల్లో అయిపోతుందనుకుంటే మాత్రం... నేను ఒప్పుకోను. I will take my own time and law will take its own course" అన్నాడు గర్వంగా.

"అంటే పదినిమిషాలు అరెస్ట్ తతంగానికి చాలదంటారా?"

"చాలదు! No! Not at any cost!"

"అంటే ఎంతసేపు పడుతుందంటారు?"

"ఎంత లేదన్నా కనీసం పదిహేను నిమిషాలు పడుతుంది. ఆఫ్టరాల్ మేము చట్టరక్షకులం సార్! పబ్లిక్‌కి ఆన్సర్ చేయాల్సిన బాధ్యత మాకూ ఉంది. ఆ విషయంలో మాత్రం రాజీ పడమని దయచేసి మమ్మల్ని బలవంతపెట్టకండి"

పాపారావ్ గంగారామ్ వేపు చూశాడు.

గంగారామ్ రాజేశ్వరి వేపు చూశాడు.

రాజేశ్వరి సీలింగ్ వేపు చూసి ఓ క్షణం ఆలోచించింది.

"ఆల్‌రైట్! పదిహేను నిమిషాలకు ఒక్క నిమిషం ఎక్కువయినా నేనూరుకోను. మీ పోలీస్ స్టేషనంతా మా అనుచరులతో తగలబెట్టించేస్తాను"

ఇన్‌స్పెక్టర్ అదిరిపడ్డాడు.

"ఆ! పోలీస్ స్టేషన్ తగలబెడతారా?"

"అంతే కాదు! అడ్డమొస్తే మీ అందరినీ చావగొట్టి మరీ వెళ్తాను"

"కానీ అలా చేయటం నేరం మేడమ్. వెంటనే మిమ్మల్ని మళ్ళీ అరెస్ట్ చేయాల్సి వస్తుంది"

"ఏడ్చారు. అలా చేసిన రేణుకా చౌదరిని ఏం చేశారు? నోర్మూసుకుని ఊరుకోలా?"

ఇన్‌స్పెక్టర్‌కి ఏం మాట్లాడాలో తెలీలేదు. "అప్పుడు ఊరుకున్నా - చట్టం తన పని తను చేసుకుపోక తప్పదు మేడమ్"

గంగారామ్ టైమ్ చూసుకున్నాడు.

"ఈ వెధవ్వాగుడంతా ఎందుగ్గానీ అరెస్ట్ తతంగం త్వరగా కానీండి"

ఇన్‌స్పెక్టర్ ముందుకు వచ్చాడు.

"రాజేశ్వరీ మేడమ్. You are under arrest! పిల్లల దత్తత కేస్ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాను" అన్నాడు గంభీరంగా.

"ఇప్పుడు నేనేం చేయాలి?" అడిగింది రాజేశ్వరి.

"మా పోలీస్ జీప్‌లో మా పోలీస్ స్టేషన్‌కెళ్ళాలి మేడమ్"

"ఓ.కే. పదండి"

అందరూ పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. అప్పటికే అక్కడ బాలశకుని, మదన్, ఇంకా ఓ రెండు వందల మంది పార్టీ కార్యకర్తలు పూలదండలతో వెయిట్ చేస్తున్నారు. రాజేశ్వరి కారు దిగగానే ఆమె మెడలో పూలదండలు వరుసగా వేస్తూ నినాదాలతో హోరెత్తించేశారు.

"జిందాబాద్ - జిందాబాద్. రాజేశ్వరీ దేవి జిందాబాద్"

"పోలీస్ తప్పుడు కేస్‌లూ- ఎత్తివేయాలి"

"ప్రజాస్వామ్యాన్ని - పరిరక్షించాలి"

"డాన్ డౌన్ పోలీస్ జులుమ్-డౌన్ డౌన్"

కొంతమంది ఆడవాళ్ళు వచ్చి ఆమెకు హారతిచ్చి తిలకం దిద్దారు. ఆ మధ్యే పోలీస్ కేస్‌లో ఇరుక్కున్న ఒక వ్యాపారస్తుడు ఆమె మెడలో నోట్ల దండ వేశాడు.

ఆమె పోలీస్ స్టేషన్ భవనం లోపలకు వెళ్ళగానే పోలీస్ కమిషనర్ ఆమెకు స్వాగతం చెప్పి కుర్చీలో కూర్చోబెట్టాడు.

"మేడమ్. If you don't mind - మేమూ, మా సిబ్బందీ మీతో ఒక గ్రూప్ ఫోటో దిగాలనుకుంటున్నాం" అన్నాడు కమిషనర్.

"ఫోటోలెందుకు?"

"మిమ్మల్ని అరెస్ట్ చేసినందుకు నిదర్శనంగా ఈ ఫోటోలు మేము న్యూస్ పేపర్ వాళ్ళకు రిలీజ్ చేయాలి కదు మేడమ్. సాధారణంగా నేరాలకు పాల్పడే గొప్ప వాళ్ళందరితోనూ ఇలాగే ఫోటోలు దిగుతామన్న మాట"

వెంటనే ఫోటోల కార్యక్రమం పూర్తయింది. కొంత మంది పోలీ



మీరు హైద్రాబాద్‌వాసి అయితే కేవలం ఒక ఫోన్ కాల్ చేసి జనహర్ష పబ్లిషర్స్ వారి 'డోర్ సర్వీస్' సదుపాయాన్ని పొందవచ్చు

అధికారులు ఆమె ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు.

"ఇప్పుడు నేనేం చేయాలి?"

"ఇంకేం లేదు మేడమ్. కళ్ళు తిరిగినయ్యని చెప్పి కళ్ళు మూసుకోండి! చాలు! తిరిగి కళ్ళు తెరచేసరికి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్పెషల్ వార్డ్‌లో హాపీగా మీ ఫామిలీ మెంబర్స్‌తో ఉంటారు"

"ఓఁ ఇంతేనా?"

"ఇంతే మేడమ్"

ఆమె తల రెండు చేతుల్తో పట్టుకుంటూ "అబ్బా! కళ్ళు తిరుగుతున్నాయ్" అంది చిరునవ్వుతో.

వెంటనే న్యూస్ పేపర్ వాళ్ళందరూ ఆమె ఫోటోలు తీసుకున్నారు. మరుక్షణం పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఉన్న డీలక్స్ అంబులెన్స్‌లో ఆమెను హాస్పిటల్‌కి తీసుకెళ్ళిపోయారు పోలీస్‌లు. అక్కడ అప్పటికే హాస్పిటల్ MD, స్పెషలిస్ట్‌లూ, డాక్టర్లూ పూలదండలతో నిలబడి ఉన్నారు. ఆమెకు వెల్‌కమ్ చెప్పి దండలేసి ఎ.సి. స్పెషల్ రూమ్‌లోకి తీసుకెళ్లారు. ఇద్దరు డాక్టర్లు వచ్చి ఆమెని పరీక్షించి "కనీసం సంవత్సరం పాటు మీరు మా హాస్పిటల్లోనే ట్రీట్‌మెంట్ తీసుకోవాలి మేడమ్" అన్నారు ముక్తకంఠంతో. పోలీస్ కమిషనర్, మిగతా డాక్టర్లు తప్పట్లు కొట్టారు. అప్పుడే హెడ్ నర్స్ పరుగుతో వచ్చింది.

"సార్. రాజేశ్వరి మేడమ్ హాస్పటల్లో చేరిన శుభసందర్భంలో హోమ్ మినిస్టర్‌గారూ, స్త్రీశిశు సంక్షేమ శాఖ మినిస్టరు గారూ, ఇంకా డెబ్బయ్ మహిళా సంఘాలవాళ్ళూ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందన టెలిగ్రామ్‌లు పంపారు" అంది ఆనందంగా.

అందరూ మళ్ళీ తప్పట్లు కొట్టారు.

"ఇంక ఇప్పుడు మేము ఇంటికెళ్ళిపోవచ్చా? అడిగాడు గంగారామ్.

"ఓ - తప్పకుండా వెళ్ళండి సార్. కానీ మీరు సంవత్సరం పాటు ఈ హాస్పిటల్లోనే ఉన్నట్లు మా రికార్డ్స్‌లో ఉంటుంది. ఈ రూమ్ మీ పేరు మీదే ఉంటుంది. మీ బంధువులెవరికయినా ఈ సమ్మర్‌లో ఎ.సి. రూమ్ కావాలంటే మీ రూమ్ వాడుకోవచ్చు" అన్నారు డాక్టర్లు.

అందరూ ఆనందంగా ఇంటికి వచ్చేశారు.

"హమ్మయ్య. న్యూసెన్స్ వదిలిపోయింది. మరి నా ఆచూకీ చెప్పినందుకు మీకింకా డబ్బు ఇవ్వలేదేమిటి?" అడిగింది రాజేశ్వరి.

"దానికి ఇంకో రెండు రోజులు టైమ్ పడుతుందంట మేడమ్"

"సరే. ఆ డబ్బు రాగానే నా ఎకౌంట్‌లో వేసేయండి" అని చెప్పి వెళ్ళిపోయిందామె.

సెల్‌ఫోన్ మోగింది. నెంబర్ చూసి "హోమ్‌మినిస్టరు గారు సార్" అంటూ ఫోన్ అతని చేతికిచ్చాడు పాపారావ్.

"నమస్తే సార్" అన్నాడు గంగారామ్.

"చాలా సంతోషం గంగారామ్! మీ ఆవిడ అరెస్ట్ వ్యవహారం అద్భుతంగా ముగిసింది. అఫ్‌కోర్స్ అదంతా మీ మామగారి గొప్పతనం అనుకో! అయినా గానీ నీక్కూడా కంగ్రాచ్యులేషన్స్ చెప్పాలి కదా!"

"థాంక్యూ సార్"

"మరి చోరప్పన్ దగ్గరకు దౌత్యానికెప్పుడు వెళ్తున్నావ్?"

"ఇప్పుడే చోరప్పన్‌తో మాట్లాడి ఆయన ఎప్పుడు అపాయింట్‌మెంట్ ఇస్తారో, కనుక్కుని స్టార్టవుతాన్సార్"

"అవన్నీ నేను మాట్లాడానులే! రేపు పొద్దున్న ముహూర్తం బాగా ఉందంటున్నాడు! తొమ్మిది, పది మధ్యల్లో స్టార్టవ్వు! ఈలోగా నేను ప్రెస్ వాళ్ళను పిలిపిస్తాను"

"అలాగే సార్. కానీ నేను చోరప్పన్‌తో ఏం మాట్లాడాలి? ఏం డిమాండ్స్ మనం ఒప్పుకోవాలి? ఏ డిమాండ్స్ మనం ఒప్పుకోకూడదు అనేవి నాకు తెలియాలి కద్సార్"

"ఏందబ్బా నీకు తెలిసేది? అది ఎవుడికి మాత్రం తెలుసని? ఆ చోరప్పన్ గాడేం చెప్తే అదే జెయ్యాలి! నువ్ మాట్లాడాల్సిందొక్కటేనబ్బా! 20 కోట్ల కాష్ ఇవ్వాల్సిందేనని మొండి పట్టు పడతా ఉండాడు. ఆడి బండబడ! 20 కోట్లంటే మాటలా ఏంది? అయిదు కోట్లు కంటె ఎక్కువ డబ్బు ఇవ్వలేమని చెప్పు!"

"అలాగే సార్!"

"అయితే ప్రజలకు మాత్రం ఈ విషయం తెలియగూడదని చోరప్పన్‌తో చెప్పు! ఎందుకో తెలుసా? ప్రజలకి మన గవర్నమెంట్ అంతా పిరికినాయాళ్ళ గవర్నమెంట్ అని తెలిసిపోతుందబ్బా! కొజ్జాగాళ్ళమనుకుంటారు. ఇంత పెద్ద పోలీస్ ఫోర్స్ పెట్టుకుని ఎవడో అడవిదొంగ గాడికి 20 కోట్లు కాదు గదా పది పైసలిచ్చినా గానీ వచ్చే ఎలక్షన్లో ఒక్క ఓటు కూడా పడదు మనకి. ఏమి? అవునా కాదా?"

"అవున్సార్"

"అందుకని న్యూస్ పేపరోళ్ళకి మాత్రం డబ్బుకి సంబంధించిన డిమాండ్‌ని ప్రభుత్వం ఒప్పుకోలేదని ఆ చోరప్పన్‌తోనే స్టేట్‌మెంట్ ఇప్పించు"

"సరేసార్"

"నీతో పాటు ఎవరెవరిని తీసుకెళ్తున్నావ్?"

"పి.ఏ. పాపారావ్, లేడీ డాక్టర్ అరుణా లపాకి, మా కారు డ్రైవరు"

హోమ్ మినిస్టర్ ఉలిక్కిపడ్డాడు.

"లేడీ డాక్టర్ అరుణా లపాకియా? ఆమె ఎవరు?"

"మా నియోజక వర్గంలో ఒక స్పెషలిస్ట్ డాక్టర్ సార్"

"ఎందులో స్పెషలిస్ట్?"

"అబార్షన్‌లు చేయటంలో సార్!"

"అంటే ఇప్పుడు మన దౌత్యం అబార్ట్ చేయడానికి ఆమెను తీసుకెళ్తున్నావా ఏందయ్యా? నాకేం అర్థం కావటంలే నీ కత"

"అదికాద్సార్! ఈ అరుణా లపాకీకీ, చోరప్పన్‌కీ చాలా దగ్గర సంబంధం ఉందని మా నియోజకవర్గంలో అందరూ చెప్పుకుంటారు. ఒకోసారి ఈ అరుణా లపాకీ చోరప్పన్ దగ్గరకెళ్ళి వారాల తరబడి అక్కడే ఉండి తిరిగి వస్తుందంట"

"ఎందుకుంటుందక్కడ?"

"అక్కడే రెండు రకాల కథలు ప్రచారంలో ఉన్నాయ్ సార్"

"ఏందబ్బా అవి?'

"ఒక కథ ప్రకారం - చోరప్పన్‌కేదో మాయరోగం వచ్చిందనీ - ఆ రోగానికి వైద్యం చేయడానికి వెళ్తోందనీ అంటారు. రెండో కథ ప్రకారం ఈ డాక్టర్ అరుణా లపాకీకే ఏదో మాయరోగం వచ్చిందనీ ఆ రోగానికి చోరప్పనే మందు వేస్తాడనీ అంటారు"

"ఇదిగో గంగారామ్. ఏందయ్యా నీ కతలు? డాక్టర్‌కి రోగమొస్తే మందేయించుకోటానికి అడవిదొంగ దగ్గరకెళ్తుండాదా? ఇనేవాడికయినా కొంచెం ఇదుండాలా లేదా?"

"మందంటే మామూలు మందు కాద్సార్! ఆయుర్వేదం మందు. అడవిలోఉన్న వనమూలికలు వగైరాలు చోరప్పన్ ద్వారా సంపాదించుకుని మందేయించుకుంటుందన్న మాట"

"ఓ - అదా సంగతి. అయితే ఇప్పుడు నువ్వా అరుణా లపాకిని నీతో తీసుకెళ్తానంటావ్"

"అవున్సార్"

"ఆమెందుకు? నువ్వొక్కడివే వెళ్తేపోలే?"

"ఆమె ఉంటే కొంచెం చోరప్పన్‌ని బుజ్జగించి, మందలించీ, లాలించీ, ఆడించీ నచ్చజెప్తుందని మన డి.జి.పి.గారు మొన్న నాకు సలహా ఇచ్చారండీ"

హోమ్ మినిస్టర్ ఉలిక్కి పడ్డాడు.

"ఏంది? డి.జి.పి.కి కూడా ఈ అరుణా లపాకీ విషయం తెలుసా?"

"తెలుస్సార్"

"మరి నాకెందుకు చెప్పలేదు?'

"అందుకు మళ్ళీ రెండు కథలు ప్రచారంలో ఉన్నాయ్ సార్"

"ఈ కతలేందబ్బా. ఈటితో నాకు పిచ్చెక్కుతా ఉండాది. ఆ కతలేందో నేను చూసుకుంటాను గానీ నువ్ నీ ఏర్పాట్లలో ఉండు. ఇకపోతే ఈ డాక్టర్ అరుణా లపాకీని నువ్ దౌత్యానికి తోడు తీసుకెళ్తున్నట్లు న్యూస్ పేపరోళ్ళకేమాత్రం తెలీకూడదు జాగ్రత్త"

"ఎందుకని సార్?"

"ఎందుకేందయ్యా? ఒక అబార్షన్‌లు చేసే లేడీ డాక్టర్‌ని గవర్నమెంట్ తరపున దొంగల దగ్గరకు దౌత్యానికి పంపించామని తెలుస్తే ఇంక మనకు పరువేడుంటది?"

"అసలు మనకింకా పరువెక్కడుంది సార్? చోరప్పన్ కిడ్నాప్‌తో మొత్తం పోయింది కదా!"

పోయిందన్న విషయం ప్రజలకు తెలుసునని మనకు తెలుసుగానీ, మనకి ఆ విషయం తెలుసన్న విషయం ప్రజలకు తెలీదు కదా! పరువనేది రెండు రకాలు గంగారామ్. రాజకీయాల్లో పైకి రావల్సిన వాడివి గనుక నువ్ తెలుసుకోవటం చాలా అవసరం. మొదటిది అఫీషియల్. రెండోది అనఫీషియల్"

"అర్థమయింది సార్. అయితే ఆ లేడీ డాక్టర్ విషయం ప్రెస్ వాళ్ళకి తెలీకుండా జాగ్రత్త పడతాను"

"ఓ.కే. రేపు మార్నింగ్ ప్రెస్ మీట్‌కొచ్చేసెయ్యాలి. మర్చిపోకు"

"అలాగేసార్"

"అవును. ఇందాకట్నించీ అడుగుదామనుకుంటున్నా 'లపాకీ' అనే పదం ఎక్కడో విన్నట్లనిపిస్తుందే"

"వినే ఉంటారు సార్. కొంచెం నెగెటివ్ అర్థం వచ్చే సందర్భంలో వాడతారు. కానీ ఇక్కడ మాత్రం అది పాపం ఆ లేడీ డాక్టర్ ఇంటి పేరు సార్"

"అదీ సంగతి! అట్టా జెప్పు మరి. అయితేనే ఉంటా? Wish you best of luck"

"థాంక్యూసర్"

"నువ్ సక్సెస్‌ఫుల్‌గా తిరిగొస్తే నీకీసారి మినిస్టర్ పోస్ట్ ఖాయమయ్యా"

"ఏదో మీదయ"

"నాదేముంది అంతా డాక్టర్ అరుణా లపాకీ దయ"



చెప్పేది?"

డిజిపి కంగారు పడ్డాడు. ఏం చెప్పాలో తెలీక హోమ్ మినిస్టర్ వేపు చూశాడు. హోమ్ మినిస్టర్ ఓ క్షణం ఆలోచించి జవాబు చెప్పాడు.

"పోలీసులకు ప్రజలు సహకరిస్తేనేదా అడ్రస్ దొరికేది? సహకరించందే ఎలా తెలుసుకుంటారబ్బా?"

"పోలీసులకు సహకరించని ప్రజలు గంగారామ్ గారికెలా సహకరిస్తారని మీరనుకుంటున్నారు?"

హోమ్ మినిస్టర్‌కి చిరాకేసుకొచ్చింది.

"ఏందబ్బా ఇది? మీ ప్రెస్సోళ్ళందరికీ మొన్నే గదా గవర్నమెంట్ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసింది? అవన్నీ తీసుకుని ఇప్పుడు గవర్నమెంట్‌నిలా తికమక పెడతారేంది? చెప్పింది రాసుకుపోడానిగ్గాదు అవన్నీ ఇచ్చింది?"

ప్రెస్‌వాళ్ళు మొఖామొఖాలు చూసుకున్నారు.

"సరేసార్ మీరిచ్చిన ఇళ్ళ స్థలాలు తీసుకున్న జర్నలిస్ట్‌లు ప్రశ్నలు వేయరనుకోండి. నేను తీసుకోలేదు గనుక నేను అడుగుతున్నాను - సమాధానం చెప్పండి"

"అందరి ప్రశ్నలకూ సమాధానం చెప్పబళ్ళే - Next question please?" అన్నాడు హోమ్ మినిస్టర్.

"మీరిలా దౌత్యానికి పంపుతున్నట్లు చోరప్పన్‌కి తెలుసా?"

"ఎందుకు తెలీదు? నిన్న రాత్రేగదా మాట్లాడింది" అని నాలిక్కరచుకున్నాడు హోమ్ మినిస్టర్.

అప్పటికే ప్రెస్‌వాళ్ళు పసిగట్టేశారు.

"ఎవర్తో మాట్లాడారు? చోరప్పన్‌తోనా?"

"కాదు - అతను ఫోన్ చేయించిన మనిషితో" ఛప్పున అబద్ధమాడేశాడు.

"ఎవరా మనిషి?"

"పేరు చెప్పలేదు"

ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు.

మర్నాడు ప్రెస్ మీట్‌కి చేరుకున్నారు గంగారామ్, పాపారావ్‌లు. అప్పుడే అక్కడకు హోమ్ మినిస్టర్, పోలీస్ కమిషనర్, డి.జి.పి. చేరుకున్నారు.

"ప్రభుత్వం తరఫున అడవిదొంగ చోరప్పన్‌తో దౌత్యం జరపడానికి ఎమ్మెల్యే గంగారామ్ గారిని పంపటానికి నిశ్చయించాం. ఆ సందర్భంలో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాం" అన్నాడు హోమ్ మినిస్టర్.

"ఇంతకూ అడవిదొంగ చోరప్పన్ అంత పెద్ద అడివిలో ఎక్కడ దాక్కున్నాడో ఎమ్మెల్యే గంగారామ్ గారికెలా తెలుస్తుంది?" అడిగాడు ఒక విలేఖరి.

"దాన్దేముంది? అడవిలోకెళ్ళి దార్లో కనిపించిన అడవి తెగలవాళ్ళందరినీ అడిగి తెలుసుకుంటూ తేలిగ్గా వెళ్ళిపోవచ్చు" అన్నాడు డి.జి.పి.

"అంటే గంగారామ్ గారు తేలిగ్గానే చోరప్పన్‌ని కలుసుకోగలరన్నమాట"

"అవును"

"కానీ అదే పద్ధతిలో పోలీసు బలగం మొత్తం ప్రయత్నించినా అతనెక్కడ దాక్కున్నాడో తెలుసుకోలేరు. అంతేనా మీరు

"ఏం మాట్లాడాడు?"

"దౌత్యానికి ఎవర్ని పంపుతున్నారని అడిగాడు. ఫలానా ఎమ్మెల్యే గంగారామ్‌ని పంపుతున్నామని చెప్పాను"

"మరీ సంగతి రాత్రే ప్రెస్‌కెందుకు చెప్పలేదు?"

"అర్థరాత్రి రెండింటికి మాట్లాడాడు"

"ఎవర్తో మాట్లాడాడు?"

"నాతో!" అని ఒకేసారి డిజిపి, హోమ్ మినిస్టర్ ఇద్దరూ అన్నారు.

"మీ ఇద్దరితోనా?"

"కాదు ఆయనతోనే మాట్లాడాడు" అని మళ్ళీ ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"మీరిద్దరూ కలిసి ప్రెస్‌ని మిస్‌గైడ్ చేస్తున్నారు. అబద్ధాలు చెప్తున్నారు" అన్నాడో జర్నలిస్ట్ కోపంగా.

అప్పుడే ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ హడావుడిగా వచ్చాడు మధ్యకు.

"సార్ - మన స్టేషన్ లేడీ సబిన్‌స్పెక్టర్ రాధాకుమారి వెనుకరూమ్‌లో ఫోన్‌కి ఉరివేసుకుంది"

అందరూ అమాంతం వెనుకగది వేపు పరుగెత్తారు. అప్పటికే ఆమెను రక్షించి నేల మీద పడుకోబెట్టారు పోలీస్ సిబ్బంది. ప్రెస్‌వాళ్ళు ఆమె చుట్టూ మూగారు.

"ఎందుకమ్మా - ఉరివేసుకున్నారు?"

"జీవితం మీద విరక్తి కలిగింది" అందామె ఏడుస్తూ.

"ఎందుకు?"

"ఎందుకంటే ఏం చెప్పను సార్? మా ఇన్‌స్పెక్టర్‌గారు మా పోలీస్ స్టేషన్‌కి నెల నెలా వచ్చే అయిదు లక్షల మామూళ్ళల్లో ఒకో సబ్ ఇన్‌స్పెక్టర్‌కీ కనీసం యాభయ్ వేలయినా ఇవ్వాలి కదా! కానీ కేవలం పదిహేను వేలిస్తున్నాడు సార్. మా బ్రతుకులు ఎంత అన్యాయం అయిపోయాయో మీరే చెప్పండి సార్" అంటూ మళ్ళీ భోరున ఏడ్వేయసాగింది.

కమిషనర్ కోపంగా ఇన్‌స్పెక్టర్ వేపు చూశాడు.

"ఏమయ్యా ఇన్‌స్పెక్టరూ? ఆమె చెప్పేది నిజమేనా?"

"నిజమే సార్! అలా ఎందుకు చేశానంటే ఆమె మాకు తెలీకుండా తన దారిన తను వేరే మామూళ్ళు వసూలు చేసుకుని మాకు ఇవ్వకుండా తనే తినేస్తోంది సార్"

"ఏమమ్మా ఇన్‌స్పెక్టర్ చెప్పేది నిజమేనా?"

"నేనెంత వసూలు చేయగలను సార్? ఆడ సబిన్‌స్పెక్టర్‌ని. ఎంత తిరిగి వసూలు చేసినా రోజుకి అయిదు వందలు దొరకటం కష్టంగా ఉంది! కావాలంటే రోజూ నేను వసూలు చేసే అయిదొందలూ ఆయనకే ఇచ్చేస్తా. నాకు మాత్రం నెలకు యాభయ్ వేలు ఇప్పించండి సార్"

"ఆమె గొడవేమిటో చూసి రాజీకి రావాలి ఇన్‌స్పెక్టర్! అసహ్యంగా ప్రెస్‌వాళ్ళ ముందు ఏమిటి ఈ న్యూసెన్స్. ఇదిగో చూడమ్మా! నువ్వింకోసారి ఇలా న్యూసెన్స్ చేస్తే నిన్ను డిస్మిస్ చేయాల్సి వస్తుంది"

"అవున్సార్ అందరూ నన్నే బెదిరించండి! ఇప్పటికి ఈ మామూళ్ళ విషయంలో ఆరుసార్లు ఉరివేసుకున్నా! ఏడుసార్లు నన్ను ట్రాన్స్‌వర్‌లు చేశారు. అంతేగానీ న్యాయమయిన నా కోర్కెను మాత్రం ఎవ్వరూ ఒప్పుకోవటం లేదు."

"ముందీమెను హాస్పిటల్‌కి తీసుకెళ్ళండి" అన్నాడు హోమ్ మినిస్టర్ చిరాకుగా.

లేడీ కానిస్టేబుల్స్ ఆమెని బలవంతంగా ఎత్తుకుని బయటకు తీసుకెళ్ళిపోయారు.

"ప్రెస్‌మీట్ అయిపోయింది" అన్నాడు హోమ్ మినిస్టర్ బయటకు నడుస్తూ.

"అదేమిటి? మేము ఈ లేడీ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్యా ప్రయత్నం గురించి ప్రశ్నలు అడగాలి" అన్నారు ప్రెస్‌వాళ్లు.

"వీల్లేదు" అనేసి ఆయన వెళ్ళిపోయాడు.

గంగారామ్, పాపారావ్ దౌత్యానికి బయల్దేరారు ●

మీ ఇంటి వద్దే విజయవిహారం చందా చెల్లించవచ్చు!, పాత కాపీలను పొందవచ్చు- ఫోన్ చేయాల్సిన నంబర్ : 7007053, సెల్ నెం.9848019076

## బతకటం కోసం చేయని తప్పు ఒప్పుకున్న

- సగుపట్ల దేవన్న

"పేపుల్స్ వార్‌లో చేరిన మూడు నెలల కాలంలో పార్టీకి ఎంతో చేశాను. ఏనాడు పార్టీకి అన్యాయం చేయాలని భావించలేదు. తప్పు చేయకున్నా బతకటం కోసం చేయని తప్పు ఒప్పుకున్నాను" అని సగుపట్ల దేవన్న తన బాధను వెళ్ళబుచ్చాడు.

"జూన్ 19, మంగళవారం తెల్లవారు ఝామున 3 గంటల ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు వచ్చి నన్ను అడవిలోకి తీసుకెళ్తుండగా, మా నాన్న వారికి ఏడుస్తూ అడ్డుపడ్డాడు. దాంతో అన్నలు కోప్పడ్డారు. ఒక గీత గీసి అది దాటివస్తే చంపేస్తామని బెదిరించి నన్ను తీసుకెళ్ళిపోయారు.



వారిలో ఒకరు మాత్రం ఇంతకు ముందే నాకు బాగా తెలుసు. అడవిలో దాదాపు 60 నుంచి 70 మంది వరకు ఉన్నారు. వారిలో ఆడవాళ్ళు కూడా వున్నారు. నేను లొంగిపోయినప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేషియా 5 వేల రూపాయలు మాత్రమే తీసుకున్నానని అంతే తప్ప పోలీసుల నుంచి నేను ఒక్కపైసా తీసుకోలేదని చెప్పాను. అయినా చేతులు కట్టేసి, కట్టెలతో ఒకరి తరువాత ఒకరు గుక్క తిప్పుకోకుండా చుట్టూచేరి కొట్టారు. స్పృహతప్పి పడిపోతే లుంగీలో చుట్టుకొని మరుసటి రోజు సాయంత్రం 5 గంటలకు వేరే ప్రాంతానికి చేర్చారు. మరో దళానికి చెందిన పది పదిహేను మంది వచ్చి మళ్ళీ కట్టెలతో కొట్టి చిత్రహింసలు పెట్టారు. ఈ బాధ తట్టుకోలేక విలేకర్ల ముందు పోలీసుల నుంచి 30 వేల రూపాయలు తీసుకున్నానని, ఇంకా 10 వేల రూపాయలు రావాలని చెప్పాను. మరి మాకైనా నిజం చెప్పచ్చు కదా అని కొందరు విలేకరులు నన్ను అడిగారు. ఓ విలేకరికి విషయమంతా చెప్పాను. నువ్వేం బతుకుతావంటూ ఆ విలేకరి నన్ను మరింత భయపెట్టాడు. మూడుగంటల తరువాత కొత్తపల్లి అటవీ ప్రాంతానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి సుమారు 10 గంటల సమయంలో నాతోపాటు బందీలుగా వున్న ఐదుగురుని గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకొచ్చారు. నాతోపాటు మరో ఇద్దర్ని వెళ్ళిపొమ్మన్నారు. వెళ్ళటానికి మా దగ్గర డబ్బుల్లేవని చెప్పాను. అక్కడే వుండండి... మళ్ళీ వస్తామని మాకు చెప్పి మిగతా ముగ్గుర్ని దూరంగా తీసుకెళ్ళారు. మేం అక్కడే కూర్చున్నాం. 2, 3 నిముషాలకొకసారి తుపాకీ పేలిన శబ్దం వినిపించింది. అలా మూడుసార్లు జరిగింది. మరో మూడుసార్లు చాలా బుల్లెట్లు పేలినట్లు శబ్దాలు వినిపించాయి. తర్వాత ఎలాంటి కేకలు వినిపించలేదు. కొద్దిసేపు అయ్యాక ఒకరొచ్చి మాకు బస్సు కిరాయికి ఇరవై రూపాయలిచ్చాడు. 'పోలీసులు ఎదురు కావచ్చు. ఈ దారి వెంట వెళ్ళండి. ఊరిలో మంచిగా ఉంటూ అందరికి ఉపయోగపడే పనులు చేసి గుర్తింపు తెచ్చుకోవాలి. ఆ విషయాలన్నీ మాకు తెలియాలి, జాగ్రత్త!' అని అతను వెళ్లిపోయాడు" అంటూ తాను బతికి బయటపడ్డ సంఘటనలను వివరించాడు దేవన్న.

మాదిగ కులంలో పుట్టిన తనకు చదువుకోవాలనిపించడంతో పోలీసులకి లొంగిపోయి పదో క్లాసు పాస్ అయ్యాను. అప్పుడప్పుడు పట్టణం వెళ్ళి వస్తుండటంతో అన్నలు తనను ఇన్‌ఫార్మర్‌గా అనుమానించారన్నాడు. గతంలో పోలీసుల వేధింపులే అనుకుంటే, ఇప్పుడు అన్నల నుంచి కూడా వేధింపులు ఎదురౌతున్నాయని ఆవేదనగా చెప్పాడు. అన్నలు కూడా ఒకసారి ఎవరు ఎలాంటి వారో ఆలోచిస్తే నన్ను తీసుకెళ్ళి ఇలా హింసించేవారు కాదని, ఇప్పటికైనా అన్నలు తమలాంటి పేదోళ్ళ గురించి ఆలోచించాలని అన్నాడు. తన తల్లి ఎల్లవ్వ చెవిటిదని, తండ్రి పోచయ్య (50), అన్న గంగాధర్‌లే కష్టపడుతున్నారని చెప్పాడు. తనను ఇంతవరకు ఏ నాయకులు పలకరించలేదని, నాయకులంతా పట్టణాలలోనే ఉంటారని, ఇలా అటవీ ప్రాంతానికి వచ్చి తమలాంటివారిని పట్టించుకునే వీలు వారికెక్కడుంటుందని దేవన్న ప్రశ్నించాడు●

## ఏ తప్పు చేయలేదంటూ వెళ్ళాడు.. కాళ్ళు, చేతులు విరిచి... ఘోరంగా చంపారు

- గజన్ తల్లిదండ్రులు

"మావోడేం తప్పు జేసిండు... అన్నలెంట పోవుడే తప్పా? ఇప్పుడే పంపిస్తం అని తీస్కపోయిన్రు. పెద్ద గజన్‌ను కాళ్ళు, చేతులు ఇరగ్గొట్టి, చిత్రహింసలు పెట్టి ఘోరంగా కాల్చి



చంపిన్రు" అని బడితండాకు చెందిన పెద్ద గజన్ కుటుంబ సభ్యులు దుఃఖావేశాన్ని వెళ్ళబుచ్చారు.

గగులోతు పెద్దజగన్ తండ్రి జింత్యా మాట్లాడుతూ ఏడాది కింద పోలీసులకు తన కొడుకు లొంగిపోయాడని, మళ్ళా ఎట్లాంటి తప్పు



చేయకుండా తన బతుకేదో బతుకుతున్నాడని అన్నాడు. జూన్ 12, మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఎనిమిది మంది వచ్చి తాము జీవనాధారం కోసం నడుపుకునే షాపు నుంచే గజన్‌ను తీసుకెళ్ళారని, తాను ఏ తప్పూ చేయలేదని అందుకే అన్నలు తననేం చేయరని ధీమాతో గజన్ వారి వెంట వెళ్ళాడని చెప్పాడు. ఈ సంగతి తమకు తెలిస్తే అన్నల కాళ్ళావేళ్ళా పడైనా, తమ వాడిని బ్రతికించుకునేవారమని ఆయన ఆవేదనగా చెప్పాడు.

తల్లి సామిణి (40) తన కొడుకు గజన్ మరణించాడనే షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. భార్య లత (20) నాలుగేళ్ళ కళ్యాణి, రెండేళ్ళ రోజాల బాధ వర్ణనాతీతం.

తమ్ముడు మదన్‌లాల్ మాట్లాడుతూ తన అన్న గజన్‌ను నక్సలైట్లు విపరీతంగా కొట్టి, తప్పు చేయకపోయినా



తప్పు ఒప్పుకోమని చిత్ర హింసలు పెట్టినట్లు, 'వార్' వదిలేసినవాళ్ళు చెప్పారని తెలిపాడు. దెబ్బలుతిన్నవారు వచ్చి చెప్పేదాకా శవాలు దయనీయ స్థితిలో ఉన్నాయని, ఈ పరిస్థితిని తమ తండ ఊహించలేదని చెప్పాడు●

## అమ్మా...! అయ్యెప్పుడొస్తడె...?

'అమ్మా... అయ్య ఎక్కడికి పోయిండె? ఎప్పుడొస్తాడె... చెప్పవే. ఎన్నిమాట్లు అడిగినా చెప్పవెందుకే అమ్మా... అయ్యెప్పుడొస్తాడే..." అంటూ హతుల భార్యలను అసలేం జరిగిందో తెలియని వారి పిల్లలు ప్రతిరోజూ అడుగుతున్న ప్రశ్నలు. ఏ సమాధానమూ చెప్పలేక మూగగా రోదిస్తూ చంటిపిల్లలని అక్కున చేర్చుకుని బోరున విలపిస్తున్న దృశ్యాలు ఎక్కడ చూసినా కన్పించాయి.

పోలీసులు తెలియదు, అన్నలు తెలియదు. వారికి ఉద్యమాలు తెలియవు. కాని పుట్టిలోకాన్ని చూసినప్పటి నుంచి ఇంట్లో ఉండే తండ్రి ఏమయ్యాడో తెలియని అబాలగోపాలానికి ఇక తమ తండ్రి శాశ్వతంగా రాడు అనే విషయాన్ని ఎలా, ఎవరు వివరించి చెప్పగలరు?

హతుల భార్యలలో ఇద్దరు తప్ప అందరూ 20 ఏళ్ళలోపు వారే... వారందరికి పిల్లలే... ఈ పిల్లలకు మానసిక పరిస్థితి గురించి ఆలోచించే తీరిక అటు అన్నలకుగాని, ఇటు పోలీసులకు గాని వుంటుందా?

కరీంనగర్ జిల్లా నూకలమర్రికి చెందిన రామోజుల రాజుకు నాలుగేళ్ళ క్రితం వివాహం అయింది. అతని భార్య శ్రీలతకి 19 ఏళ్ళుకాగా అతనికి 3 ఏళ్ళ అపర్ణ, 15 నెలల



శివకుమార్‌లు ఉన్నారు. జోగాపూర్‌కు చెందిన కొండా శ్రీనివాస్ గౌడ్ భార్య లక్ష్మికి 28 ఏళ్ళు. వారికి శిరీష(8), ప్రవీణ్ కుమార్ (2) ఇద్దరు పిల్లలు. మానాలకు చెందిన గుర్రపు శంకర్ భార్య వయస్సు కేవలం 23 ఏళ్ళు. వీరిక్కూడా అనూష్(7), అరుణ్ (5) పిల్లలున్నారు. బడితండాకు చెందిన పెద్ద గజన్ భార్య లతకు 20 ఏళ్ళు. వారిక్కూడా ఇద్దరు పిల్లలున్నారు. గగులోతు చిన్నగజన్‌లాల్ భార్య విజయది హృదయవిదారక స్థితి. 22 ఏళ్ళ వయసున్న ఆమెకు గతంలో ఇద్దరు పిల్లలు పుట్టి చనిపోయారు. భర్త చనిపోయేనాటికి నిండు చూలాలు. భర్త నక్సల్స్ చేతిలో చనిపోయిన 5 రోజులకు ఒక బాబు పుట్టాడు.

తీవ్రగాయాలతో మరణించిన లింబాకు, చెరువుకాడి తండాకు చెందిన దశరథ్‌కు, నిజామాబాద్‌జిల్లా భీమ్‌గల్ మండలానికి చెందిన మొర్రిదేవులకు, కమ్మర్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన తునికిస్వామికి కూడా ఇద్దరేసి చిన్నపిల్లలున్నారు.

తండ్రులు చిత్రహింసలకు గురయి మరణించారనే విషయాలు భవిష్యత్తులో వీరికి తెలియకుండా ఉండవు.... తెలిసిన తరువాత ఈ రేపటి పౌరుల మానసిక స్థితి ఏవిధంగా ఉంటుందో... సమాధానం చెప్పగల స్థయిర్యం అటు అన్నలకుగాని, ఇటు పోలీసులకుగాని ఉంటుందా అంటే అది కాలమే నిర్ణయించాలి●

ఇంటర్వ్యూలు : **విజయవిహారం ప్రత్యేక ప్రతినిధి, అనంచిన్ని వెంకటేశ్వరరావు, ఫోటోలు : వీరు. కె**



## 'బూటకపు ఎన్‌కౌంటర్' అనే మాట ఇక్కడ వినిపించదు

### నిజామాబాద్ ఎస్.పి. డా॥ రవిశంకర్ అయ్యన్నార్‌తో ఇంటర్వ్యూ

ఒకవైపు లొంగుబాట్లు, మరోవైపు ఎన్‌కౌంటర్లతో తమ ఉద్యమం పరిస్థితి నానాటికి దిగజారటం చూసి తట్టుకోలేక వార్ హత్యాకాండకు పాల్పడుతోంది. వీరి ఉన్మాదం చూస్తే వీరి మానసిక స్వస్థతపై అనుమానాలు కలుగుతున్నాయి. అమాయకులను ఇన్‌ఫార్మర్లుగా ముద్రవేసి దారుణమైన చిత్రహింసలకు గురిచేసి చంపుతున్నారు.

•

అమాయకులను, మాజీ నక్సలైట్లను ఇన్‌ఫార్మర్లనే నెపంతో లేని సంబంధాలు ఉన్నట్లు వారితో చెప్పించి మరీ కాల్చి చంపటం, అక్కడ తమ ఉనికి ఉన్నదని తెలియచెప్పుకోవడం కోసమే. పీపుల్స్‌వార్ సిద్ధాంతాలతో విసిగి, లొంగిపోయిన వారిని తిరిగి అదే పంథాలోకి వెళ్ళి ప్రాణాలు తీసుకోమని ఎలా చెప్పగలం? లొంగిపోయిన వారు జనజీవన స్రవంతిలో కల్సిపోవటం 'వార్'కు కంటగింపు కలిగిస్తోంది. ప్రజలు ప్రశాంతంగా ఉండటం వారికి నచ్చే విషయంకాదు. జిల్లాలో అసలు బూటకపు ఎన్‌కౌంటర్లు లేనేలేవు. ఈ విషయాన్ని నా పిల్లల మీద ప్రమాణపూర్తిగా చెబుతున్నాను.

కోవర్టుల పేరుతో నిజామాబాద్ జిల్లాకు చెందిన 8 మందిని వార్ పొట్టనబెట్టుకుంది. వారికీ పోలీసులకూ ఎలాంటి సంబంధాలు లేవు. గత ఏడాది లొంగుబాట్లలో నిజామాబాద్, రాష్ట్రంలోని మిగతా వార్ ప్రభావిత ప్రాంతాలకన్నా ముందుంది. నేను బాధ్యతలు తీసుకున్న తరువాత లొంగుబాట్లను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాను. ఆవేశంలో కొందరు వార్ వైపు ఆకర్షితులై ఉండొచ్చు. స్వతహాగా డాక్టర్ అయిన నేను వారి కుటుంబ సభ్యులతో అనేకసార్లు చర్చించాను. లొంగిపోయాక ప్రభుత్వంవైపు నుంచి వుండే అనుకూల పరిస్థితిని వివరించాను. లొంగిపోయినవారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం వంటి సదుపాయాలుంటాయని చెప్పాను. మరో ముఖ్యమైన విషయమేమిటంటే - లొంగిపోయిన నక్సలైట్లు ప్రతిరోజు పోలీసు స్టేషన్‌లకు రావాలనే నిబంధన ఉంది. దాన్ని నేను సడలించడం కూడా జరిగింది. నేను ఇక్కడకు వచ్చాకే లొంగుబాట్లు ఎక్కువయ్యాయి. లొంగిపోయిన వారి పట్ల పోలీసులు సోదర భావంతో మెలగటం వార్‌కు మింగుడు పడటంలేదు.

వార్ హత్యాకాండ కారణంగా ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే గత పదేళ్ళలో 209 మంది అమాయకులైన స్త్రీలు వైధవ్యం పొందారు. 583 మంది పిల్లలు అనాధలుగా మారారు. ఇది నన్ను బాగా కలచివేసింది.

పీపుల్స్‌వార్ ఇప్పటి వరకు చేసిన నిర్మాణాత్మకమైన పనులేమిటో వివరించగలదా? నక్సలైట్లు ఎంతసేపూ ఏదో సాధిస్తామని అడవులు పట్టుకుని ఇంకా ఎన్నేళ్ళు తిరుగుతారు?

ప్రజలకోసం పోరాడుతున్నామని చెప్పే వార్ తండాలలోని అమాయక గిరిజనులను ఉపయోగించుకొని, అక్కడ ఆయుధ తయారీ యంత్రాలను పెట్టుకొని అరాచకాలు సాగిద్దామనుకుంది. అయితే అక్కడ పోలీసులు దాడిచేసి వారి యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇది 'వార్'కు ఊహించని దెబ్బ.

మాకుండే వ్యవస్థ మాకుంది. మేం లొంగిపోయిన వారిని ఏవిధంగానూ ఉపయోగించుకోలేదు. నేను తొలిసారిగా మానాల అటవీ ప్రాంతానికి వెళ్ళి అక్కడ హెల్త్‌క్యాంపు నిర్వహించడంతో పాటు 'పోలీస్ ఫ్రెండ్‌షిప్ ట్రోఫీ' క్రీడలను నిర్వహించాను.

జిల్లాలో అసలు దళాలే లేవు. వార్ సభ్యులుగా చెప్పుకునే కేవలం 22 మంది అజ్ఞాత వ్యక్తులు తమ ఉనికిని చాటుకోవడానికి ఏదో ఒక అలజడి సృష్టిస్తున్నారు. నక్సల్స్ హింసాకాండకు గురయినవారుకానీ, వారి కుటుంబ సభ్యులుకానీ ఆ విషయాన్ని కనీసం పోలీసులకు ఫిర్యాదుకూడా చేయడంలేదు. అంత భయం గూడుకట్టుకున్నది వారిలో. మాకు సమాచారం మీడియా ప్రతినిధుల ద్వారానే తెలిసింది. భౌగోళికంగా మానాల గ్రామానికి, జిల్లా కేంద్రానికి సరైన సంబంధాలు ఉండవు. అందుకే ఆ గ్రామాన్ని కరీంనగర్‌లో విలీనం చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాను. దానికి ప్రభుత్వం తిరస్కరించింది.

నిజామాబాద్ జిల్లా పరిధిలో వార్ చేతిలో హతులైన 8 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి లక్షాయాభైవేల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను అందించినట్లు, ఇతర సదుపాయాలను సమకూర్చుకోవటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.




## బీద,బిక్కి గిరిజనులే మీ వర్గ శత్రువులా?

పీపుల్స్‌వార్ కోవర్టు ఆపరేషన్‌కు నిరసనగా సుమారు ఏడువందల మంది గిరిజనులు జూన్ 24న నిజామాబాద్ కలెక్టర్ భవనానికి ఊరేగింపుగా వచ్చారు.

తండాలలో ఏ గిరిజనులైతే అన్నలను ఒకనాడు ఆదరించారో చివరకు వారే "అమాయక గిరిజనులను నక్సలైట్ల బారినుండి కాపాడండి" అనే నినాదాలు చేస్తూ "బీద బిక్కి గిరిజనులే మీ వర్గ శత్రువులా? ఇదే మీ విప్లవోద్యమమా?" అంటూ పీపుల్స్‌వార్‌ను ప్రశ్నిస్తూ ముందుగా 7వ నెంబర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.

ఏజన్సీ ప్రాంతాలలో నక్సల్స్ బాధ భరించలేమని, ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 1992 నుంచి ఇప్పటివరకూ 32 మంది అమాయకులైన లంబాడీలను హతమార్చారని పేర్కొంటూ వివరాలతో కూడిన కరపత్రాలు పంచారు.

పీపుల్స్‌వార్ 1998లో మానాలలో 12 మంది 'జిల్లా మహిళా అమరవీరుల స్మారక స్థూపం' ఏర్పాటుచేసింది. ఆ సందర్భంగా అప్పట్లో తండాలనుంచి లంబాడీలను తీసుకొచ్చారని, పెద్ద పెద్ద నాయకులు లంబాడీ జాతి గురించి, బాగోగుల గురించి ఉపన్యాసాలిచ్చారని బంజారా సంఘం నాయకుల చెప్పారు. ఇంతమంది అమాయక లంబాడీలు హత్యకుగురైతే ఇప్పుడు ఆ నాయకులెవ్వరూ నోరెత్తడం లేదని ధ్వజమెత్తారు.

హతుల కుటుంబాలకు చెందినవారు జిల్లా కలెక్టర్ అశోక్‌కుమార్‌కు విజ్ఞాపన పత్రాలు అందచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్స్‌గ్రేషియా, ఇళ్ళు లేని వారికి ఇల్లు, 30 కేజీల బియ్యం, వారి పిల్లలకు ఉచిత విద్య తదితర సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు.







విజయవిహారం ప్రతినెలా మొదటివారం మిమ్మల్ని నమ్మకంగా చేరే ఒక మార్గం - మీరు పత్రిక చందాదారులుగా చేరడమే!



# ఏమిటి 'లా'?

మాడభూషి శ్రీధర్ కాలమ్

# ప్రజాస్వామ్యంపై ముషారఫ్ సింహాసనం



పక్కనే ఉన్న పాకిస్తాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌లో సైన్యాధ్యక్షుడు దేశాధ్యక్షుడు కావడం ఇది మూడోసారి. ప్రజాస్వామ్య రాజ్యాంగంలో సైనికాధికారులకు పాలనాధికారం ఇవ్వడం సాధ్యంకాదు. రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకున్న సేనాపతులే ప్రభువులు అవుతున్నారు. ఇటువంటి పరిస్థితి పాకిస్తాన్‌లో, బంగ్లాదేశ్‌లో తరచూ జరుగుతూనే వుంది. తాజాగా దేశాధ్యక్ష స్థానాన్ని కైవసం చేసుకున్న జనరల్ పర్వేజ్ ముషారఫ్ - సైనికబలంతో అధికారంలోకి వచ్చిన మూడో జనరల్. యాహ్యాఖాన్‌తో మొదలయిన సైనికపాలనా పర్వం జియావుల్ హక్‌తో, ఆ తర్వాత ముషారఫ్‌తో కొనసాగుతున్నది. ముషారఫ్ పాలనలో పాకిస్తాన్ రాజ్యాంగ నియమాలు వెతుక్కోవడం అనవసరం.

పాకిస్తాన్ రాజ్యాంగంలో ఆర్టికల్ 41 ప్రకారం ఉభయసభల సభ్యులు ఎన్నుకున్న వ్యక్తి మాత్రమే దేశాధ్యక్షుడయ్యే అవకాశం వుంది. మన దేశంలో వలెనే రాష్ట్రపతిని పరోక్ష పద్ధతిద్వారా ఎన్నుకోవాలి. అంటే ముందుగా చట్ట సభ సభ్యులను ప్రజలు ఎన్నుకుంటారు. వారు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఒక ముస్లిం వ్యక్తి, 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి, నేషనల్ అసెంబ్లీకి పోటీచేసే అర్హతలున్న వ్యక్తికి పాకిస్తాన్ దేశాధ్యక్షుడు కాగలిగే అర్హత లభిస్తుంది.

ఆర్టికల్ 43 ప్రకారం పాకిస్తాన్ దేశాధ్యక్షుడు మరే విధమయిన పదవిలోనూ ఉండకూడదు. ఆర్థికంగా లాభం సమకూర్చే హోదాలో ఉండకూడదు. రాష్ట్రపతి స్థానాన్ని అత్యున్నతంగా ఉంచడం కోసం ఈ నియమాన్ని ఏర్పాటు చేసారు. కానీ ప్రస్తుతం జనరల్ పర్వేజ్ ముషారఫ్ సైనికదళాల అధినేతగా, పాకిస్తాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా, దేశాధ్యక్షుడిగా మూడు పదవులు నిర్వహిస్తున్నారు. రాజ్యాంగం లాంఛనం ప్రకారం త్రివిధ దళాధిపతులకు రాష్ట్రపతిని అధినేతగా భావిస్తారు. అది కూడా ఒక గౌరవప్రదమయిన హోదా. మొత్తం దేశాధినేత అయిన రాష్ట్రపతి పార్లమెంట్‌కు అధినేతగా, సేనాధినాయకునిగా హోదాలను కలిగి ఉంటారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో పద్ధతి అది కాదు. దేశాధ్యక్షుడే సైన్యాధ్యక్షుడు, ఆయనే సైనిక పాలకుడు (చీఫ్ ఎగ్జిక్యూటివ్). ప్రధానమంత్రిగా ఎన్నికయిన నవాజ్ షరీఫ్ పాలనాకాలంలో జనరల్ పర్వేజ్ ముషారఫ్ ఆయనకు నమ్మిన బంటు వలె ఉండి, సైన్యాధ్యక్ష పదవికి ఎంపికయ్యారు. ఆ తరువాత కొన్నేళ్లకు షరీఫ్‌ను త్రోసి నేనే రాజన్నాడు. షరీఫ్‌ను దేశాంతర సీమలకు తరలించాడు. జుల్ఫికర్ ఆలీ భుట్టోకు పట్టిన గతి తనకు పట్టలేదని, ఉరి తప్పిందని సంతోషించి నవాజ్ షరీఫ్ దేశం వదిలి వెళ్లిపోయాడు.

## అది నియంతల నైజం

రాజ్యాంగాలను పక్కనబెట్టి రాజ్యాలు ఏలడం నియంతల లక్షణం. ఒక దేశం ఏ విధంగా నడవాలన్నది నిర్ణయించేది రాజ్యాంగం. జాతికి దిశానిర్దేశనం చేసే రాజ్యాంగం పాలకుల అధికారాలు, బాధ్యతలు, పాలన జరగవలసిన తీరుతెన్నులు, పౌరుల హక్కులు న్యాయవ్యవస్థ, శాసన నిర్మాణం వంటి అనేక అంశాలను వివరిస్తుంది. ప్రజాస్వామ్య పాలనలో రాజ్యాంగం పాత్ర నిరంతరం కనిపిస్తూంటుంది. సమాఖ్య తరహా పాలనా వ్యవస్థలో లిఖిత రాజ్యాంగం కూడఆ చాలా అవసరం. ఒకేసారి స్వాతంత్ర్యం పొందిన భారత, పాకిస్తాన్ దేశాలు రాజ్యాంగాలు నిర్మించుకున్నాయి. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రాసుకుంటే పాకిస్తాన్ ఇస్లామిక్ ప్రజాస్వామ్యాన్ని ఎంచుకున్నది. మొత్తానికి రెండూ ప్రజాస్వామ్య దేశాలే. రెండింటిలోను లిఖిత రాజ్యాంగాలు ఉన్నాయి. కనీసం పాలనా వ్యవస్థల నిర్మాణం, ప్రభుత్వాల ఏర్పాటు విషయంలో ఎన్నికల వరకు ప్రజాస్వామికంగా రాజ్యాంగాన్ని అమలు చేసుకుంటున్న ఘనతను మన దేశం రక్షించుకుంది. ఇంత భారీ జనాభాకు, ఇంత విస్తృతమయిన దేశంలో ఎన్నికలు నిర్వహించి, శాంతియుతంగా పాలకులను మార్చుకునే వీలు కల్పించి ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ ఖ్యాతి సంపాదించింది.

కానీ పాకిస్తాన్ ఎప్పుడూ సైనిక పాలనలోకి మళ్లుతూనే ఉంది. అక్కడ ప్రజలు పాలకులా? లేక తుపాకి పట్టిన సైనికులు పాలకులా? తెలియని పరిస్థితి ఉంది. మతవాదాలు, అవినీతి, భారతదేశంపై ద్వేషం, సైనిక పాలన, ముస్లిమేతర మతాల పట్ల అసహనం వంటి దాడులతో పాకిస్తాన్ రాజ్యాంగం నతమతమవుతున్నది. ప్రజలు నతమతమవుతున్నారు. పాకిస్తాన్‌ను పరిపాలించిన ఇద్దరు ప్రజాస్వామ్య ప్రతినిధులు నవాజ్ షరీఫ్, బేనజీర్ భుట్టో దేశంలో లేరు. బేనజీర్ భర్తతోసహా అవినీతి కేసుల్లో ఇరుక్కుని ఉన్నారు. లండన్‌లో స్థిరపడి అక్కడి నుంచే పాకిస్తాన్ రాజకీయాలు నడుపుతున్నారు. నవాజ్ షరీఫ్ నోరు మెదపకుండా పావులు కదపకుండా ఉండే షరతుపైన ప్రాణాలు దక్కించుకుని బయట పడ్డాడని జగమెరిగిన సత్యం. ఇటువంటి నేపథ్యంలో ముషారఫ్ తన పదవికి పునాదులు గట్టి చేసుకునే ప్రయత్నాలు చేయడం నియంతలకు సహజంగా ఉండే లక్షణమే.

## అపరకౌటిల్యం

ముషారఫ్ వ్యూహరచన చతురుడని ఆయన పనులు చెప్తున్నాయి. నవాజ్ షరీఫ్‌కు ఎసరు పెట్టింది ముషారఫ్. అయితే ఆ సమయంలో ముషారఫ్ శ్రీలంకలో ఉన్నారు. శ్రీలంక నుంచి విమానంలో వస్తానే నవాజ్ షరీఫ్‌ను కూలదోయడానికి అనుయాయులను కదిలించారు. విమానాన్ని ఇస్లామాబాద్‌కు రాకుండా చేస్తే తప్ప ఈ ప్రమాదం దాటిపోవడం సాధ్యం కాదనుకున్న షరీఫ్ విమానాన్ని హైజాక్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసారని ఆయనపై ఆరోపణ. హైజాకింగ్ టెర్రరిస్టు చర్య అయిపోయింది. సైనిక పాలకుడు కాబోతున్న ముషారఫ్ తనకు ఎదురు లేకుండా చేసుకుని ఇస్లామాబాద్ చేరుకున్నారు. నవాజ్ షరీఫ్‌ను జైలుకు పంపించి దేశపాలనా పగ్గాలను హస్తగతం చేసుకున్నారు. ప్రజాస్వామ్యం - ప్రజాస్వామ్యం అని గొంతు చించుకునే దేశాలు చూస్తుండగా పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్ని రెండు మిలిటరీ జేబుల్లో దూర్చేసుకున్నారు.

భారతదేశంపైన కార్గిల్ యుద్ధానికి వ్యూహరచన చేసింది కూడా ముషారఫ్ గారే. అటువంటి ముషారఫ్‌తో కాశ్మీర్ సమస్యపై శాంతిచర్చలు జరపడం అనవసరం అని ఇన్నాళ్లూ భావించిన అటల్ బిహారీ వాజ్‌పేయి హఠాత్తుగా వ్యూహం మార్చుకున్నారు. ముషారఫ్‌ను పాకిస్తాన్‌కు ఏకైక దిక్కుగా గుర్తించారు. కార్గిల్ ద్రోహాన్ని, అంతర్జాతీయ యుద్ధ నియమాల ఉల్లంఘనలను పక్కనబెట్టి ఢిల్లీకి రమ్మని పిలిచారు. మీ సొంత ఊరు చూసుకొమ్మని, చిన్నపుడు ఉన్న ఇల్లు చూడరమ్మని ఆహ్వానం పంపారు.

అప్పుడు ముషారఫ్‌కు ఏ విధమయిన రాజ్యాంగ హోదా లేదు. దేశాధినేతగా రఫీక్ తరార్ కొనసాగుతున్నారు. అదీ ముషారఫ్ దయమీద అని వేరే చెప్పనవసరం లేదు. సైనిక పాలకుడిగా తప్ప మరే గుర్తింపు అతనికి లేదు. ఆయన దేశాధ్యక్షుడు కాడుకనుక మన రాజ్యాంగాధినేత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ ఆయనకు అధికారిక లాంఛనాలతో స్వాగతం చెప్పడానికి వీల్లేదు. అందుకు ప్రోటోకాల్ అంగీకరించదు. కనుక ముషారఫ్ దేశాధ్యక్షుడు కావాలనుకున్నారు. అందుకే ఆ పదవిలో ఉన్న రఫీక్ తరార్‌కు మాటమాత్రమయినా చెప్పలేదు. రాజ్యాంగం ద్వారా అధికారం చలాయించకుండా తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం కైవసం చేసుకున్న ముషారఫ్ బలాన్ని అర్థం చేసుకున్న రఫీక్ తరార్‌కు తన పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు అని తెలిసిపోయింది. తన అధికార ప్రాసాదం 'ఐవాన్-ఎ-సదర్'లో నివాసం మరీ తాత్కాలికం అని అర్థమైపోయింది. అన్నీ సర్దుకుని పదవి వదులుకోవడానికి ఆయన సిద్ధపడ్డారు. కానీ మరీ ఇంత తొందరగా రాజీనామా కూడా అడగకుండా క్షణాల మీద తనను ఇంటిదారి పట్టిస్తారని రఫీక్ తరార్ ఊహించలేదు.

## రాజ్యాంగాన్ని కాలరాచే ఫర్మానా

జనరల్ పర్వేజ్ ముషారఫ్ తరార్‌ను దాదాపు బలవంతంగా తరలించాడు. కనీసం నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకారం దాకానైనా రఫీక్ తరార్ ఉండాలని అనుకోలేదు. ఐవాన్-ఎ-సదర్ నుంచి వెళ్లిపొమ్మని కూడా మర్యాదపూర్వకంగా నైనా చెప్పకుండా 'తాత్కాలిక రాజ్యాంగ ఉత్తర్వు 2001' అనే ఒక ఫర్మానాను జారీ చేసి 'రఫీక్ తరార్ ఈ క్షణం నుంచి అధ్యక్ష బాధ్యతలు వహించబోరు' అనీ, 'నూతన అధ్యక్షుడిగా పర్వేజ్ ముషారఫ్‌ను నియమిస్తున్నా'రని ప్రకటించారు. పాకిస్తాన్ రాజ్యాంగంలో ఇటువంటి 'తాత్కాలిక రాజ్యాంగ ఉత్తర్వు'లకు ఆస్కారం లేనే లేదు. అధ్యక్షుడి పదవీకాలం ముగిసిన తరువాత కూడా నూతనాధ్యక్షుడు రాజ్యాంగం నిర్దేశించిన పద్ధతిలో ఎన్నికయ్యే దాకా అధికారంలో కొనసాగి, పగ్గాలు అప్పగించవలసి ఉంటుంది. కానీ ఫర్మానా ద్వారా తనను తొలగించేసరికి రఫీక్ తరార్ మారుమాటాడకుండా సొంత ఊరు లాహోర్‌కు వెళ్లిపోయారు. అంతకు ముందు ముషారఫ్ అక్కడికి చేరుకుని ఆయన్ను కౌగిలించుకుని కృతజ్ఞత చెప్పడానికి తనకు మాటలు రావడంలేదని క్లిష్టసమయంలో అంటే నవాజ్ షరీఫ్‌ను పదవి నుంచి దించే సమయంలో దృఢమయిన, తిరుగులేని మద్దతు ఇచ్చారని, ఆయనంటే తనకు ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు. అధ్యక్షుడిగా తొలి ప్రసంగం చేస్తూ రఫీక్ తరార్‌ను పొగిడారు. తుపాకుల మీద ఆధిపత్యం ఉన్న అధికారికి అణిగిమణిగి ఉన్న దేశాధ్యక్షుడి మీద గౌరవం ఉండక ఏమవుతుంది? లాహోర్ వెళ్ళిన తరువాత రఫీక్ తరార్ తాను రాజీనామా చేయలేదని, తనను తొలగించారని ఆవేదన చెందారు. అదన్నమాట అధికార మహిమ. లాక్కునేవారొకరు, కోల్పోయేవారొకరు.

## రాజ్యాంగం ఓ డైరీ రాత

పాకిస్తాన్ రాజ్యాంగంలో ఆర్టికల్ 47 ప్రకారం మానసిక, శారీరక అంగవైకల్యం కారణంపై దేశాధ్యక్షుని తొలగించవచ్చు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించినా లేదా తీవ్రమయిన దుష్ప్రవర్తనకు పాల్పడినా దేశాధ్యక్షుడిని మహాభియోగం మోపి జాతీయ అసెంబ్లీలో తొలగించే తీర్మానం ద్వారా పదవీ భ్రష్టుడ్ని చేయవచ్చు. అంతేగానీ 'తాత్కాలిక ఆర్డరు' పేరుతో తొలగించడానికి వీల్లేదు. అన్యాయంగా రాజ్యాంగ వ్యతిరేకంగా ఒక అధ్యక్షుని తొలగింపు, అంతే రాజ్యాంగ వ్యతిరేకంగా మరో వ్యక్తిని అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగిపోయింది.

1984లో జనరల్ జియా ఉల్ హక్ పదవిలోకి వచ్చినపుడు జుల్ఫికర్ అలీ భుట్టోను, పదవి నుంచి దించినపుడు కూడా రాజ్యాంగాన్ని అటకెక్కించారు. కానీ జియావుల్ హక్ 19 డిసెంబర్ 1984లో జరిగిన జనాభిప్రాయ సేకరణలో దేశాధ్యక్షునిగా ప్రజల అంగీకారాన్ని పొందారని, ఆ జనాభిప్రాయం ప్రకారం ఆయన అయిదేళ్లపాటు అధికారంలో కొనసాగుతారని, ఆర్టికల్స్ 41, 43 జనరల్ జియావుల్ హక్‌కు వర్తించబోవనే ఒక వాక్యాన్ని పాకిస్తాన్ రాజ్యాంగంలో చేర్చారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఎందుకంటే రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా మాత్రమే ఏ వాక్యమయినా చేర్చవలసి ఉంటుంది. ఊరికే మనం డైరీలో రాసుకున్నట్టు ఒక వాక్యాన్ని తగిలిస్తే దానికి రాజ్యాంగబద్ధత రాదు. 'జియావుల్ హక్ అధ్యక్షుడిగా ఉండడాన్ని మీరు అంగీకరిస్తున్నారా?' అనే ప్రశ్నపైన జనాభిప్రాయ సేకరణ జరిగింది. ఒప్పుకోక తప్పని 'పోటీ', ప్రత్యర్థి ఎవరూ లేని 'పోటీ' కనుక అది ప్రజాస్వామ్యం అని కూడా అనుకోవడానికి వీల్లేదు. నేషనల్ అసెంబ్లీ అనేది పనిచేయకుండా, అసలు ఆ విధమయిన ప్రజాప్రాతినిధ్య సంస్థతో సంబంధం లేకుండా పరిపాలించడానికి ఆస్కారమే లేదు. అయినా ఒక దశాబ్దికి పైగా జియావుల్ హక్ పాలించారు. రాజ్యాంగాన్ని, ఎన్నికలను పట్టించుకున్నవారు లేరు. ప్రమాదవశాత్తూ జియావుల్ హక్, అతని అనుచరులు, 20 ర్యాంకులున్న అధికారులతో సహా విమానం పేలిపోయి మరణించే దాకా పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం మాటే లేదు.

జియావుల్ హక్ సైనిక పాలన పాకిస్తాన్ చరిత్రలో ఒక భయానకమయిన ఘట్టం. అప్పటిదాకా ప్రధానిగా ఉన్న జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీయించి తనకు ఎదురు లేకుండా చేసుకున్నారు. పర్వేజ్ ముషారఫ్ దేశాధ్యక్షుడు కాకముందే, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనే రాజ్యాంగాతీతమయిన పదవిని సృష్టించి, తానే సర్వాధికారినని ప్రకటించుకుని, రఫీక్ తరార్‌ను రబ్బర్‌స్టాంప్‌గా మార్చి, న్యాయవ్యవస్థలో తనను ఎదిరించే జడ్జిలను ఇంటికి పంపించి, శాసనవ్యవస్థను రద్దు చేసి, చివరకు తరార్‌ను కూడా తొలగించి తన పాలనను సుస్థిరం చేసుకున్నారు. ఇదివరకు ప్రావిన్షియల్ శాసనసభలు, నేషనల్ అసెంబ్లీని తాత్కాలికంగా నిలిపివేసారు. కానీ రఫీక్ తరార్‌ను తొలగిస్తూ ఈ సభలను కూడా ముషారఫ్ రద్దు చేసేసారు.

## వ్యక్తిపాలనకి పునాదులు

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పాకిస్తాన్ సుప్రీంకోర్టు గడువు నిర్ణయించింది. 2002 సంవత్సరంలోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. సైనికాధికారి జేబుసంస్థగా మారిన న్యాయవ్యవస్థ 2002లో ముహూర్తం నిర్ణయించడానికి ఏ రకమయిన ప్రాతిపదిక కూడా లేదు. ముషారఫ్‌కు కావలసిన విధంగా ఆర్డరు చేయడం తప్ప పాకిస్తాన్ సుప్రీంకోర్టు మరేమీ చేయలేదు. పాకిస్తాన్ న్యాయవ్యవస్థను అదుపులోబెట్టి, శాసనవ్యవస్థను రద్దుచేసి, ప్రధానిని, అధ్యక్షుడిని తొలగించి ముషారఫ్ తన 'వ్యక్తిపాలన'ను గట్టి పునాదులు కట్టుకున్నారు.

పాకిస్తాన్ అణ్వస్త్రదేశంగా ఎదిగిన తర్వాత అమెరికా అనేక ఆంక్షబిరి విధించింది. ఆ ఆంక్షలు ఎత్తివేయడానికి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని షరతు విధించింది. "అవును ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్నాం. ఇదిగో ఈ విధంగా" అని అమెరికాకు వివరించడానికి విదేశాంగ మంత్రి అబ్దుల్ సత్తార్ వాషింగ్టన్ వెళ్ళారు. అక్కడ ఆయన మాటలను అమెరికా నమ్మింది. పాక్‌లో త్వరలో ప్రజాస్వామ్యం నెలకొంటుందన్న నమ్మకం ఏర్పడిందని అమెరికా విదేశాంగ మంత్రి ప్రకటించారు. పక్కన అబ్దుల్ సత్తార్ కూడా ఉన్నారు. కానీ కొద్ది గంటల్లోనే శాసనసభలనూ, జాతీయ అసెంబ్లీనీ రద్దు చేసి, దేశాధ్యక్షుడ్ని తొలగించిన విషయం, అధ్యక్షుడు కాబోతున్న విషయం అమెరికాకు తెలిసింది. అబ్దుల్ సత్తార్‌తో సహా అమెరికా ఆశ్చర్యపోయింది. మాతో మాటమాత్రంగా నైనా చెప్పరా అని అమెరికా ఆగ్రహించింది. ఇది అప్రజాస్వామికం అని ఇంగ్లాండ్ గర్జించింది. అబ్దుల్ సత్తార్‌కు తనకైనా ఎందుకు చెప్పలేదోనన్న విషయం అర్థం కాలేదు.

కానీ వాజ్‌పేయికి మాత్రం తెలిసిపోయింది. విషయం అర్థం అయిపోయింది. కార్గిల్‌లో వెయ్యిమంది భారతీయ సైనికుల మరణానికి కారణమైన ముషారఫ్ హఠాత్తుగా అప్తుడయిపోయాడు. 'మిస్టర్ ప్రెసిడెంట్' అని పలకరించారని ముషారఫ్‌ను ఆశ్చర్యపర్చారని వార్తలు వచ్చాయి.

ఇప్పుడు ముషారఫ్ పాకిస్తాన్ అధ్యక్షుడిగా భారత్‌లో గౌరవ వందనాలను అందుకోబోతున్నారు. ఒక ప్రజాస్వామిక దేశాధినేతతో పొరుగు నియంత స్నేహం, రగిలే కాశ్మీర్ సమస్య శాంతినిస్తుందో లేదో కానీ పాకిస్తాన్‌లో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అపహాస్యమైపోయినా పట్టించుకోకుండా, నియంతను గుర్తించి గౌరవించిన ఘనత భారత్‌కు దక్కింది ●

సం॥ చందా రూ.180/- ; 5 సం॥ చందా రూ.800/- ; అడ్రసు :12-5-33/2, విజయపురి కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-17. ☎ 7007053, సెల్ నెం.9848019076

# వీరప్పన్ వేటలో రెండవ ఇన్నింగ్స్



తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత చూపు ప్రస్తుతం 'వీరప్పన్ సమస్య'పైన పడింది. తనను ముఖ్యమంత్రిగా నియమిస్తూ గవర్నర్ చేసిన నిర్ణయంపై వివాదం రేగడం, 6 నెలల్లోగా తాను శాసనసభకు ఎన్నిక కావాల్సిన పరిస్థితి, అందుకు కోర్టులు, ఎలక్షన్ కమిషన్ అడ్డుపడతాయనే అనుమానం ఆమెను ఆందోళన పరస్తున్నాయి. కేవలం కొన్ని నెలల్లోనేఏవో కొన్ని అద్భుతాలు చేసి తీరాల్సిన పరిస్థితిలో తానున్నానని ఆమె భావించడంలో ఆశ్చర్యం లేదు.

ఉగ్రవాదులపైన, నేరస్థులపైన ఉక్కుపాదం మోపే దృఢమైన ముఖ్యమంత్రిగా తన ఇమేజ్‌ను మలుచుకోవాలని, పెంపొందించుకోవాలని ఆమె ప్రయత్నిస్తున్నారు.

జూన్ మొదటివారంలోనే నుంచి కర్నాటక ముఖ్యమంత్రి యస్.యం.కృష్ణ జయలలిత నుంచి ఫోన్ వచ్చింది. ఆ తర్వాత ఆఘమేఘాలమీద కర్నాటక నుంచి వచ్చిన ఉన్నతాధికారుల బృందం చెన్నైకి వచ్చి వీరప్పన్‌ని బంధించే వ్యూహంపైన చర్చల్లో పాల్గొన్నారు. ఈ సమస్యపైన సహకారం గురించి కేంద్రాన్ని అర్థించడంలో జయలలిత ఇప్పటికే చెప్పుకోదగ్గ చొరవ ప్రదర్శించారు.

గతంలో జయలలిత హయాంలో తమిళనాడు పోలీసులు వీరప్పన్‌ను తామే బంధించాలనే పేరాశతో, తమతో అరమరికలు లేకుండా వ్యవహరించడంలో విఫలమయ్యారని కర్నాటక పోలీసులు, ప్రభుత్వం భావిస్తున్నారు.

ఇప్పుడు జయలలిత చొరవ ఈ అపనమ్మకాన్ని చాలావరకూ దూరం చేసేదే. కరుణానిధి వీరప్పన్‌తో కుమక్కయ్యారని జయలలిత ఎన్నికల ప్రచారంలో విమర్శించారు. వీరప్పన్ కూడా తనకి జయలలితపైనున్న ద్వేషాన్ని, కరుణానిధి పైనున్న అభిమానాన్ని ఏనాడూ దాచుకోలేదు. వీరప్పన్ కులస్థులు ఎన్నికల్లో అన్నాడిఎంకెకి వ్యతిరేకంగా ఓట్లు వేశారని జయలలిత భావిస్తున్నారు. ఎన్నికల్లో ఒక దశలో వీరప్పన్ భార్య ముత్తు లక్ష్మిని డి.ఎం.కె. టిక్కెట్‌పైన పోటీ చేయిస్తారనే ప్రచారం కూడా నడిచింది.

అయితే ప్రస్తుతం వీరప్పన్‌ని సజీవంగా బంధించమని పోలీసులని ఆదేశించి జయలలిత అందర్నీ ఆశ్చర్యపరిచారు. 'కనిపిస్తే కాల్చివేత' ఆదేశాలిచ్చేందుకు ఆమె విముఖత వ్యక్తం చేశారు.

వీరప్పన్‌ని బంధించడంలో జయలలిత చేపట్టిన చర్యల్లో అతి ముఖ్యమైనదీ కీలకమైనదీ యస్.టి.యఫ్. జాయింట్‌కమాండర్‌గా వాల్టర్ దేవారం పునర్నియమాకం.

ఒకపుడు యస్.టి.యఫ్. జాయింట్ కమాండర్‌గాను, తమిళనాడు రాష్ట్ర డి.జి.పి.గానూ పనిచేసి రిటైరైన వాల్టర్ దేవారం ఖచ్చితంగా ఒక విలక్షణమైన వ్యక్తి. తమిళనాడు పోలీస్ శ్రేణుల్లో ఆయన పట్ల అపారమైన గౌరవ మర్యాదలు ఉన్నాయి, అపరిమితమైన హీరోవర్షిప్ ఉంది.

మానవహక్కుల్ని ఉల్లంఘించారన్న ఆరోపణలున్న తన సిబ్బందిని, మాటపడనివ్వకుండా, ఆయన వెనకేసుకుని రావడమే - పోలీసుల్లో ఆయనపట్ల ఏర్పడిన గౌరవానికి కారణమన్నది కూడా కొంతవరకూ నిజమే.

80ల మధ్యవరకూ వీరప్పన్ కర్నాటక రాష్ట్రానికి పరిమితమై, కేవలం అటవీ సంబంధమైన నేరాలు చేసేవాడు. 1989లో వీరప్పన్ ఒకేసారి 5 గురిని వధించినపుడు, కర్నాటక ప్రభుత్వం కలవరపడి వీరప్పన్‌ని బంధించేందుకు టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పరచింది. తర్వాత 1991లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారి పందిళ్ళపల్లి శ్రీనివాస్‌ని, తాను లొంగిపోతాననే మిషతో వీరప్పన్ మోసపూరితంగా రప్పించి దారుణంగా చంపేశాడు.

1992లో హరికృష్ణతో సహా 5గురు పోలీసులని వీరప్పన్ చంపేసినప్పుడు తమిళనాడు ప్రభుత్వం 25 మంది పోలీసులతో ఎస్పీ గోపాలకృష్ణన్ ఆధ్వర్యంలో కర్నాటక పోలీసులకి సహకరించేందుకు ఒక చిన్న టాస్క్ ఫోర్స్‌ని ఏర్పరిచారు.

1993 ఏప్రిల్‌లో వీరప్పన్ ఒక మందుపాతర పేల్చి 22మందిని చంపేశాడు. ఆ సంఘటనలో గోపాలకృష్ణన్ తీవ్రంగా గాయపడ్డారు. వీరప్పన్ గ్యాంగ్‌లో 130 మంది ఈ దాడిలో పాల్గొన్నట్టు చెపుతారు.

అప్పుడు టాస్క్‌ఫోర్స్ నేతృత్వాన్ని వాల్టర్ దేవారం స్వీకరించారు. దాన్ని పునర్నిర్మించారు. పోలీసులనుంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 300 మందితో టాస్క్‌ఫోర్స్ సెలక్షన్స్ జరిగాయి. ఆ తర్వాత శిక్షణ. వీరప్పన్ వేటలో టాస్క్‌ఫోర్స్‌లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షలు, గాయపడితే 5 లక్షలు ఇవ్వాలని అప్పట్లో ముఖ్యమంత్రిగా వున్న జయలలిత ఆదేశించారు. ఇంత పెద్ద పరిహారం అప్పట్లో దేశం మొత్తం మీద పోలీసు డిపార్ట్‌మెంట్లకి సంబంధించినంత వరకూ ఎక్కడాలేదు. సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంచడానికి ఈ చర్య అపరిమితంగా దోహదపడిందని వాల్టర్ దేవారం చెపుతారు.

వాల్టర్ దేవారం



అప్పట్లో వాల్టర్ దేవారం స్వయంగా నేతృత్వం వహించిన 5గురు సభ్యుల పోలీసు బృందం, మందుపాతరలు అమరుస్తున్న వారిపై మెరుపు దాడిచేసి, ఎదురుకాల్పుల్లో ముగ్గుర్ని చంపేశారు.

తర్వాత కర్నాటక పోలీసులతో జరిగిన ఘర్షణలో వీరప్పన్ 6గురు పోలీసులని కాల్చేశాడు. ఈ సంఘటన వల్ల కేంద్రం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌ని రంగంలోకి దింపింది.

దేవారం నేతృత్వంలోని బృందం 8 నెలలు వీరప్పన్ గ్యాంగ్‌ని వేటాడింది. ఫలితంగా వీరప్పన్ ముఠా అనేక చిన్న బృందాలుగా విడిపోయింది.

అదే కాలంలో 58 మంది వీరప్పన్ ముఠా సభ్యులు మరణించారు. మరో 90 మంది జైలు పాలయ్యారు. చిట్టచివరికి వీరప్పన్ ముఠాలో 8 మంది మిగిలారు.

తర్వాత వాల్టర్ దేవారం అడిషనల్ డి.జి.పి.గా పదోన్నతి పొందారు. ఆయన టాస్క్‌ఫోర్స్ బాధ్యతల్లో ఉన్నప్పటికీ కేంద్రీకరణ మాత్రం కాస్త తగ్గింది.

1994 డిసెంబర్‌లో వీరప్పన్ డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వి.చిదంబరనాథన్‌ని ఆయన ఇద్దరు బంధువులతోసహా కిడ్నాప్ చేశాడు. తనకి 1000 కోట్ల రూపాయలు చెల్లించాలని, గ్యాంగ్ సభ్యులందర్నీ రిలీజ్ చెయ్యాలని, తనకీ, తన ముఠాకీ సంపూర్తి క్షమాబిక్ష ప్రకటించాలని,క్వారీలనన్నిటినీ తనకి శాశ్వతంగా లీజుకి ఇవ్వాలనీ అసాధ్యమైన డిమాండ్లు చేశాడు. పోలీసులు వెతకడానికి అడవిలోకి ప్రవేశిస్తే బందీలందర్నీ చంపేస్తానని వీరప్పన్ కఠినంగా హెచ్చరించాడు.

'ఒక వ్యక్తి 1000 కోట్ల రూపాయల డబ్బు అడగడమంటే అతడికి అసలు డబ్బు గురించి ఏమీ అవగాహన లేదనే అనుకోవాలి' అంటారు దేవారం ఆనాటి సంఘటనలని తలుచుకుంటూ.

వీరప్పన్ అసాధ్యమైన డిమాండ్లతో ప్రభుత్వానికి దిక్కుతోచకుండాపోయింది. ఆ తరుణంలో ఒకవేళ అనుకున్నది అనుకున్నట్టుగా జరగకపోతే బందీల ప్రాణాలకు ముప్పుఏర్పడే అవకాశం ఉందని తెలిసికూడా వాల్టర్ దేవారం టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడికి పథకం రచించారు. ఈ పథకానికి ముఖ్యమంత్రి జయలలితను వాదించి ఒప్పించగలిగారు.

సూపరింటెంట్ అరోరాతోకలిసి 25 మందితో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం వాల్టర్ దేవారం నాయకత్వంలో నీలగిరి కొండల శిఖరాగ్రానికి చేరుకుంది. అక్కణ్ణించి 5000 అడుగుల క్రిందికి, కొండ అవతలికి చడీచప్పుడు లేకుండా దిగి వీరప్పన్ స్థావరాన్ని వెనుకవైపు నుంచి సాహసోపేతంగా ముట్టడించారు. ఈ ప్రమాదభరితమైన ఎన్‌కౌంటర్‌లో ఒక కానిస్టేబుల్‌కి కడుపులో బుల్లెట్ తగిలింది. ముగ్గురు బందీలని ఎటువంటి ప్రమాదం జరగకుండా రక్షించగలిగారు. వీరప్పన్ గ్యాంగులోని ముఖ్యులైన సభ్యులు ఇయ్యన్‌దురై రంగసామి, దురైసామి ఆయుధాలతో సహాలొంగిపోయారు. నిజానికి ఇదంతా పోలీసుల వెర్షన్.

అయితే ఈ ఆపరేషన్‌కి సంబంధించి విభిన్న కధనాలు ఉన్నాయి. డి.ఎస్పీ చిదంబరనాథన్ వీరప్పన్ అనుచరుల మనసులు మార్చి, వారిని లొంగిపోయేలా చేసి తాను ప్రాణాలతో సహా క్షేమంగా బయటకి వచ్చాడనే కథనాన్ని - స్వయంగా వీరప్పన్, చిదంబరనాథన్‌లను ఇంటర్వ్యూ చేసిన నక్కీరన్ పత్రిక ప్రకటించింది.

మరోసారి 1995లో వీరప్పన్ ముగ్గురు ఫారెస్టు గార్డులని కిడ్నాప్ చేశాడు. టాస్క్‌ఫోర్స్ ఉభయ కమాండర్లు శంకర్ బిద్రి, వాల్టర్ దేవారం చెరో వైపునుంచీ అడవిలోకి ప్రవేశించారు. పోలీసులని చూడగానే వీరప్పన్ బందీల్ని వదిలి పలాయనం చిత్తగించాడు.

అయితే ఇది కూడా పోలీసుల కథనమేనని తాను 3లక్షలు తీసుకునే బందీల్ని వదిలానని తర్వాత వీరప్పన్ నక్కీరన్‌ఇంటర్వ్యూలో చెప్పాడు.

తర్వాత కొంతకాలానికి దేవారం తమిళనాడు డి.జి.పి.గా పదోన్నతి పొందారు. దాంతో టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్స్‌లో ఆయన ప్రత్యక్ష ప్రమేయం తగ్గిపోయింది.

తాను టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహించినకాలంలో 150 మంది సభ్యుల వీరప్పన్ ముఠాని ముగ్గురి, నలుగురి స్థాయికి తగ్గించగలిగానని వాల్టర్ దేవారం చెప్పుకుంటారు.

1996లో కరుణానిధి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాల్టర్ దేవారాన్ని డి.జి.పిజ (ట్రైనింగ్) పోస్టుకి బదిలీ చేశారు. టాస్క్‌ఫోర్స్ బాధ్యతలను తనకు కేటాయించమని దేవారం ఎంతమొత్తుకున్నా ఫలితం లేకపోయింది.

కరుణానిధి ప్రభుత్వం మెత్తగా వ్యవహరించడంతో వీరప్పన్ తిరిగి శక్తి పుంజుకున్నాడు. వీరప్పన్ కిడ్నాప్‌లకి, ప్రభుత్వాలు బుజ్జగింపు ధోరణులు అనుసరించాయి.

క్రితం సంవత్సరం వీరప్పన్ కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్‌ని సంచలనాత్మకంగా కిడ్నాప్ చేసినప్పటికి, వాల్టర్ దేవారం రిటైరయ్యి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సందర్భంలో వెంటనే స్పందించి వీరప్పన్‌ని బంధించే ఆపరేషన్‌కు నేతృత్వం వహించేందుకు తాను ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నానని వాల్టర్ దేవారం ప్రకటించారు.

ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వం మారడంతో - వాల్టర్ దేవారం కల ఫలించింది. వీరప్పన్ వేటకి మళ్ళీ సారధ్యం వహించే అవకాశం వాల్టర్ దేవారంకి లభించింది.

తమిళ ప్రజల ప్రయోజనాల రక్షకుడిగా వీరప్పన్ మాట్లాడటాన్ని వాల్టర్ దేవారం విమర్శిస్తారు. "వీరప్పన్ తమిళుల కోసం పోరాడతాడనటం వట్టి నాన్సెన్స్. ఆయన చంపిన వాళ్ళలో కన్నడిగుల కంటే తమిళులే ఎక్కువ" అంటారు వాల్టర్ దేవారం.

వీరప్పన్ కూడా దేవారాన్ని తీవ్రంగా ద్వేషిస్తాడు.

"తవుడు తినే రాజుకు చాట పట్టే మంత్రి అన్నట్టుగా ఆ జయలలిత అనే రాజు దగ్గర దేవారం అనే మంత్రి (డి.జి.పి) వున్నాడు" అని 1996లో వీరప్పన్ నక్కీరన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ప్రస్తుతం 550 మంది సభ్యులు ఉన్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ 6 నెలలుగా అడవి అంతటా అంగుళం అంగుళం గాలిస్తున్నా వీరప్పన్ జాడ కనుక్కోలేకపోతోంది.

ప్రస్తుతం కర్నాటక ఎస్టీఎఫ్ బలగం 1000 మంది, తమిళనాడు ఎస్టీఫ్ బలగం 600 మంది. గత సంవత్సరం వీరప్పన్ చుట్టూ చేరిన తమిళ తీవ్రవాదులు ఇప్పుడు అతడితో లేరు. వీరప్పన్ బృందంలో ఇప్పుడు 4 లేదా 6 మంది సభ్యులు మించి లేరని పోలీసుల అంచనా. ఒక దశలో వీరప్పన్ మరణించాడని పుకార్లు వచ్చినా అవి వట్టివేనని తేలిపోయాయి.

వాల్టర్ దేవారానికి సాయపడేందుకు ఇన్‌స్పెక్టర్ జనరల్ కె.విజయ్‌కుమార్‌ని జయలలిత బి.యస్.యఫ్ నుంచి పిలిపించి టాస్క్‌ఫోర్స్ కమాండెంట్‌గా నియమించారు. సరిహద్దుల్లో ఉన్న 22 సున్నితమైన పోలీసు స్టేషన్లని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం వాటిని వాల్టర్ దేవారం నియంత్రణ పరిధిలోకి తెచ్చింది. అలాగే రీజనల్ ఫారెస్ట్‌గా గార్డులు కూడా ఇప్పుడు దేవారం నియంత్రణలోకి వచ్చారు.

వీరప్పన్‌ని పట్టుకోవటానికి అత్యంత కీలకమైన రాజకీయ కృతనిశ్చయాన్ని ప్రస్తుతం ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రదర్శిస్తున్నారు.

వాల్టర్ దేవారం పునర్నియామకం పట్ల పౌరహక్కుల సంఘాలూ నేతలు సంతృప్తిగా లేరు. గతంలో దేవారం హయాంలో ఎస్టీఎఫ్ తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలకి పాల్పడిందని వారు గుర్తు చేస్తున్నారు. వీరి భయాలు నిరాధాలని పూర్తిగా కొట్టిపారేయడం సాధ్యంకాదు. నిజానికి ఇటువంటి అనేక ఆరోపణల పైన జాతీయ మానవహక్కుల కమీషన్ విచారణ జరుపుతోంది కూడా.

వీరప్పన్ వేటలో గిరిజనుల్ని గ్రామీణులని వేధించడం జరగదని జయలలిత గట్టిగా హామీ ఇస్తున్నారు.

గ్రామీణులని సమాచారం కోసం వత్తిడిచేసేకన్నా, వారి విశ్వాసాన్ని చూరగొనేందుకు ప్రయత్నిస్తామని వాల్టర్ దేవారం చెపుతున్నారు.

ఆయన చెప్తున్న ఈ విషయాన్ని, ఆచరణలోకి తీసుకురావడం ఆయన తలపెట్టిన లక్ష్యసాధనలో అత్యంత కీలకమన్నది నిజం●

- హిరణ్య



▲ నాటి స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆపరేషన్లకు నేతృత్వం వహించిన వాల్టర్ దేవారం (ఎడమ). చిత్రంలో తమిళనాడు రాంబోగా పేరు తెచ్చుకున్న ఎస్.పి. గోపాలకృష్ణన్ (కుడి) కూడా ఉన్నారు.

◀ వీరప్పన్ సమస్య నేపధ్యంగా రామ్‌గోపాల్ వర్మ తీసిన 'జంగిల్' చిత్రంలో సునీల్ శెట్టి పాత్రకి స్ఫూర్తి వాల్టర్ దేవారమే అనే అభిప్రాయం ఉంది.

ఫ్లాష్... ఫ్లాష్...

### రాజ్‌కుమార్ విడుదలకి ఎన్ని కోట్లు చేతులు మారాయి?



రాజ్‌కుమార్ కిడ్నాప్ సమయంలో కర్నాటక రాష్ట్ర డి.జి.పి.గా ఉండి పదవీవిరమణ చేసిన సి. దినకర్ ఇప్పుడు తాజాగా రచిస్తున్న పుస్తకంలో నాటి కిడ్నాప్, విడుదల వెనుక రహస్యాలను రట్టు చేస్తానంటున్నారు. బి.బి.సి.కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని పేర్కొన్నారు. రాజ్‌కుమార్ విడుదలలో తెరవెనుక పదులకోట్లు చేతులు మారాయనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. అప్పట్లో విడుదలకి సంబంధించిన సుదీర్ఘ చర్చల్లో దినకర్‌ది ప్రధాన పాత్ర. నిజాలు దాచనని, ఎటువంటి ఒత్తిడులకి తలొగ్గబోనని దినకర్ ఖండితంగా చెప్తున్నారు. దినకర్ పుస్తకం ఇంకా విడుదల కాకముందే ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది.



జనహర్ష గ్రూప్ - ఒక విభిన్న తరహాకి చెందిన నైతిక కార్పొరేట్ ఉద్యమం



# రతనాలసీమ వెతలు తీరేదెన్నడు?

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రనినాదం మళ్ళీ బయటికొచ్చిన సందర్భంలో రాయలసీమకూ సమస్యలున్నాయని సి.ఎల్.పి. కార్యదర్శి డా॥ ఎమ్.వి. మైసూరారెడ్డి తదితర నేతలు చెబుతున్నారు. గతంలో రాయలసీమ ఉద్యమం ఉధృతంగా కొనసాగి చతికిలబడింది. ఇపుడు తెలంగాణా ఉద్యమం పునఃప్రారంభం కాగానే రాయలసీమ ప్రజలు ఏమనుకుంటారోనని, తమ నాయకత్వంపై బురద జల్లుతారని భావించి రాయలసీమ సమస్యలపై ఈ నేతలు చర్చ లేవదీస్తున్నారు. వీటన్నింటి నేపధ్యంలో, కరువు, ఫ్యాక్షన్, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వెనుకబడి కన్నీరు పెడుతున్న రాయలసీమ సమస్యలని విశ్లేషించేందుకు - ప్రొద్దుటూరు సాహితీ మిత్రుల ప్రోద్బలంతో - **వనం శర్మ** చేసిన ప్రయత్నమే ఈ వ్యాసం. (త్వరలో సీమ సమస్యలపై ప్రొద్దుటూరు సాహితీ మిత్రులు 'సీమ కవిత' పేరిట కవితాసంకలనాన్ని వెలువరిస్తున్నారు) -

**19**వ శతాబ్దిలో 27 సార్లు కరువు ఈ ప్రాంత ప్రజల్ని పట్టిపీడిస్తోంది. గడచిన శతాబ్దిలో దాదాపు సగభాగం కరువు కరాళనృత్యం చేసింది. ఇది రాయలసీమ ముఖ చిత్రం. 1937, నవంబర్ 16 నాటి శ్రీ బాగ్ ఒడంబడిక; క్రిష్ణాజలాల వివాదంపై 1976లో వెలువడిన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కీలక పత్రాలు. అయితే ఈ రెంటినీ రాయలసీమ ప్రజలు కాగితాల్లో చూసుకుని అప్పుడు మురిసిపోయారు. ఇప్పుడు కన్నీరు కారుస్తున్నారు...

దక్షిణ దేశపు కరువు ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన రాయలసీమ భూములను క్రిష్ణా జలాలతో తడిపి సస్యశ్యామలం చేస్తామంటున్న మాటలు ఓట్లు సంపాదించి పెట్టే వాగ్దానాలుగానే మిగిలిపోయాయి తప్ప ఆచరణలో అడుగు కూడా ముందుకు సాగడం లేదు. ఎన్ని ప్రాజెక్టులకు పథకాలు వేసినా, కమిటీలు, ఒడంబడికలు ఎన్ని జరిగినా కాగితాలకే పరిమితమైపోయాయి తప్ప ఆచరణలో హళ్ళుకి హళ్ళి సున్నకు సున్నగానే మిగిలిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే ఇంకా కొనసాగితే భవిష్యత్‌లో రాయలసీమ ఎడారిగా మారిపోక తప్పదు...

ఈ దుస్థితికి కారణం ప్రకృతి వైపరీత్యమా? కానే కాదు. ఉన్న వనరులను సమీకరించి వ్యవసాయక, పారిశ్రామిక తదితర రంగాల్లో అభివృద్ధిని సాధించటంలో పాలకవర్గాలు అనుసరించిన నిర్లక్ష్యవైఖరి, నిరాదరణలే ప్రధాన కారణం. రాయలసీమ గత చరిత్రను పరిశీలించినా ఈ వాస్తవం బోధపడుతుంది.

ప్రత్యేక తెలంగాణా నినాదం మళ్ళీ బయటికొచ్చిన సందర్భంలో రాయలసీమకూ సమస్యలున్నాయని సీమనేతలు ప్రకటించడం ఎలాంటి ఆశ్చర్యాన్ని కల్గించడం లేదు. కొత్తగానూ అన్పించడం లేదు. సీమ సమస్యల సాధనకై కలిసి పోరాడాలని పాత ఉద్యమ నేతలు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు గళం విప్పి నమ్మబలికిస్తున్నారు. పాతబడిన పత్రాలకు, కాగితాలకు దుమ్ముదులపడం మినహా మరో ప్రయోజనం నెరవేరలేదనేది నిర్వివాదాంశం. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై చర్చ జరుగుతున్న రాజకీయాల సందర్భంలో, రాయలసీమ అంశాల్ని, సమస్యల్ని అదే రాజకీయ నేతలు చర్చకు తెస్తున్నారు.

అయితే పాత ఊరగాయలా రాయలసీమ సమస్యలు ఊరిపోతున్నాయి. ఈ ఏకరువంతా పునశ్చరణే! ప్రయోజన రహితమే.

ఈ అనావృష్టి ప్రాంతం గురించి చారిత్రాత్మకంగా పరిశీలిస్తే, ముఠా రాజ్యం తనపై దాడి జరుపుతుందన్న భయంతో నైజాం నవాబు బ్రిటిష్ సైన్యాలను తన రాజ్య రక్షణ కోసం తీసుకుని ఈ ప్రాంతాన్ని ఈస్టిండియా కంపెనీకి 1800 సంవత్సరంలో దత్తత ఇచ్చాడు. ఇక్కడ సగటు వర్షపాతం చాలా తక్కువ. అందువల్ల కరువు ప్రాంతంగా ధృవపడింది. శతాబ్దాలుగా కరువుకాటకాలు రాయలసీమను పట్టిపీడిస్తుండటం వల్ల శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించేందుకు అప్పట్లో బ్రిటిష్ పాలకులు ప్రయత్నించారు. 1850-60 మధ్యకాలంలో కర్నూలు-కడప కాలువను బ్రిటిష్ పాలకులు నిర్మించారు. దీన్ని రవాణాకు ఉపయోగించుకున్నారు. అటుపిమ్మట 1957లో దీనికి అన్నిరకాల మరమ్మత్తులు పూర్తి చేసి కొన్ని చోట్ల కాలువను పొడిగించి 40 టిఎంసిలకు పరిమితం చేశారు. అంతకు మునుపే క్రిష్ణా జలాల మళ్ళింపు శాశ్వత పరిష్కారమని భావించారు. పెన్నలోకి క్రిష్ణ జలాలను మళ్ళించే బృహత్ కార్యక్రమాన్ని చాలా ఏళ్ళక్రితం రూపొందించినప్పటికీ కొన్ని కారణాలవల్ల అమలు కాలేదు. 1953 తదనంతర పరిణామాల నేపధ్యంలో అభివృద్ధి చెందిన ఆంధ్ర, కోస్తా ప్రాంతాల పెత్తనాన్ని తగ్గించేందుకు రాయలసీమ ప్రత్యేకంగా ఉండాలని పప్పూరి రామాచార్యులు వంటివారు పట్టుబట్టారు. అంతకు మునుపు 1937లో ఆంధ్రోద్యమంలో రాయలసీమ ప్రజల సహకారాన్ని తీసుకోవటానికి ఇక్కడి నాయకుల వ్యతిరేకతను తొలగించడానికి శ్రీ బాగ్ ఒడంబడిక జరిగింది. విశ్వవిద్యాలయం, రాజధాని, హైకోర్టు ఏర్పాటు వంటి అంశాలను మినహాయిస్తే నీటి పారుదల పథకాలకు ఎక్కువ ప్రాధాన్యతను దాదాపు పదేళ్ళకు పైగా ఇవ్వాలని కోరారు. అయితే శ్రీ బాగ్ ఒడంబడికను అమలు జరపకుండా ఎక్కువ నీటి వాటాను కోస్తా జిల్లాలే వాడుకుంటున్నాయని రాయలసీమ వాసులు ఆరోపిస్తున్నారు. 1944లో ఉమ్మడి - మద్రాసు రాష్ట్రానికి, మైసూరు ప్రభుత్వానికి మధ్య మల్లేశ్వరం వద్ద తుంగభద్ర ప్రాజెక్టును నిర్మించేందుకు ఒప్పందం కుదిరింది. అయితే ప్రత్యేకించి రాయలసీమ ప్రజలకు ఉపకరించే విధంగా 'మెకంజీ' సూచించిన పెద్ద రిజర్వాయర్‌కు బదులుగా ఈ ప్రాజెక్టు కుదింపబడిన రూపంలో పూర్తి చేయబడింది. ఈ ప్రాజెక్టు కింద 72 లక్షల ఎకరాలకు 62 టిఎంసిల నీటిని రాయలసీమకు, నెల్లూరు జిల్లాకు 7 లక్షల ఎకరాలకు మిగిలిన నీటి వాటాలో ఎక్కువభాగం తమిళనాడుకు కేటాయించారు. క్రిష్ణా నీటిని ఆంధ్రుల ప్రయోజనాలకన్నా తమిళప్రజల ప్రయోజనాలు తీర్చడానికి ఉపయోగిస్తారంటే ప్రాజెక్టు రద్దుకు ఆందోళన జరిగింది. 1951లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం క్రిష్ణా పెన్నార్‌కు ప్లానింగ్ కమిషన్ అనుమతి లభించింది. ఆందోళనల ఫలితంగా క్రిష్ణా పెన్నార్ ప్రాజెక్టును రద్దు చేస్తూ 1954లో ఆంధ్ర రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం మూలంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. అప్పటికే క్రిష్ణ నీటితో వ్యవసాయం చేస్తున్న క్రిష్ణా, గుంటూరు జిల్లాలకు అదనంగా నీరు లభించింది. రాయలసీమకు క్రిష్ణా నీటిని మళ్ళించడానికి ఏ పథకాలైనా అమలు చేయాల్సిన కాలంలో క్రిష్ణా జలాల వినియోగంపై క్రిష్ణా బేసిన్ రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం వల్ల ఇప్పటివరకు రాయలసీమకు క్రిష్ణా జలాలు పొందే అవకాశం అందకుండాపోయింది.

> రాయలసీమ వెనకబాటుకు పాలక, ప్రతిపక్ష రాజకీయ పార్టీలే కారణం. అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నా వాటిని వెలుగులోకి తెచ్చి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు అటు ప్రభుత్వాలు, స్థానిక నేతలు చేసిన ప్రయత్నం ఒక్కటీ లేదనే చెప్పాలి.
>
> * * *
>
> 'నీళ్ళే నాగరికత' అన్న చరిత్ర సత్యాన్ని రాయలసీమలో అమలు పరిస్తే వ్యవసాయ రంగం సుభిక్షమై ఫ్యాక్షన్ సంస్కృతి కొంతమేరకు సహజంగా సమసిపోతుంది.

బచావత్ అవార్డు ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిల నీటిని ప్రాంతాల వారీగా కేటాయించిన ప్రకారం వినియోగించుకోవడానికి 1981లో రాష్ట్ర ప్రభుత్వం ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సమావేశంలో కోస్తాకు 377, తెలంగాణాకు 266.83, రాయలసీమకు 122.7 టిఎంసిల నీరు క్రిష్ణా జలాల నుంచి పంపిణీ జరుగుతుందని ఒప్పందం చేసుకున్నారు. రాయలసీమ దుర్భిక్ష పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జరిపిన అదనపు నీటి కేటాయింపులు శూన్యం. బ్రిటిష్ హయాంలో తవ్విన కెసికెనాల్ వాటా 40 టిఎంసిలు కాగా, ఆంధ్రరాష్ట్రానికంటే ముందుగా ఏర్పడిన తుంగభద్ర ప్రాజెక్టు కాలువల ద్వారా వచ్చే 62 టిఎంసిలు కూడా కేటాయింపులో ఇమిడి ఉన్నాయి. మరో విషయమేమిటంటే తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు క్రిష్ణా నీరేగాక, గోదావరి నదీ జలాలు కూడా లభించే అవకాశముంది. ఒక్క గోదావరి జిల్లాలోనే మన రాష్ట్ర వాటా 1450 టిఎంసిలుగా కేటాయింపబడింది. వీటన్నిటినీ పరిశీలిస్తే ఏ రకంగానూ, రాయలసీమకు జరిగిన నీటి కేటాయింపులు సముచితం కాదు...

'పెన్న రాక పెరుమాళ్ళకెరుక' అన్నట్టుగా పెన్నపై ఆధారపడ్డ డెల్టా భూములకు నీరులేక కెసికెనాల్ నీటిపైనే ప్రతి ఏడాది ఆధారపడవలసి వస్తోంది. ఎటు చూసినా రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు క్రిష్ణా జలాలే శరణ్యం. వీటన్నిటి నేపధ్యంలో, నిధుల కేటాయింపులో వెనకబడ్డ రాయలసీమకు ఇచ్చిన ప్రాధాన్యత శూన్యం. అంతేగాక అటు ఆంధ్రదేశంలో, ఇటు తెలంగాణాలోనూ రాష్ట్ర విభజనోద్యమం ఉవ్వెత్తున చెలరేగిన సమయంలో ఆంధ్ర ప్రజల సమిష్టి సౌభాగ్యానికే రూపొందించ బడిందంటూ ఇందిర ప్రభుత్వం ఆంధ్ర ప్రజలపై నిరంకుశంగా రుద్దిన ఆరు సూత్రాల పథకం ఆచరణలో చూపిన ఫలితాలు వెనకబాటును, నిర్లక్ష్యాన్ని రుజువు చేస్తున్నాయి. ఆరు సూత్రాల అమలులో తమకు అన్యాయమే జరిగిందని న్యాయంగా చెందాల్సిన ఉద్యోగాలు ఇతర ప్రాంతాలవారే తన్నుకుపోయారనీ రాయలసీమ ఉద్యోగులంతా ముక్తకంఠంతో ఘోషిస్తున్నారంటే ఆ పథకం ఎంతటి వైరుధ్యాలను రగిల్చిందో అర్థమవుతుంది. అది ఎంత లోప భూయిష్టమైందో వేరే చెప్పవలసిన అవసరం లేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు పరిస్థితిలో మార్పులేదు.

అనంతపురం, చిత్తూరు జిల్లాలలో ఎస్.కె., ఎస్వీ యూనివర్సిటీలు, కడప జిల్లాలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు మినహా రాయలసీమకు లభించిన ప్రయోజనాలేవీ లేవు. 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా సాగునీటి ప్రాజెక్టులు తయారయ్యాయి. ఒక్కో ప్రాజెక్టుకు రెండు, మూడు పర్యాయాలు శంకుస్థాపనలు జరిగినా, పనులు ప్రారంభదశలో తప్ప ప్రయోజన దశకు చేరటం లేదు. రాయలసీమ సమస్యలపై జరిగిన ఉద్యమాలు పూర్తి స్థాయిలో ప్రయోజతను సాధించకుండానే రాజకీయంగా ఆగిపోయాయి. ప్రజల సహకారం, భాగస్వామ్యం లేకుండా రాజకీయాల ప్రాతిపదికపై జరుగుతున్న పోరాటం విజయం సాధించలేదనేది పలు సందర్భాల్లో రుజువైన అంశం. అసలు రాయలసీమ వెనకబాటుకు పాలక, ప్రతిపక్ష రాజకీయ పార్టీలే కారణం. అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నా వాటిని వెలుగులోకి తెచ్చి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు అటు ప్రభుత్వాలు, స్థానిక నేతలు చేసిన ప్రయత్నం ఒక్కటీ లేదనే చెప్పాలి. పారిశ్రామికీకరణకు అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, శ్రామిక శక్తి అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సీమలో సుస్థిరమైన ఫ్యాక్షన్ సంస్కృతి, దాని వెంటనే పాలకపక్షాల కుట్ర కలిసి రాయలసీమను 'రాళ్ళ' సీమగానే మిగిల్చాయి.

'నీళ్ళే నాగరికత' అన్న చరిత్ర సత్యాన్ని రాయలసీమలో అమలు పరిస్తే వ్యవసాయ రంగం సుభిక్షమై ఫ్యాక్షన్ సంస్కృతి కొంతమేరకు సహజంగా సమసిపోతుంది. ఇందుకు కొన్నేళ్ళక్రితం చేసుకున్న ఒప్పందాల్ని, ఒడంబడికల్ని, తీర్పుల్ని తూచా తప్పకుండా నిజాయితీగా అమలు జరపాలి. ఇంత కాలం నిర్లక్ష్యం కారణంగా రాయలసీమకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద అభివృద్ధి పనులు చేపట్టాలి. సీమకు ఉన్న విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలి. ఇవన్నీ "అరిగిపోయిన డిమాండ్లే". పరిష్కారం కాని డిమాండ్లు కూడా. సీమ నేపధ్యం, దుస్థితి తెలియని రాజకీయ నేత ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. కానీ, పరిష్కరించే వారు ఒక్కరూ లేరంటేనే ఆశ్చర్యం, విచారం కలుగుతాయి●

## ముఖ్యమంత్రులై రాష్ట్రాన్ని ఏలిన సీమ నేతలు



నీలం సంజీవరెడ్డి
01.11.1956-09.01.1960, 12.03.1962-28.02.1964



దామోదరం సంజీవయ్య
10.01.1960-11.03.1962



కోట్ల విజయభాస్కరరెడ్డి
20.09.1982-08.01.1983, 09.10.1992-11.12.1994

## ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత సీమనుంచే...





01.09.1995నుంచి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలిస్తున్న నారా చంద్రబాబునాయుడు, ప్రస్తుత ప్రతిపక్షనేత వై.యస్.రాజశేఖరరెడ్డి సీమ నేతలు కావడం గమనార్హం





**పి.వి.నరసింహారావు** నంద్యాల నుంచి ఎన్నికై ప్రధానమంత్రి అయినా, **ఎన్.టి.రామారావు** హిందూపూర్ నుంచి ఎన్నికై ముఖ్యమంత్రి అయినా రాయలసీమకు ఒరిగింది సున్న

# రక్తకాసారం



నవీన్

(గతసంచిక తరువాయి)

"రాఘవరెడ్డిలాంటి శాంతికాముకుల్ని కూడా చంపే వాళ్ళుంటారని నేను కలల కూడ ఊహించలేదు. ఈ సంఘటన తర్వాత నాకసలు మానవత్వం అనే దానిమీదనే నమ్మకం పోయింది" అన్నాడు పురుషోత్తం.

"గాంధీని చంపెయ్యగాలేంది రాఘవరెడ్డిని చంపడంలో ఆశ్చర్యమేమున్నది. ఇవ్వాళ్ళ సమాజం యే స్థితిలో ఉందంటే ఎవర్ని చంపినా ఆశ్చర్యపడటంగానీ షాక్ కావడం గానీ జరగదు. సమాజం పూర్తిగా డీసెన్సిటైజ్ (Desensitise) అయిపోయింది. ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం - ఎన్ని దారుణాలు జరిగినా ఎవరూ పట్టించుకోని స్థితి ఏర్పడిందంటే ఆ సమాజం అనాగరిక ఆటవిక సమాజంగా మారిపోతుంది. మనమిప్పుడా స్థితికి చేరుకుంటున్నం" అన్నాడు అజయ్ కుమార్.

అజయ్‌కుమార్ కూడా పౌర హక్కుల సంఘంలో కొంతకాలం పనిచేశాడు. అతనికి ఆ సంఘం నిజంగా ఎలాంటి రాజకీయాలతోనూ సంబంధంలేని సంస్థేనా అన్న సందేహం కల్గింది. అందుకే ఇటీవలికాలంలో ఆయన ఆ సంఘానికి కొంచెం దూరమయ్యాడు.

"చీమకు కూడా హాని తలపెట్టని రాఘవరెడ్డికి శత్రువులుంటారని నేనైతే ఎన్నడూ అనుకోలేదు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ కూర్చున్నవాడిని బయటకు లాగింది నేనే... ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న పాపం నాదే... చివరి రోజుల్లో ఆ ఇల్లాలి గుండెల్లో చిచ్చుపెట్టింది నేనే..." అన్నాడు పురుషోత్తం.

వాళ్ళిద్దరూ అజయ్‌కుమార్ ఇంట్లో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. పురుషోత్తంకు అజయ్‌కుమార్‌తో దూరపు బంధుత్వం కూడా ఉంది. ఆయనెప్పుడు తీరిక దొరికినా అజయ్‌కుమార్ దగ్గరకు వస్తుంటాడు.

"ఓ మనిషి ప్రాణం తీయడమనేది ఎంత సులభమయిపోయిందో చూసింద్రా... ఓ చీమనో, దోమనో చంపినంత సులభంగా ఒక వైపు వీళ్ళు మరో వైపు వాళ్ళు మనుష్యుల్ని చంపుతున్నరు. మీరేమన్న అనుండ్రి... ఇట్ల చంపుకునుడుతోటి ఎవరైన ఏం సాధిస్తరో నాకయితె సమఝుయితలేదు. ప్రజల్లో కదలికలేకుంట ఓ నల్గురు ఉత్సాహవంతులైన కుర్రాళ్ళు గన్స్ పట్టుకుంటె విప్లవమొస్తదంటరా? వీళ్ళొక్కన్ని చంపితె వాళ్ళు పదిమందిని చంపుతుండిరి. నువ్విట్ల చంపుమన్నవు కాబట్టి నేను పోలీసోనికి ఫుల్ పవర్స్ యిచ్చిన్నని రాజ్యం చెప్తుండె. నువ్వెంతమందిని చంపినా వర్గశత్రువులో, పోలీసు ఇన్‌ఫార్మర్లో, రాజకీయ నాయకులో, పోలీసులో మొత్తం లేకుంటపోతరా? నువ్వు బస్సుల్ని తగలబెడ్తె సఫరయ్యేటోడెవ్వడు? ఇదంత ఎటు దారితీస్తదంటవు? ఈ నామమాత్రపు ప్రజాస్వామ్యం కూడ పొయ్యి రేపు మిలటరీ డిక్టేటర్‌షిప్పొచ్చినా ఆశ్చర్యం లేదు" అన్నాడు అజయ్ కుమార్.

"ఇప్పుడు మాత్రం మిలటరీ డిక్టేటర్‌షిప్ రాలేదంటవా? పైకి పోలీసులంటున్నంగని అసలు రంగంల ఉన్నది సీ.ఆర్.పీ.ఎఫ్., గ్రేహౌండ్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లేగదా. వీళ్ళంత మిలటరోళ్ళు కాదా? క్రాంతికారుల్ని అణచడానికి కోట్లు కోట్లు ఖర్చుపెట్టి స్పెషల్ టాస్క్ ఫోర్సుల్నీ, గ్రేహౌండ్స్‌నీ తయారు చేసిరి. వాళ్ళమీద కుమ్మరిస్తున్న కోట్లని పేదరికం నిర్మూలనకోసం ఖర్చుపెట్టినా ఎంతో మేలు జరిగేది. ఈ సమస్యను కేవలం శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యగానే చూస్తున్నంత కాలం ఈ సమస్య పరిష్కారం కాదు" అన్నాడు పురుషోత్తం.

"ఈ సమస్యను శాంతిభద్రతల సమస్యగా చూసినా లేక సామాజిక, ఆర్థిక అసమానతల కారణంగా ఉత్పన్నమైన సమస్య అని చూసినా... ఎట్ల జూసినా, యేంజేసినా ఈ సమస్య పరిష్కారమౌతుందన్న నమ్మకం నాకైతే లేదు - ప్రారంభంలో ఇది సామాజిక, ఆర్థిక అసమానతల వల్ల ఉత్పన్నమయిన సమస్యేకావచ్చు. కానీ ఇప్పుడు మాత్రం అది రాజకీయ అధికారానికి సంబంధించిన సమస్యగా మారింది. ఇప్పుడు విప్లవంకోసం పోరాడమన్న పార్టీ చేతుల్లో కొంత పవరుంది. రాజ్యాన్ని పరిపాలిస్తున్న చేతుల్లో అయితే చట్టరీత్యానే చాలా పవరందునుకోండ్రి. ఇప్పుడు రెండు పవర్ సెంటర్సయ్యాయి. ఒకసారి చేతుల్లోకి అధికారం వచ్చాక యేరాజకీయపార్టీ కూడా స్వచ్ఛందంగా ఆ అధికారాన్ని వదులుకోదు. ఎన్నికల ద్వారా.. అవి బూటకపు ఎన్నికలే కావొచ్చు. కానీ వాటికి చట్టబద్ధత ఉంది. కాబట్టి ఎన్నికల ద్వారా అధికారంలోకొచ్చిన రాజకీయపార్టీ చేతుల్లో చాలా అధికారం ఉంది. అలాగే తక్కువ స్థాయిలోనైనా సరే కొన్ని ప్రాంతాల్లో విప్లవపార్టీల చేతుల్లోకూడా అధికారం ఉంది. అక్కడ వాళ్ళు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. కాబట్టి రెండు పవర్‌సెంటర్స్ అయిపోయాయి. వాళ్ళు అధికారాన్ని వదులుకోరు.. వీళ్ళూ అధికారాన్ని వదులుకోరు. మీరెన్ని సామాజిక, ఆర్థిక సంస్కరణలైనా తీసుకురండి ఈ పవర్ సెంటర్స్ ఇలాగే కొనసాగుతాయి. ఈ యుద్ధం కూడా ఇలాగే యేదో ఒక పవర్ సెంటర్ పూర్తిగా నిర్మూలనమయ్యేంతవరకు కొనసాగుతూనే వుంటుంది. ఇట్స్ ఎ గేమాఫ్ పవర్ పాలిటిక్స్...!!" అన్నాడు అజయ్ కుమార్.

"భూసంస్కరణలు సక్రమంగా అమలు జరిగి, గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య అగ్రవర్ణాల ఆధిపత్యం పోయి, సామాజిక అణచివేత పూర్తిగా తొలగించబడితే... అందరికీ సమాన అవకాశాలేర్పడితే ఈ సమస్య పోదంటారా?"

"చచ్చిపోయినా బర్రె పగిలిపోయిన కుండెడు పాలిస్తుంది అన్నట్టుగా ఉంది మీరు చెప్పేది - అలాంటి సమాజం పుస్తకాల్లో తప్ప నిజంగా ఏర్పడదు. ఈ సమస్యాతీరదు. రెండిట్లో ఏదో ఒక పవర్ సెంటర్ ఫినిష్ అయితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదు. ఇప్పట్లో ఏదీ ఫినిష్ కాదు. కాబట్టి ఈ పరిస్థితి ఇలా కొనసాగుతూనే ఉంటుంది. ప్రజలు డీసెన్సిటైజ్ అయిపోయి ఈ యుద్ధానికి దూరంగా ఉండాలని. ప్రయత్నిస్తూ ఎవరిదారిలో వాళ్ళు వెళ్లిపోతున్నరు. ఎవడికి చేతనైనంతవరకు వాడు ఈ వ్యవస్థను ఉపయోగించుకుంటూ తన భార్యాపిల్లల్ని పోషించుకుంటే చాలనుకుంటున్నరు. అట్లాంటి జనరేషన్ రోజురోజుకు పెరిగిపోతాంది. న్యాయం, ధర్మం, సమానత్వం, సాంఘిక న్యాయం, ఎవడికీ అక్కర్లేని పడికట్టు రాళ్ళయిపోయినయి" అన్నాడు అజయ్‌కుమార్.

"నా కంటే ఎక్కడ మీరే ఈ సమాజాన్ని స్టడీ చేసింద్రు.... చేస్తున్నరు కాబట్టి మీరు చెప్పిందే నిజమేమొ అనిపిస్తాంది" అన్నాడు పురుషోత్తం.

వాళ్ళిద్దరూ అలా చాలాసేపు చర్చించుకుంటూ ఉండిపోయారు.

## 12

యుద్ధం క్రమంగా తీవ్రతరమైంది.

రాజ్యం తన పూర్తిబలాన్ని రంగంలోకి దింపింది.

జంబూ ద్వీపపాలకులు త్రిలింగద్వీప పాలకులకు పూర్తి సహకారాన్ని అందించారు. పెద్ద ఎత్తున సైనిక బలగాల్ని త్రిలింగ ద్వీపంలోకి పంపించారు. రకరకాల కొత్త సైనిక బలగాల్ని సృష్టించారు. రకరకాల కొత్త ఆయుధాల్ని సృష్టించారు. క్రాంతికారులన్న అనుమానం ఎవరి మీద కల్గితే వాళ్ళను ఊచకోత కోయడం మొదలెట్టారు. క్రాంతికారులకు స్థావరాలనుకున్న గ్రామాల మీదపడి ప్రజల్ని భీతావహుల్ని చేశారు. క్రాంతికారులకు ఆశ్రయమిచ్చారనుకున్నవాళ్ళ ఇళ్ళను తగులబెట్టారు. కూలగొట్టి నేలమట్టం చేశారు. అనుమానం కల్గిన యువకులందర్నీ పట్టుకొచ్చి రక్షకభట నిలయాల్లో బంధించి చిత్రహింసలు పెట్టారు. ఎన్‌కౌంటర్ల పేరిట ఎందర్నో హతమార్చారు. క్రాంతికారుల నడ్డివిరిచేశామన్నారు. క్రాంతికారుల్ని భూస్థాపితం చేశామన్నారు.

కానీ భూస్థాపితం చెయ్యబడిన క్రాంతికారులు విత్తనం భూమిని చీల్చుకుని మళ్ళీ మొలిచినట్టుగా మళ్ళీ మొలిచారు. చెట్టు చెట్టుకూ, పుట్టపుట్టకూ వాళ్ళే కనిపించారు. వాళ్ళూ శత్రువర్గాన్ని మట్టుబెట్టటానికి కొత్తకొత్త పద్ధతుల్ని కనిపెట్టారు. కొత్తకొత్త ఆయుధాల్ని సమకూర్చుకున్నారు. మందుపాతరల్ని పేల్చారు. జెల్లెటిన్ స్టిక్స్‌ని ఉపయోగించారు. ఆర్.డి.ఎక్స్‌ని వాడారు. ఇక్కడ మునిగి ఎక్కడో తేలారు. మైదానాల్ని విడిచి అడవుల్లో తేలారు. వాళ్ళు ఎన్నుకున్న ప్రదేశాల్లో, వాళ్ళు ఎన్నుకున్న టైమ్‌లో, వాళ్ళు ఎన్నుకున్న ఆయుధాల్తో శత్రువును దెబ్బలాడారు.

చాలామంది క్రాంతికారులు లొంగిపోతున్నారని రక్షకభటులు ప్రకటించడం మొదలెట్టారు. ప్రతిరోజా టీ.విల్లోనూ, వార్తా పత్రికల్లోనూ లొంగిపోయిన క్రాంతికారుల్ని చూపించారు. వాళ్ళతో తమకు క్రాంతికారుల మీదా, క్రాంతికారులు అనుసరిస్తున్న పద్ధతులమీదా నమ్మకం పోయిందని చెప్పించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోదామని నిర్ణయించుకున్నామనీ, త్వరలోనే ఇంకా చాలామంది క్రాంతికారులు లొంగిపోతారనీ వాళ్ళు చెప్పారు. లొంగిపోయిన క్రాంతికారుల పునరావాసం కోసం ఏలిన వారు చాలా పెద్దమొత్తంలో డబ్బు ఖర్చుపెట్టడం మొదలెట్టారు. ఓ క్రాంతికారుడి తలమీద రెండు లక్షల బహుమానాన్ని ప్రకటిస్తే, ఆ క్రాంతికారుడు లొంగిపోయినప్పుడు ఆ రెండు లక్షల్ని అతడి పునరావాసం కోసం ప్రభుత్వం అతనికే ఇవ్వడం మొదలెట్టారు. దాంతో లొంగిపోతున్న వాళ్ళ సంఖ్య పెరగసాగింది. వాళ్ళంతా మాజీలుగా మారిపోయి - రక్షకభటుల కనుసన్నల్లో మెదలసాగారు.

ఒకవేపు లొంగిపోతున్న వాళ్ళ సంఖ్య పెరిగిపోతూనే వుంది. మరోవైపు కొత్తగా క్రాంతికారుల్లో భర్తీ అవుతున్నవాళ్ళ సంఖ్య కూడా పెరుగుతూనే వుంది. కొత్తగా భర్తీ అవుతున్న వాళ్ళందరూ పాతికేళ్ళలోపు యువకులే. టెన్త్‌వరకో, ఇంటర్మీడియెట్ వరకో చదివిన వాళ్ళే. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వాళ్ళే... సమాజాన్ని మరమ్మత్తు చేద్దామన్న అభినివేశంతో బయల్దేరిన వాళ్ళే... దోపిడీకి గురై పేదరికంతో చచ్చేకంటే పోరాటంలో చావడమే ఎన్నోరెట్లు గొప్ప అన్న ఆవేశంతో పొంగిపొర్లే వాళ్ళే. విప్లవానికి చావులేదు. విప్లవం వర్థిల్లాలి అన్న నినాదాన్ని తమ రక్తంలో జీర్ణించుకున్న వాళ్ళే... నేను సైతం విప్లవాగ్నికి సమిధనవుతాననుకొని ముందు కొచ్చినవాళ్ళే -

ఈలోగా త్రిలింగ ద్వీపంలో సార్వత్రిక ఎన్నికల జరగబోతున్నట్టుగా ప్రకటన వెలువడింది. దాంతో పెద్ద పార్టీలతో బాటు చిన్నాచితక రాజకీయపార్టీలన్నీ ఎన్నికల్లో పోటీ చెయ్యడమన్న లక్ష్యం వైపు తమ దృష్టిని కేంద్రీకరించాయి.

"ఈ బూటకపు ఎన్నికల్ని బహిష్కరించండి" అంటూ క్రాంతికారులు అనేక గ్రామాల్లో వాల్‌పోస్టర్లని అంటించారు.



జరిగినకథ : పోలీస్ అధికారి జితేందర్‌రెడ్డిని రైల్వే స్టేషన్లో ఓ అజ్ఞాత వ్యక్తి కాల్చి చంపుతాడు. ఓ వైపు శవయాత్ర జరుగుతుండగా మరోవైపు ప్రజాబంధుగా పేరుబడ్డ డాక్టర్ రఘువీర్ క్లినిక్‌లోకి ఇద్దరు ఆఘంతకులు చొరబడి ఆయనపై గుళ్ళు కురిపిస్తారు. రఘువీర్ మరణిస్తాడు. ఈ హత్యపై యూనివర్శిటీలో పెద్ద చర్చ జరుగుతుంది. మరోవైపు రావులపల్లి అనే గ్రామంలో పంచాయితీ బోర్డుకు ఎన్నికలు దగ్గరపడతాయి. వీరస్వామి, మురహరిరావుల మధ్య పోటీ తీవ్రంగా వుంటుంది. వీరస్వామి అంచనాలను తలకిందలు చేస్తూ మురహరిరావు ఎన్నికల్లో గెలిచి సర్పంచ్ అవుతాడు. వీరస్వామి వెళ్లి క్రాంతికారుల్లో కలుస్తాడు. దళనాయకుడై వచ్చి మురహరిరావుని ప్రజాద్రోహిగా ప్రకటించి బెదిరిస్తాడు. కొన్నాళ్ళకు మురహరిరావు హత్య జరుగుతుంది. అనంతారం గ్రామ సర్పంచ్ ముత్యంరావును కూడా క్రాంతికారులు హత మారుస్తారు. సీతంపేట దేశ్‌ముఖ్ కరుణాకరరావు దగ్గర శేరీదార్‌గా పనిచేసే వెంకటాద్రి, దేశ్‌ముఖ్ పొలంలో పిడకలు దొంగిలించిందని లచ్చయ్య భార్య ముత్తమ్మకి 50 దెబ్బల శిక్ష విధించాడు. తల్లికి జరిగిన అవమానం చూసి యాదయ్య లోలోపల రగిలిపోతాడు. యాదయ్య తమ్ముడితోసహా క్రాంతికారులతో కలిసిపోయాడు. వెంకటాద్రిని ఎవరో హత్య చేశారు. బెదిరింపులు కారణంగా కరుణాకరరావు పట్టణానికి మకాం మార్చాడు. వీరాస్వామి ఎన్‌కౌంటర్ తరువాత ఊరికి తరచుగా వచ్చి పోతున్నాడు. కరుణాకరరావు దారుణంగా హతుడవుతాడు. ఆ తర్వాత ఇద్దరు యువకుల ఎన్‌కౌంటర్లు జరుగుతాయి. సుఖేందర్‌రెడ్డి కారుగా పొరబడి నలుగురు యువకులు ఒక అంబాసిడర్ కారుపై కాల్పులు జరుపుతారు. ఆ కారులోని నలుగురు వ్యక్తులు చనిపోతారు. తిమ్మాపురం భూస్వామి శేషయ్య, ఆయన కొడుకులు రవీందర్, నరేందర్, మరో ఇద్దరు ఎమ్మెల్యే మారుతీరావు కూతురి పెళ్ళి కోసం ఆ కారులో వస్తుంటారు. కారు పేలిపోయి మరణిస్తారు. పొరపాటున కారును పేల్చామని క్రాంతికారులు ప్రకటిస్తారు. రాజకీయ కురువృద్ధుడు రామకృష్ణారావును, నాయకుడు రాఘవరెడ్డిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.

మనస్తత్వ విశ్లేషణలో ట్రెండ్‌కి నాంది పలికిన

 విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ.10/-, రెండవ సంపుటి (మార్చి 2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ.15/-

"ఎవ్వరూ ఓటెయ్యొద్దు - ఎవ్వరూ పోటీ చెయ్యొద్దు - పోటీ చేసిన వాళ్ళనూ, ఓటేసిన వాళ్ళనూ చాలా కఠినంగా శిక్షిస్తామ"ని కూడా క్రాంతికారులు ప్రకటించారు. ఓటేసిన వాళ్ళ కాళ్ళూ చేతులూ విరిచేస్తామని వాల్‌పోస్టర్లు వేశారు.

క్రాంతికారులు ఎన్నికల్లో పాల్గొన్నవాళ్ళను శిక్షిస్తామని బెదిరించవచ్చా? ప్రజలు ఎన్నికల్లో పాల్గొనకుండా ప్రజాస్వామ్యం ఎలా మనగల్గుతుందని ప్రముఖ పత్రికలు సంపాదకీయాలు రాశాయి.

ప్రజల చేత బలవంతంగా ఓటేయించడం ఎంత తప్పో ఓటేస్తే శిక్షిస్తామని చెప్పడం కూడా అంతే తప్పని కొందరన్నారు.

"ఓటేసిన వాళ్ళను శిక్షిస్తామంటే మాత్రం తప్పేముంది. డబ్బులిచ్చి, సారానంచులిచ్చి ఓటేయించుకోవడం సర్వసాధారణమై పోయినపుడు బుద్ధున్న వాడెవడైనా ఓటేస్తాడా? ఇంత భ్రష్టుపట్టిపోయిన ఎన్నికల్ని బహిష్కరించ మంటే తప్పేముంది?" అన్నారు విప్లవాభిమానులు.

ఎవరేమనుకున్నా ఎన్నికల్లో పోటీచేసే వాళ్ళ సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది - ఒక్కో సీటుకు పది, పదిహేను, ఇరవైమంది దాకా నామినేషన్లు వేశారు - పెద్ద పార్టీల్లో పార్టీ టికెట్ కోసం బ్రహ్మాండమైన ప్రయత్నాలు జరిగాయి. టికెట్లు దొరకని వాళ్ళు పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరారు. వేరే పార్టీ నుండి కూడా టికెట్టు దొరక్కపోతే, ఇండిపెండెంట్లుగా పోటీ చేశారు. కులాన్ని బట్టి, మతాన్ని బట్టి, ధనాన్ని బట్టి, బంధుత్వాలను బట్టి పెద్దపార్టీల వాళ్ళు టికెట్లను కేటాయించారు. హత్యలు చేసిన వాళ్ళకు, అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డ వాళ్ళ కెందరికో టికెట్లు దొరికాయి - టికెట్ల పర్వం ముగియడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.

ఎన్నికల్లో పోటీ చేస్తున్న వాళ్ళందరికీ గన్‌మెన్లనిచ్చారు. చుట్టూ గన్‌మెన్లను పెట్టుకొని అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి "రాజువెడలె రవితేజములలరగ... కుడి ఎడమల భుజకీర్తుల మెరియగ..." అన్నట్టుగా ఎంతో ఆర్భాటంగా, అట్టహాసంగా బయల్దేరారు - వాళ్ళవెంట ఎన్నో జీపులు, ట్రాక్టర్లు, కార్లు, ఆటోలు, మోటారు సైకిళ్ళు, స్కూటర్లు బయల్దేరాయి. అడపాదడపా క్రాంతికారులు ఎన్నికల ప్రచారానికి ఉపయోగించబడ్తున్న జీపులనూ, కార్లనూ, ట్రాక్టర్లనూ తగులబెడ్తూనే ఉన్నారు. ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్న పార్టీ కార్యకర్తల కాళ్ళూ, చేతులూ విరగ్గొడ్తూనే వున్నారు. అయినా ఎన్నికల ప్రచారం ఆగిపోలేదు. ఎన్నికల కోసం ఎవ్వరూ చెయ్యాల్సిన పనుల్ని వాళ్ళు చేస్తూనే ఉన్నారు. ఒక వైపు డబ్బు మరో వైపు సారా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూనే ఉన్నాయి. పార్టీల నాయకులకూ, కార్యకర్తలకూ ఈ ఎన్నికలు ప్రతి ఆరునెల్లకోసారి వస్తూనే ఉండాలని పించింది. కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో అభ్యర్థులు ఓట్లడుగుతూనే ఉన్నారు. మేం గెలిస్తే ఆకాశంలో వున్న చందమామను తెచ్చి మీ చేతిలో పెడ్తామని, మీ జీవితాల్ని నందనవనాలుగా మార్చేస్తామని వాగ్దానాలు గుప్పిస్తూనే వున్నారు. బూటకపు ఎన్నికల్ని బహిష్కరించండన్న ప్రచారం ఒకవైపు, మీ ఓటు హక్కును వినియోగించుకొని, మీ కిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోండన్న ప్రచారం మరోవైపు సాగుతూనే ఉన్నాయి.

ఈసారి ఎన్నికల్లో అధికారంలో ఉన్న కురంగేయుల పార్టీ ఓడిపోవడం ఖాయమనీ, ప్రతిపక్షంలో ఉన్న ప్రాంతీయపార్టీ గెలవడం ఖాయమనీ ప్రముఖ పత్రికలన్నీ రాయడం మొదలెట్టాయి. కొన్ని పత్రికలు ఓటర్ల అభిప్రాయసరళిని తెలుసుకోవడం కోసం "ఒపీనియన్ పోల్స్" నిర్వహించాయి. ఆ ఒపీనియన్ పోల్స్ కురంగేయుల పార్టీ ఈసారి ఘోరమైన పరాజయాన్ని ఎదుర్కోబోతున్నదని తేల్చాయి. దాంతో ఆ వార్త పత్రికకు గిరాకీ హెచ్చింది. మరో పత్రిక కూడా ఒపీనియన్ పోల్స్‌ని నిర్వహించి కొద్ది మెజారిటీతో కురంగేయుల పార్టీ మళ్ళీ అధికారంలోకొస్తుందని ప్రకటించింది.

రేడియోల్లో, టీ.వీ.ల్లో, వార్తాపత్రికల్లో.. గోడల మీద, కొండలమీద, సినిమాహాల్స్‌లో.. ఎక్కడ చూసినా ఎన్నికల సంరంభమే. అభ్యర్థులు ప్రాణాలొడ్డి పోరాడటం మొదలెట్టారు. ఎన్నికల సంరంభం యుద్ధ వాతావరణాన్ని తలపింపచేసింది - యుద్ధమైనా, ఎన్నికలైనా అధికారం కోసమేనని అందరికీ తెలుసు!... ఎన్నికల్లో గెలిచినవాడి చేతిలోకి అధికారం వస్తుంది - అధికారం వస్తే అన్నీ వస్తాయి.

ఎన్నికల తేది దగ్గర పడ్తున్న కొద్దీ ఎన్నికల వేడి తారాస్థాయిని చేరింది. చాలా గ్రామాల్లో ఇరుపక్షాల వాళ్ళు కొట్లాటకు దిగారు - చాలామంది తలలుపగిలాయి. కాళ్ళు



చేతులు విరిగాయి - కొందరి ప్రాణాలు పోయాయి.

జనం మాత్రం ఎన్నికల్లో ఇట్లాంటివి మామూలేనని వాటిని పెద్దగా పట్టించుకోలేదు - అందరి దృష్టి రేపు ఏ పార్టీ గెలుస్తుంది అన్న దానిమీదే ఉంది - ఎవరు ఎం.ఎల్.ఏ. అవుతారన్న దానిమీదే ఉంది. ఎవరు గెలిస్తే తమకు ఎక్కువలాభమో... ఎవరు గెలిస్తే రేపు తమ పనులవుతాయోనని కొందరు ఆలోచించారు. దేశానికి కల్గే లాభం కంటే స్వలాభాన్ని గురించే ఆలోచించారు.

ప్రతిపక్ష పార్టీవాళ్ళు క్రాంతికారులతో కుమ్మక్కై హింసకు పాల్పడుతున్నారని అధికారంలో ఉన్న పార్టీ ఆరోపించింది. మీరే క్రాంతికారులతో కుమ్మక్కయ్యారని ప్రతిపక్షం ఆరోపించింది. అధికారపార్టీ గెలిస్తే దేశాన్ని ప్రపంచబాంకుకు అమ్మేస్తుందని ప్రతిపక్ష పార్టీవాళ్ళు, ప్రతిపక్షపార్టీ గెలిస్తే దేశంలో ప్రాంతీయశక్తులు, మత శక్తులూ విజృంభిస్తాయని అధికారపార్టీవాళ్ళూ స్టేట్‌మెంట్లిచ్చారు. ఇదంతా చూస్తున్న సామాన్య జనానికి ఇదో పెద్ద ప్రహసనంగా కనిపించ సాగింది. స్వేచ్ఛగా, న్యాయంగా, సక్రమంగా జరిగే ఎన్నికలంటే ఇవేనా అనుకున్నారు వాళ్ళు. ఎన్నికల్లో విజయం సాధించడానికి పార్టీలూ, అభ్యర్థులూ ఎన్ని అక్రమపద్ధతుల్ని, ఎన్ని అవినీతి పద్ధతుల్ని అనుసరించాలో అన్నీ అనుసరించడం ప్రజలు గమనిస్తూనే ఉన్నా చూసీ చూడక ఊరుకుంటున్నారే తప్ప ఇదేమిటని ఎవ్వరూ అడిగిన పాపానికి ఒడిగట్టలేదు.

ఈసారి కూడా సుఖేందర్ రెడ్డి ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. అతని నియోజకవర్గానికి పక్కనే ఉన్న హకీంపేట నియోజకవర్గం నుండి మారుతీరావు పోటీ చేస్తున్నాడు. ఇదివరకటిలాగే ఇప్పుడు కూడా ఈ ఇద్దరు అభ్యర్థులు ఒకరికొకరు ఎన్నోవిధాలుగా తోడ్పడ్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వీళ్ళిద్దరికీ ఈసారి కూడా గెల్చే అవకాశాలు దండిగానే ఉన్నాయని పత్రికలవాళ్ళు, పరిశీలకులు అంచనావేశారు. సుఖేందర్‌రెడ్డి మీద ఇదివరకే హత్యా ప్రయత్నం జరిగింది. కాబట్టి అతనికి చాలా పెద్దఎత్తున, సెక్యూరిటీని ఏర్పాటు చేశారు - ఆయన ఎక్కడకెళ్ళినా ఆయన చుట్టూ అభేద్యమైన రక్షణవలయాన్ని ఏర్పాటు చేశారు.

ఎన్నికలింకో వారం రోజులున్నాయనగా ఓరోజు సుఖేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి బయల్దేరాడు. ఈసారతడువెళ్తున్నది క్రాంతికారులకు నిలయమైన గ్రామాలని చెప్పబడే గ్రామాలు కాబట్టి అతని సెక్యూరిటీని యింకా పకడ్బందీగా రూపొందించారు. అతని కారుకు ముందో పోలీస్‌వ్యాన్, వెనకో పోలీస్‌వ్యాన్.... ఆ రెండు వ్యాన్లనిండా రైఫిళ్ళు ధరించిన సీ.ఆర్.పి.ఎఫ్ జవాన్లు... అతడు వెళ్తున్న గ్రామాల్లోకి ముందే పోలీసుపార్టీని పంపించడం. మఫ్టీలో ఉన్న ఇంటెలిజెన్స్ వర్గాల వాళ్ళు వెళ్ళడం.. మొదలైన జాగ్రత్తలన్నీ తీసుకున్నారు.

సుఖేందర్‌రెడ్డి కారు దేశరాజధానిని మల్లంపల్లి అనే టౌన్‌తో కలిపే ప్రధాన రహదారిగుండా వెళ్తున్నది. అతని కారుకు ముందో వ్యాన్, వెనకోవ్యాన్, ఇంకా ఎన్నో అతని అనుచరుల కార్లు, జీపులు వెళ్తున్నాయి. రోడ్డు పక్కనే ఉన్న ప్రతి గ్రామంలోనూ ఈ వాహనాలన్నీ ఆగుతున్నాయి. సుఖేందర్‌రెడ్డి కారు దిగి రోడ్డు పక్కనే ఏర్పాటు చెయ్యబడిన గ్రామ సభలో కాస్సేపు మాట్లాడి, ఆ ఊర్లోని ముఖ్యుల్నందర్నీ కలిసి మళ్ళీ కారెక్కుతున్నాడు. అతని వాహనం కదలగానే మిగతా వాహనాలన్నీ కదులుతున్నాయి. సుఖేందర్‌రెడ్డి ప్రతి సమావేశంలోనూ ఈసారి కూడా ప్రజలు తనను గెలిపించాలనీ, తన పార్టీ మాత్రమే ఈ దేశాన్ని ఒక్క త్రాటి మీద నడిపించగల్గుతుందనీ, ప్రతిపక్ష పార్టీవాళ్ళు చేస్తున్న బూటకపు వాగ్దానాల్ని నమ్మవద్దనీ, ఆ వాగ్దానాల్లో ఒక్కదాన్ని కూడా వాళ్ళు అమలు పర్చలేరనీ, తానిదివరకు ఆ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాననీ, ఈసారి గెలిపిస్తే ఇంకెంతో చేస్తానని చెప్పి కారెక్కేవాడు. ఆయన అనుచరులేమో ఈసారి సుఖేందర్ రెడ్డిని గెలిపిస్తే ఆయన తప్పనిసరిగా మంత్రి అవుతాడనీ, ఆయన మంత్రయితే ఈ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని, కాబట్టి తప్పనిసరిగా మీరు ఈసారి కూడా సుఖేందర్ రెడ్డినే గెలిపించాలని చెప్పారు.

ఇలా ఆ రోజు ఏడెనిమిది గ్రామాల్లో రోడ్డు పక్కనే ఏర్పాటు చెయ్యబడిన ఎన్నికల సమావేశాల్లో పాల్గొనటం పూర్తిచేసుకునేటప్పటికి రాత్రి తొమ్మిది గంటలయ్యింది. ఈ రోజుకిక ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నాడు సుఖేందర్‌రెడ్డితో వస్తున్న అతని రాజకీయ మిత్రుడు కోదండరామారెడ్డి.

కోదండరామారెడ్డి సుఖేందర్ రెడ్డికి కుడి భుజమని ఆ ఏరియాలోని రాజకీయ పరిశీలకులు చెబుతుంటారు. కోదండరామారెడ్డి ఆ నియోజకవర్గంలోని రేపాక మండలానికి అధ్యక్షుడు. ప్రతిసారీ సుఖేందర్‌రెడ్డికి ఆ మండలంలోనే పదిపదిహేను వేల ఓట్ల ఆధిక్యత వస్తుంటుంది. కోదండరామారెడ్డి కారణంగానే రేపాక మండలంలో సుఖేందర్‌రెడ్డికి అన్ని ఓట్ల ఆధిక్యత లభిస్తుంటుందనీ, ఆ ఒక్క మండలంలో వచ్చిన ఆధిక్యత కారణంగానే ఆయన గెలుస్తుంటాడనీ, కోదండరామారెడ్డే లేకపోతే సుఖేందర్ రెడ్డి యే ఒక్క ఎన్నిక కూడా గెలిచేవాడు కాడనీ ఆ ఏరియా ప్రజలు చెప్పుకుంటారు.

"రాత్రి తొమ్మిది దాటింది. ఈ రోజుకిక ప్రచారాన్ని ముగిద్దాం" అన్నాడు కోదండరామారెడ్డి.

"ములకలపెల్లికి పోకపోతెట్ల? ఈ రోడ్డు మీదున్న ఊర్లల్ల అదే ఆఖరిది కదా... ములకలపెల్లిని ఇప్పుడే కవర్ చేయకపోతే రేపు మల్ల ఇంత దూరం రావాలె" అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

"అది నిజమేగని టైమ్ చూడు ఎంతయ్యిందో. పొద్దట్నించి తిరిగి తిరిగి అందరు యాష్టకొచ్చింద్రు... ములకలపెల్లి సంగతి రేపు చూసుకుందాంగని ఇప్పుడైతె మల్లంపెల్లికిబోయి జర రెస్ట్ తీసుకుందాం పాండ్రి" అన్నాడు కోదండరామారెడ్డి.

"ఇప్పుడు యేమంత టైమయ్యిందని తొందర పడ్తున్నవు. తొమ్మిదంటె పెద్దటైమా? నిన్న పన్నెండింటిదాక తిరుగుతనే ఉన్నం కదా!" అన్నాడు సుఖేందర్ రెడ్డి.

"నిన్న తిరిగిన ఊళ్ళు, ఈ ఊళ్ళు ఒక్కటేనంటరా? నిన్న తిరిగిన ఊళ్ళల్ల యేం భయంలేదు. ఎంత రాత్రిదాక తిరిగినా యేం కాదు... కని ఇవ్వాల్టి ఊర్లు చాలా ఖతర్‌నాక్ ఊర్లు... ఇదంతా అడివి రాజ్యం. చీకటిదొరల రాజ్యం. ఈ ఏరియాల ఇంత రాత్రిదాక ఉండుడే తప్పు" అన్నాడు కోదండరామారెడ్డి.

"వాళ్ళ బొందలే... వాళ్ళేం జేస్తరు? ఇంత పెద్ద సెక్యూరిటీ ఉన్నంక వాళ్ళేం జెయ్యలేరు. అందులోఇది నేషనల్ హైవే. ఎప్పుడూ చాలా రద్దీగా ఉండే రోడ్డిది. ఏంగాదు. ములకలపెల్లి దాక పొయ్యొద్దాం... మన వాళ్ళకు మనం యేడింటివరకే అక్కడికొస్తమని చెప్పినం కూడా... ఓ అరగంటలో ఆ సభ కూడా ఖతం జేసుకొని వద్దాం..." అన్నాడు సుఖేందర్ రెడ్డి.

"యేంగాకపోతే మంచిదె... పొయ్యొద్దాం పాండ్రి... మీ ఇష్టాన్నెందుకు వద్దంట..." అన్నాడు కోదండరామారెడ్డి.

వాహనాలన్నీ ములకలపెల్లికి బయిల్దేరాయి. ములకలపెల్లి అక్కడికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చుట్టూ దట్టమైన అడవి. మధ్యలో వాహనాల లైట్ల వెలుగులో తళతళ మెరుస్తూ చక్కగా సాగిపోతున్న నల్లటి రాక్షసబల్లి లాంటి రోడ్డు. ఒక వాహనానికి రెండో వాహనానికి మధ్య పది పదిహేను గజాల ఎడం మాత్రమే ఉంది. కొంచెం దూరంలో రోడ్డు మీద ఓ కల్వర్టు కనిపించింది. ముందు వెళ్తున్న పోలీసు వ్యాన్ ఆ కల్వర్టు దాటింది. సుఖేందర్ రెడ్డి కూర్చున్న కారు కూడా ఆ కల్వర్టు దాటుతోంది. సరిగ్గా అప్పుడు... సుఖేందర్ రెడ్డి కారు వెనక వస్తున్న పోలీసు వ్యాన్ ఆ కల్వర్టు మీదకొచ్చినప్పుడు... ఢాం..ఢాం..ఢాం..ఢాం.. అంటూ దిక్కులు పెక్కటిల్లేలా చాలా శక్తివంతమైన బాంబులు పేలిన శబ్దాలతో ఆ అడవంతా అతలాకుతలమైపోయింది. కల్వర్టు కింద అమర్చబడిన మందుపాతరలు పేలాయని ఆ వాహనాల్లో ఉన్న అందరికీ అర్థమైపోయింది. ఆ కల్వర్టు మీదకు అప్పుడే వచ్చిన పోలీసు వ్యాన్ ముక్కలు ముక్కలైపోయి ముప్పై అడుగుల పైకెగిరిపోయింది. డ్రైవర్‌తో సహా ఆ వ్యాన్‌లో కూర్చున్న పది మంది సీ.ఆర్.పి.ఎఫ్. జవాన్ల శరీరాలు కూడా వేలకొద్ది ముక్కలుగా చీల్చబడి వ్యాన్‌తోపాటే పైకెగిరి రోడ్డుకిరువైపులా చెల్లాచెదరై పడిపోయాయి. రోడ్డు మీద పెద్దగొయ్యి ఏర్పడింది... గొయ్యి లోపలున్న వైర్లు రోడ్డు పక్కనున్న చెట్ల పొదలదాకా సాగినట్టు, ఆ చెట్ల వెనక ఉన్న ఎవరో ఆ వైర్ల ద్వారా కల్వర్టుకిందున్న మందు పాతరల్ని పేల్చేసినట్టు అందరికీ అర్థమైంది.

యేం జరిగిందో తెలుసుకున్న ముందు వెళ్తున్న వ్యాన్‌లోని సీ.ఆర్.పి.ఎఫ్. జవాన్లు వెంటనే వ్యాన్‌లోంచి కిందకు దిగి పొజిషన్స్ తీసుకొని చెట్లల్లోకి కాల్పులు జరపడం మొదలెట్టారు. అటువైపు నుండా కూడా కాల్పులు ప్రారంభమయ్యాయి. కన్నుమూసి తెరచేటంతలోనే ఎంతో ప్రశాంతంగా ఉన్న ఆ ప్రదేశం ఓ భయంకరమైన రణక్షేత్రంగా మారిపోయింది.

కాస్సేపట్లోనే అటువేపు నుండి కాల్పులు ఆగిపోయాయి. అక్కడున్నవాళ్ళు పారిపోవడమో లేక ప్రాణాలు కోల్పోవడమో జరిగి ఉంటుందని సీ.ఆర్.పి.ఎఫ్. జవాన్లు అనుకున్నారు. దాంతో వాళ్ళు కూడా కాల్పులు ఆపేశారు. కానీ వాళ్ళెవరూ చనిపోయిన జాడలు కనిపించలేదు.

వెంటనే సుఖేందర్‌రెడ్డి కారు నడుపుతున్న డ్రైవర్ కారును వెనక్కి తిప్పి మల్లంపల్లివైపు వేగంగా పరిగెత్తించాడు. మిగతా వాహనాలన్నీ సుఖేందర్‌రెడ్డి కారును అనుసరించాయి. సుఖేందర్‌రెడ్డి మరోసారి బతికి బయటపడ్డాడు. కానీ అతన్ని బతికించడానికి బయిల్దేరిన ఇరవైమంది సీ.ఆర్.పి.ఎఫ్. జవాన్లలో పదిమంది జవాన్లు తమ ప్రాణాల్ని కోల్పోయారు.

తెల్లవారేలోగా అక్కడికి మరికొన్ని పోలీసు బలగాలు చేరాయి. పత్రికా విలేఖర్లు, రాజకీయ నాయకులు, మంత్రులు, స్వచ్ఛంద సంస్థలు నడిపేవాళ్ళు, మందుపాతరల్ని స్టడీ చేసే నిపుణులు... ఎందరెందరో అక్కడికి చేరుకున్నారు. చిన్న చిన్న ముక్కలుగా మారిపోయిన ఆ జవాన్ల శరీరభాగాల్ని చూస్తోంటే అందరి గుండెలు చెరువులైపోయాయి. వేలవేల శకలాలుగా మారిపోయిన ఆ శరీర భాగాల్ని చూస్తోంటే వాళ్ళ శరీరాలు గగుర్పొడచాయి. తలలొకచోట, చేతులొకచోట, కాళ్ళొకచోట, మొండాలొకచోట, గుండెలొకచోట, పేగులొకచోట, మెదళ్ళొకచోట, కార్జాలొకచోట చెల్లాచెదరై పడిపోయాయి. ఆ పచ్చటి చెట్లమధ్య ఎర్రటి రక్తపు చారలతో కనిపిస్తున్న ఆ శరీర శకలాలు సర్రియలిస్టు పెయింటర్ సాల్వడార్‌డాలీ వేసిన పెయింటింగ్‌లా కనిపించాయి. చనిపోయిన ఆ పదిమంది శరీరాల్లోని ఆ భాగాల్ని యే భాగం ఎవరి

సుప్రసిద్ధకలం - మూడు దశాబ్దాల కల్లోల తెలంగాణా జీవితంపై - వెలువరిస్తున్న ఆలోచనాత్మక సీరియల్

సం॥ చందా రూ.180/- ; 5 సం॥ చందా రూ.800/- ; అడ్రసు :12-5-33/2, విజయపురి కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-17. ☎ 7007053, సెల్ నెం.9848019076

శరీరానిదో ఎవ్వరూ చెప్పలేకపోయారు.

చనిపోయిన ఆ సీ.ఆర్.పీ.ఎఫ్. జవాన్లు ఎక్కడివాళ్ళో, ఎవరు కన్నబిడ్డలో, ఎవర్ని జీవిత సహధర్మచారిణులుగా చేసుకున్నవాళ్ళో, యే పిల్లల తండ్రులో అక్కడ గుమిగూడిన వాళ్ళకెవరికీ తెలియదు. కేవలం బతుకు తెరువు కోసమే వాళ్ళీ ఉద్యోగం చేస్తూ ఇక్కడికొచ్చి నేలకూలారని మాత్రం అందరికీ తెలుసు.

ఆ మర్నాడు ఉదయమే అన్ని పత్రికల్లోనూ "క్రాంతికారుల మందుపాతరలకు పదిమంది సీ.ఆర్.పీ.ఎఫ్. జవాన్ల బలి. తృటిలో తప్పించుకున్న సుఖేందర్‌రెడ్డి. రక్తసిక్తమైపోయిన త్రిలింగద్వీపం. రణరంగంగా మారిన ఎన్నికల రంగం'' అన్న పతాకశీర్షికలతో ఎర్రటి తాటికాయలంత అక్షరాలతో ఈ వార్త ప్రచురించబడింది. రక్తసిక్తమైపోయిన జవాన్ల శరీర భాగాల ఫోటోల్ని కూడా ప్రచురించాయి. ఈ భయానక దృశ్యాల్ని టీవీల్లోనూ చూపించారు.

"కేవలం వాళ్ళ ఉనికిని చాటుకోవడానికే వాళ్ళీ ఘాతుకానికి పాల్పడ్డారు. ఇది అత్యంత హేయమైన చర్య. యే నాగరిక సమాజం కూడా మందుపాతరల్ని పేల్చడం లాంటి దుశ్చర్యలకు పాల్పడకూడదు. యే నాగరిక సమాజం కూడా ఇలాంటి అమానుష చర్యల్ని సహించకూడదు" అన్నాడు త్రిలింగద్వీపాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి.

"కేవలం పొట్టకూటికోసం సీ.ఆర్.పీ.ఎఫ్. జవాన్లుగా పనిచేస్తున్నవాళ్ళను మందుపాతరలతో పేల్చెయ్యడం అన్యాయం. పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్ల కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి'' అన్నారు పౌరహక్కుల సంఘాలవాళ్ళు.

"ఒక్క సుఖేందర్‌రెడ్డిని చంపబోయి ఇంతమంది అమాయకుల్ని హతమార్చడం చాలా అన్యాయం. మందుపాతరల్ని పేల్చడం పిరికివాళ్ళ చర్య. ఇందుకు వాళ్ళు చాలా భారీమూల్యాన్ని చెల్లించక తప్పదు. దొంగచాటుగా పదిమందిని చంపినంత మాత్రాన పోలీసుల నైతిక స్థైర్యం దెబ్బతింటుందనుకోవడం చాలా పొరపాటు. క్రాంతికారుల్ని ఉక్కుపాదంతో అణిచేస్తాం" అన్నారు పోలీసు వర్గాలవారు.

"మా కార్యకర్తలు చేసిన చిన్న పొరపాటు వల్ల... కొన్ని సెకండ్లముందే మీటనొక్కడం వల్ల ప్రజాద్రోహి సుఖేందర్‌రెడ్డి మరోసారి తప్పించుకున్నాడు. కానీ పాతాళలోకంలో దాక్కున్నా సుఖేందర్‌రెడ్డిని వదిలేది లేదు. సుఖేందర్‌రెడ్డినే కాదు. అతనికి అన్ని విధాలా సహకరిస్తున్న అతని అనుచరుల్ని, అతని బంధువుల్ని కూడా వదిలేది లేదని మరోసారి హెచ్చరిస్తున్నాము" అంటూ క్రాంతికారులు స్టేట్‌మెంటిచ్చారు.

"సుఖేందర్‌రెడ్డి ఆయుష్షు చాలా గట్టిది. అతని మీద జరిగిన ఈ రెండో హత్యా ప్రయత్నం కూడా విఫలమైపోయింది. అతన్ని బతికించడం కోసం ఇంకెంత మంది చావాల్నో" అన్నాడు ములకలపెల్లిలోని ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న ముకుందరావు.

"అసలీ సుఖేందర్‌రెడ్డి లాంటోళ్ళు ఎన్నికలల్ల పోటీ చెయ్యకపోతేంది? ఆయన ప్రాణానికెంతో రిస్క్ ఉందని తెలుసు కదా... అసుంటోడు ఎన్నికలల్ల పోటీ చేసుడంటే ఎంత సెక్యూరిటీ బెట్టాలే. గంత సెక్యూరిటీ బెట్టుకొని ఊరూరు తిరిగి ప్రచారమెట్ల జేసుకుంటడు? అతనికోసం ఎంతమంది చస్తరు? ఆయనకన్నా ఆ బుద్ధుండొద్దా? నా కోసం ఇంతమందిని రిస్కుల బెట్టుడెందుకని ఊరుకోవచ్చు గదా?" అన్నాడు అదే స్కూల్లో పనిచేస్తున్న మరో టీచర్ ప్రభాకర్.

"ఎందుకూరుకుంటడు? పోయేది తన ప్రాణం కాదుకదా. యే శేషయ్యసుంటోళ్ళో, యే సి.ఆర్.పీ.ఎఫ్. జవాన్లో చస్తరుగని సుఖేందర్ రెడ్డసుంటోళ్ళకేం కాదు. ఈయన కోసం శేషయ్యతోపాటు రత్నాల్లాంటి అతని ఇద్దరు కొడుకులు ఖతమైపోయిరి. ఇప్పుడేమో ఎక్కడ్నో పుట్టి, ఎక్కడ్నో పెరిగి, పొట్టకూటి కోసం ఇక్కడికొచ్చిన పదిమంది మెరికలసుంటి పోరగాళ్ళు పులుసులకు బొక్కలేకుంట చచ్చిరి. వాళ్ళను కన్నోళ్ళకు, చేసుకున్నోళ్ళకు వాళ్ళ పీనుగల్ని చూసుకునే ఛాన్సు కూడ లేకుంటపాయె. ఆ కల్వర్టు కింద ఎన్ని బాంబులు పెట్టింద్రో... ఒక్కన్ని చంపేటందుకు వాళ్ళింకెంతమందిని చంపుతరో!" అన్నాడు ముకుందరావు.

"వాళ్ళేమన్న కావాల్నని అట్ల చేస్తున్నరా? పొరపాటయ్యిందని ఒప్పుకుంటున్నరుగదా! ముందో వ్యాన్ వెళ్ళిపోయింది. తర్వాత వైట్ అంబాసిడర్ల సుఖేందర్‌రెడ్డి ఉన్నడని వాళ్ళకు తెలుసు. మీట నొక్కడం కొన్ని సెకండ్లు ఆలస్యం చేసింద్రు. వాళ్ళు మీటనొక్కి బాంబులు పేలేటప్పటికి కారు బయటపడి రెండో వ్యాన్ కల్వర్టు మీదికొచ్చింది" అన్నాడు ప్రభాకర్.

"ఎంతైనా సుఖేందర్‌రెడ్డి ఎన్నికలల్ల పోటీ చెయ్యకపోతెనే బాగుండు" అన్నాడు ముకుందరావు.

"నిజం చెప్పాల్నంటే సుఖేందర్‌రెడ్డి అంత చెడ్డోడేం కాదు... పేదోళ్ళనుగానీ, కింది కులాలోళ్ళనుగానీ దోచుకున్నోడు కూడా కాదు. మనిషికి కొంచెం బీ.పి. ఉన్నట్టుంది. అందుకే నోరు పారేసుకుంటడు. వసపోసిన పిట్టోలె మనసులకేదొస్తె అది మాట్లాడతడు. రాజకీయంల కొచ్చినంకకూడ ఆయనేం చెడిపోలేదు. లంచాలు గించాలు కూడ ఏం తీసుకోడు. ముక్కుకు సూటిగ బొయ్యే మనిషి. ఎక్కువ మాట్లాడి క్రాంతికారుల కంటయ్యిండు. అసలు నన్నడిగితె అసుంటోడు రాజకీయాలకే రావొద్దు" అన్నాడు ముకుందరావు.

"మనం రావద్దంటే వాళ్ళూరుకుంటరా? రాజకీయాలంటే పవర్. ఒకసారి పవర్‌కలవాటు పడ్డోడు ఊరుకుంటడా? పవరంటే ఎవరికి చేదు?" అన్నాడు ప్రభాకర్.

"ఈ ఎన్నికలు... ఈ పగలనక రాత్రనక కుక్కలొతికె తిరుగుడు... కోట్లకు కోట్లు ఖర్చుపెట్టుడు... అంతా పవర్ కోసమే. క్రాంతికారులు కొట్లాడేది పవర్ కోసమే... వీళ్ళు కొట్లాడేది పవర్ కోసమే... వాళ్ళేమో తుపాకీను నమ్ముకున్నరు. వీళ్ళేమో ఓటును నమ్ముకున్నరు" అన్నాడు ముకుందరావు.

వాళ్ళలా చాలా సేపటిదాకా మాట్లాడుకుంటూనే ఉన్నారు.

ఎన్ని దారుణాలు జరిగినా, ఎంతమంది ప్రాణాలు కోల్పోయినా ఎన్నికల ప్రచారం మాత్రం ఆగలేదు. జనం ఎన్నికల్లో ఇవన్నీ మామూలే అన్నట్టుగా ప్రవర్తించారు. ఎన్నికలు జరగాల్సిన రోజున ఎన్నికలు యథావిధిగా జరిగాయి. చెదురుముదురు సంఘటనలు మినహా ఎన్నికలు మొత్తమ్మీద ప్రశాంతంగానే జరిగాయని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కొన్ని చోట్ల అల్లరిమూకల్ని చెదరగొట్టడానికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారనీ, ఎవరూ గాయపడలేదని కూడా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎవ్వరికి చేతనైన చోట వాళ్ళు పెద్ద ఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడ్డారని, డబ్బు, సారా విచ్చలవిడిగా ప్రవహించాయని అనధికార రిపోర్టులు తెలియజేశాయి.

క్రాంతికారులు ఎన్నికల్ని బాయ్‌కాట్ చెయ్యాలని పిలుపిచ్చినా వాళ్ళ స్థావరాలని చెప్పబడే గ్రామాల్లోనే అరవై శాతానికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారనీ, ఇది వాళ్ళకు చెంపపెట్టులాంటిదని పోలీసులు ప్రకటించారు. అయితే క్రాంతికారుల ప్రభావం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అసలు ఓటర్లెవరూ ఓటెయ్యడానికి రాలేదనీ, పోలీసులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు కుమ్మక్కై, పేపర్ల మీద అధికారపార్టీవారి గుర్తు మీద గుద్దేసి బాలట్ బాక్సుల్లో పడేశారని కొన్ని పేపర్లవాళ్ళు రాశారు.

కొన్ని గ్రామాల్లో బాలట్ బాక్సుల్లో ఇంకూ, నీళ్ళు పోశారని, కొన్ని బాలట్ బాక్సుల్ని ఎత్తుకుపోయి బావిలో వేశారనీ, కొన్ని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ముగించుకొని వస్తున్న పోలింగ్ సిబ్బందిని కిడ్నాప్ చేశారనీ... ఇలా రకరకాల అక్రమాలకు క్రాంతికారులు పాల్పడ్డారనీ పోలింగ్ అధికారులు ప్రకటించారు. అలాంటి చోట్ల రీపోలింగ్‌కు ఆర్డరిచ్చారు. రెండు మూడుచోట్ల రెండు పెద్ద పార్టీలవాళ్ళు ఒకరి గుంపుమీదికి మరొకరు బాంబులు విసురుకున్న సంఘటనల్లో ఐదుగురి ప్రాణాలు పోయాయన్న వార్తలు కూడా వచ్చాయి.

ఎన్నికలు జరిగిన మూడు రోజుల తర్వాత ఓట్ల లెక్కింపు జరిగింది. చాలా మంది ఊహించినట్టుగానే అధికారంలో ఉన్న కురంగీయుల పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. ప్రతిపక్షంలో ఉన్న ప్రాంతీయ పార్టీ ఎన్నికల్ని స్వీప్ చేసింది. ఎంతోకాలం అధికారంలో ఉన్న పార్టీ ఈసారి కనీసం ప్రతిపక్ష పార్టీ హోదాను కూడా పొందలేకపోయింది. అధికారంలో ఉన్న పార్టీకి ఇరవై సీట్లు కూడా రాకపోవడం అందర్నీ ఆశ్చర్యపరచింది. ఇంత కాలం ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నాయకునికి గుండెపోటు వచ్చినంత పనయింది. ఈసారి కూడా మీ పార్టీయే గెలుస్తుందని, నువ్వే మళ్ళీ ముఖ్యమంత్రివి అవతావనీ ఆయనకు ఆయన ఆస్థాన జ్యోతిష్కుడు బల్లగుద్ది చెప్పాట్ట! ఈ ఎన్నికల్లో గెలవడం కోసం ఆయన ఎన్నో యజ్ఞాలు, యాగాలు కూడా చేశాట్ట... కాబట్టి రోజా సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నమ్మకమో తనీ ఎన్నికల్లో గెలవడం కూడా అంతే నమ్మకం అనుకున్నాట్ట.

ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆయన ఒక్కో క్షణంలో ఒక్కోలా మాట్లాడాడు.

"డబ్బు సంచుల్నీ, సారా సంచుల్నీ పంచి ప్రాంతీయ పార్టీ ఈ ఎన్నికల్లో గెల్చింది" అన్నాడొకసారి.

"ప్రజల తీర్పును నేను అంగీకరిస్తాను. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. మా పార్టీ ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా వ్యవహరిస్తుంది" అని మరోసారన్నారు.

"మీకసలు ప్రతిపక్ష పార్టీ హోదాయే లభించలేదుగదా" అని విలేఖరులు అడిగితే

"నేనసలు ఈ కుళ్ళు రాజకీయ వ్యవస్థలో ఇమడలేను. ఈ భ్రష్టుపట్టిన రాజకీయాలకు గుడ్‌బై చెప్పేసి నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను" అన్నాడు ఇంకోసారి. ఇలా ఆయన గంటకో రకమైన స్టేట్‌మెంటివ్వడంతో "ఈ ముసిలాయనకు మతి చలించినట్టుంది" అనుకున్నారు పత్రికలవాళ్ళు.

"ఒకసారి అధికారం చెలాయించిన పార్టీ మరోసారి అధికారంలోకి రాదు. భవిష్యత్తులో ఈ Anti-incumbancy factor ఇంకా బలంగా పనిచేస్తుంది" అన్నాడు టీవీలో ఎన్నికల ఫలితాల్ని విశ్లేషిస్తున్న ఓ మేధావి.

"రెండు రూపాయలకే కిలో బియ్యం లాంటి జనాకర్షక పథకాలు, మద్యపానాన్ని నిషేధిస్తామన్న వాగ్దానాలు ఓటర్లని ఎంతగా ప్రభావితం చేశాయో ఈ ఎన్నికలు రెండోసారి రుజువు చేశాయ"ని మరో విశ్లేషకుడన్నాడు.

"ముఖ్యమంత్రిగారి శుష్క వాగ్దానాలతో ప్రజలు విసిగిపోయారు. అందుకే అతని పార్టీని ఓడించి ప్రతిపక్షపార్టీకి పట్టం కట్టారు. ప్రజలు ప్రతిపక్షపార్టీ మీద ప్రేమతో ఆ పార్టీని గెలిపించలేదు. ఇదివరకటి ముఖ్యమంత్రి మీది కోపంతో గెలిపించారు. ఇది ప్రధానంగా యాంటీ-వోట్!" అని తన అమూల్యమైన అభిప్రాయాన్ని ప్రకటించాడు మరో మేధావి.

"ఓటర్లు చాలా తెలివి మీరిపోయింద్రు. ఒకసారి గెలిపించిన పార్టీని మల్ల గెలిపించరు. అట్ల చేస్తేనే పాలకులు వాళ్ళు దగ్గర పెట్టుకొని పనిచేస్తారని ప్రజలు గ్రహించారు" అన్నాడు మరో మేధావి.

"ఒక అత్యంత శక్తివంతమైన పార్టీని, అత్యంత రాజకీయ చాతుర్యం కల్గిన ముఖ్యమంత్రినీ గద్దెదించి మరో పార్టీని, మరో నాయకుని్ని గద్దెక్కించడం... ఇలా శాంతియుతంగా అధికారం చేతులు మారడం ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థలోనే సాధ్యమౌతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో లక్ష లోపాలుండొచ్చు. డబ్బు పంచడం, సారా పంచడం, ఎన్నికల బూతుల్ని ఆక్రమించుకోవడం లాంటి ఎన్ని అక్రమాలైనా జరగొచ్చు. అయినా ఈ ఎన్నికలు స్థూలంగా ప్రజాభిప్రాయాన్ని, ప్రజల మూడ్‌ని ప్రతిబింబిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతోకాలం అధికారంలో ఉన్న అత్యంత శక్తివంతమైన పార్టీని ప్రజలు ఓడించగల్గారంటే ఈ ఎన్నికలు మొత్తమ్మీద స్వేచ్ఛగా, సక్రమంగా జరిగాయని అందరూ అంగీకరించాలి. తమ ప్రయోజనాల్ని కాపాడని పార్టీని ప్రజలు క్షమించరని, వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చని నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. అధికారాలు ఇలా శాంతియుతంగా చేతులు మారడం ప్రజాస్వామ్యం సాధించిన అద్భుత విజయం. ప్రస్తుత తరుణంలో ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం లేనేలేదు. ఇప్పటికైనా క్రాంతికారులీ విషయాన్ని గ్రహించి, హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోయి, బుల్లెట్‌కు బదులు బాలట్‌ను నమ్ముకుంటే సమాజానికెంతో మేలు చేసినవారవుతారు" అంటూ ప్రముఖ పత్రికలన్నీ హితవు చెబుతూ సంపాదకీయాలు రాశాయి.

"ఇవి బూటకపు ఎన్నికలు. ఈ ఎన్నికలు అణగారిన పేదప్రజల్ని ఉద్ధరించవు. డబ్బున్న పెత్తందార్లే ఈ ఎన్నికల్లో గెలుస్తారు. తుపాకి గొట్టం ద్వారానే పేదప్రజలు అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోగల్గుతారు. అప్పుడే వాళ్ళ సమస్యలు తీర్తాయి. కాబట్టి మేమీ బూటకపు ఎన్నికల్ని బహిష్కరిస్తూనే ఉంటాం" అని క్రాంతికారులో స్టేట్‌మెంటిచ్చారు.

ఎన్నికల తర్వాత త్రిలింగద్వీపానికో కొత్తముఖ్యమంత్రొచ్చాడు. నిజానికాయన పూర్తిగా కొత్తవాడేం కాదు. ఇదివరక్కూడా ఆయన కొంతకాలం త్రిలింగద్వీపాన్ని పరిపాలించాడు. జనాకర్షక పథకాల ద్వారానే ఆయన ఇదివరకొకసారి గెల్చాడని పరిశీలకులు భావించారు. కానీ రెండోసారి పోటీ చేసినప్పుడు ఓడిపోయాడు. ఈసారి మాత్రం చరిత్రలో ఎవ్వరూ ఎన్నడూ కనీవినీ ఎరుగనంత అత్యద్భుత విజయాన్ని సాధించాడు.

ప్రమాణస్వీకారం అయిపోగానే పత్రికలవాళ్ళు ఆయన్ను కలిశారు. "క్రాంతికారుల సమస్యని మీరెలా ఎదురుకుంటారు" అని అడిగారు.

"క్రాంతికారుల సమస్యని నేను ఇదివరకటి ప్రభుత్వంలా కేవలం శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలా చూడను. దాన్నో సామాజిక, ఆర్థిక సమస్యగా చూస్తాను. లేనివాడు ఉన్నవాడి మీద జరుపుతున్న పోరాటంగా చూస్తాను. తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న కార్మిక కర్షకులు జరుపుతున్న పోరాటంగా చూస్తాను. క్రాంతికారులంటే ఎవరు? వాళ్ళు నా అన్నలు.. నా తమ్ముళ్ళు.. చర్చలకు రమ్మని వాళ్ళను నా నిండు హృదయంతో ఆహ్వానిస్తాను. మీరూ, మేమూ కలిసి ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న భూసమస్యను, ఆకలి సమస్యను, అంటరానివాళ్ళుగా ముద్రపడిన వాళ్ళ సమస్యను, ఒక్కమాటలో అన్ని సమస్యలను పరిష్కరిద్దాం రండి అని పిలుస్తాను. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని వాళ్ళకు నచ్చచెబుతాను. ఇంకా ఎన్నో చేస్తాను. బూటకపు ఎన్‌కౌంటర్లు జరక్కుండా చేస్తాను. లొంగిపోయిన వాళ్ళకు వెంటనే పునరావాసం కల్పిస్తాను... అన్నలూ... కలిసి రండని నా హృదయాన్ని చించుకొని ఘోషిస్తాను" అన్నాడు కొత్త ముఖ్యమంత్రి. పత్రికా విలేఖరులు అతని మాటలు విని కనుబొమలెగరేశారు.

(సశేషం)



ప్రొఫెషనల్స్‌నీ, లెర్నర్స్‌నీ
సమానంగా ఆకర్షిస్తూ,
సంచలనం సృష్టిస్తున్న
తొలి తెలుగు
కంప్యూటర్‌ఎడ్యుకేషన్ సీరియల్ !!



సి.యస్. సలీం బాషా




## విండోస్‌లో ఫైల్ మేనేజ్‌మెంట్

విండోస్ 95లో ఫైల్ సిస్టమ్ గురించి ఇది వరకే చర్చించటం జరిగింది. మనం ఒక ఫైలు సృష్టించాలన్నా ఒక ఫైలును తీసేయాలన్నా, ఎడిట్ (మార్పులు, చేర్పులు) చేసుకోవాలన్నా విండోస్‌లో సులువు. ఎందుకంటే ఇది గ్రాఫిక్ యూజర్ ఇంటర్‌ఫేస్ (GUI) సాఫ్ట్‌వేర్. అంతే కాకుండా మనం ముఖ్యమైన ఫైల్సును ఎలా కాపాడుకోవాలి (ఇతరులు చూడకుండా - తీసేయకుండా), వాటి బ్యాకప్ ఎలా తీసిపెట్టుకోవాలి వంటి వాటి గురించి తెలుసుకుందాం.

**ఫైలు సృష్టించటం :** నిజానికి ఫైలు సృష్టించటం ఆ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన విషయం. (ఉదా: MS-Word, Paint, Photoshop, Foxpro, Visual Basic) ఇట్లా ఒక్కో అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఒక్కో రకంగా ఫైలు సృష్టించటం వుంటుంది. అయితే విండోస్ ఆధారిత సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాముల్లో ఫైల్ మేనేజ్‌మెంట్ దాదాపు ఒక రకంగా వుంటుంది. చిన్నచిన్న మార్పులు మినహా. ఒక గ్రాఫిక్, సౌండ్ ఫైల్సు కొంతవరకు మినహాయింపు.

ఇక్కడ ఒక Text File లేదా Document ను ఎలా సృష్టించాలో చూద్దాం. మొదట మనం ఏ ఫోల్డర్‌లో ఫైలు సృష్టించాలనుకుంటామో ఆ ఫోల్డర్‌ను డబుల్ క్లిక్ వెయ్యాలి. అక్కడ ఫైల్ ఆప్షన్‌ను ఎన్నుకోవాలి. మళ్ళీ New సెలెక్ట్ చేసుకుంటే ఇలాంటి విండో వస్తుంది.




అందులోనుంచి మనకు ఏవిధమైన ఫైల్ కావాలో ఎన్నుకోవచ్చు. కానీ ఇదివరకే చెప్పినట్లు ఒక్కో అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌కి ఒక్కో రకంగా ఫైల్ క్రియేషన్ వుండవచ్చు.

**ఫైలు గురించిన సమాచారం తెలుసుకోవటం :**

ఒక ఫైలును రైట్ క్లిక్ చేస్తే ఇలాంటి Pop up Menu రావచ్చు.




ఇందులో మొదటి Properties ఆప్షన్‌ను చూద్దాం. ఈ ఆప్షన్‌ను ఎన్నుకుంటే ఇలాంటి డైలాగ్ బాక్స్ రావచ్చు.




ఇందులో మొదట ఫైలు పేరు, దాని సైజు, ఫైల్ టైప్, తేది లాంటి సమాచారం వుంటుంది. దీంట్లో attributes గురించి, తెలుసుకోవటం కొంచెం ఉపయోగకరంగా వుంటుంది. ఇందులో నాలుగు ఆప్షన్ బాక్స్‌లు వుంటాయి. Read only, Hidden, Archieve, System. ఒక్కో ఆప్షన్‌కు ఒక్కో ఫంక్షన్ (పని) వుంటుంది.

*Read Only* : దీన్ని మార్క్ చేస్తే (అంటే ☑ ఇలా సెలెక్ట్, లేదా ☐ డీ సెలెక్ట్ చెయ్యటం) ఈ ఫైలును కేవలం చదవటం మాత్రమే చెయ్యగలం (మళ్ళీ Unmark చేసేంత వరకు) పొరపాటున ఎవరైనా ఒక ఫైలును తీసేయకుండా జాగ్రత్త పడే ఆప్షన్ ఇది.

*Hidden* : ఫైలు లిస్ట్ చూసేటపుడు, ఒక ఫైలు ఇతరుల కళ్ళ పడకుండా వుండాలంటే ఈ ఆప్షన్ ఉపయోగించవచ్చు. (కానీ View Menu లో 'Show all files' ఆప్షన్ ద్వారా ఈ ఫైలు కూడా లిస్ట్‌లో వస్తుంది).

*Archive* : ఒక ఫైలును Backup తీసుకోవటానికి అనుగుణంగా దీన్ని Mark చెయ్యాలి. ఒకసారి Backup తీసిన తర్వాత మళ్ళీ మనం ఏదైనా మార్పులు చేర్పులు చేస్తే మళ్ళీ Bakcup తీసుకోవటానికి ఈ ఫైలుకు Archive flag (A) వస్తుంది. అయితే ఈ ప్రాసెస్ గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. ఒక్కసారి Archive ఆప్షన్‌ను Mark చేస్తే చాలు. విండోస్‌కు అర్థమవుతుంది. దానిపని అది ఆటోమేటిగ్గా చేస్తుంది.

*System* : ఈ ఆప్షన్ డాస్ ఫైల్సుకు సంబంధించింది. ఒకవేళ అది System file అయితే ఆటోమేటిగ్గా System ఆప్షన్ సెలెక్ట్ అయివుంటుంది.

*Find Utility* : మనకు కావాల్సిన ఫైలు ఎక్కడవుందో తెలియనపుడు. కంప్యూటర్ మొత్తంలో అది ఎక్కడున్నాసరే మనకు వెతికిపెట్టే ఉపయోగకరమైన ప్రోగ్రాం ఇది. ఇదొక కమాండ్ లేదా ప్రోగ్రాము. నేరుగా Startup నుంచే దీన్ని స్టార్ట్ చెయ్యవచ్చు. లేదా ఏదైనా ఫోల్డర్‌ను రైట్ క్లిక్ చేసి వచ్చే మెనూలోనుంచి Find ఆప్షన్ సెలెక్ట్ చేసుకోవచ్చు. లేదా Explorer tools menu లోనుంచి కూడా దీన్ని ఎన్నుకోవచ్చు. స్టార్ట్ మెనూలో నుంచి Find ను ఎన్నుకుని అందులోనుంచి Files or Folders ఆప్షన్‌ను సెలెక్ట్ చేసుకుంటే ఇలాంటి డైలాగ్ బాక్స్ రావచ్చు.




ఈ డైలాగ్ బాక్స్‌లో మూడు Tabs వున్నాయి. Name & Location, Date modified, Advanced. ఇపుడు ఏదో ఒక Tab ను సెలెక్ట్ చేసుకుని (ఇక్కడ Named & Location) Named అనే ఫీల్డ్

దగ్గర ఫైలు పేరు ఇచ్చి Look in దగ్గర ఏ డిస్క్ (C: D: E:) లో వెతకాలో Type చేసి Find Now బటన్ క్లిక్ చేస్తే - ఆ ఫైలు ఎక్కడ వుందో మనకు చూపిస్తుంది. ఇపుడు పైన చెప్పిన మూడు Tabs గురించి కొంచెం వివరంగా చూద్దాం.

*__Name & Location__* : మొదట ఇచ్చిన Find Files డైలాగ్ బాక్స్‌లో Name & Location సెలెక్ట్ అయివుందని గమనించండి. అది ఆ Tabకు సంబంధించిన Box. ఇక్కడ మనము Named అనే ఫీల్డ్ దగ్గర file పేరు ఇవ్వాలి. మనకి ఫైలు పూర్తి పేరు తెలియకుంటే (*, ?) వైల్డ్‌కార్డ్స్ ఉపయోగించవచ్చు. (ఉదాహరణకి RENTAL.TXT అనే ఫైలు గురించి వెతకాలి. మనకి అది RENT లేదా RENTAL లేదా REN అన్నది తెలియదు. అపుడు REN*.* ఇవ్వచ్చు. ఈ వైల్డ్ కార్డ్ ద్వారా ఫైల్స్ చూడటం, తీసేయటం ఎలాగో ఇదివరకటి సంచికల్లో చర్చించటం జరిగింది).

ఇక Look in ఫీల్డ్ దగ్గర డ్రైవ్ లేదా ఫోల్డర్ పేరు టైప్ చెయ్యాలి. లేదా down arrow క్లిక్ చేసి సెలెక్ట్ చేసుకోవచ్చు. ఫోల్డర్‌ను సెలెక్ట్ చేసుకోవాలంటే Browse బటన్‌ను క్లిక్ చేసి కావాల్సిన ఫోల్డర్ ఎన్నుకోవచ్చు. Find Now బటన్ క్లిక్ చేస్తే ఫైలు గురించిన సమాచారం వస్తుంది.

Date modified: మనకి ఫైలు పేరు గుర్తు లేదు. కాని దాన్ని సృష్టించిన తేది లేదా మార్పులు చేసిన తేది మాత్రం గుర్తుందనుకోండి. అపుడు ఈ Tab ఉపయోగకరం.




ఇక్కడ All files ఫీల్డ్‌ను క్లిక్ చేసి కింద వున్న ఫీల్డ్‌లో ఏదో ఒకటి సెలక్ట్ చేసుకోవచ్చు.

* during the previous... day(s): దీని ద్వారా ఉదాహరణకి 10 రోజుల క్రితం సృష్టించిన / మార్చిన ఫైల్సు గురించి తెలుసుకోవచ్చు. అలాగే during the previous... month(s). అంటే ఎన్ని రోజుల క్రితం లేదా ఎన్ని నెలల క్రితం అన్నది ఉజ్జాయింపుగా తెలిసినా ఫర్వాలేదన్నమాట.

* between: అంటే ఏ తేది నుంచి ఏ తేది వరకో మనం ఇవ్వవచ్చు. అపుడు ఆ రెండు తేదీల మధ్యలో సృష్టించిన లేదా మార్చిన ఫైల్సు ఎక్కడ వున్నాయో మనకు తెలుస్తుంది.

__Advanced:__ ఒక ఫైలు వెతికే కార్యక్రమంలో ఉపయోగపడే శక్తివంతమైన Tab ఇది.




దీని ద్వారా మనకి అస్పష్టంగా లేదా తక్కువ సమాచారం తెలిసిన ఫైలు గురించి వెతకవచ్చు. ప్రత్యేకమైన ఫైల్సు గురించి కూడా వెతకవచ్చు. ఇంకా Text files లో మొదటి పదం, లొక్యం తెలిసినా చాలు!

ఇందులో మూడు ఫీల్డ్స్ వున్నాయి.

__Of Type:__ డౌన్ యారో క్లిక్ చేసి మనకు కావాల్సిన ఫైలు టైపును ఎన్నుకోవచ్చు.

__Containing text:__ ఏదైనా ఒక పదం లేదా వాక్యం టైప్ చేస్తే ఆ పదం వున్న ఫైల్సు అన్ని ఎక్కడున్నాయో చూపిస్తుంది. (ఉదా: మీరు ఒక కంపెనీకి ఉత్తరం రాశారు. కానీ ఫైలు పేరు గుర్తు లేదు. ఇక్కడ ఆ కంపెనీ పేరు టైప్ చేస్తే చాలు.)

__Size:__ ఇక్కడ ఫైలు సైజు ఇవ్వవచ్చు. ఇంతకన్నా ఎక్కువ లేదా ఇంతకన్నా తక్కువ సంఖ్యను ఇస్తే చాలు.

## __ఫైల్సు కాపీ చేయటం, మూవ్ చేయటం__

విండోస్ '95 లో ఫైల్సు కాపీ చేయటం, వేరే చోటకి మార్చటం, తీసేయటం వంటివి సులువుగాను, ఆసక్తికరంగాను వుంటుంది. ఫైలు కానీ, ఫోల్డర్ కానీ తీసేయటం, కదిలించటం పలురకాలుగా చేయవచ్చు.

అయితే ఇక్కడ ఒక ఫైలు కాపీ చేయటానికి, వేరేచోటికి మార్చటానికి తేడా వుంది. ఒక ఫైలును కాపీ చేస్తే ఇంకొక డూప్లికేట్ ఫైలు తయారవుతుంది. అంటే రెండు ఫైళ్ళన్నమాట. అదే move చేస్తే అదే ఫైలు move అవుతుంది. రెండు ఫైళ్ళు వుండవు. మనం కంప్యూటర్ ఉపయోగించే క్రమంలో ఎప్పుడో ఒకసారి ఒక ఫైలు కాపీ చేయటం, తొలగించటం, కదిలించటం (స్థాన మార్పిడి) చేయాల్సి వస్తుంది.

* మనకు అవసరం లేని ఫైళ్ళు తొలగించక తప్పదు. స్థలాభావం వల్ల.
* ఒక ఫైలులోనికి మరొక ఫైలు Add చేయదల్చుకున్నపుడు Copy లేదా Move చేయాల్సి వస్తుంది.
* సిస్టమ్ ఫార్మాట్ చేయాల్సి వస్తే అన్ని ఫైల్స్ కాపీ చేసుకోక తప్పదు.
* ఒక ఫైల్‌ను ఎడిట్ చేసేటపుడు Duplicate file అవసరం కనుక కాపీ చేయక తప్పదు.
* ఫైల్సు ఒక ఫోల్డర్ నుంచి మరో ఫోల్డర్‌కు move చేయాల్సి వస్తుంది. ఎందుకంటే ఒకే విధమైన ఫైల్స్ అన్ని ఒకే ఫోల్డర్‌లో పెట్టుకోవటం బావుంటుంది.

(* కాపీ చేసినా, Delete చేసినా, Move చేసినా జాగ్రత్తగా చేయాలి. లేకుంటే అనవసరమైన సమస్యలు తప్పదు)

కాపీ చేయటానికి, లేదా స్థానం మార్పిడి (Move) చేయటానికి విండోస్ 95లో మూడు పద్ధతులున్నాయి.

Drag and Drop: కాపీ చేసినా, Move చేసినా ఒక source folder, ఒక destination folder వుంటాయి. అంటే మనం దేన్నయితే కాపీ చేస్తామో అది source ఎక్కడికి కాపీ / మూవ్ చేస్తామో అది destination.

ఈ పద్ధతిలో ఒక ఫైలు లేదా ఫోల్డర్ క్లిక్ చేసి - drag చేసి ఎక్కడ కావాలంటే అక్కడ drop - వదిలేయటం.

Cut, Copy, Paste : Drag and drop ద్వారా కాని పని దీని ద్వారా చెయ్యవచ్చు. మొదట Cut లేదా Copy చేసి మనకు కావాల్సిన ప్రదేశానికి వెళ్ళి Paste చెయ్యటం.

Context Menu : ఒక ఫైలును రైట్ క్లిక్ చేయటం అందులో Send to ఆప్షన్ ఎన్నుకోవటం.




అక్కడ ఫైలును డిస్క్‌కు పంపించటం కాపీ చేయటమే.

## Drag and Drop పద్ధతి

ఈ పద్ధతిలో ఇంతకుముందు చెప్పినట్లు ఒక ఫైలును డ్రాగ్ చేసి మరోచోట డ్రాప్ చెయ్యటమే. అయితే ఎక్స్‌ప్లోరర్ ద్వారా ఇది మరింత సమర్ధవంతంగా పనిచేస్తుంది. ఎక్స్‌ప్లోరర్‌లో విండో ఓపెన్ చేసినపుడు కుడివైపు ఫైల్సు, ఎడమవైపు డ్రైవ్‌లు, ఫోల్డర్‌లు వుంటాయి. అపుడు కుడివైపు ఒక ఫైలును డ్రాగ్ చేసి ఎడమవైపు భాగంలో వున్న డిస్క్ డ్రైవ్‌లో లేదా మరో ఫోల్డర్‌లో డ్రాప్ చెయ్యవచ్చు.

దీనికోసం ఒక ఫైలును లెఫ్ట్ క్లిక్ చేసి డెస్క్‌టాప్‌లో ఏదైనా ఖాళీ ప్రదేశంలో డ్రాప్ చేయాలి. ఇక్కడ ఆ ఫైలును మూవ్ చేశాము. కాపీ చెయ్యలేదు. కనుక ఆ ఫోల్డర్‌లో ఇంక ఆ ఫైలు వుండదు. డెస్క్‌టాప్‌లో వుంటుంది. ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. లెఫ్ట్ క్లిక్ చేసి డెస్క్‌టాప్ మీద ఆ ఫైలును వుంచితే మూవ్ చేసినట్టు. అంటే ఆ ఫైలు అదే డిస్క్ డ్రైవ్‌లో వున్నట్లు లెక్క. అదే మనం లెఫ్ట్ క్లిక్ చేసి దాన్ని మరో డ్రైవ్‌లో డ్రాప్ చేస్తే అది కాపీ చేసినట్లు లెక్క.

ఇలా ఎందుకు జరుగుతుందంటే. మనం ఒక ఫైలును డ్రాగ్ చేసి అదే డ్రైవ్‌లో డ్రాప్ చేస్తే - (అది మూవ్) విండోస్ రెండు ఫైల్సు ఒక డ్రైవ్‌లో ఉంచటం అర్ధరహితమని అలా చేస్తుంది. అదే ఒక ఫైలు డ్రాగ్ చేసి వేరే డ్రైవ్‌లో డ్రాప్ చేస్తే ఒరిజినల్ ఫైలు ఒక డ్రైవ్‌లో, మరో డూప్లికేట్ ఫైలు ఇంకో డ్రైవ్‌లో వుంచటం సహేతుకం కనుక విండోస్ దాన్ని కాపీ చేస్తుంది. అలా కాకుండా ఒకటే డ్రైవ్‌లో రెండు ఫైల్సు (ఒరిజినల్, డూప్లికేట్) వుంచాలనుకుంటే రైట్‌క్లిక్‌తో డ్రాగ్ చేసి డ్రాప్ చెయ్యాలి. అపుడు ఒక Context Menu వస్తుంది. అందులో నుంచి Copy here ఆప్షన్‌ను ఎన్నుకుంటే ఫైలు అక్కడ కాపీ అవుతుంది. ఫైల్సు Copy లేదా Move చేయటం సులువే. అయితే ఫోల్డర్స్ అలాకాదు.

ఒక వేళ మనం కాపీ చేసే ఫైలు పేరు మీద మరో ఫైలు అప్పటికే ఆ ఫోల్డర్‌లో వుంటే కింది విధంగా డైలాగ్ బాక్స్ వస్తుంది.




అందులో ఈ ఫైలు పేరుమీద ఇప్పటికే ఒక ఫైలు వుంది. కనుక దాన్ని Replace చెయ్యాలా? అని విండోస్ అడుగుతుంది. ఆలోచించకుండా 'yes' క్లిక్ చేస్తే File replace అవుతుంది. ఒక వేళ రెండు ఫైల్సు పేర్లు ఒకటే అయి, అందులోని సమాచారం వేరే వేరే అయితే మొదటి ఫైలు ఎగిరిపోతుంది. (రెండు ఫైళ్ళలో సమాచారం ఒకటే అయితే ఫర్వాలేదు) అదీగాకుండా మొదటి ఫైలులో తాజా మార్పులుండి కాపీ చేసే ఫైలులో కొంత పాతదయితే కూడా ప్రమాదమే. కాబట్టి డైలాగ్ బాక్స్‌తో రెండు ఫైళ్ళని పరిశీలించి Yes లేదా No క్లిక్ చెయ్యాలి.

## ఫోల్డర్స్ Copy/ Move చెయ్యటం

ప్రతీ ఫోల్డర్ ఎక్స్‌ప్లోరర్ విండోలో ఎడమవైపు వస్తుంది. అపుడు ఎలా కాపీ చెయ్యాలి. ఒక ఫోల్డర్‌ను మరో ఫోల్డర్‌లోకి Copy చెయ్యవచ్చు లేదా Move చెయ్యవచ్చు. ఎలా అంటే మొదట కాపీ చెయ్యాల్సిన ఫోల్డర్ వున్న డ్రైవ్‌ను క్లిక్ చెయ్యాలి. అపుడు ఎడమ వైపు వున్న ఫోల్డర్‌ను క్లిక్ చేసి Drag and Drop పద్ధతిలో Copy లేదా Move చెయ్యాలి.

## Copy and Paste

ఇది Drag and Drop పద్ధతికి భిన్నమైంది. మొదటి పద్ధతిలో కాపీ చేయాల్సిన ఫైలు / కాపీ చెయ్యవలసిన డ్రైవ్ లేదా ఫోల్డర్ రెండూ కనపడాలి. అలా కాకుండా Word Document లేదా మరో Paint ఫైలు సృష్టించి దాన్ని మనకు కావాల్సిన చోట కాపీ చెయ్యాలనుకుంటే Cut-Paste పద్ధతి అనువుగా వుంటుంది. ఒక ఫైలు మొత్తం సెలెక్ట్ చేసుకుని తర్వాత తీరిగ్గా మనకు కావాల్సిన చోట Paste చేసుకోవచ్చు. దీనికోసం విండోస్ ఎడిట్ మెనూలో నుంచి Cut, Copy, Paste ఎన్నుకోవచ్చు. లేదా నేరుగా Ctrl+x (cut), Ctrl+c (copy), Ctrl+v (paste) (కీ బోర్డు ద్వారా) కూడా ఆ పని చెయ్యవచ్చు.

## ఒకటికన్నా ఎక్కువ ఫైల్సు Copy/Move చేయటం ఎలా?

దీనికోసం ఒక గ్రూప్ తయారు చేయాలి. ఉదాహరణకి .Txt extention లో వున్న ఫైల్సన్నీ Copy/ Move/Delete చెయ్యాలనుకుంటే (Dosలో అయితే Erase*.Txt లేదా Del*.Txt అంటే అన్ని ఫైల్సు తీసేయబడతాయి)

Explorer ఓపెన్ చేసి వచ్చే విండోలో నుంచి ఎడమ పక్క వున్న ఫైల్స్‌ను (ఒకటికన్నా ఎక్కువ) CTRL కీ నొక్కి పెట్టి లెఫ్ట్ క్లిక్‌తో సెలెక్ట్ చేసుకోవచ్చు. అదే వరసగా ఉన్న ఫైల్సు సెలెక్ట్ చెయ్యాలంటే మొదటి ఫైలును సెలెక్ట్ చేసి Shift key నొక్కి చివరి ఫైలు దగ్గిర నొక్కితే మధ్య ఫైల్సన్నీ సెలెక్ట్ అవుతాయి. అలా కాకుండా వరసగా వున్న ఫైల్స్ చుట్టూ బాక్స్ గీసి సెలెక్ట్ చేసుకోవచ్చు. లేదా Edit Menu లో నుంచి Select all ద్వారా ఆ విండోలో వున్న ఫైల్స్ అన్నీ సెలెక్ట్ చేసుకోవచ్చు.

## Find ద్వారా Copy/ Move

Find ద్వారా మనకు కావాల్సిన ఫైల్సు (ఎక్కడున్నా సరే) వెతికి తర్వాత సెలెక్ట్ చేసుకుని కాపీ లేదా move లేదా delete చెయ్యవచ్చు. మొదట Find ను క్లిక్ చేసి (స్టార్ట్ మెనూ నుంచి) Files Folders ఆప్షన్‌ను ఎన్నుకుని Named ఫీల్డ్ దగ్గర *.sys టైప్ చేస్తే ఇలా వస్తుంది.


మీతోపాటు మీ ప్రియ నేస్తాల పేరిట విజయవిహారం చందా చెల్లించండి, మైత్రీ కానుకగా విజయవిహారాన్ని అందించండి!




ఇపుడు సెలెక్ట్ పద్ధతులు (పైన చెప్పినవి) ఉపయోగించి కావాల్సిన ఫైల్సు సెలెక్ట్ చేసుకుని కాపీ లేదా move లేదా delete చెయ్యవచ్చు. అయితే Find ద్వారా ఫైల్సు సెలెక్ట్ చేసుకోవాలంటే File Type, Element, Range లాంటివి ఒకటే వుండాలి.

## Files తొలగించటం

ఇది జాగ్రత్తగా చేయాల్సిన పని. ఫైల్సు ఫోల్డర్స్ తొలగించే ముందు జాగ్రత్తగా వుండాలి. అందుకే ముఖ్యమైన ఫైల్సు Read only attribute లో వుంచటం మంచిది. లేదా Backup తీసి పెట్టుకోవాలి.

ఒక ఫైలు Delete చేయాలంటే దాని మీద Right click చేసి మెనూలో నుంచి Delete ఆప్షన్ ఎన్నుకుంటే ఇలా వస్తుంది.




'Yes' అంటే file delete అవుతుంది. ఫోల్డర్‌ను Delete చేసినా అంతే.

## Recycle Bin

విండోస్ 95లో వున్న సౌకర్యం ఇదే! Delete చేసిన ఫైల్సు Recycle Bin లో వుంటాయి. మనకి కావాల్సిన ఫైల్సు Recover చేసుకోవచ్చు. Recycle Bin లో తొలగించబడిన ఫైల్సు ఒక Order లో వుంటాయి. తాజాగా తొలగించబడిన ఫైలు పైన వుంటుంది.

Recycle Bin ను empty చేస్తే Files/Folders శాశ్వతంగా పోతాయి. అయితే Recycle Bin లో కూడా పరిమితమైన స్థలం వుంటుంది. అందుకే ఎక్కువ ఫైల్సు Delete చేసినపుడు స్థలం లేక కొన్ని అందులో చేరవు. శాశ్వతంగా పోతాయి. అందుకే జాగ్రత్త. Recycle Bin ని డబుల్ క్లిక్ చేస్తే ఇలాంటి విండో రావచ్చు.




మనం Recover చెయ్యాలనుకున్న File(s) సెలెక్ట్ చేసుకుని File Menu లో నుంచి Restore ఆప్షన్ ఎన్నుకోవటమే. (Files Drag and Drop పద్ధతి ద్వారా కూడా Recycle Bin లో వెయ్యవచ్చు)

Empty ఆప్షన్ ఎన్నుకుంటే Recycle Bin పూర్తిగా ఖాళీ అవుతుంది. Files/Folders శాశ్వతంగా పోతాయి.

(ఇంకావుంది)

# వర్తమానకాలం Present Tense



ఇలా ఈజీగా నేర్చుకుందాం 15

ఆర్వీయార్ మాష్టారి ఇంగ్లీషు పాఠాలు

ఇంగ్లీషు Present Tense లో నాలుగు రకాలు వున్నాయి. అవి

1. The Simple Present Tense
2. The Present Continuous Tense
3. The Present Perfect Continuous Tense
4. The Present Perfect Tense

Simple Present Tense కీ Present Continuous Tense కీ sentence form లో, అర్థంలో తేడా వుంటుంది. అలాగే Present Perfect Continuous Tense కీ Present Continuous Tense కీ కూడా. ఇక Present Perfect Tense కీ Present Tense కీ తేడా వుంటుంది. Past Tense గురించి తర్వాత తెలుసుకుందాం. అప్పుడు Present Perfect కీ Past Tense కీ వున్న తేడా యేమిటో, యీ రెండింటినీ యెలా వాడాలో వివరంగా తెలుసుకుందాం.

ఇప్పుడు Present Tense నీ, Present Continuous Tense నీ చూద్దాం.

Simple Present యెలా వుంటుందో, third person లో Simple Present Verb వున్నప్పుడు spelling లో యెలాంటి మార్పులు వస్తాయో కిందటిసారి చూశాం. యిప్పుడు Simple Present వాడే సందర్భాల గురించి చూద్దాం.

Simple Present Tense లో verb "the same form as the infinitive వుంటుంది. అంటే write, walk, go, see, talk, walk అంటూ. అయితే III Person singular లో యీ verb రూపానికి "S" చేరుతుంది. యీ వివరమే యిప్పటికి చూశేం.

అయితే Simple Present ని యెప్పుడు వాడాలి? యీ Simple Present Tense main use యేమిటంటే habitual actions ని తెలియచెయ్యడం.

Birds fly.
He smokes.
He goes to his home town often.
I read novels.
You come here every week.
They eat fruits in the night.

పై వాక్యాల్లో ఆ పనులు మాట్లాడుతూ వున్న సమయంలో లేదా అనుకుంటూ వున్న సమయంలో జరుగుతున్నాయో లేదో తెలియదు. అలా మాట్లాడుతూ వున్న సమయంలో ఆ పని జరుగుతూ వుందని తెలియచెయ్యాలంటే continuous tense వాడాలి. యీ continuous గురించి తర్వాత తెలుసుకుంటున్నాం. ప్రస్తుతం ఉదాహరణకు గాను చూద్దాం.

(a) They eat fruits in the night, (b) They are eating rice tonight.

ఇక్కడ మామూలుగా జరిగే పనికంటే భిన్నమైన తీరులో ఆ సమయంలో జరుగుతూ వున్న (b) వాక్యం తెలియచేస్తుంది.

మరో ఉదాహరణ: My dog barks an awful lot, but he isn't barking at the moment. మామూలుగా కుక్క అరుస్తూనే వుంటుంది, కానీ యీ మాట్లాడే సమయంలో మాత్రం అరవడం లేదు.

The Simple Present Tense ని మామూలుగా జరిగే పనికి వాడతారని కదా. 'మామూలుగా' అనే దాన్ని తెలియజేసే మాటలు యేమిటో తెలుసుకుంటే యీ Tense ని వాడడం సులభంగా తెలుస్తుంది. వాటిని ఆ adverbs or adverb phrases అంటారు. (Adverbs అనగానే కంగారు పడకండి. అదొక Part of speach. కాలాన్ని, స్థలాన్ని, పని వివరాల్ని తెలియచేసే మాటలన్నమాట). Often, usually, sometimes, never, always, occasionally, on sundays, yearly, (twice or once) a year, every week, every month, monthly, every year అంటూ repeated actions ని తెలియచేసే మాటలన్నమాట.

The Simple Present Tense ని సామాన్య సత్యాలుగా వున్న సందర్భాల్లోనూ వాడతారు.

The sun rises in the east.
Rivers join the sea.
What does the notice say? It says, "Smoking not allowed."
Truth alone conquers.

అలాగే dramatic narrative లో Simple Present Tense వాడతాం. "The curtain rises. Dasaratha talk to kaikeyi. She demands that Rama should be exiled". యిక్కడ కళ్ళకు కట్టినట్టుగా ఆ action వర్ణించడం వుంటుందన్నమాట.

క్రికెట్‌లో రన్నింగ్ కామెంటరీ (గచ్చత్ వ్యాఖ్య) యీ tense లోనే వుంటుంది.

అలాగే simple present tense సమీప భవిష్యత్‌లో plan చేసుకున్న actions కీ వాడుతూ వుంటారు. మరీ ముఖ్యంగా travel agents యీ పద్ధతిలో యెక్కువగా వాడుతూ వుంటారు.

The train leaves at 10 AM. We arrive in Vijayawada at 14.00 (2 PM అని). We stay there that night and leave again at 6 AM. We arrive in Tirupati at 4 PM.

అంటే plan ప్రకారం యీ మాదిరి జరుగుతుంది అని.

I go to Delhi next week - అంటూ మనము fixed plan ని యీ tense లో చెప్పవచ్చు. అయితే సమీప భవిష్యత్‌కి సంబంధించే యిలా వాడడం మంచిది.

అదే రకంగా present continuous లో వాడలేని verbs ని యిలా simple present tense లో చూడచ్చు, కానీ ప్రస్తుతం ఉదాహరణకు:

I see a picture on the wall.
He loves Uma.
She believes in god, వగైరా.

Simple Present - I/you/we/they work.
(affirmative) He/she/it works.
Negative - I/you/we/thy do not work.
- He/she/it does not work.
Interogative - Do I (you, we, they) work?
Does he(she,it) work?

Negative కి contractions చేసి colloquial గా మాట్లాడుతూ వుంటాం.

ఆ form "Don't", "doesn't",

సహాయకారి verbs గురించి మొదట్లో చూసిన అంశాలు యిప్పుడు గుర్తు చేసుకోండి. ఇంగ్లీషులో కదా మరి-1, కదా మరి-2 చూడండి. (విజయవిహారం ఏప్రిల్, మే 2000).

The Simple Present Tense యిదే.

- ఇంకావుంది



# డి.ఎస్.సి. మెటీరియల్

## జాగ్రఫీ

## భారత రాజ్యాంగం

## జనరల్ నాలెడ్జ్




## త్వరలో కొత్త 5, 10 నోట్లు

రిజర్వుబ్యాంకు త్వరలో మహాత్మాగాంధీ సీరీస్‌లో కొత్త పది రూపాయల నోటు జారీ చేస్తోంది. దానిపై రిజర్వుబ్యాంకు గవర్నర్ డాక్టర్ బిమల్ జలాన్ సంతకంతో పాటు రెండు నంబరింగ్ ప్యానెల్స్‌లోను 'ఎల్' అనే ఇంగ్లీషు అక్షరం ఇన్‌సెట్‌గా ఉంటుంది. ఇది తప్ప మిగతా డిజైన్ అంతా ఇప్పటికే చలామణిలో ఉన్న మహాత్మాగాంధీ సీరీస్‌లోని నోట్ డిజైన్‌తో సమానంగానే ఉంటుంది. కొత్తగా విడుదల చేసే నోటుతో పాటు ఇప్పటికే చలామణిలో ఉన్న అన్ని పది రూపాయల నోట్లు యథాప్రకారం చలామణిలో ఉంటాయి. అదేవిధంగా గతంలో నిలిపివేసిన అయిదు రూపాయల నోట్లను రిజర్వుబ్యాంకు పునరుద్ధరిస్తోంది. ఈ అయిదు రూపాయల నోట్లు కూడా పాత నోట్ల డిజైన్‌లోనే అశోక స్థూపం వాటర్‌మార్క్‌తో ఉంటాయి. నోటు వెనుక భాగంలో రైతు ట్రాక్టర్‌పై పొలం దున్నుతున్న బొమ్మ కూడా ఉంటుంది. అయితే పాతనోట్ల నుంచి ఇవి భిన్నంగా కనిపించేందుకు వీటిని లైట్ గ్రీన్, మైల్డ్ పింక్ కలిసిన రంగులో ముద్రిస్తున్నారు. ఇదిలా ఉండగా రిజర్వుబ్యాంకు ఇప్పటివరకు జారీ చేసిన అన్ని అయిదు రూపాయల నోట్లు యథాప్రకారం చలామణిలో ఉంటాయి •

## మూడు కొత్త 'దేవూ' కార్లు

దేవూ మోటార్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ సంవత్సరాంతం లోగా మూడు కొత్త మోడల్స్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టనుంది. కంపెనీ సేల్స్ విభాగం అధిపతి అనిల్ శుక్రవారం ఇక్కడ మీడియా ప్రతినిధులకు ఈ విషయం వెల్లడిస్తూ నానాటికీ పెరుగుతున్న మిడ్‌సైజ్ విభాగం అవసరాలను తీర్చేందుకు ఈ కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఇందులో లానోస్-2 అమెరికాలో మిడ్‌సైజు సెగ్మెంట్‌లో రెండో స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. దీని ధర ఏడు నుంచి ఎనిమిది లక్షల మధ్య ఉంటుందని ఆయన చెప్పారు. మరో మోడల్ నూబిరా-2 రెండు మోడల్స్‌గా మార్కెట్‌లోకి వస్తుందని వాటి ధర తొమ్మిది లక్షలు, పది లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. ఇవి కాకుండా 13 నుంచి 15 లక్షల మధ్య ధరలో లగ్జరీ సెగ్మెంట్‌లో బిగ్ మాగ్నస్‌ను విడుదల చేయతలపెట్టామని ఆయన చెప్పారు •

# సన్నగిలిన 'గ్లోబల్ ట్రస్ట్'



గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. వైశ్యాబ్యాంక్ సారథిగా ప్రయివేటు బ్యాంకింగ్ చరిత్రలోనే సంచలనం సృష్టించిన రమేష్‌గెల్లి స్వయంగా అతి పెద్ద వాటాదారుడుగా నెలకొల్పినదే ఈ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్. వైశ్యాబ్యాంకును విజపథంలో నడిపించడం ద్వారా మొత్తం దేశం దృష్టిని ఆకర్షించడమే కాకుండా అనేక జాతీయ స్థాయి అవార్డులను సయితం సొంతం చేసుకున్న గెల్లి తన స్వంత బ్యాంకుతో ఏ విధమైన సంబంధాలు లేకుండా తెగతెంపులు చేసుకోవలసిన దుస్థితికి దాగజారిపోయారంటే అతిశయోక్తి కాదు. ఈ మధ్యకాలంలో బట్టబయలయిన స్టాక్ కుంభకోణంలో ప్రధాన పాత్రధారి అయిన కేతన్ పరేఖ్‌తో చేతులు కలిపి స్టాక్ మార్కెట్‌లో తన బ్యాంకు సేర్ల ధరను విపరీతంగా పెంచివేశారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. గతంలో వైశ్యాబ్యాంక్‌కు సారథ్యం వహించినప్పుడు వైశ్యాబ్యాంక్‌ను ఎన్నో రంగాల్లో విప్లవాత్మక పథంలో నడిపించి బ్యాంకును ప్రయివేటు బ్యాంకింగ్‌లో అగ్రగామిగా నిలపడంతో పాటు తన కీర్తి ప్రతిష్ఠలను శికరాగ్రాన నిలబెట్టుకోగలిగిన గెల్లి తన బ్యాంకు విషయంలో ఇంత తీవ్రస్థాయిలో అప్రతిష్ఠపాలు కావడానికి 'స్వప్రయోజనాపేక్షకు ఎవరూ అతీతులు కాకపోవడమే' కారణం అంటే అతిశయోక్తి కాదు. దేశ ఆర్థిక రంగంలో ఇటీవల పెనుమార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో దేశంలో ప్రభుత్వరంగంలోని అతి పెద్ద ఎస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపి ఆ సంస్థకు అనుబంధంగా పని చేస్తున్న యుటిఐ బ్యాంకును, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకును విలీనం చేయడం ద్వారా దానిని దేశంలోని అతి పెద్ద ప్రయివేటు రంగ బ్యాంకుగా నిలబెట్టేందుకు ప్రయత్నం జరిగింది. ఈ ప్రయత్నంలో భాగంగానే యుటిఐ షేర్ల ధరను ఉన్నదాని కన్నా తగ్గించడంతో పాటు జిటిబి షేర్ ధరను వాస్తవధర కన్నా అధికంగా నిలిపేందుకు కేతన్ పరేఖ్‌తో చేతులు కలిపి ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిర్వహించడం ద్వారా గెల్లి తీవ్రంగా ప్రయత్నించారు. ఆ రకంగా జిటిబి షేర్లను వాస్తవధర కన్నా అధికంగా నిలబెట్టడం ద్వారా స్వాప్ నిష్పత్తిని తారుమారు చేశారు. ఇటీవల స్టాక్‌మార్కెట్‌లో బట్టబయలయిన పే ఆర్డర్ల కుంభకోణంతో పాటుగానే ఈ వ్యవహారం కూడా బట్టబయలు కావడంతో చివరికి యుటిఐ - జిటిబిల విలీనానికి సయితం గండి పడింది. అంతకు ముందే బీమారంగంలో సయితం ప్రవేశించాలని కలలుగన్న జిటిబి తన బీమారంగ ప్రవేశాన్ని కూడా ప్రస్తుతానికి వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌ను స్థాపించినప్పటి నుంచి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పదవులు రెండింటినీ తానే నిర్వహిస్తూ వచ్చిన గెల్లి కార్పొరేట్ ప్రమాణాలకు సంబంధించి కుమారమంగళం బిర్లా కమిటీ సిఫారసులకు అనుగుణంగా అత్యున్నత కార్పొరేట్ ప్రమాణాలు నెలకొల్పాలన్న కృతనిశ్చయంతో ఛైర్మన్ పదవిని అవకాశం కల్పించారు. ఈ లోగానే బట్టబయలయిన ఈ కుంభకోణాలతో ఆయన ఇప్పుడు ఛైర్మన్ పదవిని సయితం పరిత్యజించి చివరికి ఇటీవల జరిగిన బ్యాంకు సర్వసభ్య సమావేశంలో సాధారణ డైరెక్టర్ పదవిని సయితం పరిత్యజించక తప్పలేదు. పైకి ఎన్ని కబుర్లు చెబుతున్నా నానాటికీ దిగజారుతున్న బ్యాంకు ప్రతిష్ఠను నిలవడానికి తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆయన ఈ పని చేశారన్నది సుస్పష్టం. అయినప్పటికీ ఆయన మాత్రం అసత్యాలు, అర్థసత్యాలతో బ్యాంకు ప్రతిష్ఠను దెబ్బ తీస్తున్నాయని మాత్రం పత్రికలపై ఆగ్రహం వెళ్ళగక్కుతున్నారు. వాస్తవానికి బ్యాంకులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అయినా బ్యాంకుకు నేతృత్వం వహిస్తున్న వ్యక్తిగా తాను బాధ్యత వొదలదాల్చి ఈ పదవులను త్యజిస్తున్నానని ఆయన అంటున్నారు •

# హిందుస్తాన్ లీవర్'కి స్టార్ ఫ్లేవర్

తేయాకు ఉత్పత్తుల విక్రయాల్లో అగ్రగామిగా ఉన్నప్పటికీ మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హిందుస్తాన్ లీవర్ సంస్థ సరికొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించుకుని రాష్ట్రంలో పరుగులు తీస్తోంది. ప్రముఖ నటుడు వెంకటేష్, నటి సిమ్రాన్‌లతో సరికొత్త మార్కెటింగ్ వ్యూహానికి రూపకల్పన చేసిందని సంస్థ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ - బెవరేజెస్) వినీత్ తనేజా తెలిపారు. తమ ఉత్పత్తులకు దక్షిణాదిలో మంచి ఆదరణ ఉన్నదని, ఇక్కడ తమ మార్కెట్ భాగస్వామ్యం 18 శాతం అని తనేజా చెప్పారు. ముఖ్యంగా తమ త్రీరోజెస్ టీ రంగు, రుచి, చిక్కదనంలో అగ్రశ్రేణిలో నిలిచి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో మంచి ప్రజాదరణ పొందిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వినియోగదారులు ఉచితంగా అందించే బహుమతుల కన్నా ఏదో ఒక ప్రత్యేకత ఉండే మార్కెటింగ్ వ్యూహాలంటే ఆకర్షితులవుతున్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించామని ఆయన వివరించారు. తాము రూపొందించిన సరికొత్త మార్కెటింగ్ వ్యూహం ప్రకారం వెంకటేష్ నటించిన 'ప్రేమతో రా' చిత్రం చూసినవారికి ఆయనతో నటించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం వెంకటేష్ చిత్రంతో కూడిన కొత్త ప్యాక్‌లను మార్కెట్‌లో విడుదల చేస్తున్నామని, ఈ ప్యాక్‌పై ఉండే కూపన్‌ను నింపడంతో పాటు ప్రేమతోరా సినిమా టిక్కెట్ కౌంటర్ ఫాయిల్ జతచేసి పంపితే చాలునని, లాటరీ ద్వారా వెంకటేష్ 50 జంటలను ఎంపిక చేసి తన తదుపరి చిత్రంలో తనతో నటించే అవకాశం వారికి కల్పిస్తాడని ఆయన వివరించారు. ఈ పథకం ఆగస్టు 15 వరకు అమలులో ఉంటుంది.






### సిమ్రాన్‌తో తేనీటి విందు

హిందుస్తాన్ లీవర్ సంస్థ తాజాగా ఆంధ్రప్రదేశ్ మార్కెట్‌లో సరికొత్త రెడ్ లేబుల్ డస్ట్ టీని విడుదల చేసింది. రెడ్ లేబుల్ టీకి ఉన్న స్వయంసిద్ధమైన రుచితో పాటు డస్ట్‌టీని, అస్సాం సూపర్ టేస్టర్లను మిళితం చేసిన ఈ టీ కొనుగోలు చేసినవారికి సిమ్రాన్‌తో వారి ఇంటిలోనే టీ సేవించగలిగే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. ఈ పథకం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాలకే పరిమితం. అందులోను కొన్ని పట్టణాలకే పరిమితం. ఈ జిల్లాలోని ఎంపిక చేసిన పట్టణాల్లో ఈ ప్యాక్‌లతో జత చేసిన కూపన్‌ను నింపి పంపితే చాలు. అంతే కాదు ప్రచారంలో భాగంగా కంపెనీ ప్రచారకులు ఇంటింటికీ కూపన్‌లు పంపిణీ చేస్తారు. ఎంపిక చేసిన దుకాణాల్లో కూడా పోటీ ఫారాలు లభిస్తాయి. వాటిని నింపి పంపితే చాలు సిమ్రాన్ స్వయంగా లక్కీ విజేతలను ఎంపిక చేసి వారి ఇంటికి స్వయంగా వెళ్లి వారితో తేనీరు సేవిస్తుంది. అలా సిమ్రాన్‌తో స్వయంగా తేనీరు సేవించలేకపోయిన ఇతర పట్టణాల వారు సయితం బెంగ పడనక్కరలేదు. వారిని హైదరాబాద్‌కు ఆహ్వానించి సిమ్రాన్‌తో కలిసి విందులో పాల్గొనే అవకాశం సంస్థ కల్పిస్తుంది •

- శ్రీవత్స

# డి.ఎస్.సి. మోడల్ ప్రశ్నపత్రాల జవాబులు

### భారత ఆర్థిక వ్యవస్థ

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 3 | 4. 1 | 5. 4 |
| 6. 3 | 7. 2 | 8. 4 | 9. 4 | 10. 3 |
| 11. 2 | 12. 2 | 13. 4 | 14. 3 | 15. 3 |
| 16. 3 | 17. 3 | 18. 3 | 19. 2 | 20. 3 |
| 21. 3 | 22. 2 | 23. 3 | 24. 2 | 25. 2 |
| 26. 4 | 27. 3 | 28. 4 | 29. 2 | 30. 1 |
| 31. 3 | 32. 3 | 33. 2 | 34. 4 | 35. 2 |
| 36. 4 | 37. 2 | 38. 2 | 39. 3 | 40. 3 |
| 41. 1 | 42. 1 | 43. 3 | 44. 2 | 45. 2 |
| 46. 4 | 47. 2 | 48. 2 | 49. 2 | 50. 4 |
| 51. 2 | 52. 2 | 53. 4 | 54. 3 | 55. 2 |
| 56. 2 | 57. 2 | 58. 2 | 59. 3 | 60. 2 |
| 61. 4 | 62. 2 | 63. 2 | 64. 2 | 65. 4 |
| 66. 2 | 67. 1 | 68. 3 | 69. 2 | 70. 2 |
| 71. 2 | 72. 4 | 73. 4 | 74. 4 | 75. 4 |
| 76. 2 | 77. 4 | 78. 4 | 79. 4 | 80. 1 |
| 81. 3 | 82. 3 | 83. 4 | 84. 2 | 85. 2 |
| 86. 3 | 87. 3 | 88. 2 | 89. 3 | 90. 2 |
| 91. 4 | 92. 2 | 93. 2 | 94. 3 | 95. 4 |
| 96. 2 | 97. 3 | 98. 1 | 99. 2 | 100. 4 |

### భూగోళ శాస్త్రము

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 1 | 4. 3 | 5. 3 |
| 6. 2 | 7. 4 | 8. 3 | 9. 3 | 10. 2 |
| 11. 1 | 12. 1 | 13. 4 | 14. 2 | 15. 3 |
| 16. 2 | 17. 3 | 18. 3 | 19. 3 | 20. 3 |
| 21. 2 | 22. 2 | 23. 4 | 24. 4 | 25. 1 |
| 26. 2 | 27. 3 | 28. 4 | 29. 3 | 30. 3 |
| 31. 3 | 32. 3 | 33. 1 | 34. 2 | 35. 3 |
| 36. 4 | 37. 2 | 38. 3 | 39. 2 | 40. 2 |
| 41. 2 | 42. 2 | 43. 3 | 44. 2 | 45. 2 |
| 46. 2 | 47. 2 | 48. 2 | 49. 2 | 50. 4 |
| 51. 3 | 52. 3 | 53. 3 | 54. 3 | 55. 2 |
| 56. 2 | 57. 3 | 58. 3 | 59. 4 | 60. 3 |
| 61. 3 | 62. 3 | 63. 2 | 64. 3 | 65. 4 |
| 66. 1 | 67. 1 | 68. 1 | 69. 2 | 70. 1 |
| 71. 1 | 72. 3 | 73. 2 | 74. 3 | 75. 3 |
| 76. 2 | 77. 4 | 78. 2 | 79. 4 | 80. 2 |
| 81. 1 | 82. 1 | 83. 1 | 84. 4 | 85. 1 |
| 86. 2 | 87. 3 | 88. 1 | 89. 3 | 90. 2 |
| 91. 2 | 92. 3 | 93. 3 | 94. 1 | 95. 1 |
| 96. 3 | 97. 3 | 98. 1 | 99. 3 | 100. 2 |

### భారత రాజ్యాంగం

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 4 | 4. 2 | 5. 3 |
| 6. 2 | 7. 3 | 8. 2 | 9. 3 | 10. 3 |
| 11. 3 | 12. 4 | 13. 4 | 14. 4 | 15. 3 |
| 16. 2 | 17. 2 | 18. 1 | 19. 3 | 20. 4 |
| 21. 2 | 22. 4 | 23. 3 | 24. 3 | 25. 4 |
| 26. 2 | 27. 4 | 28. 3 | 29. 2 | 30. 2 |
| 31. 4 | 32. 2 | 33. 2 | 34. 2 | 35. 3 |
| 36. 3 | 37. 2 | 38. 1 | 39. 2 | 40. 2 |
| 41. 2 | 42. 4 | 43. 4 | 44. 3 | 45. 2 |
| 46. 2 | 47. 1 | 48. 2 | 49. 3 | 50. 2 |
| 51. 1 | 52. 1 | 53. 2 | 54. 2 | 55. 4 |
| 56. 1 | 57. 3 | 58. 2 | 59. 2 | 60. 1 |
| 61. 3 | 62. 1 | 63. 3 | 64. 1 | 65. 4 |
| 66. 2 | 67. 2 | 68. 1 | 69. 3 | 70. 1 |
| 71. 2 | 72. 3 | 73. 1 | 74. 4 | 75. 2 |
| 76. 3 | 77. 4 | 78. 2 | 79. 1 | 80. 3 |
| 81. 3 | 82. 2 | 83. 2 | 84. 3 | 85. 4 |
| 86. 1 | 87. 1 | 88. 3 | 89. 2 | 90. 4 |
| 91. 4 | 92. 1 | 93. 2 | 94. 3 | 95. 4 |
| 96. 1 | 97. 2 | 98. 3 | 99. 3 | 100. 3 |

### జనరల్ నాలెడ్జ్

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 4 | 4. 3 | 5. 4 |
| 6. 2 | 7. 3 | 8. 2 | 9. 2 | 10. 2 |
| 11. 3 | 12. 2 | 13. 1 | 14. 2 | 15. 3 |
| 16. 3 | 17. 2 | 18. 3 | 19. 2 | 20. 3 |
| 21. 2 | 22. 4 | 23. 2 | 24. 3 | 25. 2 |
| 26. 3 | 27. 3 | 28. 4 | 29. 4 | 30. 3 |
| 31. 2 | 32. 4 | 33. 1 | 34. 4 | 35. 3 |
| 36. 4 | 37. 3 | 38. 3 | 39. 1 | 40. 2 |
| 41. 3 | 42. 3 | 43. 1 | 44. 2 | 45. 2 |
| 46. 1 | 47. 1 | 48. 4 | 49. 3 | 50. 2 |
| 51. 4 | 52. 2 | 53. 4 | 54. 2 | 55. 2 |
| 56. 2 | 57. 3 | 58. 4 | 59. 2 | 60. 2 |
| 61. 1 | 62. 2 | 63. 4 | 64. 2 | 65. 2 |
| 66. 2 | 67. 2 | 68. 3 | 69. 4 | 70. 2 |
| 71. 2 | 72. 1 | 73. 2 | 74. 1 | 75. 4 |
| 76. 3 | 77. 3 | 78. 2 | 79. 2 | 80. 4 |
| 81. 2 | 82. 2 | 83. 2 | 84. 2 | 85. 4 |
| 86. 2 | 87. 3 | 88. 4 | 89. 2 | 90. 2 |
| 91. 1 | 92. 1 | 93. 2 | 94. 3 | 95. 2 |
| 96. 4 | 97. 3 | 98. 2 | 99. 4 | 100. 2 |

### సైకాలజీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 1 | 4. 2 | 5. 4 |
| 6. 4 | 7. 4 | 8. 2 | 9. 1 | 10. 1 |
| 11. 3 | 12. 4 | 13. 2 | 14. 1 | 15. 3 |
| 16. 4 | 17. 1 | 18. 2 | 19. 1 | 20. 3 |
| 21. 4 | 22. 4 | 23. 2 | 24. 3 | 25. 1 |
| 26. 4 | 27. 1 | 28. 3 | 29. 1 | 30. 4 |
| 31. 1 | 32. 3 | 33. 4 | 34. 1 | 35. 3 |
| 36. 2 | 37. 1 | 38. 3 | 39. 4 | 40. 1 |
| 41. 2 | 42. 1 | 43. 1 | 44. 3 | 45. 1 |
| 46. 4 | 47. 1 | 48. 4 | 49. 1 | 50. 1 |

### వచ్చే సంచికలో...

డి.ఎస్.సి. మోడల్ ప్రశ్నపత్రాల్లో భాగంగా మెథడాలజీ, సైన్స్, మేథమెటిక్స్, ఇండియన్ పాలిటీ, తెలుగు పండిట్ ప్రశ్నపత్రాలను ఆగస్టు సంచికలో ప్రచురిస్తాం. డి.ఎస్.సి. అభ్యర్థులకు బెస్ట్ ఆఫ్ లక్

- ఎడిటర్


విజయవిహారం ప్రతినెలా మొదటివారం మిమ్మల్ని నమ్మకంగా చేరే ఒక మార్గం - మీరు పత్రిక చందాదారులుగా చేరడమే!

# సబ్‌క్లో సన్నాసి

## వీర, విప్లవ 'గిరీశా'ల దాడికి విజయవిహారం జవాబు

> "దశాబ్దాలు కమ్యూనిస్టుగా ఉన్న కే.శే. గజ్జెల మల్లారెడ్డి చివరి దశలో హిందూ మతోన్మాదానికి అనుకూలుడు కావడం నేను స్పష్టంగా గమనించాను. ఆయన జీవించి ఉండగా 1992లోనే ఆయన హిందూ మతతత్వం వైపు కొట్టుకు పోతున్నారని తీవ్రస్వరంతో ప్రశ్నిస్తూ మల్లారెడ్డిపై నేను వ్యాసం రాశాను."

కపట అభ్యుదయానికీ, నిజాయితీలేమికీ, డాబుసరి వాగాడంబరానికీ, జ్ఞానరాహిత్యానికీ, ధూర్తత్వానికీ, నిఖార్సైన అవకాశవాదానికి తెలుగు సాహిత్యంలో 'గిరీశం' ప్రతీక.

గిరీశాలు, మనకు అన్ని రంగాల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తూనే ఉంటారు. తాము ఆర్భాటంగా తలపెట్టే కపట కార్యాలన్నీ, చివరికి 'డామిట్, కథ అడ్డం తిరిగింది' అనుకుంటూ ముగించాల్సి రావడం - ఈ 'గిరీశాల'కి మామూలుగా జరిగే సంగతే.

జూన్ 24న హైద్రాబాద్‌లో ప్రెస్‌క్లబ్‌లో ఒక సమావేశం జరిగింది. విజయవిహారం మే సంచికలోని "ఒకే రక్తం పంచుకు పుట్టిన అన్నదమ్ముల మనసులు విరిచే విషాక్షరాలపై కదన కాహళి" అనే వ్యాసాన్ని విమర్శించే ఉద్దేశంతో 'హర్యాలీ' అనే పుస్తకాన్ని ఈ సమావేశంలో ఆవిష్కరించారు.

ఈ 'హర్యాలీ' అనే పుస్తకంలో 12 మంది రాసిన వ్యాసాలున్నాయి. ఈ 12 మందిలో కొందర్ని గురించి, తాము ఎంచుకున్న రంగాల్లో అత్యంత ప్రయోజనదాయకమైన కృషి చేశారనే గౌరవం మాకు ఉంది. ఈ 12 మందిలో ఒకరైన యం.టి. ఖాన్ రాసిన వ్యాసంలో, కాంప్రడార్ బూర్జువాలు... అంటూ చేసిన కొన్ని టెక్నికల్ నిర్వచనాలను, మరికొన్ని చిన్న విషయాలను మినహాయిస్తే - మొత్తంగా వ్యాసంతో మాకు సంపూర్తి ఏకీభావం ఉంది. ఈ వ్యాసంలో మేం చేస్తున్న విమర్శలు ఆయనని ఉద్దేశించినవి కావు.

ఆయనను మినహాయించి మిగతా 11 మంది చేసిన విమర్శల్లో - కొన్ని విమర్శల పరిధి దాటి దూషణలకి, వెకిలి వ్యాఖ్యానాల స్థాయికీ, ప్రమాదకరమైన 'మతతత్వ సమర్థన' స్థాయికి కూడా దిగజారాయి. ఈ దూషణల్లో కొన్ని వ్యాసరచయితనైన నాపైనే కాకుండా మొత్తం విజయవిహారంపైన కూడా కపటంగా దాడి చేసే దుస్సాహసాన్ని ప్రదర్శించాయి.

ఈ ఏకాదశ వ్యాసకర్తల్లో కొందరు నూటికి నూరుశాతం, మరికొందరు విభిన్న శాతాల్లో కల్తీలేని 'గిరీశత్వాన్ని' ప్రదర్శించారు. మా జవాబులోని విమర్శలు వారికి ఆయా శాతాల్లో మాత్రమే వర్తిస్తాయి.




రసాభాసగా ముగిసిన - జూన్ 24 నాటి 'హర్యాలీ ఆవిష్కరణ సభ'లో - కొందరు వక్తలు - తమ ప్రసంగాల్లో బూతులు ధారాళంగా వల్లించారు, విమర్శ పేరిట వెకిలితనం ప్రదర్శించారు. (మచ్చుకి ఒక ఉదాహరణ: నేను విజయవిహారం మే సంచికలోని "ఒకే రక్తం..." వ్యాసంలో ఒక అపభ్రంశపు కవితని విమర్శిస్తూ ఇలా రాశాను: (శ్రీ వేంకటేశ్వర) "...సుప్రభాతంలో కొన్ని శృంగారపరమైన స్తుతులు ఉన్న విషయం నిజమే కానీ అది వినే భక్తుడు తన 'నపుంసకత్వపు కుతిని సమ్మంగా చల్లార్చు'కుంటున్నాడనటం ఏ రకమైన సంస్కారం?"

ఆ విమర్శ గురించి ఈ సభలో మండిపడిన ఒక వక్త తన ఉపన్యాసంలో - చిన్నప్పుడు పిల్లలు పెండతో ఆడుకుంటారు, పియ్యితో ఆడుకుంటారు,... పెద్దయిన తర్వాత కూడా పియ్యి నోట్లో పెట్టుకుంటానంటే ఎట్లా? - అని ప్రతి విమర్శ చేశాడు. అన్నట్టు సారీటుసే, ఈ సభ ఆడియో రికార్డు మా దగ్గర భద్రంగా వుంది)

ఇటువంటి ధోరణుల గురించి సరిగ్గా వ్యాఖ్యానించడం నిజానికి మాబోటి వారికి చాత కాదేమో. హర్యాలీ వ్యాసకర్తల్లో ఒకడైన మద్దూరి నగేష్‌బాబు తన వ్యాసంలో పేర్కొన్న "ఈ సందర్భాన హైద్రాబాదు అనబడే విలీనమైన అనేకానేక సిద్ధాంతాల సాహిత్యకాశ్మీర్‌కి విరోచనాలు అవుతున్న సంధ్యలో..." అనే మాటలు ఇటువంటి 'సభ జరిగిననాటి సంధ్య'కి అతికినట్లు సరిపోతాయేమో - అని మేం అనుకుంటున్నాం.

ఈ ఏకాదశ వ్యాసకర్తల్లో కొందరు విభిన్న రంగాల్లో చేసిన కృషిపట్ల మా గౌరవాన్ని మేం ఉంచుకుంటూనే, వీరు ఈ సమస్యలో ప్రదర్శించిన భిన్నశాతాల 'గిరీశత్వాన్ని' బయటపెట్టక తప్పదు.

వ్యక్తిగా నా తరఫున, పత్రికగా విజయవిహారం తరఫున, ఈ భి.శా. 'గిరీశం'లు మాపై చేసిన దాడికి మా జవాబు ఇదీ:

## కథ గురించి...

మా అవగాహనలో, స్త్రైబాబ రాసిన సుల్తానా కథ సారాంశం - 'ఏ ముస్లిం యువతి అయినా ముస్లిం యువకుడిని పెళ్ళాడితే పర్వాలేదు కానీ, ఏ హిందూ యువకుడిని ప్రేమించి, పెళ్ళి చేసుకున్నా ఆమె (ఏదో ఒక స్థాయిలో) వినాశనం కాక తప్పదు' - అనే.

స్త్రైబాబ ఇక్కడ రెండు పనులు చేశాడు. ఒకటి: ఒక మతం అంతా చెడ్డవాళ్ళు అనే నిర్ధారణ చేశాడు. రెండు: రెండు మతాలని కలపగలిగిన సాధనాలైన, (ఏదో కొద్ది సంఖ్యలో మాత్రమే జరుగుతున్న) - మతాంతర వివాహాలపైన స్పష్టంగా దాడిచేశాడు. ఇది సారాంశంలో కల్తీలేని మతోన్మాదం అని మా అభిప్రాయం.

మతోన్మాద కథ రాసినందుకే ఆయన్ని మేం మతోన్మాది అన్నాం.

దీన్ని వ్యతిరేకించ దలుచుకున్నవాళ్ళు మతోన్మాద కథ రాసిన వ్యక్తిని ఏమనాలో చెప్పాలి.

'ముస్లింలు క్రూరులు, ముస్లింలు నేరస్వభావం కలవారు, వాళ్ళ కళ్ళలో కామం ఉంది, ఎక్కడ మతకల్లోలాలు జరిగినా దాన్ని ముందు వాళ్ళే ప్రారంభిస్తారు' - అంటూ పరమ నీచంగా, దుర్మార్గంగా హిందూ మతోన్మాద సంస్థలు, గూండాలు చేసే ప్రచారానికీ, స్త్రైబాబ ప్రతిపాదనలకీ తేడా ఏముంది?

ఈ రెండూ ఒకే నాణానికి రెండు ముఖాలని మేం విశ్వసిస్తున్నాం.

మతోన్మాదంతో మతోన్మాదాన్ని ఎదుర్కోలేమని మాకు ఖచ్చితంగా తెలుసు.

స్త్రైబాబ ఈ కథని ఏదో యాదృచ్ఛికంగా రాయలేదని, ఉద్దేశ్యపూర్వకంగా రాశాడని మా అభిప్రాయం. ఆయన ఆ కథని ఏదో బాధపడుతున్న, ఉక్రోషపడుతున్న, లేదా అధిక్షేప స్వరంతో కాక స్పష్టమైన, ఉద్వేగరహితమైన, విద్వేషపు స్వరంతో రాశాడు.

ఆయన మతవిద్వేష ప్రవర్తనకి సంబంధించిన, కొందరు మిత్రుల వ్యక్తిగత అనుభవాలు ఇప్పుడిప్పుడే మా దృష్టికి వస్తున్నాయి. అయితే వాటిని మేము ఇక్కడ ప్రస్తావించదలుచుకోలేదు.

అయితే మతోన్మాద భావాలు కల వ్యక్తి అయినా ఆ భావాలను విమర్శించుకోవచ్చు, వదల్చుకోవచ్చు.

### మిత్ర 'లాభం'

ఈ కథని నేను విమర్శించిన తర్వాత ఈ రెండు నెలల్లో మా దృష్టికి వచ్చిన అనేకానేక అభిప్రాయాల్లోనూ, చివరికి మొన్నటి 'హర్యాలీ' సభలోనూ, ఆ పుస్తకంలోనూ కూడా స్త్రైబాబా కథను యధాతధంగా, స్పష్టంగా, బలంగా సమర్థించడం ఆయనకు అత్యంత ఆప్తమిత్రులకి కూడా సాధ్యం కాలేదు. ఒకరిద్దరు మాత్రమే ఆ కథను ఏదో పరోక్షంగా వెనకేసుకుని వచ్చే ప్రయత్నం చేశారు.

స్త్రైబాబ మిత్రులు ఈ విషయంలో (ఆయనకు తమవంతు చేయదగ్గ సాయం అదేనని భావించి) వ్యూహాత్మక మౌనం పాటించారు.

స్త్రైబాబ కథపై నా విమర్శను విమర్శిద్దామనుకున్న 'హర్యాలీ' మేధావులు, ఆ పని చేసేటప్పుడు కనీసం స్త్రైబాబ కథ మీద ఒక స్పష్టమైన అభిప్రాయం చెప్పాల్సిన అవసరం, బాధ్యత తమకి ఉన్నాయని భావించలేదు; చెప్పడానికి వీళ్ళు నమిలారు. ఆ కథలో స్పష్టంగా కనిపించే మతతత్వాన్ని చూసేందుకు ఇష్టపడ లేదు.

'ఒక మంచి శక్తివంతమైన టెక్నిక్‌తో రాసిన పేలవమైన కత' అని అనంత్ తేలిస్తే, కాసుల ప్రతాప్‌రెడ్డి కనీసం ఆ కథ మీద తన అభిప్రాయం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని అనుకోలేదు. మొత్తంగా తన వ్యాసంలో ప్రతాపరెడ్డి (పరోక్ష ప్రసక్తి తప్ప) ఈ కథ పేరు కూడా ఎత్తలేదు. కె. శ్రీనివాస్ అటువంటి రచన ఉన్నట్టు తనకి తెలియనట్టే అభినయించారు.

ఎస్. రామకృష్ణ ఈ కథపైన "హిందూ మగవాడి చేతిలో మోసపోయేది ముస్లిం స్త్రీలేనా? హిందూ స్త్రీలు ముస్లిం మగవాళ్ళను పెళ్ళి చేసుకుని అనుభవించే బాధల మాటేమిటి? ముస్లిం స్త్రీలు ముస్లిం పురుషుల చేతిలో, హిందూ స్త్రీలు హిందూ మగవారి చేతిలో చవిచూసే బాధలు, పడే కష్టాలు, ఎదుర్కొనే అవమానాల సంగతేమిటి అనే ప్రశ్నలు వస్తున్నాయి" అని ప్రకటించి ఆ ప్రశ్నలకి ఎటువంటి సమాధానం వెతక్కుండానే కొన్ని పేరాలు ఖర్చుపెట్టి చివరికి కథకి కుంటి సమర్థన ఇచ్చారు. (ఎస్. రామకృష్ణ తన వ్యాసంలో "ఆరణాల కూలీ సాక్షిగా మీ అక్కచెల్లెళ్ళను చెరుస్తాం" అనే పైడి తెరేష్‌బాబు కవిత్వ చరణాలని బహుధా ప్రశంసించారు. "చెరుస్తాం" అన్న మాటలోని, నిఖార్సైన పురుష దురహంకారానికి ఇంతగా పులకించిన ఈయనకి, సుల్తానా కథ విషయంలో కొన్ని ప్రశ్నలైనా రావడం నిజంగా నాకు ఆశ్చర్యం కలిగించింది.)

సిద్ధార్థ దీన్ని 'అర్భక కతకుడు రాసిన అపరిపక్వక కత' అని ఒక్క వాక్యంలోనే తేల్చారు. కంచ ఐలయ్య సంగతి ఈ వ్యాసంలో కాస్త ఆగి ప్రస్తావిస్తాను. ఖాజా, స్త్రైబాబను, సుల్తానా కథను గుర్తు చేసుకోవడానికి కూడా ఇష్టపడలేదు. పైడి తెరేష్‌బాబు డిటో డిటో. (ఆశ్చర్యం ఏమిటంటే పైడితెరేష్ బాబు హిందూ, ముస్లిం ఛాందసవాదాల్ని సవివరంగా విమర్శించి "తెలుగు ముస్లిం కవుల విషయానికి వస్తే వాళ్ళ సాహిత్యంలో ఈ తరహా మత ఛాందసవాదం కనిపిస్తే ఖచ్చితంగా ఎవరైనా వ్యతిరేకించి తీరవలసిందే. అందులో రెండో మాటకు తావులేదు" అని జనరల్ స్టేట్‌మెంట్ విసిరారు. 'సుల్తానా' కథలో ఛాందసవాదం 'కనిపిస్తోందో', లేదోనన్న ప్రశ్న తర్వాత మాట, అసలు ఆయన ఆ కథ పేరు ఎత్తేందుకు కూడా ఇష్టపడలేదు).

స్త్రైబాబ కథ "ఒకేవైపుగా నడవడం మూలాన 'అపార్థాలకు' వీలు కలిగింది" అని కృపాకర్ మాదిగ బలహీనంగా వ్యాఖ్యానించారు. స్త్రైబాబ ఆ కథను యాదృచ్ఛికంగా 'ఒకేవైపు'కు నడపలేదని స్పష్టంగా ఉద్దేశపూర్వకంగానే అలా రాశాడని గమనించడానికి ఆయన ఇష్టపడలేదు. 'సుల్తానా' కథలో ఎటువంటి అస్పష్టత లేదని అందులో ఎటువంటి అపార్థాలకు వీలు కూడా లేదని, - ఆ కథ ప్రతిపాదన మౌలికంగా మతతత్వ పూరితమైనదని ఆయన అంగీకరించేందుకు ఇష్టపడట్లేదు. కృపాకర్ మాదిగకి "స్త్రైబాబ పరిణతి చెందలేదా?" అనే సందేహం వచ్చింది. కానీ, పరిణతి చెందిన మతతత్వ కథని స్త్రైబాబ రాశాడని ఒప్పుకోవడం కృపాకర్‌కి సాధ్యపడలేదు.

ఏతావతా తేలేదేమిటంటే స్త్రైబాబ కథని యధాతథంగా, స్పష్టంగా, బలంగా సమర్థించడం ఆయన సమర్థకులెవ్వరికీ సాధ్యం కాలేదు.

కథపట్ల ఇంత స్పష్టంగా, సర్వేసర్వత్రా, ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యక్తమైన అభిప్రాయం కూడా స్త్రైబాబ తన కథపట్ల ఆత్మ విమర్శ చేసుకునేందుకు పనికి రాలేదు. ఆయన ఆ కథను ఏదో యాదృచ్ఛికంగా రాయలేదని చెప్పడానికి ఇది స్పష్టమైన ఋజువు.

మతాంతర వివాహాల పట్ల స్త్రైబాబకి ఉన్న మతతత్వ వ్యతిరేకత కేవలం 'సుల్తానా' కథకి మాత్రమే పరిమితం కాలేదు.

షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ వంటివారు సూపర్‌స్టార్లు కావడానికి వాళ్ళమతం ఆటంకం కాలేదని - నేను రాసినందుకు జవాబుగా, స్త్రైబాబ "ఇవాళ షారుఖ్, అమీర్‌లు, సల్మాన్‌లు సైతం హిందూ ఆడపిల్లల్ని చేసుకుని తమ మెజారిటీ భక్తిని చాటుకున్నరు" అని రాశాడు. (కనీసం సల్మాన్‌కి పెళ్ళి కాలేదని కూడా ఈయన పట్టించుకోలేదు)



సవాల్‌ను ప్రేమించే తరం కోసం సంధించిన గెలుపు బాణం - జనహర్ష గ్రూపు నుంచి నెలనెలా విజయవిహారం!

# హే భగవాన్

ఈయన దృష్టిలో-సుల్తానా హిందూ యువకుడ్ని పెళ్ళాడితే తప్పు.
-సైరాబానుని పెళ్ళిచేసుకున్నా దిలీప్ కుమార్ పేరు మార్చుకున్నాడు కాబట్టి తప్పు.
-పేరు మార్చుకోకపోయినా షారుఖ్ ఖాన్ గౌరీని పెళ్ళాడటం తప్పు.

మరి ఫిరోజ్‌ఖాన్ వంటివారు ముస్లిం స్త్రీలనే పెళ్ళాడి పేరు మార్చుకోకుండా మంచి పొజిషన్‌కే చేరుకున్నారు కదా అని నేను ఈయన్ని అడగదల్చుకోలేదు - ఎందుకంటే ఫిరోజ్ ఖాన్ కూడా తన కూతురు సుజనే ఖాన్‌ని హృతిక్ రోషన్‌కి ఇచ్చి పెళ్ళిచేసి మెజారిటీ భావజాలానికి లొంగిపోయాడని ఈయన తేల్చగలడని నాకు బాగానే అర్థమైంది.

హర్యాలీలో యమ్.టి.ఖాన్ రాసిన హితవాక్యాలు చదువుకొని వుంటే స్కైబాబ మరియు వారి సహచర మద్దతుదారులు ఇన్ని వితండ తర్కాలు, మతతత్వ నిర్ధారణలు చేయగలిగేవారు కారు. ఆయన రాసిన వాక్యాలు ఇవీ: *"A writer has to have a very comprehensive view of society only then he can present a real not imagined view of an event. There have been hundreds of inter religion marraiges in our country throughout the history. Success or failure of these marraiges was not always simply because of difference of religions. Similarly failure of a few marraiges simply on account of differences in religions of the married couples do not become a general phenomenon*



*Forced conversions of brides to the religion of grooms or exerting pressures on girls to convert to the religion of boys are aberrations to be opposed. Depiction of such incident, in fiction has to be very careful to avoid any suspicion of indulging fanatic perceptions.*

*There are scores of instances where Hindu women have married Muslim men and Muslim women married Hindu men and have lived happily."*

స్కైబాబ 1996లో రాసిన 'మొహబ్బత్ 1417 హిజ్రీ'ని గమనించకపోవడం నా దృష్టి మాంద్యమని మద్దూరి నగేష్‌బాబు వ్యాఖ్యానించారు.

ఆ కవితని నేను చూశాను. అందులో ముస్లిం యువతి హిందూ యువకుడితో జతకట్టాలని భావిస్తున్నట్టుగా స్కైబాబ చిత్రించడం నిజమే. కానీ ఆ కవిత 'సుల్తానా' సారాంశంతో విభేదించట్లేదు. నిజానికి 'సుల్తానా' కథలో కూడా సుల్తానా హిందూ పురుషుడ్ని ప్రేమించింది. అక్కడి వరకూ కవిత, కథ రెండూ ఒకటే. కవిత అక్కడే ఆగిపోయింది. కథ కొంచెం ముందుకు వెళ్ళి అలా హిందూ పురుషుణ్ణి ప్రేమించి పెళ్ళాడిన సుల్తానా నాశనమయ్యేది తథ్యమని నిర్ధారించింది.

హిందూ పురుషుణ్ణి పెళ్ళాడిన ముస్లిం యువతి సంతోషంగా ఉండగలిగే అవకాశం కూడా ఉన్నదని స్కైబాబ ఎక్కడైనా రాసినట్టుగా నాకు తెలీదు.

"మొహబ్బత్ 1417 హిజ్రీ" చక్కటి కవిత అనే నా అభిప్రాయం. 1996లో ఆ కవిత రాసే సమయానికి స్కైబాబలో 'సుల్తానా' స్థాయి మతతత్వం ఉండి ఉండకపోవచ్చని నేను అనుకుంటున్నాను. ఏమైనా "మొహబ్బత్ 1417 హిజ్రీ" సెక్యులర్ కవిత అయినంతమాత్రాన, 'సుల్తానా' మతోన్మాద కథ కాకుండాపోదు.

స్కైబాబ 1996 నాటి కవితని చూసి, ఇవ్వాల్టి 'సుల్తానా'ని ప్రశ్నించకుండా ఉండలేం. అందుకే నేను నా మొదటి వ్యాసంలో ఆ కవితని ప్రత్యేకంగా ప్రస్తావించలేదు.

సెక్యులర్‌గా ఉన్న వ్యక్తులు, మతోన్మాదానికి లోను కావడానికి, మతోన్మాదానికి లోనైన వ్యక్తులు సెక్యులర్‌గా మారడానికి అవకాశం ఉన్నదని నాకు తెలుసు.

(దశాబ్దాలు కమ్యూనిస్టుగా ఉన్న కీ.శే. గజ్జెల మల్లారెడ్డి చివరి దశలో హిందూ మతోన్మాదానికి అనుకూలుడు కావడం నేను స్పష్టంగా గమనించాను. ఆయన జీవించి ఉండగా 1991లోనే ఆయన హిందూ మతతత్వం వైపు కొట్టుకుపోతున్నారని తీవ్రస్వరంతో ప్రశ్నిస్తూ మల్లారెడ్డిపై నేను వ్యాసం రాశాను. ఆ వ్యాసానికి కలత చెంది మల్లారెడ్డి అప్పట్లో తాను సంపాదకుడిగా ఉన్న ఉదయం పత్రికలో నా వ్యాసానికి సమాధానంగా రెండు వ్యాసాలు రాశారు.)

## హితవరి

'తనకి హిందూ ప్రజానీకంపై ప్రత్యేకంగా కోపం ఏదీ లేదని, తన హిందూ స్నేహితులు తనకి మేలే తప్ప ఉద్దేశపూర్వకంగా కీడు చేశారని తాను ఎప్పుడూ అనుకోలేదని, అయితే ఈ మధ్య ఈ 'విద్వేష' తరహా సాహిత్యం చదివినపుడు తనకే హిందువుల్ని ఎవరినైనా చంపెయ్యాలన్నంత కోపం కలిగిందని' - ఇటీవల స్నేహశీలి, సౌమ్యుడు, చిత్రకారుడు అన్వర్ నాతో బాధగా, ఈ తరహా సాహిత్యం పట్ల విమర్శనా పూర్వకంగా అన్నపుడు నేను నిజంగా షాక్ తిన్నాను.

ఇదీ - ఈ తరహా సాహిత్యం కలిగించే ప్రభావం.

మతోన్మాద సాహిత్యం ఫలితం - విద్వేషమే.

మహమ్మద్ ఖదీర్‌బాబు ఈ తరం గర్వించదగ్గ ఆణిముత్యం వంటి కథకుడు. ఆయన రాసిన దర్గామిట్ట కతలు, ముస్లిం ప్రజల జీవితాన్ని, వెనుకబాటు తనాన్ని, ప్రజల మధ్య మైత్రినీ హృదయానికి హత్తుకునేలా చిత్రించాయి. 'దూద్ బఖష్' కథ ఆయన కథకుడిగా ఎంత ఎత్తుకు ఎదిగాడో చూపించింది.

'హర్యాలీ' ఆవిష్కరణ సభలో ఖదీర్‌బాబు - ఈ తరహా ధోరణులు మొత్తంగా ముస్లింలకు మేలు చేయవని చెపుతూ - 'సాహిత్యం ప్రజలను కలిపేదిగా ఉండాలి కానీ, చీల్చేదిగా ఉండకూడదని' - అమృత తుల్యమైన మాటలు చెప్పారు. ఆయన ఆ మాటలు చెప్తున్నపుడు 'ఆర్.ఎస్.ఎస్.లో చేరిపో' అని కేకలు పెట్టే 'మేధావుల'ని గురించి ఏం చెప్పాలి? (ఇది చెప్తుంటే నాకు చిన్నపుడు విన్న పంచతంత్ర కథ గుర్తుకువస్తోంది. చెట్టుకింద కొన్ని వానరాలు చలికాచుకుందామని నిప్పుకోసం మిణుగురు పురుగుల్ని కొన్నిటిని పోగేసి ముద్ద చేసి ఊదుతుంటాయి. కొమ్మ మీదనించి పక్షో మరో జంతువో మిణుగురు పురుగుల్ని ఊదితే నిప్పురాదని ఆ వానరాలకి హితవు చెప్తుంది. ఆగ్రహించిన ఆ వానరాలు ఊదే పని ఆపి ఈ పక్షిని చంపేస్తాయి - ఇదీ కథ)

## అబద్ధాలు కట్టిపెట్టండి!

విజయవిహారం మే సంచికలో "ఒకే రక్తం..." వ్యాసం రాసినప్పటి నుంచీ - మా మీద అనేక ఆరోపణలు ఉధృతంగా ప్రచారం చేయబడ్డాయి. మేం రాసింది చదివి తెలుసుకోకుండా కేవలం శ్రుత జ్ఞానంపైన ఆధార పడదలుచుకున్నవాళ్ళు - ఇటువంటి ప్రచారాలని పెంపుచేశారు.

ఆటువంటి కొన్ని ఆరోపణలు కొన్ని ఇక్కడ ప్రస్తావిస్తాను.

## చికిత్స, అరెస్టు

❑ మేం స్కైబాబని అరెస్టు చెయ్యమని రాశామని మాపై ఒక ఆరోపణ. ఈ మాటని ఒక ఉన్మాద తరహాలో ప్రచారం చేశారు. హర్యాలీ పుస్తకంలో కూడా మేం చెప్పని మాటల్ని కోట్స్‌లో ఉంచి మేం చెప్పినట్టుగా నమ్మించే ప్రచారం చేశారు.

అసలు వాస్తవం ఏమిటి?

"ఒకే రక్తం..." వ్యాసంలో స్కైబాబ కథని ప్రస్తావించి విమర్శించాక, నేను జనరల్ టోన్‌లో ఒక మతం అంతా మంచివాళ్ళూ మరో మతం అంతా చెడ్డవాళ్ళుగా ఉండటం జరగదని, మతోన్మాదులు ఉభయ మతాల్లోనూ ఉంటారని వివరిస్తూ 10 పేరాలు రాశాను.

ఈ మతవిద్వేష ప్రచారం అంతా చివరికి మత కల్లోలాలకి దారి తీస్తుందని అప్పుడు పోయేవి సామాన్యుడి ప్రాణాలేనని రాశాను. ఆ సందర్భంలో నేను రాసిన చివరి 3 పేరాలు చూడండి.

"ఒక మతానికి వ్యతిరేకంగా మరోమతానికి చెందిన ప్రజల్ని రెచ్చగొట్టే విషప్రచారం అనేక దుష్పరిణామాలకి దారితీస్తుంది. బాధ్యతా రహితంగా ఒక మతం పైన మరో మతాన్ని రెచ్చగొట్టడం ప్రజల ప్రాణాలతో చెలగాటం వంటిది. మతమేదైనా ఇటువంటి విషప్రచారాలు మతోన్మాద సంస్థలకి వరప్రసాద మౌతాయి.

అమాయక ప్రజానీకాన్ని మతోన్మాద సంస్థల ఒడిలోకి నెట్టుతాయి. మెజారిటీ, మైనారిటీ మతోన్మాదాలు పరస్పరం ప్రభావం వేసుకుంటూ విస్తరిస్తాయి. సామరస్యాన్ని ధ్వంసం చేసి, మతోన్మాద సంస్థలు మంటలు రేపిన ప్రతీసారీ సమిధలయ్యేది సామాన్యుడి ప్రాణాలే.

అసలు ఒక మతం అంతా మంచివాళ్ళని మరొక మతం అంతా దుర్మార్గులని విషప్రచారం చేసేవాళ్ళు - మానసిక రోగులైనా కావాలి, కరడుగట్టిన నేరస్తులైనా కావాలి. మొదటి సందర్భంలోనైతే సరైన మానసిక చికిత్స, రెండవ సందర్భంలోనైతే అరెస్టు, విచారణ, అర్థమైన శిక్ష - అవసరమౌతాయి."

ఈ మాటలు వేటిలోనూ సుల్తానా కథ రాసినందుకు స్కైబాబని అరెస్టు చెయ్యాలనే మాటలేదు.

మతోన్మాదం అనేది స్కైబాబతో మొదలైందని నేను అనుకోవట్లేదు. అందుచేత స్కైబాబని అరెస్టు చేయమని ప్రత్యేకంగా రాయడం కరక్ట్ కాదని నా అభిప్రాయం.

ప్రజల్ని చీల్చి మతోన్మాదం రెచ్చగొట్టే విషాక్షరాలని ఎవరు రాసినా వాళ్ళకి చికిత్స లేదా అరెస్టు అవసరమని నా అభిప్రాయం.

ఆర్.ఎస్.ఎస్., థాక్రేలతో సహా అన్ని రకాల, అన్ని మతాల మతోన్మాదులకి వర్తించాలనే ఖచ్చితమైన స్పృహతో నేను ఆ మాటల్ని రాశాను.

ఆ మాటలు స్కైబాబకి 'కూడా' వర్తిస్తాయని నేను అంగీకరిస్తాను. స్కైబాబకి 'మాత్రమే' వర్తిస్తాయని నేను అంగీకరించను.

నేను స్కైబాబని అరెస్టు చెయ్యాలని - ప్రత్యేకంగా పేర్కొన్నట్టు రాయడం వక్రీకరణే. కోట్స్ పెట్టి రాయడం మరీ దిగజారుడుతనం.

ఇకపోతే మతోన్మాద రాతలకి అరెస్టు చేయాలని అనడం మేం కనిపెట్టిన విషయం కాదు, విజయవిహారంలో రాయడం ఇది మొదటిసారీ కాదు.

బాల్‌థాకరే "సామ్నా సంపాదకీయం"లోని విషపు రాతలకి - ఆయన్ని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చెయ్యాలని చెప్తూ, అలా అరెస్టు చెయ్యలేకపోతున్న ప్రభుత్వాల బలహీనతల్నీ కపటత్వాన్నీ ఎండగడ్తూ మేం "చట్టాతీతుడా?" అనే పేరుతో విజయవిహారం ఆగస్టు 2000 సంచికలో ఒక చిన్నపాటి కవర్‌స్టోరీ చేశాం.

ఇక్కడ బాల్‌థాకరేతో స్కైబాబాని పోలుస్తారా? అని గంతులు వేసే మేధావులు ఉంటారని నాకు తెలుసు. ఈ రెండు మతోన్మాదాలు పరిమాణం (Quantity)లో ఒకటి కాదు. గుణం (Quality)లో ఒకటేననడంలో మాకు సందేహం లేదు.

98లో హైద్రాబాద్ పాతబస్తీలో ఒక జిరాక్స్ కరపత్రం కారణంగా మతఘర్షణలు జరిగిన విషయాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. (ముస్లిం మత గ్రంథాల్ని హిందూ దేవుళ్ళ కాళ్ళ కింద ఉన్నట్టు చిత్రిస్తూ కొన్ని అభ్యంతరకరమైన రాతలు ఉన్న ఆ జిరాక్స్ కరపత్రం మంటలు రేపింది. ఆ తర్వాత దాని సృష్టిలో మజ్లిస్‌లోని ఒక హిందూ దళిత నాయకుడి ప్రమేయం ఉందని తేలింది.)

మతతత్వ విషాన్ని చిమ్మే సాహిత్యానికి ఉన్న విధ్వంసక శక్తిని తక్కువ అంచనా వేయలేం.

అయితే ఇక్కడ ఒక మాట - మతతత్వాన్ని అణచివేసినా, నిర్బంధించినా ఎటువంటి ప్రయోజనం లేదని - దాన్ని ఓడించడమే పరిష్కారమని మాకు స్పష్టంగా తెలుసు.

ప్రజల్ని చీల్చే ఆలోచన ఎంత తీవ్రమైన నేరమో పాఠకులకి అర్థమయ్యేలా చెప్పడానికి మాత్రమే నేను ఆ మాటని ఉపయోగించాను.

> దేశవిభజన సమయంలో కోటి మంది ప్రజానీకం తమ స్వస్థలాలని వదిలివెళ్ళారు. 10 లక్షల మందికిపైగా మరణించారు. ఇది మానవ జాతి చరిత్రలోనే ఒక మహావిషాదం.

## ఏజంటు అనలేదు

❑ మాపైన మరో ఆరోపణ - స్కైబాబాని మేము ఐ.యస్.ఐ. ఏజంటని రాశామని -

ఈ అబద్ధాన్ని హర్యాలీ రచయితలు అనేకులు రెచ్చిపోయి బాధ్యతారహితంగా ప్రచారం చేశారు.

అసలు నిజమేమిటంటే - "ఒకే రక్తం"లో స్కైబాబ ఐ.యస్.ఐ. ఏజంటని నేను ఎక్కడా చెప్పకపోవడమే కాదు, కనీసం ఐ.యస్.ఐ. అనే మాట కూడా ఎక్కడా ఉపయోగించలేదు.

"ఒకే రక్తం..." వ్యాసంలో 'సుల్తానా' కథని విమర్శిస్తూ నేను ఇలా రాశాను: "...ఏమైనా దేశాన్ని చీల్చదలుచుకున్న ఏ విదేశీ గూఢచార సంస్థకో, మరే మైనారిటీ మతోన్మాద సంస్థకో లేదా ఈ వంకన మొత్తం మైనారిటీ ప్రజల వాదాలన్నీ అపసవ్యంగానే ఉన్నాయంటూ దుష్ప్రచారం చెయ్యదలుచుకున్న మెజారిటీ మతోన్మాద సంస్థకో - కరపత్రంగా ఉండగలిగిన అశుభ లక్షణాలన్నీ ఈ రచనలో అలరారుతున్నాయి..."

స్కైబాబా మతోన్మాద రచన గురించి మా అభిప్రాయం ఇదే. అయితే ఇందులో మేము ఆయన్ని ఐ.యస్.ఐ. ఏజంట్‌గా పేర్కొన్నది ఎక్కడ?

ఇకపోతే పైన పేర్కొన్న నా వాక్యంలో "...ఈ వంకన మొత్తం మైనారిటీ ప్రజల వాదాలన్నీ అపసవ్యంగానే ఉన్నాయంటూ దుష్ప్రచారం చెయ్యదలుచుకున్న మెజారిటీ మతోన్మాద సంస్థకో..." అనే మాటల్ని తీసివేసి కోట్‌చేసి, కృపాకర్ మాదిగ నాపైన 'పరిహద్దులు' మీరావని విమర్శలకి దిగారు. నేను కృపాకర్ మాదిగకి చెప్పదలిచిందేమిటంటే - ఒక 'హద్దుమీరిన' మతోన్మాద రచన వలన కలిగే దుష్ఫలితాలని సూటిగా, స్పష్టంగా చెప్పడమే నేను చేసిన పని!

ఇకపోతే నా వాక్యంలో "మెజారిటీ మతోన్మాద సంస్థ" ప్రసక్తిని మీరెందుకు తీసివేశారు? ఆ మాటలను తీసివేస్తే ఆ వాక్యపు అర్థం సమగ్రంగా ఉండదనే విషయం మీకు తెలీదా? నేను "మెజారిటీ మతోన్మాద సంస్థ" గురించి ఎత్తాననే విషయాన్ని మరుగు పరిచి, కేవలం మైనారిటీ మతోన్మాద సంస్థని మాత్రమే విమర్శించినట్టు చిత్రించే 'పరిహద్దులు మీరిన' నిజాయితీ రాహిత్యం కాదా ఇది?

ఇకపోతే సిమి ఏజంటుగా చిత్రించామన్నది మరో ఆరోపణ.



> కొంపలో ఎలుకలు పడ్డాయి కాబట్టి కొంప తగలబెట్టుకోవాలని 'సైద్ధాంతిక' నిర్ధారణలు చేసే ఇటువంటి మేధావులే మనకి బ్రాహ్మణ వాదం మీద, హిందూ మతోన్మాదం మీద ఎలా పోరాటం చెయ్యాలో నేర్పబోయేది!

నేను రాసిన వాక్యాలు ఇవీ:

"జాతీయోద్యమ కాలంనాటి ఆర్.ఎస్.ఎస్. హిందూ మహాసభ వారసులుగా నేటి సంఘ్ పరివార్ ఉంటే, ముస్లిం మతోన్మాదుల వారసులుగా 'మదానిమార్క్ - ఐ.ఎస్.ఎస్.'లు, 'సిమి'లు (వత్తాసుగా ఈ స్కైబాబాలు) మిగిలారు. ఎటొచ్చీ వారసులు మిగలనిది గాంధీజీ నేతృత్వంలోని జాతీయోద్యమానికే."

ఈ వాక్యంలో స్కైబాబ 'సిమి' సభ్యుడని లేదు. స్కైబాబ 'సుల్తానా' కథలోని భావాలు 'సిమి' వంటి సంస్థలకి చక్కటి పునాదిగా ఉపయోగపడతాయని నాకు తెలుసు. నేను ఇక్కడ స్కైబాబని ఒక వ్యక్తిగా మాట్లాడలేదు. ప్రజల్ని చీల్చే అక్షరాలను సృష్టించే వారు మతోన్మాద సంస్థలకే వత్తాసు ఇస్తున్నారని నేను భావిస్తున్నాను.

స్కైబాబ కథలోని మతతత్వాన్ని సవివరంగా విమర్శకి పెట్టి నేను స్కైబాబ మతోన్మాది అని ఆరోపించిన మాట నిజం. ఆయన అదే అని నేను భావిస్తున్నాను.

## జల్‌జలా, ముస్లింవాదం...

మా గురించి 'హర్యాలీ'లోని ఏకాదశ మేధావులు చేసిన ప్రధాన ఆరోపణ - జల్‌జలా స్ఫూర్తిపై దాడి చేశామనీ, ముస్లిం వాదంపై విరుచుకుపడ్డామనీ -

### జల్‌జలా

❑ జల్‌జలా సంకలనాన్ని సమీక్షించడం నా ఉద్దేశం కాదని నేను "ఒకే రక్తం..." వ్యాసంలో స్పష్టం చేశాను.

'జల్‌జలా' గురించి నేను రాసిన మాటలు ఇవీ:

"...నిజానికి దీంట్లో అత్యధిక శాతం చక్కటి కవితలు ఉన్నాయి. కొన్ని కవితలు మాత్రం స్పష్టంగా దారితప్పాయి..."

నేను 'దారి తప్పాయి' అని అభిప్రాయ పడిన కవితలకి సంబంధించి 2, 3 ఉదాహరణలు కూడా ఇచ్చాను.

"...పార్వతి యోనిని శివుని లింగాన్నీ
పాలతో కడిగి తీర్థంగా పుచ్చుకునే నీకు
మొండి మొలలతో పంగలుజాపినా
రతి భంగిమల్లో క్రీడిస్తున్నా మోకరిల్లే నీకు
గుడ్లప్పజెప్పి గుడ్లలుతడుపుకునే నీకు..."

లాంటి కవితల్లోని సంస్కారరహిత దూషణ వ్యతిరేక ఫలితాలని ఇస్తుందని నా అభిప్రాయం.

" 'జల్‌జలా' కవితల సంకలనంలో కొన్ని కవితలు ముస్లిం స్త్రీలపై అణచివేత గురించి, ముల్లాల ఛాందసత్వం గురించి, అంతరాల గురించి, ప్రశ్నించే వాతావరణం లేకపోవడం గురించి మాట్లాడాయి. ఈ కృషి ఇంకా పెద్ద ఎత్తున సాగాలి" అని నేను ప్రశంసా పూర్వకంగా రాశాను.

జల్‌జలాలో దూషణని మాత్రమే నేను విమర్శించాను.

దూషణల్ని నేను వ్యతిరేకిస్తే 'జల్‌జలా' స్ఫూర్తిని వ్యతిరేకించామని ఎలా చెపుతారు?

ఈ దూషణలే 'జల్‌జలా' స్ఫూర్తి అని 'హర్యాలీ' ఏకాదశ మేధావులు చెప్పదలుచుకున్నారా?

అలాగైతే ఈ మేధావులే జల్‌జలా స్ఫూర్తికి సంపూర్తి తప్పుడు భాష్యాలు చెప్తున్నారని నేను చెప్పదలుచుకున్నాను.

స్కైబాబ 'సుల్తానా' కథను నేను స్పష్టమైన మతోన్మాదంగా భావించాను.

'జల్‌జలా'లోని దూషణలని కేవలం దారితప్పిన ధోరణిగా పరిగణించానే తప్ప మతోన్మాదంగా కాదు. (ఆ దూషణల వల్ల జరిగే హాని చాలా తీవ్రమైనదని నాకు తెలుసు.)

అయినా 'జల్‌జలా' కానీ, స్కైబాబ కథకానీ విమర్శలకి అతీతమని అంగీకరించడానికి మేము సిద్ధంగా లేము.

### ముస్లిం వాదం

❑ ఇక ముస్లిం వాదం సంగతి -

'ముస్లిం వాదం' అంటే ఏమిటో తెలీదని నేను చెప్పడం - స్కైబాబ వంటివారి రాతలవల్ల ఆ వాదానికి కలుగుతున్న నష్టం గందరగోళం గురించి చెప్పడానికే.

'ముస్లిం వాదం' అనే విషయంలో గందరగోళం హర్యాలీ మేధావుల్లో ఉంది.

"ముస్లింల సాహిత్యాన్ని ముస్లిం వాదం అన్నామే కానీ ఇస్లాం వాదం అనలే!" అని స్కైబాబ చెప్తుంటే

"... ముస్లిం వాదానికి మతమే ప్రాతిపదిక" అని అనంత్ అభిప్రాయం.

ముస్లిం వాదం - ఆర్.ఎస్.ఎస్.కి ముస్లిం వెర్షన్ అయితే అభ్యంతరకరమని నేను అన్నాను. (అలా అయినా తప్పు లేదని హర్యాలీ మేధావులు చెపుతారా?)

స్కైబాబా తేల్చి చెప్తున్నది - "జల్‌జలా సంకలనమే ముస్లిం వాదానికి నిర్వచనం" అనే.

అనేకమంది కవులు రాసిన 'జల్‌జలా' కవితా సంకలనం దానికున్న బలహీనతల రీత్యా దానికదే 'ముస్లింవాదం' కాజాలదని మా అభిప్రాయం.

'ముస్లింవాదం ముసుగులో మతోన్మాద విషం' అని నేను అన్న మాటను ముస్లిం వాదాన్ని విమర్శించినట్టుగా ఎలా చూపుతారు? 'గోముఖవ్యాఘ్రం' అనే మాట వ్యాఘ్రం క్రూరత్వాన్ని బయటపెడుతుందే కానీ గోవు సాధుత్వాన్ని విమర్శించినట్టు ఎలా అవుతుంది? నేను విమర్శించేది మతోన్మాదాన్ని, ముస్లిం వాదాన్ని కాదు. మతోన్మాదం ముస్లింవాదాన్ని ఉపయోగించుకోకుండా చూడాలన్నదే మా అభిప్రాయం.

ముస్లింవాదం అంటే ముస్లిం ప్రయోజనాల గురించిన మాట, ఆచరణ - అని మేం అనుకుంటున్నాం.

ఖాదర్ మొహియుద్దీన్ 'పుట్టుమచ్చ', మహమ్మద్ ఖదీర్‌బాబు 'దూద్ బఖష్', యాకూబ్ 'మన్నత్', జల్‌జలాలోని అత్యధిక శాతం కవితలు ఇంకా ఇలాంటివి మరెన్నో ముస్లిం వాదానికి ప్రాతినిధ్యం వహిస్తాయని మా అవగాహన.

ముస్లిం ప్రజల ప్రయోజనాలకి హిందూ ప్రజల ప్రయోజనాలతో ఎటువంటి శత్రు వైరుధ్యం లేదు.

హిందూ ప్రజల ప్రయోజనాలకి ముస్లిం ప్రజల ప్రయోజనాలతో కానీ ఇతర మైనారిటీల ప్రయోజనాలతో కానీ ఎలాంటి శత్రువైరుధ్యం లేదు.

హిందూ ముస్లిం ఇతర మైనారిటీల ప్రయోజనాలు నిజానికి ఈ దేశ ప్రయోజనాలే.

ప్రజలకి శత్రువైరుధ్యం ఉన్నది మతోన్మాదులతోనే అని మా అభిప్రాయం.

ముస్లింలు తమని తాము ప్రత్యేక అస్తిత్వంగా భావించడం సరైనది కాదనే మా అభిప్రాయం.

'హర్యాలీ'లో యం.టి. ఖాన్ ఇలా అన్నారు: *"The Desire to have a religious identity alone, in exclusion to ethnic linguistic and cultural or national is not practical"*

కె. శ్రీనివాస్ ఇలా రాశారు:

"తక్కిన సమాజంలోని వివిధ కులాల వారితో, వివిధ శ్రేణుల వారితో రకరకాల సామాజిక, వ్యక్తిగత సంబంధాలలో ఉండే ముస్లిం మైనారిటీలు - తమకున్న అవకాశాల రీత్యా, అవసరాల రీత్యా తమ తక్షణ, దీర్ఘకాలిక రాజకీయ నిర్ణయాలు చేసుకొనవచ్చును. మరొక మహా అస్తిత్వంలో భాగమై ఊపిరాడని స్థితిలోకి వెళ్లవలసిన అవసరం ఇప్పుడయితే లేదు"

"...అయితే మొత్తం మీద భారతదేశంలోని ముస్లిములలో అత్యధికులు నిరుపేదరికంలో ఉండడం - ఏదో ఒక స్థాయిలో అందరినీ ఆవరించిన అభద్రత - కలసి భారతదేశ ముస్లిములను ఒక పెద్ద మైనారిటీగా మార్చవచ్చును. కానీ ఆ పరిణామం తప్పనిసరిగా ముస్లిములకు మేలు చేస్తుందని చెప్పలేము..."

## ప్రమాదకరమైన అవగాహనలు

ఇదిలా ఉండగా -

స్త్రీలు పురుషులనందర్నీ విమర్శించగా లేనిది, దళితులు అగ్రకులాలందర్నీ ప్రశ్నించగా లేనిది, ముస్లింలు, హిందువుల్ని మొత్తంగా విమర్శిస్తే తప్పేమిటనే పద్ధతిలో అనంత్ అతితెలివి వాదనలు చేశారు.

ఆ రకమైన పద్ధతిలో ఆయన 'సుల్తానా'లోని మతతత్వానికి మేలిముసుగు కప్పే ప్రయత్నం చేశారు.

ఇలాంటి పోలికలవల్ల ఈయనకి మతతత్వ సమస్య - స్వభావం గురించి బొత్తిగా తెలిసిందేమీ లేదని అనుకోవాల్సి వస్తోంది.

మనదేశంలో భర్తలు, భార్యల్ని, చంపేసినా, అగ్రకులాలు, దళితులపై దాడి చేసినా, స్పష్టంగా వివరంగా పత్రికల్లో వార్తలు రాస్తున్నాం.

మరి మత కల్లోలాలు జరుగుతున్నపుడు 'ఒక వర్గం' 'మరొక వర్గం' అనే భాషలో ఎందుకు రాయాల్సి వస్తోంది?

మత ఉద్రిక్తతలు అత్యంత సున్నితమైన సమస్య.

దేశవిభజన సమయంలో కోటి మంది ప్రజానీకం తమ స్వస్థలాలని వదిలివెళ్ళారు. 10 లక్షల మందికిపైగా మరణించారు. ఇది మానవ జాతి చరిత్రలోనే ఒక మహావిషాదం.

ఒక మతోన్మాదానికి వ్యతిరేకంగా మరొక రకం మతతత్వ రాతల్ని ప్రోత్సహించడం మంటల్ని రేపుతుంది.

మతోన్మాదాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం ప్రజలమధ్య మైత్రిని నిర్మించడం, మైత్రీపూర్వక విమర్శలతో అపోహల్ని దూరం చేయడం.

ఇక్కడ మరో సంగతి చెప్పాలి.

దళితులపైనా స్త్రీలపైనా జరుగుతున్నది ఏకపక్ష హింస.

ఇప్పటివరకూ ఏ భార్య అయినా తన భర్తని కట్నం కోసం వేధించి స్టౌ పేల్చి చంపేసిన ఉదంతం మనం ఎక్కడైనా విన్నామా?

ఎక్కడైనా దళితులు అగ్రకులాలుండే ప్రాంతంపై దాడిచేసి ఇళ్ళు కాల్చి సామూహిక హత్యలు చేసిన ఉదంతం విన్నామా?

దళితులపైన జరుగుతున్నది కులహింస

స్త్రీలపైన జరుగుతున్నది పురుషాధిపత్య హింస.

వీటిని ఘర్షణలని అనలేం.

కానీ హిందూ ముస్లిం ఘర్షణలు వీటికి భిన్నం.

ఈ దేశంలో మతకల్లోలాల్లో ముస్లింలు మాత్రమే మరణిస్తున్నారా? మద్దూరి నగేష్ బాబు పాతబస్తీలో ముస్లిం స్త్రీలపై అత్యాచారాల గురించి ప్రస్తావించారు. అవి దారుణమే. కానీ పాతబస్తీలో ముస్లింలు మాత్రమే హింసకి గురౌతున్నారా? హిందువులు ఎప్పుడూ చచ్చిపోలేదా, అత్యాచారాలకి గురికాలేదా?

ఒక మతస్థులపై జరిగిన దారుణాలను సమర్థించేందుకు, మరొక మతంపై జరిగిన దారుణాలను ప్రస్తావించడం నా ఉద్దేశ్యం ఎంత మాత్రం కాదు. కానీ ఏకపక్ష ప్రచారాల వల్ల ఎవరికి ఉపయోగం? (1990 నాటి హైద్రాబాద్ మతకల్లోలాలపై ఏకపక్షంగా ముస్లిం వ్యతిరేక ప్రచారం చేస్తూ ఆర్.ఎస్.ఎస్. "హైదరాబాద్ హత్యలు నిజం చెప్పలేని నేతలు" అనే పుస్తకం ప్రచురించింది. ఏకపక్ష ప్రచారం మతోన్మాదులకి ఎంతో ప్రియమైన సంగతి అని మనం గుర్తుంచుకోవాలి.)

సహజీవన భావాల పావురాయి అనే కాప్షన్‌తో వచ్చే "గీటు రాయి" పత్రికకి ఎస్.ఎమ్. మలిక్ గౌరవ సంపాదకులు. ఆయన "పాకిస్తాన్‌లో కొన్నాళ్ళు" అనే గ్రంథం రాశారు.

"గీటురాయి" ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముస్లిముల గురించి తయారు చేసిన 5-1-2001 నాటి ప్రత్యేక సంచికలో మలిక్ పుస్తకం నుంచి ఒక చిన్న ఉదంతాన్ని "మా భూమి మాకు ముద్దు" అనే శీర్షికతో పేర్కొన్నారు.

అందులో "ముస్లిమేతరులంతా మిమ్మల్ని హింసిస్తున్నారని వింటామే, అక్కడ తరచు మత కల్లోలాలు జరుగుతుంటాయే. వాళ్ళ మధ్య మీరెలా జీవించగలుగుతున్నారు?" అని ఒక పాకిస్తానీ అడిగిన ప్రశ్నకి మలిక్‌గారు ఇచ్చిన జవాబు ఇదీ:

"అంతా అబద్ధం, ముస్లిమేతరులంతా మమ్మల్ని హింసించరు. భారతీయులు సహజంగా ప్రేమమూర్తులు. అయితే దుండగులు, గూండాలు ఎక్కడ లేరు? భారతదేశంలోని ముస్లిముల్లోనూ గూండాలు, రౌడీలు వున్నారు. వారు కూడా ఇతరుల్ని హింసిస్తూంటారు. మీరు చెప్పే మతకల్లోలాల్లోనే ఎంతోమంది హిందూ సోదరులు ముస్లిముల్ని రక్షించగా మరెంతో మంది ముస్లింలు హిందూసోదరుల్ని కాపాడిన అనేక సంఘటనలు వున్నాయి. కొన్ని దినాలే వైషమ్యాలు. తరువాత అంతా మరిచి కలసి మెలసి జీవిస్తూంటాము".

మతోన్మాదులు, గూండాలు ఉభయ మతాల్లోనూ ఉన్నారన్నది ప్రత్యక్ష సత్యం. ఇటీవల దశాబ్దకాలంగా ప్రభుత్వ యంత్రాంగంలో హిందూ మతతత్వం పట్టు పెరుగుతోందన్నది, ముస్లిములపై వివక్ష పెరుగుతోందన్నది నిజమే. దాన్ని ఎత్తిచూపాల్సిందే, పోరాడాల్సిందే.

అయితే ఏకపక్ష ఉద్ఘాటనలు ఉభయ మతాల్లోని మతోన్మాదులకి ప్రత్యక్షంగా ఉపయోగపడతాయని గుర్తుంచుకోవాలి.

## ఇది ఆర్.ఎస్.ఎస్. తర్కం కాదా?

మతోన్మాదాన్ని మతోన్మాదం ద్వారా ఎదుర్కోవచ్చని నమ్మేవారు, వాదం కోసం వాదాలు చేసేవారు, మతోన్మాద సమస్యపైన నిజాయితీ, స్పష్టత లేనివారు - చివరికి మతోన్మాదం ఒడిలోనే కూర్చోవడం చూసి మాకు పెద్దగా ఆశ్చర్యం కలగలేదు.

ఆర్.ఎస్.ఎస్., బ్రాహ్మణ వాదం అంటూ గావుకేకలు వేసే కొందరు హర్యాలీ మేధావుల నోట్లోంచి 'ఆర్.ఎస్.ఎస్. ఆర్గ్యుమెంట్' ఎంత చక్కగా పలుకుతోందో చూడండి -

కృపాకర్ మాదిగ విమర్శ ఇది:

"... 'దేశం ద్విజాతి సిద్ధాంతం కారణంగానే చీలినప్పటికీ, ఇది హిందూ, ముస్లిం ప్రాతిపదికన చీలలేదు' అని ఈశ్వరానందగారు తన ఏకసభ్య హిందూ ధర్మాసనం నుంచి తీర్పును వెలువరించారు..."

ఆ తర్వాత కృపాకర్ మాదిగ నాది హిందూ పిచ్చి అని కూడా దూషించారు.

కృపాకర్ మాదిగ కోట్ చేసిన వాక్యం నాదే కానీ 'హిందూ, ముస్లిం ప్రాతిపదికన చీలలేదు' అంటే కృపాకర్‌గారికి అంత ఆగ్రహం ఎందుకు కలిగిందో నాకు తెలియట్లేదు. ఆయన ధోరణి చూస్తే అసలు నా వ్యాసం ఆయన సరిగ్గా చదివారా? అని అనుమానం కలుగుతోంది.

విషయం పూర్తిగా అర్థం కావడానికి నేను పైన కృపాకర్ పేర్కొన్న నా వాక్యాన్ని కింద ఉన్న మరి రెండు వాక్యాలతో కలిపి ఇస్తున్నాను, చూడండి:

"...దేశం ద్విజాతి సిద్ధాంతం కారణంగానే చీలినప్పటికీ ఇది పూర్తిగా హిందూ, ముస్లిం మతాల ప్రాతిపదికన చీలలేదు.

ముస్లిం మతతత్వం ప్రాతిపదికగా పాకిస్తాన్ ఏర్పడితే, ఈ తరహా ప్రాతిపదికని అంగీకరించని అనేక మతాల ప్రజలు ఇక్కడ భారత్‌లో మతంతో సంబంధంలేని సెక్యులర్ ప్రజాస్వామ్యంగా ఏర్పడ్డారు. అందువల్లనే పాకిస్తాన్‌లోని ముస్లింల జనాభా కంటే మన దేశంలో ముస్లింల జనాభాయే ఎక్కువ. హిందూ మతోన్మాదులు ఇప్పటికీ ఈ సంగతిని తలకెక్కించుకోలేక పోతున్నారు."

ఇందులో నేను ఏకసభ్య హిందూ ధర్మాసనం నుంచి ఇచ్చిన తీర్పు ఏమిటో, నాది హిందూ పిచ్చి ఎలా అవుతుందో కృపాకర్ మాదిగ చెప్పాలి.

దేశం 'హిందూ ముస్లిం మతాల ప్రాతి పదికన చీలలేదు' అని నేను చెప్పిన దాన్ని వ్యతిరేకిస్తున్నారంటే, కృపాకర్ దేశం - హిందూ ముస్లిం మతాల ప్రాతిపదిక మీద చీలిందని చెప్పదలుచుకున్నారన్న మాట. మంచిదే, కానీ నాకు తెలిసినంత వరకూ ఇంతకంటే ఆర్.ఎస్.ఎస్. ఆర్గ్యుమెంట్ ఇంకేదీ లేదు.

హిందూ మతోన్మాదులు దేశం మత ప్రాతిపదిక మీద చీలిందని కాబట్టి ఇక్కడే హిందువులు మాత్రమే ఉండాలని ముస్లింలు పాకిస్తాన్‌కి వెళ్ళిపోవాలని దుర్మార్గమైన వాదాలు చేయడం మనకి తెలిసిందే. "...ముస్లిం జావ్ పాకిస్తాన్" అనే నీచమైన నినాదం హిందూ మతోన్మాదుల తలలో ఇలాగే పుట్టింది.

నాటి ముస్లిం మతోన్మాదులు, నేటి హిందూ మతోన్మాదులు ఉత్సాహంగా కలుసుకునే "ద్విజాతి సిద్ధాంతం" ప్లాట్‌ఫారం మీదకి కృపాకర్ మాదిగ నిస్సంకోచంగా వెళ్ళదలచుకున్నారు. ఎవరైనా కాదంటే ఆయన 'హిందూ పిచ్చి' అని కొప్పడగలరు కూడా.

అయితే "ద్విజాతి సిద్ధాంతం" ప్లాట్‌ఫారం మీదకి కృపాకర్ ఒంటరిగా వెళ్ళనక్కర్లేదు. ఆయనకి తోడు రావడానికి కె. శ్రీనివాస్ వంటి మరికొందరు 'హర్యాలీ' మేధావులు రెడీగా ఉన్నారు.

"స్వాతంత్ర్యాన్నీ, దేశవిభజననీ ఏకకాలంలో సంపాదించుకున్న 'రెండు జాతులు'..." అంటూ పాండిత్యం ప్రదర్శించి కె. శ్రీనివాస్ కృపాకర్‌కి తోడుగా వెళ్ళదలుచుకున్నారు.

సాధారణంగా మతోద్రేకాలవల్ల రెండు పక్షాల మతోన్మాద పార్టీలు వెంటనే లాభపడటం మనకి తెలుసు. 1990లో జరిగిన మత కల్లోలాల తర్వాతే, హైద్రాబాద్ పాతబస్తీలో బి.జె.పి. ఓట్లు ఒక్కసారి పెరగడం, మనకి తెలుసు.

ఎన్నికలొచ్చే ప్రతీసారీ ఏదైనా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడితేనే మతతత్వ పార్టీల ఓట్లు కన్సాలిడేట్ అవుతాయి, సెక్యులర్ పార్టీలు బలహీనమౌతాయి. (సెక్యులర్ పార్టీల్లో సవాలక్ష బలహీనతలు లొంగుబాట్లు ఉండటం వేరే సంగతి.)

బి.జె.పి. దీన్ని సహజంగానే బాహాటంగా అంగీకరించదు. తాము మైనారిటీలకి రక్షకులమని చెపుతుంది. బి.జె.పి. నోట్లోంచి ఊడిపడినట్టున్న ఈ మాటల్ని కె.శ్రీనివాస్ సునాయాసంగా అనెయ్యగలిగారు, చూడండి: "ఉన్నట్టుండి దేశంలో ముస్లిములకు అభద్రతా వాతావరణం కనుక మాయమైతే-ఎక్కువ దుఃఖపడేది కాంగ్రెస్, వామపక్షాలూ అని అనిపిస్తుంది"

ముస్లింలకి అభద్రత కలిగే వాతావరణంలోనే బి.జె.పి. శ్వాసించగలుగుతుందని ఈయనకు స్ఫురించలేదు.

"రాజకీయాల నుంచి మతాన్ని, సాహిత్య కళారంగాలను దూరంగా వుంచాలని చెప్పేవాళ్ళు మనల్ని నిజంగా తప్పుదోవ పట్టిస్తున్నారు" అని అనంత్ 'విప్లవాత్మకంగా' ప్రకటించారు.

మంచిది, అనంత్ గారూ, మీరూ మీ సహచర హర్యాలీ గిరీశాలూ కలిసి మత రాజ్యాలని స్థాపించేందుకు హిందూ, ముస్లిం మతోన్మాద రాజకీయ వాదులకి 'సరైన దోవ' చూపించండి!

రాజకీయాలనూ మతాన్ని విడదీయమనే వాళ్ళది తప్పుదోవ అని అనంత్‌గారు ప్రకటించారని తెలిస్తే, - ఆర్.ఎస్.ఎస్. వారు బ్రహ్మానంద పడి అనంత్‌కి "బౌద్ధిక్ ముఖ్యప్రముఖ్" లాంటి పదవేదైనా ఇయ్యవచ్చు.

"ఆర్.ఎస్.ఎస్. హిందూ మతానికీ, హిందుస్థాన్‌కీ నిజమైన వ్యతిరేకీ, శత్రువు" అని నేను రాస్తే

మద్దూరి నాగేష్‌బాబుకి చాలా అభ్యంతరం కనిపించింది. ఆయన చాలా నొచ్చుకున్నారు.

"...చివరికి ఆర్.ఎస్.ఎస్.ను హిందుస్థాన్‌కీ, హిందూ మతానికీ



మీరు హైద్రాబాద్‌వాసి అయితే కేవలం ఒక ఫోన్ కాల్ చేసి జనహర్ష పబ్లిషర్స్ వారి 'డోర్ సర్వీస్' సదుపాయాన్ని పొందవచ్చు

శత్రువనడం, వేరుశనగకాయల్లో లవంగాన్ని సృష్టించినట్టే!" అనేశారు నగేష్‌బాబు.

ఆర్.ఎస్.ఎస్. హిందూ మతానికి శత్రువు కాకపోతే, ఏమైనా హిందూమతానికి ప్రతినిధి అని చెపుతారా నగేష్‌బాబుగారు?

ఏ కారణాలవల్ల ఆర్.ఎస్.ఎస్.ని హిందూమతానికి ప్రతినిధి అని చెప్పగలరు. దేశ ప్రజలంతా పాల్గొన్న జాతీయోద్యమానికి దూరంగా కూర్చున్నందుకా?

గాంధీ హత్యకి బాధ్యత వహించాల్సినందుకా? ఈ దేశ ప్రజలు ఆర్.ఎస్.ఎస్. తోలు బొమ్మ పార్టీలైన జనసంఘ్, బి.జె.పి.లకి సంపూర్ణ మెజారిటీ ఇవ్వనందుకా?

బాబ్రీ మసీదుని కూల్చినపుడు 'ఛీ' అని ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లో ఓడించినందుకా?

'ఏకంసత్ విప్రాబహుధావదంన్తి'

(సత్యం ఒక్కటే పండితులు పలురకాలుగా చెపుతారు) అన్న స్ఫూర్తిని బోధించిన హిందూమతాన్ని, తన కాషాయ తాలిబానిజమ్‌తో భ్రష్టుపట్టిస్తున్నందుకా?

ఆర్.ఎస్.ఎస్. బలం పెరుగుతున్న మాట, పెరిగిన మాట నిజం. కానీ ఆర్.ఎస్.ఎస్. కోటానుకోట్ల హిందూ ప్రజల ప్రతినిధి ఎన్నడూ కాదు, కాబోదు కూడా.

నిజానికి ఆర్.ఎస్.ఎస్.ని హిందూ మతానికి ప్రతినిధిని చెయ్యబూనడం అంటే వేరు శెనగకాయల్లో లవంగం సృష్టించడమే. తాను మొత్తం హిందూ మతానికి ప్రతినిధి కావాలన్నదే ఆర్.ఎస్.ఎస్. ఆకాంక్ష - బహుశా మద్దూరి నగేష్‌బాబు గారి ఆశయమూ అదే.

ఆయనకి అభ్యంతరం అనిపించినా మేం ఈ మాటని మళ్ళీ మళ్ళీ బిగ్గరగా చెపుతాం!

"ఆర్.ఎస్.ఎస్. హిందూమతానికీ, హిందుస్థాన్‌కీ నిజమైన వ్యతిరేక శత్రువు"

## గాడ్సేఇజమ్

హిందూ ముస్లిం మైత్రి కావాలన్నాడనే కోపంతో హిందూ మతోన్మాదులు గాంధీ పేరు చెప్తేనే నిప్పులు కక్కుతారని అందరికీ తెలిసిన విషయమే. ముస్లింల పట్ల మెతక వైఖరి వహించడం ద్వారా దేశ విభజనకి గాంధీయే కారకుడయ్యాడని - 'మతతత్వ' దృష్టితో తప్పుడు నిర్ధారణలు చేసుకున్న - గాడ్సే మహాత్ముడి ప్రాణాలు బలితీసుకున్నాడు. ఈనాటికీ హిందూ మతోన్మాద శిబిరం రచనల్లో గాంధీ పట్ల దూషణలు, ద్వేషం పొంగిపొరలుతుంటాయి.

సరిగ్గా అటువంటి ద్వేషమే ఖాజా కవిగారి కలంలో కూడా పొంగి పొరలటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?, గాడ్సేఇజమే ఇప్పటి తాజా ఖాజా వాదం అని తప్ప.

ఖాజా పుస్తకం 'ఫత్వా'కి ముందుమాటలో జి. లక్ష్మీనరసయ్య 'ముస్లింలకు ద్రోహం చేసిన హిందూ దేవుడు గాంధీ'ని ఖాజా ఎండగట్టాడని మురిశారు - ఆయన పేర్కొన్నది ఖాజా గాంధీని పందితో పోలుస్తూ రాసిన 'పవిత్రమైన జంతువు - పంది' అనబడే సంపూర్తి గంజాయి బ్రాండు రొచ్చు కవిత్వం గురించే -

'బురద మడుగులోంచి బహు వొయ్యారంగా బ్యూటీ కాంటెస్ట్‌కొచ్చిన బోడెరెక్ లాంటి ఈ హాఫ్ నేకెడ్ ఫకీరెవురో', 'మెత్తటి మంచి పెంట తప్ప మసాలా వూటు రుచెరగని వస్తు శాకాహారి. ముఖం మీద ఖాండ్రించి వుమ్మినా తుండుగుడ్డతో తుడుచుకుపోగల సూపర్ శాంత స్వభావి', 'మనుషుల మధ్య సరిహద్దులు గీసి రెండు దేశాలు చేస్తుంది', 'ముమ్మూర్తులా మానవాకారంలో ముక్కుమీది జోడుగుర్రాల కళ్ళేలు లాగుతున్న సువ్వర్రూపవే-' ఇటువంటి ఖాజా విరచిత 'కవిత్వ' పంక్తుల్లో హర్యాలీ మేధావులకి అభ్యంతరం ఏదీ కనిపించట్లేదా?

మేం స్కైబాబని 'మతోన్మాది' అంటే - 'హద్దులు మీరా'మని, 'ధమ్కీలు' ఇచ్చామని - వీరంగాలు చేసే మేధావులు ఇలాంటి కవితల గురించి ఏం చెపుతారు?

మేం ఎవరినైనా 'మతోన్మాది' అంటే తప్పు, ఎవరైనా మహాత్ముడిని 'సువ్వర్రూపవే' అంటే ఒప్పు! (విప్లవ పాత్రలు పోషించిన శివకృష్ణ బిజెపిలో చేరినప్పుడు ఖాజా కలానికి తప్పు కనిపించదు కానీ, విజయశాంతి బిజెపిలో చేరినప్పుడు మాత్రం 'విజయా డార్లింగ్ వంచనలోంచి తేరుకుంటూ' అనే థర్డ్‌రేటు పురుష దురహంకార 'కవిత్వం' పలుకుతుంది. 'పంది రంగడి ప్రేమలేఖ' అని మాదిగ కవి ముస్లిం ప్రియురాలిని ఉద్దేశించి రాసిన కవిత మరో సోకాల్డ్ ముస్లిం వాద కవికి ఆగ్రహకారణమూ అవుతుంది. సరే ఇలాంటి విషయాలు మరెప్పుడైనా!)

కామెడీ ఏమిటంటే ఈ ఖాజానే 'సెల్ఫ్‌చెక్' గురించి హర్యాలీ సభలో లెక్చర్లు దంచింది!

హిందూ, ముస్లిం మతోన్మాదాలు, - సామరస్యం గురించి జీవితాంతం పాటుబడిన గాంధీ మీద-ద్వేషంలోనూ, దూషణలు కురిపించడంలోనూ, 'కామన్ ప్లాట్‌ఫామ్' అన్వేషించవచ్చు.

మేం మాత్రం 'పంది బురద మెచ్చు, పన్నీరు మెచ్చునా' అనుకోకుండా ఉండలేం.

## లౌకికత్వంపై దాడి

1993లో యాకూబ్ "లౌకిక స్వప్నం గురించే మాట్లాడతాను" అని రాసినపుడు ఆయన కవితపైన అనేకమంది 'మేధావులు' కనుబొమలెగరేశారు. కొందరు చికాకుపడ్డారు. యాకూబ్ కవితను ఖండించకపోతే ప్రమాదం అని భావించి ఖాజా 1995 నాటి తన కవిత "తాయిమన్నెవణక్కం"లో "ఇంకానా/ఇక నేను/ లౌకిక స్వప్నాల గురించి మాట్లాడను" అనేశారు.

మతోన్మాదానికి బదులు లౌకికవాదం మీద దాడులు చేసే ఈ తెలివిమాలిన మేధావులు - తమ ఉన్మాదాన్ని ఒక క్రమపద్ధతిలో అనేక వేదికల మీద, సందర్భాల్లో చెప్తున్నారు.

'లౌకిక వాదం' అంటే కళ్ళలో నిప్పులు పోసుకునే వీరు, ప్రత్యామ్నాయంగా దేన్ని చెప్తున్నారు?

మనకి తెలిసి లౌకిక రాజ్యానికి ప్రత్యామ్నాయం 'హిందూ మతరాజ్యం', లేదా 'ముస్లిం మతరాజ్యం' అవుతాయి. ఈ రెంటిలో ఏదైనా అంతర్యుద్ధానికో, దేశ పునర్ విచ్ఛిత్తికో దారి తీస్తాయి కానీ మంచి చెయ్యవు.

ఏది ఎలాపోయినా ఫర్వాలేదనే బాధ్యతా రాహిత్యంతో కె.శ్రీనివాస్ ముస్లింలకి ఇలా సందేశమిచ్చారు: "... ముస్లిములు ఇప్పుడు ఏర్పడి ఉన్న భారత జాతిలో పూర్తి ఆమోదం ఉన్న భాగస్వాములు కాలేరు..."

కె. శ్రీనివాస్ ఇచ్చిన ఈ ప్రకటనని చూస్తే హిందూ మతోన్మాద సంస్థలు పరమానంద భరితులై ఈయన్ని వారి అధికార ప్రతినిధిగా స్వీకరించే అవకాశం పుష్కలంగా ఉంది.

సంఘ్ పరివార్ దేశంలో లౌకిక శక్తులపైన "సూడోసెక్యులరిస్టులు" అనే ముద్రతో దాడి చేసింది. తమ స్వంత బలహీనతలవల్ల లౌకిక వాదులు ఆ దాడిని సమర్థవంతంగా ఎదుర్కోలేకపోయారు. అసలు సంఘ్ పరివార్ తాము మతతత్వ వాదులమని అంగీకరించదు. సెక్యులర్ వాదులే మైనారిటీ మతతత్వాన్ని పెంచిపోషించారని ఎదురుదాడి చేస్తుంది.

ఇప్పుడు సంఘ్ పరివార్ మిగిల్చిన కర్తవ్యాన్ని తలకెత్తుకుని కె.శ్రీనివాస్ "సెక్యులరిజం - మతోన్మాదం జంటపక్షులు" అని ప్రకటిస్తున్నారు.

అటువంటి చిత్తభ్రాంతి కారణంగానే కె.శ్రీనివాస్ ఆయన సహచరులు, మతోన్మాదం అని భావించి సెక్యులరిజంపైన అస్త్రప్రయోగాలు చేస్తున్నారు.

కొంపలో ఎలుకలు పడ్డాయి కాబట్టి కొంప తగలబెట్టుకోవాలని - 'సైద్ధాంతిక' నిర్ధారణలు చేసే ఇటువంటి మేధావులే మనకి బ్రాహ్మణ వాదం మీద, హిందూ మతోన్మాదం మీద ఎలా పోరాటం చెయ్యాలో నేర్పబోయేది!

## గిరీశమ్ ఇజమ్ జిందాబాద్

### ఎందుకీ దొంగతనం?

❑ "ఏమత గ్రంధాన్నయినా, పురాణాన్నైనా, చరిత్రనైనా, వ్యక్తులనైనా విమర్శించడం ఎంతమాత్రమూ తప్పు కాదు, పైగా సమాజ పురోగతికి అత్యంత అవసరం కూడా"

అని నేను రాసిన విషయాన్ని కోట్ చేసి, అనంత్ ఆ తర్వాత గంభీరంగా "యిందుకు ముందు వాక్యంలో మతగ్రంథంగా (హిందువుల) రామాయణాన్ని పేర్కొని, దాన్ని యిప్పటివరకూ విమర్శనాత్మకంగా విశ్లేషించిన వాళ్ళ పేర్లూ పేర్కొన్నాడు" అని ప్రకటించారు. ఆ తర్వాత మరింత ముందుకి వెళ్ళి దీనిపైన కాస్త చర్చలు, విమర్శలు చేసి చివరికి, "రామాయణాన్ని మత గ్రంథం స్థాయికి పెంచిన ఈశ్వరానందది సంఘ్ పరివార్ దృష్టికోణమే తప్ప మరొకటి కాదని నా అభిప్రాయం" అని తేల్చాడు.

మంచిదే, కానీ "యిందుకు ముందు వాక్యంలో" నేను రామాయణాన్ని మతగ్రంథంగా పేర్కొన్నానని చెప్తున్న అనంత్, ఆ వాక్యాన్ని ఎందుకు కోట్ చేయట్లేదు. సరిగ్గా అనంత్ దొంగతనం ఇక్కడే ఉంది.

అనంత్ దొంగతనం బయటపెట్టేందుకు నేను రాసిన ఆ "యిందుకు ముందువాక్యా"న్ని ఇక్కడ ఇస్తున్నాను: చూడండి:

"రామాయణాన్ని నాటి చలం, నార్ల, త్రిపురనేని నుంచి నేటి రంగనాయకమ్మ వరకూ అనేకమంది విమర్శించారు. ఇంకా అనేకమంది విమర్శిస్తున్నారు. రాముడు దేవుడు కాదని దయానంద సరస్వతి, పురాణ హిందూమతం గొప్పదికాదని అరవిందుడు చెప్పారు."

ఇదే ఆ వాక్యం.

ఇందులో నేను రామాయణాన్ని మతగ్రంథంగా ఎక్కడ పేర్కొన్నాను? అనంత్ గారు కాస్త సెలవిస్తారా?

రామాయణం పురాణం అనేదే నా అభిప్రాయం.

ఇలా దాగుడుమూతలతో లేని విషయాన్ని ఉన్నట్టు చూపించి విమర్శలు కురిపించడం - వ్యాసం చదువుకోవడం రాకనా? లేక నిజాయితీ లేకనా? ఎందుకీ దొంగతనం?

### ఎదురుతిరిగే తర్కం

❑ చిత్తం నిండా ఉన్మాదం నిండిన వారికి చిత్రకళా శైలి ఏం అర్థం అవుతుంది? అని ప్రశ్నించి నేను, దేశం గర్వించదగ్గ చిత్రకారుడు యం.యఫ్. హుస్సేన్‌పైన హిందూ మతోన్మాదుల దాడిని వివరంగా ఖండించాను. దీన్ని గురించి కాసుల ప్రతాప్ రెడ్డి వారి వ్యాఖ్య ఇదీ!

"...విడివిడిగా వుంటూనే హిందూ ప్రజలు గొర్రెదాటు వ్యవహారంలా తమను బలపరచాలని బ్రాహ్మణవాదులు కోరుకుంటున్నారు. ఈ స్థితిలో తమకు పూర్తిగా లోబడిపోయి జీవిస్తున్న చిత్రకారుడు ఎం.ఎఫ్. హుస్సేన్ లాంటి వారి పట్ల వారు ఉదార దృక్పథం అవలంబిస్తారు."

మంచిది, రెడ్డిగారి దృష్టిలో - యం.యఫ్. హుస్సేన్‌పై దాడిని ఖండించేవాళ్ళు బ్రాహ్మణవాదులు, అయితే మరి హుస్సేన్‌పై దాడి చేసిన వాళ్ళు ఎవరూ? "బ్రాహ్మణవాద వ్యతిరేకులా?"

నన్ను తిట్టడమే సింగిల్ పాయింట్ ప్రోగ్రామ్‌గా తలకి తోచిన తర్కాలు చెయ్యడమేనా? రెడ్డిగారికి ఆ తర్కం చివరికి ఎటు వెడుతోందో చూసుకోవాల్సిన అవసరం, తెలివిడి అక్కర్లేదా?



> దాగుడు-మూతలతో లేని విషయాన్ని ఉన్నట్టు చూపించి విమర్శలు కురిపించడం - వ్యాసం చదువుకోవడం రాకనా? లేక నిజాయితీ లేకనా? ఎందుకీ దొంగతనం?

## ఎవరు లేపగలరు?

❑"హిందూ మతమైనా, ముస్లిం మతమైనా ఆధ్యాత్మిక, ఆత్మిక, తాత్విక అన్వేషణకో, ధార్మిక కార్యక్రమాలకో పరిమితం కావాలి కానీ రాజకీయాల్లోకి ప్రవేశించడం అభ్యంతరమే" అని నేను రాసిన సాధారణ సెక్యులర్ సూత్రాన్ని కోట్ చేసి ఇదంతా "ముస్లిం మతాన్ని, మత సంబంధిత సంస్థలను ఉద్దేశించి చెబుతున్నాడనే అర్థం చేసుకోవాలి" అని తేల్చారు అనంత్ ది గ్రేట్.

ఎవరైనా నిద్రపోయే వాళ్ళను లేపగలరు కానీ నిద్ర నటించేవాళ్ళని ఎవరు లేపగలరు? సూటిగా ఉన్న నా వాక్యానికి ఇటువంటి అర్థం తీయగల శక్తి ఈ 'అనంత్ గిరీశమ్' గారికే ఉంది.

## గాంధీ, వాజ్‌పాయ్

❑"వివేకానందుడి నుండి ఈశ్వరానంద విద్యాసాగర్ నుండి మొదలుకొని వాజ్‌పేయి వరకు అందరూ లౌకిక వాదాన్ని కాపాడమనే చెబుతున్నారు. గాంధీజీ నుండి నేటి కాంగ్రెస్ లేదా కమ్యూనిస్టు వరకూ 'హిందూ-ముస్లిం' భాయిభాయి నినాదాలిస్తునే ఉన్నారు" అని విశ్లేషిస్తున్నారు 'శ్రీ ఎస్. రామకృష్ణ గిరీశమ్'గారు. (నవ్వకండి, నిజంగానే ఈ 'మేధావి'కి ఈశ్వరచంద్ర విద్యాసాగర్ పేరు తెలియకే ఈశ్వరానంద విద్యాసాగర్ అని రాశారు. కాదు, కేవలం ఈశ్వరానంద ఫోబియా వల్లనే అంటారా, సరే మీ ఇష్టం)

ఈయన దృష్టిలో గాంధీ, వాజ్‌పాయ్ ఇద్దరూ లౌకిక వాదమే మాట్లాడారు (రామకృష్ణా, మజాకా మరి ఎంత పరిశోధన!)

ఈ పెద్దమనిషికి వివేకానందుడు, గాంధీ, కమ్యూనిస్టులు మాట్లాడే సెక్యులరిజానికి వాజ్‌పాయ్ మాట్లాడే సెక్యులరిజానికీ తేడా తెలియనంత వరకూ ఏవిషయమైనా తిన్నగా అర్థమవు తుందని ఆశించలేం.

## గురజాడ, టాగోర్

❑"మంచి చెడ్డలు మనుజులందున / యెంచి చూడగ రెండు కులములు / మంచి యన్నది మాలయైతే / మాలనే అగుదున్" అని రాసిన గురజాడ, "మతములన్నియు మాసిపోవును" అని ఆశించిన గురజాడ - మద్దూరి నగేష్‌బాబు గారి దృష్టిలో ఒట్టి హిందూ, కులమతోన్మాది-

అంతేకాదు, మనసును 'నిరంతరం వికసించే భావాలలోకి, కార్యాలలోకి' నడిపించాలని కాంక్షించిన రవీంద్రనాథ్ టాగోర్ ఈ మద్దూరి నగేష్‌బాబు గారి దృష్టిలో-'బైబిల్‌లో వున్న పరమ గీతాన్ని కాపీ చేసి నోబెల్ బహుమతి అందుకున్న గెడ్డపాయన!' (ఛ, నిజమా! మాకు తెలీలేదు, మేమింకా ఇన్నాళ్ళూ మద్దూరి నగేష్‌బాబు గారి కవితల్ని కాపీ చేసి టాగోర్ నోబెల్ బహుమతి తెచ్చుకున్నా డనుకున్నాం.)

## మద్దూరి గర్జన

❑"ఈ దేశంలో ముస్లింలు, బౌద్ధులూ, సిక్కులు, జైనులూ క్రైస్తవులూ తదితర ఇతర మతస్తులు మంచివారు కారని వేదాల సాక్షిగా ప్రవచించినవారు మానసిక రోగులు కారా?" అని గర్జించారు మద్దూరి నగేష్‌బాబుగారు.

ప్రపంచంలో ఇంత 'జ్ఞానం' ఎవరికి ఉంది? వేదాల్లో ఇన్ని సంగతులు ఉన్నాయా?

ఇప్పటిదాకా అందరూ 'అజ్ఞానం'తో వేదాలురచించే కాలానికి ముస్లిం,బౌద్ధ,సిక్కు,క్రైస్తవ మతాలు ఏర్పడలేదని అనుకుంటున్నారు, పాపం!

## ఖాజాగారి స్కూల్లో చేరాలి!

❑అన్నట్టు ఖాజాగారు హర్యాలీ ఆవిష్కరణ సభలో నాపైన తీవ్ర ఆగ్రహం ప్రకటిస్తూ - నేనసలు చదువుకోలేదని, మహబూబ్‌నగర్‌లో వారు నడిపిస్తున్న బడిలో చేరితే నాకు చదువు నేర్పుతానని పిలిచ్చారు!

మంచిదే, నేర్చుకోవడం నాకు ఎప్పుడూ ఉత్సాహమే. కానీ ఖాజాగారి బడికి "ఎంట్రన్స్ టెస్ట్"లోనే నేను "సున్నా" మార్కులు తెచ్చుకుని క్వాలిఫై కాకుండా పోతాననే 'భయపడుతున్నాను'!

అయితే ఒక్క విషయం - హర్యాలీ 'మేధావుల' ప్రకటనలు కొన్ని చూస్తే ఖాజాగారి స్కూల్‌లో చదవని వారికి అవి అర్థం కావడం కష్టమేనని నాకు అనిపిస్తోంది!

## హిందూరాజ్ - హిందుస్థాన్

❑మళ్ళీ మద్దూరి నాగేష్ బాబుగారి దగ్గిరకి వద్దాం!

ఆయన "ఈ దేశాన్ని హిందుస్థాన్ అవడం మతోన్మాదం కాదా?" అని పాయింటు లేవదీశారు!

వాయువ్య భారతం నుంచి సింధునదిని దాటి భారత దేశానికి వచ్చిన గ్రీకులు, అరబ్బులు 'స' అనే అక్షరం పలకలేక సింధును హిందు అన్నారని, ఆ రకంగా 'హిందూ' పదం పుట్టిందని, అంతకు ముందు హిందూ అనే పదం ఇక్కడ ఏ శాస్త్రాల్లోనూ, గ్రంథాల్లోనూ లేదని - మనం మరిచిపోదాం.

ముస్లింరాజులు, మొఘలాయి చక్రవర్తులు ఈ దేశాన్ని 'హిందుస్థాన్' అని పిలిచినందుకు వారు హిందూ మతోన్మాదులే అనుకుందాం -

'సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా' అని రాసిన ఇక్బాల్‌నీ, "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ" స్థాపకుడు భగత్‌సింగ్‌నీ, 'జైహింద్' అన్న సుభాస్ చంద్రబోస్‌నీ, 'జమాతే ఇస్లామీ హింద్' అన్న పార్టీ స్థాపకులనీ - అందర్నీ హిందూ మతోన్మాదులని శుభ్రంగా 'ఒప్పేసుకుందాం', రండి!

'హిందూరాజ్'కీ 'హిందుస్థాన్'కీ తేడా నగేష్ బాబు గారికి అర్థం కాలేదని మాత్రం అనకండి!

## 'తూర్పు ఆసియా' నించి

❑"ఎక్కడో తూర్పు ఆసియా నుంచి వచ్చినోళ్ళు మన దేశం వాళ్ళదంటే అర్థం ఏమిటి?" అని నిలదీశారు నగేష్‌బాబుగారు!

ఈయన ఆర్యులని ఉద్దేశించి ఈ మాట అన్నారని మనం ఊహించుకుందా మనుకున్నా, ఇప్పటివరకూ అందరూ ఆర్యులు మధ్య ఆసియా నుంచి వచ్చారనే సిద్ధాంతం మాత్రమే విన్నారు. అసలు 'తూర్పు ఆసియా' నుంచి మనదేశం మీదకి వచ్చిన వాళ్ళు ఎవరైనా ఒక జాతివారు ఉన్నట్టు, 'మొట్టమొదటిసారిగా' కనిపెట్టిన 'చారిత్రక ఘనత' - మద్దూరి నగేష్ బాబు గారిదే!

సరే, సరిగ్గా ఈ 'చారిత్రక ప్రతిపాదన'కి పదిలైన్ల వెనక, మద్దూరి వారు "అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు సంకలనం - 7" చదవమని, నాకు సలహా ఇచ్చారు.

ఆశ్చర్యమేమిటంటే తెలుగు యూనివర్శిటీ సారథ్యంలో, రాష్ట్రప్రభుత్వం వారు ప్రచురించిన ఈ "సంపుటం-7"లో అంబేద్కర్ చెప్పిన సంగతులు మద్దూరి 'తూర్పు ఆసియా' ప్రతిపాదనకి భిన్నమైనవి.

ఈ పుస్తకంలో అంబేద్కర్ చెప్పిన విషయాలు ఇవీ:

రక్తరీత్యా ఆర్యజాతి అనేది లేదు. ఆర్యజాతులవారు బయటినుంచి వచ్చి భారత దేశంపైకి దాడిచేసి ఇక్కడవారిని బానిసలుగా చేసుకున్నారనడం ఋజువుల్లేని అభూత కల్పన. (ఇది వట్టి విదేశీ సిద్ధాంతమని, దీనిని పామును చంపినట్లు చంపివేయాలని అంబేద్కర్ పేర్కొన్నారు.) ఆర్యులు, దాసులు, దస్యులు వీరి మధ్య జాతి భేదం లేదు. శూద్రులు కూడా మొదట ఆర్యులే. శూద్రులకి, స్త్రీలకి ఉపనయన సంస్కారం, వేద పఠనాధికారం ఉండేవి: శూద్రులు రాజ్యాలు పాలించేవారు, ఉన్నత పదవులు అలంకరించేవారు. వేదాల్లోని కొన్ని సూక్తాలకి శూద్రుడే కర్త. శూద్రులు సూర్యవంశానికి చెందిన క్షత్రియులు. బ్రాహ్మణులకి శూద్రులకీ జరిగిన ఘర్షణల కారణంగా శూద్రులు బ్రాహ్మణులతో నిరంకుశంగా అగౌరవంగా వ్యవహరించారు. శూద్రుల ప్రవర్తన వల్ల ఏర్పడిన అసహ్యం ఫలితంగా బ్రాహ్మణులు శూద్రులకు ఉపనయన సంస్కారం జరిపేందుకు నిరాకరించారు. ఫలితంగా శూద్రుల స్థాయి తగ్గి నాల్గవ వర్ణంగా దిగజారారు. అస్పృశ్యులకీ హిందువులకీ జాతి భేదం లేదు. బ్రాహ్మణుల బౌద్ధ ద్వేషంతోపాటు, దళితుల గోమాంస భక్షణ కూడా అంటరాని తనానికి మూలకారణాలు. అస్పృశ్యత, సమాజానికి వెలుపల ఉన్న ఆదిమ తెగలు - హిందువులు సిగ్గుపడాల్సిన విషయాలు.

- ఇవే... సంక్షిప్తంగా '...సంపుటం - 7'లో అంబేద్కర్ ప్రతిపాదనలు. మళ్ళీ ఆర్యజాతి దాడి సిద్ధాంతం దగ్గరికి వద్దాం. అంబేద్కర్ "...సంపుటం - 7" మనని చదవమన్నారు కానీ అసలు మద్దూరి నగేష్‌బాబుగారు చదివారో లేదో? తన 'తూర్పు ఆసియా' సిద్ధాంతానికి, వ్యతిరేకంగా అంబేద్కర్ మాట్లాడారనీ, ఆర్యదురాక్రమణ సిద్ధాంతాన్ని ఒక పాముని చంపినట్లుగా చంపెయ్యమన్నారనీ తెలుసుకున్నారో, లేదో!

(అంబేద్కర్ సిద్ధాంతం పక్కన పెడితే, అసలు ఆర్యుల పుట్టుపూర్వోత్తరాల సంగతి ఇంకా వీడని చిక్కుముడి అనే నేను భావిస్తున్నాను. ఈ మధ్య సంఘ్ పరివార్ The Deciphered Indus Script లాంటి పరమ దొంగ పుస్తకాలని భుజాన వేసుకుని మొత్తంగా సమస్యని ఇంకా గందరగోళంలోకి నెట్టుతున్నారు)

## తెలుసా?

❑తెలుగులో 'అలీ' తప్ప మరే ముస్లిం హీరో, హీరోయిన్ లేరేమిటని మద్దూరి వారి ప్రశ్న.

సినిమాల పట్ల, స్త్రీలు బయటకి రావడం పట్ల కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ - ఫరా, టాబు లాంటి హైదరాబాద్ అమ్మాయిలు అటు బాలీవుడ్‌లోనూ, ఇటు తెలుగు సినిమాల్లోనూ నటించారని నాటి తారల్లో షబనా అజ్మీ వంటి వారికి హైద్రాబాద్‌తో సంబంధం ఉన్నదనీ, వహీదా రెహమాన్ ఇక్కణ్ణించి వెళ్ళినవారేననీ ఇప్పుడు అర్జంటుగా మరచిపోవడం ఎలాగబ్బా?

"జిక్కి తక్కువ గాయనిగా లతామంగేష్కర్ మహాగాయనిగా ఎదిగింది.

సంగీత లక్షణాలు, గాత్రలక్షణాలు జిక్కికి లేకేనా? లేక లతా 'మంగేష్కర్' అయినందుకేనా?" అని నిలదీస్తున్నారు నగేష్ బాబు.

అసలు తెలుగుగాయని జిక్కికి, హిందీ గాయని లతామంగేష్కర్‌కి పోటీ ఎక్కడ వచ్చిందో నాకు సమజ్‌గాలె.

జిక్కితో పోటీ పడి పాపులారిటీ తెచ్చుకున్నది 'లతా' కాదు పి.సుశీల. అయినా జిక్కి (అసలు పేరు పి.జి. కృష్ణవేణి) మద్దూరివారు తేల్చినట్టు 'తక్కువ గాయని' మాత్రం కాదు. బహుభాషా గాయనిగా ఆమె 10 వేలకుపైగా పాటలు పాడారు. ఏ.యం.రాజాను వివాహమాడారు. విదేశాల్లో కచ్చేరీలు చేశారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి 'కలైమామణి' అవార్డు అందుకున్నారు.

దేశ విభజనకి ముందు హిందీచిత్రసీమలో మహాగాయనిగా ఉన్న నూర్జహాన్ పాకిస్తాన్‌కి తరలివెళ్ళినా, దశాబ్దం క్రితం ఆమె భారత్ వచ్చినపుడు హిందీ చిత్ర పరిశ్రమ ఆమెకు ఎంత బ్రహ్మరథం పట్టిందో నగేష్‌బాబుగారు పట్టించుకున్నారా?

అప్పట్లో "నౌషాద్"ని మించిన సంగీత దర్శకుడు హిందీలోనే లేడని ఇప్పటి ఎ.ఆర్. రెహ్మాన్‌ని మించిన సంగీత దర్శకుడు యావద్భారతంలోనే లేడని, ఆ మాట కొస్తే ప్రపంచస్థాయిలోనే ఎ.ఆర్.రెహ్మాన్ ఎన్నదగిన కళాకారుడుగా ఎదిగాడని నగేష్ బాబు గ్రహించలేదు.

ఆ రెహమాన్, లతా పరస్పరం ఎంత గౌరవించుకుంటారో మద్దూరి నగేష్‌బాబుకి తెలుసా?

## ఇంతకీ ఎందుకు చంపాడు?

❑"ఇక్కడ గాడ్సే గాంధీని ఎందుకు చంపాడో ఈశ్వరానందులవారు శెలవివ్వాలి" అంటారు మద్దూరి నగేష్ బాబు.

నేను నా వ్యాసమంతటా రాసింది ఈ ఒక్క విషయమేనని ఆయన అర్థం చేసుకోవడం కష్టమని నాకు తెలుసు.

సరే, ఈ ప్రశ్నకు జవాబుగా, "గాడ్సే వాదుల వాదాలకు జవాబు : వీరత్వం కాదు, వికృత ఆలోచనా ధోరణి ఫలితం మహోన్నత మానవతా మూర్తిని బలిగొన్న గాడ్సే ఘాతుకం" అని విజయవిహారం మార్చి 2001 సంచికలో వచ్చిన సుదీర్ఘ వ్యాసాన్ని చదవమని మద్దూరి నగేష్‌బాబుకి నా ప్రిస్క్రిప్షన్.

## గాడ్సే, దారాసింగ్

❑"గాడ్సేని, దారాసింగ్‌నీ నేరస్తులుగా చూడటం ఆయనగారి దృష్టిలోపమే అవుతుంది" అని రాశారు మద్దూరి నగేష్ బాబు. మంచిది, వారిని నేరస్థులుగా భావించే 'దృష్టిలోపాన్ని'నేను ఉంచుకోదలుచుకున్నాను.

"డా॥స్టెయిన్స్‌ని చంపిన దారాసింగ్ హత్యలు జేసే స్థాయికి దిగజారాడు. ఆ సాంఘిక నేరం ఏమతానిదీ?" అని గంభీరంగా ప్రశ్నించారు మద్దూరి. (కంగారు పడకండి, మీరేం తప్పు చదవలేదు. "స్టెయిన్స్‌ని చంపిన దారాసింగ్ హత్యలు జేసే స్థాయికి దిగజారాడు" అనే మద్దూరి రాసింది. చంపాక మళ్ళీ కొత్తగా దిగజారడం ఏమిటి? అసలు చంపడం ద్వారానే దిగజారి నట్టైంది కదా అని ప్రశ్నలు అడగటం దండగ)

గాడ్సే, దారాసింగ్ లాంటి జెంటిల్మెన్‌ని 'హత్యలు చేసే స్థాయికి దిగజార్చింది' హిందూ మతమేనని మద్దూరి నగేష్‌బాబు 'కవి హృదయం'.

మరి కాశీం రజ్వీ, ఘోరి లాంటి జంటిల్మన్లని 'హత్యలు చేసే స్థాయికి దిగజార్చింది', డయ్యర్, హిట్లర్‌లాంటి షరీఫ్ ఆద్మీలని 'హత్యలుచేసే స్థాయికి దిగజార్చినది' ఏ మతాలు అని మద్దూరికి ప్రశ్నలు రాలేదా?

తలతిక్క ఆలోచనలు మాని, "ఏ మతం మంచి చెడ్డలనైనా అది సృష్టించగల మహనీయులను బట్టి నిర్ణయించాలే కానీ, దానిలో పుట్టే అధములను బట్టి కాదు" అన్న గాంధీ మహాత్ముడి హితవును అర్థం చేసుకోమని నేను మద్దూరి నగేష్ బాబుకి సలహా ఇస్తున్నాను.

## అరుంధతీ రాయ్ సంగతి

❑మద్దూరి నగేష్‌బాబు గారి పరిశోధనాత్మక ప్రశ్న :

"ఇతర దేశంలో హిందువులపై ముస్లింలు చేసిన ఆగడాలను మనల్ని రెండొందల ఏళ్ళు పాలన చేసినోళ్ళ భాషలో రాసిన అరుంధతీ రాయ్‌కి అవార్డ్ ఎందుకొచ్చిందీ అందుకు ఇండియన్ ఎంబసీలనుండి ఏ రికమెండేషన్లు పోయినాయ్ ఇదంతా ఏంటి ఈశ్వరానందా? మీకు తెలీదా?"

(హతవిధీ, మూర్ఛిల్లితిని)

ఇదంతా ఏంటో, ఇంక నాకేం తెలుసు నగేష్ బాబూ, నాకంతా కళ్ళు తిరుగుతుంటే. నేనిప్పటిదాకా అజ్ఞానంతో ఇతర దేశాల్లో హిందువులపై ముస్లింలు చేసిన ఆగడాలను రాసింది 'తస్లీమా నస్రీన్' అనుకుంటున్నా, అంతేకాదు, 1997లో అరుంధతీరాయ్ రాసిన, బుకర్ ప్రైజ్ గెలుచుకున్న 'దిగాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' - క్రిస్టియన్ మహిళకీ, కింది కులపు హిందూ



యువకుడికి మధ్య బంధాన్ని కేరళ నేపథ్యంలో హృద్యంగా వర్ణించిన నవల అనే అనుకుంటున్నా!

## పడీ పడీ, నవ్వీ నవ్వీ

❑రెండోసారి చదివితే ఆయనకి కూడా అర్థంకాని సిద్ధార్థ వ్యాసం రెండో మనిషికి అర్థం కావడం ఇంపాజిబుల్. "ఒక కార్నర్‌కి నెట్టేసిం తర్వాత మనం మానసికంగా దాడికి దిగడం సృజన తాలూకు ప్రాథమిక లక్షణం" లాంటి మాటలు (వీటిని తెలుగులోకి ఎవరు అనువదిస్తారో?), 'సబాల్టర్న్ సెక్షన్స్', 'ఇమేజరీతో కొల్లాజ్ చేయడం లాంటి పదబంధాల్ని విరివిగా వాడి, పరిశోధించి (అబ్బ, టెన్షన్‌గా ఉంది, తొందరగా చెప్పండి ఏం కనిపెట్టారో) చిట్టచివరికి తేల్చిందేమిటంటే : సైబాబా కథని విజయవిహారం విమర్శించడానికి కారణం-"సహజంగా 'బాబా' అనే పేరు చెబితేనే కోపంతో వూగిపోయే పత్రిక కాబట్టి.."(బాప్‌రే,వహ్ తాజ్ కాదు, వాహ్ సిద్ధార్థ అనండి!)

మరదే, నాకు నచ్చనిది.

మేమేదో సరదాగా గిరీశమ్ అంటే - మరీ అంత సీరియస్‌గా, 'నాతో మాట్లాడ్డమే ఒక ఎడ్యుకేషన్' అన్నంతగా, గిరీశమ్ పాత్రలో జీవించెయ్యాలా?

కావున, మరంచేత - ఓ నా 'హర్యాలీ' సోదరులారా మీ వాడనుకున్న సిద్ధార్థ మిమ్మల్ని నిలువునా ముంచి, మీరోవంక - విజయవిహారం వ్యాసానికి కారణం, ఉగ్ర హిందూ బ్రాహ్మణవాదమేనని ఉగ్రంగా చెప్తుంటే - ఈ సిద్ధార్థ, అదేమీ కాదు కేవలం బాబా అనే పేరు చెపితే 'కోపంతో ఊగిపోవడమే' అసలు కారణమని - అచ్చం కన్యాశుల్కంలో గిరీశం "కపిద్దాకార భూగోళా" అని మనుధర్మ శాస్త్రంలో చెప్పాడు' అని కనిపెట్టిన పద్ధతిలోనే - కనిపెట్టాశాడహో!

వెల్‌డన్, సిద్ధార్థా, బ్రేవో సిద్ధార్థ! మీ పరిశోధనని ఇంకాస్త పొడిగించండి, - 'సిద్ధార్థగారి సీరియస్ వ్యాసం' అని వినగానే పాఠకులంతా పడీపడీ నవ్వీనవ్వీ కన్నీళ్ళు పెట్టుకుంటారని కూడా మీరు కనిపెట్టగలరేమో, చూద్దాం.

## థింక్ అలైక్

❑"హిందూ మతోన్మాద సంస్థలు బాబ్రీ మసీదు విధ్వంసం - అనే ఘోరమైన, హేయమైన నేరానికి పాల్పడి మన మహత్తర దేశానికి తలవంపులు తెచ్చాయి" అని నేను రాస్తే సిద్ధార్థ సార్‌కి అందులో "బాబ్రీ



విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ.10/-, రెండవ సంపుటి (మార్చి 2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ.15/-

కూల్చి వేతను లెజిటిమైజ్" చేసే ఉన్మాద చర్య కనిపించింది. నాటి జోక్!

"బాబ్రీ కూల్చివేతకు ప్రజల సమ్మతం, ప్రమేయం ఉందని ఈశ్వరానంద చెప్పదలిచారు...." అంటూ ఎంతో శ్రమించి విశ్లేషించిన కృపాకర్ మాదిగకి

"...బాబ్రీ మసీదు కూల్చిన నేరానికి మొత్తం హిందూ సమాజం సమ్మతి, దేశ ప్రజల సమ్మతి ఆ నాడూ లేదు, ఈనాడూ లేదు.

మసీదు కూల్చివేత అనంతరం ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ప్రజలు బి.జె.పి.ని ఓడించారు" అని నేను రాసిన వాక్యాలు పాపం, నిజంగా కనిపించవు.

దీన్నే "గ్రేట్ గిరీశమ్స్ థింక్ అలైక్" అంటారు!

## అనల్ మాలిక్

❑"ఈ దేశాన్ని పాలించిన మతనష్టలు ఇవాళ మటన్‌కొట్టు మస్తాన్లుగా, దూదేకుల సాయిబులుగా, బీసీ'బీ'లుగా...." మారిపోయారని సైడి తెరేష్‌బాబు చరిత్ర బోధిస్తున్నారు! దూదేకుల సాయిబులు, బీసీ'బీ'లు ఈ దేశాన్ని పాలించలేదని, నవాబులు పాలించారని సైడి తేరెష్‌బాబు తెలుసుకోవాలి! దూదేకుల సాయిబులు ఈ దేశాన్ని పాలించారని చెప్పడమంటే, మాదిగలు, డక్కలోళ్ళూ - కూడా చక్రవర్తులని చెప్పినట్టు కాదా? నిజామ్ జమానాలో రజాకార్ల రిక్రూట్‌మెంట్‌కోసం కాసిం రజ్వీ ఉపయోగించిన "అనల్ మాలిక్" (నేనే పాలకుడిని) ఇది జ్ఞప్తికి తెస్తోంది. నిజామ్ రాజ్యం ముస్లిం రాజ్యమని, దాన్ని రక్షించేందుకు ముస్లింలు 'అనల్ మాలిక్' నినాదంతో కదలాలని బడుగు ముస్లిముల్లో ప్రచారం చేసి అప్పట్లో పాక్షికంగా విజయం సాధించారు కూడా. దూదేకుల సాయిబుని ఈ దేశాన్ని ఒకప్పుడు పాలించిన భ్రమలో పెట్టి రెచ్చగొట్టి తెరేష్ బాబు ఏం సాధించ దలిచారు.

## మైత్రీ చిహ్నాలు

❑హిందూ సినిమా నటులుఎవ్వరూ ముస్లిం పేరుపెట్టుకున్న దాఖలా

> మార్క్‌ట్వైన్ అంటే
> ఇష్టంకదా అని మా వాడికి
> ఆ పేరు పెడదామనుకున్నాను.
> అమెరికాతొత్తు అని తిట్టారు. పోనీ
> మహనీయుడైన బుద్ధుని పేరు కదా
> అని సిద్ధార్థ అందామనుకున్నా. పచ్చి
> మతకంపు కొడుతుందన్నారు. తెలుగు
> సాహిత్యంలో హీరో నేనెంతో ప్రేమించే
> 'తంగిరాల శంకరప్ప' అని ఖరారు
> చేసుకున్నా. బ్రాహ్మణ బనియ
> భావజాల బానిస అని కేకలేశారు.
> మహాగాయకుడు 'రఫీ' అంటే
> మింగేలా చూశారు. ఈ బాధలు
> పడలేక మా ఇంటి నెం.
> 28/659-A అని పెట్టేశా.
> జీవితం హాయిగా వుంది.

కనిపించలేదని సైబాబా పాయింటు లేవదీశాడు.

నటుల సంగతేమో కాని మన దేశంలో వేలాదిమంది హిదువులు ముస్లింల దర్గాలని దర్శిస్తారని, ముస్లిం పేర్లు పెట్టుకుంటారని ఈయనకి తెలుసా?

విజయవిహారం పత్రికపై మొన్న డిశంబర్‌లో పోలీసులు దాడిచేసినపుడు వీరు, జహంగీర్ అనే ఇద్దరు ఉద్యోగులని అరెస్టు చేశారు. డిశంబర్, జనవరి నెలల్లో విజయవిహారంపై పోలీసు నిర్బంధానికి వ్యతిరేకపోరాటం జరిగిన రోజుల్లో ఈ రెండు పేర్లు చాలా పాపులర్ అయ్యాయి. వీళ్ళలో జహంగీర్ ముస్లింపేరు పెట్టుకున్న హిందువు.

విజయవిహారం పత్రికలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న సాంబశివరావు పెదనాన్నగారిపేరు మస్తాన్, ఆ మస్తాన్‌గారి మనవడి పేరుకూడా మస్తానే. లెక్కవేసి చూస్తే ఇటువంటి మస్తాన్‌లు, సైదులు, సుభాన్‌లు, దస్తగిరులు వేలల్లో కనిపిస్తారు. ఇక 'సాయిబాబా' పేరు ఇపుడు ఎన్ని లక్షల మంది హిందువులు పెట్టు కుంటున్నారో - ఎవరైనా లెక్కించగలరా?

చూసే ఓపిక, సహనం ఉంటే కళ్ళకి మతతత్వం అడ్డురాకపోతే ప్రజలమధ్య మైత్రికి గురుతులు ఎన్నో కనిపిస్తాయి.

## బేషరమ్

❑"తప్పుంది...... ముస్లింలు ఈ దేశంలో ఇంకా బతగ్గలుగుతున్నారు అంటే అది హిందువుల ఔదార్యం వల్లే..."

అంటూ సైడి తెరేష్‌బాబు నేను రాసినట్టుగా ఇచ్చిన కొటేషన్ నా వ్యాసంలోది కాదు. నా వ్యాసాన్ని ఎదుర్కోవడం చాతకాక అబద్ధాలు కల్పించి నన్ను మతోన్మాదిగా చిత్రించడానికి ప్రయత్నించే కుట్ర ఇది.

నేను చెప్పని మాటల్ని చెప్పానని, ఉద్దేశపూర్వకంగా దిగజారుడు రాతలురాసే బేషరమ్ గాళ్ళని చూసి 'ఛీ' అనుకోవడం తప్ప వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు.

## ఏం చెయ్యలేం!

❑మతోన్మాదుల విషప్రచారానికి అన్నదమ్ముల్ని చీల్చడమే లక్ష్యం - అని నేను రాసిన దానికి

"ఏ శరీరభాగంతో పరిహసించాలో తోచదు" అన్నారు మద్దూరి నగేష్‌బాబు, పాపం!

నిజమే, మద్దూరి నగేష్‌బాబుకి గట్టి చిక్కే వచ్చి పడింది. ఆయన రాతల్ని చూసినా - 'ఏ శరీర భాగంతో' ఏ పని చేయాలో ఆయనకి తెలియకపోవచ్చని, అందుకు అవసరమైన మెంటల్ బ్యాలెన్స్ ఆయనకి ఉండి ఉండకపోవచ్చని అర్థం అవుతూనే ఉంది.

మద్దూరి సమస్య గురించి ఎవ్వరం, చేయగలిగిందేమీ లేదు, ఎవరైనా సైకియాట్రిస్ట్‌ని కలిస్తే ఆయన సమస్యకి పరిష్కారం చూపగలరేమో!

## హిందూ ముస్లిం ఐక్యత: అంబేద్కర్ పొరపాటు నిర్ధారణలు

చదవకుండానే అంబేద్కర్‌ని ఫ్యాషన్‌గా కోట్ చేసే మేధావులకోసం, మాకు "సంకలనాలు" చదువుకొమ్మని సలహాలు చెబుతున్న మేధావులు కోసం హిందూ ముస్లిం సమస్యపైన అంబేద్కర్ అభిప్రాయాల గురించి మాట్లాడక తప్పదు.

"డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం - 8"గా తెలుగు యూనివర్శిటీ సారథ్యంలో రాష్ట్రప్రభుత్వం ప్రచురించిన "పాకిస్తాన్ లేదా భారతదేశ్ విభజన" అనే పుస్తకంలో అంబేద్కర్ హిందూముస్లిం సమస్యపైన వ్యక్తంచేసిన అభిప్రాయాలు విస్తృతంగా ఉన్నాయి.

464 పుటలున్న ఈ పెద్ద గ్రంథంలో అంబేద్కర్ హిందూ ముస్లిం సమస్యను మూలాల్లోకి వెళ్ళి చర్చించే ప్రయత్నం చేశారు.

క్రీ.శ. 711లో మహమ్మద్‌బిన్ ఖాసిం నాయకత్వంలో భారతదేశంపై జరిగిన మొదటి ముస్లిం దండయాత్ర మొదలుకుని 1761 నాటి అహ్మద్ షా అబ్దాలి నాయకత్వంలో జరిగిన దండయాత్ర వరకూ, ముఖ్యంగా ఘజనీ కాలం నుండి జరిగిన చరిత్రలో 762 సంవత్సరాల పాటు జరిగిన దండయాత్రల్ని కూలంకషంగా ఆయన శోధించారు. వేలాది దేవాలయాలు ఎలా కూల్చబడ్డాయి, సంపద ఎలా దోపిడైంది, ఎందర్ని క్రూరంగా హత్యలు చేశారు, ఎలా బానిసలుగా చేశారు, ఎలా మతం మార్చారు, గ్రంథాలయాలను ఎలా ధ్వంసం చేశారు, గ్రంథాలను ఎలా సంగ్రహించారు, మధ్య ఆసియాలో భారతీయుల్ని బానిసలుగా అమ్మిన వైనం, మతం మార్చుకునేందుకు సజీవదహన ఉదంతాలు, హిందువుల పట్ల వివక్ష... ఇవన్నీ ఆధారసహితంగా అంబేద్కర్ ఒక నిరపేక్షక చరిత్రకారునిలా రికార్డు చేశారు.

ఇదంతా కేవలం పిచ్చి అనుకోవడానికి వీల్లేదని, ఇస్లాం నాయకుల విశాల దృక్పథపు ఆమోదంతో జరిగినవేనని - అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

పంజాబ్ వాయవ్య రాష్ట్రాల ముస్లింలు 'భారత దేశానికి ద్వారం కావలివాళ్ళమని' భావిస్తారని, ఈ ద్వారం కావలివాళ్ళు భారత దేశం మీదకి రష్యా దండెత్తినపుడు ప్రతిఘటిస్తారు కానీ, ఆఫ్ఘనిస్తాన్ దండెత్తినపుడు వీళ్ళు ద్వారాలు తెరిచి లోపలికి రానిస్తారని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

"హిందువుల్ని ముస్లిములు 'కాఫిర్లు'గా పరిగణిస్తారు, వాళ్ళని తుడిచిపెట్టాలిగానీ రక్షించడం కాదు అనుకుంటారు. యధార్థవాదులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి" (పే.85) అని అంబేద్కర్ చెప్పారు.

చాలామందికి అంబేద్కర్ భారత దేశ విభజనను బలపరచారని తెలుసుకానీ, కారణాలు చాలా తక్కువ మందికి తెలుసు.

హిందువులు నమ్మకమైన సైన్యం కావాలో, సురక్షితమైన సరిహద్దు కావాలో తేల్చుకోవాలని అంబేద్కర్ అంటారు.

అంబేద్కర్ ఉద్దేశంలో భద్రతగల సైన్యం అంటే ముస్లిములు తక్కువగా ఉన్న సైన్యమే.

"ముస్లిం దేశం దండయాత్ర చేసినా, భారత సైన్యాల్లో ఉన్న ముస్లిం తన జన్మ భూమికి విధేయంగా ఉంటాడని, దురాక్రమణదారుని పక్షం వహించడని అనే హిందువు గుండెధైర్యం ఉన్నవాడని అనడానికి సందేహం లేదు" (పే.86) అంటారు అంబేద్కర్.

"ఇక్కడి ముస్లిములు హిందువులంటే ద్వేషంతో ఉన్నారు. ఈ విషయంలో అనుమానమే లేదు. అలాంటప్పుడు భారతదేశానికి ఏది మంచిది. ఈ ముసల్మానులు బయట, వ్యతిరేకిస్తూ ఉండడమా? లేక లోపలే ఉండి వ్యతిరేకిస్తూ ఉండడమా? విచక్షణా జ్ఞానం ఉన్న ఎవళ్ళని ఈప్రశ్న అడిగినా ఒక్కటే జవాబు వస్తుంది. అదేమిటంటే, ముసల్మాన్లు హిందువులకు వ్యతిరేకంగా ఉండేట్టయితే, వాళ్ళు బయట ఉండి వ్యతిరేకించడమే మేలు. లోపల ఉండి వ్యతిరేకించే కంటే, నిజానికి ముస్లిములు బయట ఉండడంకంటే త్రికరణశుద్ధిగా కోరదగ్గదిలేదు. భారత సైన్యంలో ముస్లిముల ఆధిక్యాన్ని వదిలించుకోవడానికి ఇదొక్కటే మార్గం" (పే. 87)

- ఇవీ దేశ విభజనను బలపరచడంలో అంబేద్కర్ మనసులో ఉన్న భావాలు.

"పాకిస్తాన్‌లో హిందువుల పరిస్థితి, టర్కీల కింద ఆర్మీనియన్ల పరిస్థితిలాగా, జారిస్టు రష్యాలో, నాజీ జర్మనీలో బతికిన యూదుల పరిస్థితిలాగా తయారవుతుంది" (పే.102) అని అంబేద్కర్ ఊహించారు. పాకిస్తాన్ ఏర్పడ్డాక "భారతదేశాన్ని సజాతీయం చెయ్యాలంటే ఉన్న ఒక్క పద్ధతి, జనాభాను బదలాయించుకోడం" (పే.106) అని అంబేద్కర్ ప్రతిపాదించారు.

"ముస్లిములు హిందువులకు ప్రతిగా, హిందువుల కంటే సంఖ్యలో ఎక్కువగా ఉండే మిశ్రరాజ్యాలను ఏ పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేసుకోనివ్వకూడదు" (పే.111) అని అంబేద్కర్ చెప్పారు.

"ముస్లిం అధిక సంఖ్యాకులకింద హిందువులు బతక దలుచుకుంటే వాళ్ళు సర్వమూ పోగొట్టుకునే అవకాశాలే ఎక్కువ" (పే.114) అంటారాయన.

ఆ తర్వాతనాటి సమకాలీన భారతంలో జరిగిన మతకల్లోలాలను అంబేద్కర్ వివరంగా పేర్కొన్నారు. గృహదహనాలు, వేలాది స్త్రీల అపహరణలు, హత్యలు, వర్ణించనలవికాని క్రూరకృత్యాలు అంబేద్కర్ సమీక్షించారు.

"ఈ నేరాలన్నీ హిందువులు ముసల్మానులపై చేశారు. ముసల్మానులు హిందువులపై చేశారు. బహుశా హిందువులు ముసల్మానులపై చేసిందానికన్నా ముసల్మానులు హిందువులపై చేసిందే ఎక్కువ" (పే.173) అని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

హిందూముస్లిం ఐక్యత సాధ్యంకాకపోవచ్చనే అంబేద్కర్ అంటారు.

ముస్లిం మతంలోని దురాచారాలను అంబేద్కర్ నిర్దాక్షిణ్యంగా, లోతుగా సమీక్షించారు. బహుభార్యాత్వం, బానిసవ్యవస్థ, స్త్రీలకి పర్దాల చాటున అణచివేయడం శాస్త్రవిజ్ఞాన వ్యతిరేకత మొదలైన వాటిని చాలా ఘాటుగా విమర్శించారు. ఉర్దూ సమస్య, గోవధ వంటి విషయాలను కూడా ఆయన స్పృశించారు.

"హిందువులకూ సాంఘిక దుర్మార్గాలు ఉన్నాయి. కాని వాళ్ళకి ఉపశమనం కలిగించే అంశం ఒకటుంది. ఆచెడుగులు ఉన్నాయన్న స్పృహ కొంతమందికైనా ఉంది. కొంతమంది వాటి నిర్మూలన కోసం గట్టి కృషిచేస్తున్నారు. ముస్లిములకు ఇంత దౌర్భాగ్యం ఉందన్న విషయమే స్ఫురణకు లేదు" (పే.218) అంటారు అంబేద్కర్.

"హిందువులకు ఈ ద్వేష భావం ఇప్పుడిప్పుడే అలవడడం మొదలైంది. కాని ముస్లిములకు ద్వేషభావం స్వతహాగా ఆదినుండి ఉంది. కొంతకాలం తర్వాత హిందువులు ముస్లిములను ఈ విషయంలో అధిగమిస్తారనవచ్చును. కాని నేడు మత ద్వేషాన్ని ప్రదర్శించడంలో ముస్లిములు హిందువులకంటే చాలా ముందున్నారు" (పే.235) అని అంబేద్కర్ ఈ నాటి హిందూమతోన్మాదుల పెరుగుదలను ఆనాడే స్పష్టంగా ఊహించగలిగారు.

కొన్నిసార్లు ముస్లిమ్ ఛాందసవాదాన్ని అంబేద్కర్ హిట్లర్, నాజీ ఇజంతో పోల్చేదాకా వెళ్ళారు.

"భారత దేశం గనక స్వతంత్ర్యమైతే జనాభాలో ముస్లిం విభాగం భారతదేశ స్వాతంత్ర్యానికి ప్రత్యక్షంగా ప్రమాదకరం అవుతుంది" (పే.263) అని చెప్తూ అంబేద్కర్, ముస్లింలు భారతదేశంపైకి దండెత్తివచ్చే ఇస్లామిక్ రాజ్యాల్ని బలపరుస్తారని అభిప్రాయపడ్డారు.

"అయితే చంపు, దోచుకో, మానభంగాలు చెయ్యి, తగలపెట్టు, తమపాత నమ్మకాల్ని వదులుకోలేని వాళ్ళని దేశంనుంచి తరిమి తగలెయ్యి అని తమ మతం బోధించిన దాన్ని నమ్మేవాళ్ళకి నాగరిక ప్రపంచంలో చోటులేదు" (పే.264) అంటారు అంబేద్కర్.

"ముస్లిం మత ధర్మ ప్రకారం లోకం రెండుగా విభజితమైంది. ఒకటి దార్-ఉల్ ఇస్లాం (ఇస్లాం ఆవాసం), రెండవది దార్-ఉల్-హర్బ్ (యుద్ధ ఆవాసం), ముస్లింలు పాలిస్తూ ఉంటే ఆదేశం దార్-ఉల్-ఇస్లాం. ముస్లింలు కాపరం మాత్రమే ఉండి, ఆ ప్రాంత పాలకులుగా లేకపోతే అది దార్-ఉల్-హర్బ్, ముస్లిం మతధర్మం అది కాబట్టి భారతదేశం హిందువులకీ, ముస్లింలకీ కలిపి మాతృదేశంగా ఉండలేదు" (పే.284, 285) అంటారు అంబేద్కర్.

ఈ సిద్ధాంతం ప్రకారం ముస్లింలు భారతదేశానికి ఏనాటికీ విధేయంగా ఉండలేరని అంబేద్కర్ అభిప్రాయం. ఆ తర్వాత జిహాద్, ముజాహిదీన్ భావనలగురించి, విదేశీ సాయం గురించి అంబద్కేర్ వివరించుకుంటూ వెళ్ళారు.

"హిందూమతం జనాల్ని విడదీస్తుందనీ, ఇస్లాం కలుపుతుందనీ అంటారు. కాని ఈ ముక్క పూర్తిగా నిజం కాదు. ఇస్లాం ఎంత పట్టు సడలకుండా కలుపుతుందో అంతలాగా విడదీస్తుంది కూడా. ఇస్లాం సన్నిహిత సంఘం, ముస్లిములకూ ముస్లిమేతరులకీ మధ్య అది చేసే విచక్షణ యదార్థం, చాలా గట్టిది, చాలా పరాయీకరణ చేసే విచక్షణ. సోదరత్వం ఉంది, కాని అది విశ్వవ్యాప్త సోదరత్వం కాదు. అది ముస్లిం సోదరత్వం, ముస్లింలకి మాత్రమే ఉండే సోదరత్వం. సౌభ్రాతృత్వం ఉంది, కానీ దాని లాభాలు అందులో వున్న వాళ్లకి మాత్రమే పరిమితం. ఆ సంఘానికి బయట ఉన్నవాళ్ల పట్ల ద్వేషం, శత్రుత్వం తప్ప మరేం ఉండవు. ఇస్లాంలో ఉన్న రెండవ దోషం ఏమిటంటే అదొక సాంఘిక స్వయంపాలనా ప్రభుత్వం. దానికీ స్థానిక స్వయంపాలనా ప్రభుత్వానికీ పొసగదు. ఏమంటే ముస్లింల విధేయత ఏ దేశంలో వాళ్ళుంటారో ఆ దేశానికి చెందదు, తన విశ్వాసానికి చెందుతుంది. ముస్లిం విషయంలో మాతృదేశంలో ఉన్నది మంచిది అనేది చెల్లదు. ఇస్లాం పాలన ఎక్కడ ఉంటే అదే అతని దేశం. వేరేలా చెప్పాలంటే సిసలైన ముస్లిం భారతదేశాన్ని తన మాతృదేశంగా భావించనియ్యదు ఇస్లాం. హిందువుని తన రక్త సంబంధీకునిగా చూడనియ్యదు." - (పే. 321, 322)

464 పుటల పుస్తకంలో అంబేద్కర్ విశ్లేషణలను కొన్ని పేరాలకు కుదించడం సాధ్యంకాదు.

ఇదంతా నేను ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే, హిందూముస్లిం సమస్యపై అంబేద్కర్ అభిప్రాయాలను నేను ఆమోదించలేనని చెప్పడానికే.

అంబేద్కర్ సునిశిత మేధావి, అనమాన సత్యప్రేమికుడు, రాజీలేని సాంఘిక విప్లవనేత, ఆయన వంటివారు సహస్రాబ్దాల భారతదేశ చరిత్రలో ఏకొద్దిమందో పుట్టారని నేను భావిస్తున్నాను. భారతదేశాన్ని ఆయన గుర్తుపట్టలేనంతగా మార్చగలిగారు.

హిందూ ముస్లిం మతాల్లోని దుర్లక్షణాలను ఆయన మూలాల్లోకి వెళ్ళి శోధించి విశ్లేషించారు. ఈ మతాల అవలక్షణాల విషయంలో అంబేద్కర్ విశ్లేషణలు చాలా వరకూ వాస్తవమైనవని నా అభిప్రాయం.

'హిందూ ముస్లిం ఐక్యత' విషయంలో ఆయన అంతిమ నిర్ధారణలు సరైనవికావని నేను అభిప్రాయపడుతున్నాను.

అంబేద్కర్ ఒక మేధావిగా అత్యంత నిజాయితీపరుడు. ఆయన హిందూ ముస్లిం ఛాందసవాదాలను సరిగ్గానే అంచనా వేయగలిగారు. కానీ కలిపి ఉంచగల అంశాలను మైత్రికి అవకాశాలను, అనుభవాలను సరిగా అంచనావేయలేక పోయారని నేను భావిస్తున్నాను.

ముస్లింలదేశభక్తి, దేశ విధేయుత వంటి విషయాల్లో అంబేద్కర్ ఆలోచనలు నిజంకావని, 50 ఏళ్ళ స్వతంత్ర్య భారత దేశ చరిత్ర నిరూపించింది. ఈ 50 సంవత్సరాల్లో హిందూముస్లింలు మన దేశంలో కలిసి జీవించారు. శత్రుదేశాలను, కలిసి యుద్ధాల్లో ఎదుర్కొన్నారు. కలిసి, ప్రభుత్వాలను ఎన్నుకున్నారు, కలిసి ఓడించారు.

జాతీయోద్యమపు స్ఫూర్తితో విలసిల్లిన లౌకికత్వానికి తగిలిన తీవ్రమైన మొదటి దెబ్బ - దేశవిభజన, రెండవ దెబ్బ స్వాతంత్ర్యానంతర కాలంనాటి బాబ్రీ విధ్వంసం.

దేశవిభజనకు ప్రధాన బాధ్యత నాటి ముస్లింమతతత్వానిది అయితే, బాబ్రీ కూల్చివేతకి బాధ్యత హిందూ మతతత్వానిది.

> గాంధీజీ కృషినీ, ఔన్నత్యాన్నీ అర్థం చేసుకోవాలంటే, అంబేద్కర్‌ని తృణీకరించక్కర్లేదు. అంబేద్కర్ విప్లవాన్ని అనుసరించాలంటే గాంధీజీని ద్వేషించక్కర్లేదు. అంబేద్కర్‌ని ఫ్యాషన్‌గా కోట్ చేసే మేధావులకి - ఆయన హిందూముస్లిం ఐక్యతపైన వ్యతిరేకాభిప్రాయాలను కలిగి వున్న విషయం తెలీదని నాకు తెలుసు. అంబేద్కర్ హిందూ ముస్లిం సమస్యపై చేసిన నిర్ధారణలు సరైనవికావని చెప్తూనే, ఆయన సాంఘిక విప్లవ అజెండాను అనుసరించగల స్థైర్యం నాకు ఉంది.

అడ్రసు :12-5-33/2, విజయపురి కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-17. ☎ 7007053, సెల్ నెం.9848019076

# గాంధీ-అంబేద్కర్, హిందూ ముస్లిం ఐక్యత

హిందూముస్లిం ఐక్యత నిర్మాణంలో గాంధీజీ ఎంతగా శ్రమించారో తన జీవితాన్ని ఎలా ధారపోశారో - దురదృష్టవశాత్తూ ఈ తరానికి చెప్పే వాళ్ళు కూడా లేరు.

"పాకిస్తాన్ లేదా భారత విభజన" గ్రంథంలో అంబేద్కర్ ఇలారాశారు:

"కొన్ని పరిస్థితులు అనుకూలిస్తే అద్భుతాన్ని చేయుగలనని గాంధీ అన్నాడు. వీటిలో ఒకటి - హిందూ ముస్లిం ఏకతా సాధన. హిందూ ముస్లిం ఐక్యం లేకుండా స్వరాజ్యం రావడం కష్టమని. గాంధీ విసుగూ, విరామం లేకుండా చెబుతూవచ్చాడు. గాంధీ ఈ వివాదాన్ని ఇవ్వడమనేది భారత రాజకీయాల్లో భాగంగా ఇవ్వడమే కాదు హిందూ ముస్లిముల ఐక్యం కోసం పూర్తి పట్టుదలతో కృషి చేశాడు" (పే.138)

1919 రౌలట్ చట్టాన్ని వ్యతిరేకించే ఆందోళనలో హిందూముస్లిం ప్రజల చేత ఐక్యత ప్రతిజ్ఞలని చేయించడాన్ని అంబేద్కర్ ప్రస్తావించారు. (ఈ ప్రతిజ్ఞ పూర్తి పాఠాన్ని నేను నా మొదటి వ్యాసంలో ఇచ్చి ఉన్నాను)

ఖిలాఫత్ ఉద్యమంలోని ఆశయాలు సమర్థించ దగ్గవికావని అంబేద్కర్ అభిప్రాయం.

హిందూ ముస్లిం ఐక్యత గురించి తొలినుంచీ గాంధీ ఎంత శ్రమించేవారో అంబేద్కర్ చాలా వివరంగా రికార్డు చేశారు.

గాంధీ ముస్లిం ఛాందసవాదాన్ని పట్టించుకోలేదని బుజ్జగించారనీ అంబేద్కర్ విమర్శ.

"గాంధీ కోరికేమిటి అంటే హిందూ ముస్లిముల ఐక్యతను కాపాడడం - కొంతమంది హిందువులు హత్యకు గురిఅయినా, వారి బలిద్వారానైనాసరే. ఈ దృక్పథమే ముస్లిములను అన్ని అక్రమాలనుండి మినహాయించింది" (పే.149) అని అంబేద్కర్ వ్యాఖ్యానించారు.

మలబార్లో మోప్లాలు చేసిన అత్యాచారాలు రక్తాన్ని ఉడికించేస్తాయి అని అంబేద్కర్ వివరించి, ఇటువంటి అనేక అల్లర్లలో గాంధీజీ, కాంగ్రెస్ ముస్లిం హంతకుల పట్ల మెతకవైఖరితో ఉన్నారని విమర్శించారు.

అటు హిందూమతవాదుల దాడులు అటుముస్లిం మతవాదుల దాడులు తట్టుకుంటూ, 'హిందూముస్లిం ఐక్యత', 'అస్పృశ్యత నిర్మూలన' వంటి లక్ష్యాలను విస్మరించకుండా కృషి చేస్తూ, అదే సమయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం పైన పోరాటానికి గాంధీజీ ప్రజల్ని నడిపించారు.

దేశ సమైక్యత కాపాడాలని తుదివరకూ గాంధీ చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇటు కమ్యూనిస్టులు 'జాతుల స్వయం నిర్ణయాధికారం' సిద్ధాంతాన్ని వివేకశూన్యంగా అన్వయిస్తూ 'ద్విజాతి సిద్ధాంతా'న్ని బలపరిస్తే, అంబేద్కర్ వంటివారు 'హిందూ ముస్లిం ఐక్యత' పైన అవిశ్వాసంతో దేశవిభజనను బలపరిచారు.

దేశవిభజన నిశ్చయమైనాక చిట్టచివరి రోజుల్లో తాను విఫలమైనాననే భావంతో గాంధీజీ చాలావేదన పడ్డారు. అటువంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా ఆయన తన కృషిని మానలేదు. ద్వేషాగ్ని కీలలమధ్యనిలబడి ప్రజలకి శాంతిని, ప్రేమనీ బోధించారు. మత కల్లోలాల మంటల్లోకి దూకి ఒక్కోసారి తన ప్రాణాన్ని కూడా పణంగాఒడ్డి ఆయన శాంతికోసం కృషి చేసేవారు. జీవితాంతం మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన గాంధీజీ చివరికి ఒక హిందూ మతోన్మాది తుపాకీగుళ్ళకి బలయ్యారు.

జీవితంలోనూ మరణంలోనూ మహోన్నతుడాయన. మహాత్ముడికి నివాళిగా విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టయిన్ ఇలా అన్నారు : "ఇటువంటి మనిషి ఒకడు ఈ భూమిపై రక్తమాంసాలతో నడయాడేడని నమ్మడానికి భవిష్యత్ తరాల మానవాళి భయపడుతుంది".

ఇవ్వాళ గాంధీజీ జీవితాన్ని, కృషిని గురించి ఎవరికి కావాలి?

కాంగ్రెస్ వాళ్ళకి ఆయన గుర్తులేడు, కమ్యూనిస్టులకి ఆయన తెలీదు, బి.జె.పి.కి ఆయన గిట్టడు, నక్సలైట్లకి ఆయన సామ్రాజ్యవాద ఏజెంట్, దళితులు ఆయన్ని ద్వేషిస్తారు.

హిందూ మతోన్మాదులు ఆయనపై విషంకక్కుతుంటే, ముస్లిం మతోన్మాదులు ఆయనను అసహ్యించుకుంటున్నారు.

మనం జాతిపితగా పొగుడుతున్న గాంధీజీ గురించి మన దేశంలో యువతరానికి చెప్పేవాళ్ళెవరూ లేరు. గాంధీజీ అధికారాన్ని పూచికపుల్లంత లెక్క చెయ్యలేదని, తన వారసుల్ని పార్టీలమీద, దేశం మీద రుద్దలేదని ఎవరు చెపుతారు?

కాంగ్రెస్ అధికారం స్వీకరించకూడదని ఆశించాడని ఎవరు చెపుతారు?

అస్పృశ్యత సమస్య మీద లక్షల మందిని కదిలించే ఉద్యమాలు నిర్మించాడని ఎవరు చెపుతారు?

అగ్రకుల హిందువులు గాంధీజీకి వ్యతిరేకంగా నల్లజెండా ప్రదర్శనలు చేసేవారని, అసహనంతో 1934లోనే ఆయనపై బాంబుదాడి జరిపారని ఎవరు చెపుతారు?

జీవితంలో వివిధ దశల్లో తనకున్న అభిప్రాయాలను 'తెరచిన హృదయం'తో మార్చుకుంటూ వచ్చిన గాంధీజీపై, తొలిరోజుల్లో ఆయన వ్యక్తం చేసినపరిమితులనే నేటికి ప్రచారం చేస్తూ, ద్వేషం కురిపిస్తున్న దళిత మేధావులు. - గాంధీజీ చివరి సంవత్సరాల్లో కులవ్యవస్థని సంపూర్ణంగా వ్యతిరేకించారని, ప్రజలందరూ తమని తాము స్వచ్ఛందంగా శూద్రులని పిలుచుకోవాలని చెప్పారని, కులాంతర వివాహాలకి మాత్రమే తన ఆశీస్సులు ఉంటాయని చెప్పిన విషయాలు - ప్రజలకి చెపుతారా?

దేశంలోని భూములను దున్నేవారే, భూస్వాములకి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఆ భూముల్ని స్వాధీనం చేసుకుంటారని - స్వతంత్ర భారతం గురించి మహాత్మాగాంధీ కన్న కలను గురించి ఇప్పటితరం ఎలా తెలుసుకోగలుగుతుంది?

ఒక వీధులు ఊడ్చే పేద దళిత మహిళ భారతదేశానికి ప్రథమ రాష్ట్రపతి కావాలని (అవసరమైతే నెహ్రూ ఆమెకు కార్యదర్శిగా పని చేయాలని) గాంధీజీ కాంక్షించారని ఇప్పటితరానికి ఎవరు చెపుతారు?

వ్యక్తులపట్ల గుడ్డి ద్వేషం, గుడ్డి ఆరాధన ఎవరికీ పనికిరాదు. వాస్తవికంగా న్యాయంగా అంచనా వేయగలగాలి.

గాంధీజీ కృషినీ, ఔన్నత్యాన్నీ అర్థం చేసుకోవాలంటే, అంబేద్కర్‌ని తృణీకరించక్కర్లేదు.

అంబేద్కర్ విప్లవాన్ని అనుసరించాలంటే గాంధీజీని ద్వేషించక్కర్లేదు.

అంబేద్కర్‌ని ఫ్యాషన్‌గా కోట్ చేసే మేధావులకి - ఆయన హిందూముస్లిం ఐక్యతపైన వ్యతిరేకాభిప్రాయాలను కలిగి వున్న విషయం తెలీదని నాకు తెలుసు.

అంబేద్కర్ హిందూ ముస్లిం సమస్యపై చేసిన నిర్ధారణలు సరైనవికావని చెప్తూనే, ఆయన సాంఘిక విప్లవ అజెండాను అనుసరించగల స్థైర్యం నాకు ఉంది.

గాంధీని ముప్పై నిలువులలోతు పాతెయ్యాలని ఆశించే మేధావులకి, గాంధీని 'పంది'గా అభివర్ణిస్తూ 'తాగుబోతు తరహా' కవితని రాసిన పోకాల్డ్ ముస్లింవాది ఖాజాకి, గాంధీ 'గజ్జి' అని పాటలు కడుతున్న పోకాల్డ్ దళిత కవులకీ, "గాంధీని చంపింది గాంధీయే" అనే విషపూరిత గ్రంథాన్ని తాజాగా వ్యాప్తిలోకి తెస్తున్న హిందూ మతోన్మాదులకీ-గాంధీజీ గురించి తెలిసిందీ, అర్థం చేసుకున్నదీ ఎంత?

> మతతత్వ వ్యతిరేక, కుల నిర్మూలన వాద రచనలు లేకుండా ఇప్పటివరకూ ఒక్క సంచిక కూడా రిలీజ్ కాలేదు. ప్రతీ సంచికకీ మేం గుప్పెడు శత్రువుల్నీ, వేలకొలది స్నేహితుల్నీ, అభిమానుల్నీ సంపాదించు-కుంటూ పెరుగు-తున్నాం.

## కావల్సింది నిజాయితీ

'జనహర్ష'ని మేం 'నైతిక కార్పొరేట్ ఉద్యమం' (An Ethical Corporate Movement) అని పిలుచుకుంటాం. నిజాయితీ, నిబద్ధత కలగలిసిన యువజనులు అయిదు సంవత్సరాలు అకుంఠిత దీక్షతో శ్రమించి ఈ సంస్థని నిర్మించారు. 'జనహర్ష' ఇప్పుడు ప్రత్యక్షంగా, పరోక్షంగా కనీసం వెయ్యిమందికి న్యాయమైన గౌరవప్రదమైన ఉపాధి కల్పించగలిగింది, పదులవేలమంది సభ్యుల్ని తన వెంచర్లలోకి ఆహ్వానించి వారితో ఆత్మీయమైన, ప్రేమాస్పదమైన సంబంధాలు నిర్మించగలిగింది. ఎటువంటి రాజకీయ, కండబలాలు అవసరం లేకుండానే హైద్రాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలోనే ఎదురులేని శక్తిగా ఎదగగలిగింది. సృజన, నిజాయితీ నిండిన ప్రయోజనాత్మకమైన వెంచర్లతో రియల్ ఎస్టేట్ రంగంలోనే సీరియస్ మార్పులకి కారణమైంది.

'మతసామరస్యం' వంటి ఆశయాలపై అన్ని మతాల పెద్దలనీ ఒక చోటికి తెచ్చి "చారిత్రాత్మక మతసమ్మేళనా"న్ని నిర్వహించింది. మరెన్నో అపూర్వమైన కార్యక్రమాలు చేపట్టింది. మతకల్లోలాల్లో మత ప్రమేయం లేకుండా సాటి మనిషిని ఆదుకున్న మానవతా మూర్తులకి సన్మానాలు చేసింది. ఏటా 'మహాత్మాగాంధీ మత సామరస్య అవార్డు' ఇస్తోంది. (ఈ ఏడాది ఈ అవార్డును గ్లాడిస్ స్టెయిన్స్ అందుకోబోతున్నారు).

జనహర్ష గురించి క్లుప్తంగానైనా ఈ నాలుగు ముక్కల్లోనైనా ఇప్పుడు ఇక్కడ చెప్పాల్సి రావడానికి కారణం ఉంది.




విజయవిహారంలో వచ్చిన వ్యాసాన్ని విమర్శిద్దామనుకున్న 'హర్యాలీ' మేధావులు చాతకాక చివరికి చవకబారు ఎత్తులకి దిగారు.

అవును మరి సమస్యని సూటిగా చర్చించే సరుకు, సత్తా లేనపుడు నేలబారు పద్ధతులే కదా దిక్కు!

"కవిత్వం రాయడమో - విమర్శ చేయడమో అంటే అదేం వడ్డీ వ్యాపారం కాదు - ప్లాట్ల బిజినెస్ అంతకన్నా కాదు" అని తన దిగజారుడుతనాన్ని బయట పెట్టుకున్నారు ఖాజా. పైడి తెరేష్‌బాబు వారిది కూడా ఇదే పంథా!

ఈ అధోమేధస్సుల శ్రేయస్సుని కోరి మేం ఒకమాట చెప్పాలి:

ఎన్జీఓల్లో పనిచెయ్యాలన్నా, పాత్రికేయులుగా కొనసాగాలన్నా ప్రభుత్వ ఉద్యోగాలు చెయ్యాలన్నా చివరికి సినిమాపాటలు రాయాలన్నా, సీరియల్స్‌కి మాటలు రాయాలన్నా, పదిమంది కలిసి ఒక సంస్థని నిర్మించుకోవాలన్నా, విమర్శలు వ్యాసాలు రాయాలన్నా... ఇటువంటి అనేకానేక పనులు - సక్రమంగా, న్యాయంగా చేయాలంటే మనిషికి మొదట కావలసింది - నిజాయితీ.

ఇంకా మరికొన్ని గుణాలు అవసరమౌతాయి కానీ ఇది లేనప్పుడు మిగతా వాటి గురించి చెప్పినా తెలిసే అవకాశం లేదు.

## ఈశ్వర్ అల్లా తేరే నామ్

"కనీసపు తర్కం, వివేచన అవసరం లేనివాడు కళ్ళుమూసుకుని చేతికి దొరికిందల్లా దేవుని రూపమే అనుకునేవాడు" అని వెకిలితనం చూపించారు హర్యాలీ 'మేధావి' ఖాజా. దైవభావన మనకి అవసరం లేకపోవచ్చు కానీ వెకిలి వెక్కిరింపులెందుకు? వాటివల్ల ప్రయోజనం ఏమిటి?

దేవుడంటే మన కళ్ళముందున్న చరాచర ప్రకృతి కాక, వాటిని వీక్షించే కళ్ళుకాక అనుభవించే మనసు కాక - ఎక్కడో మబ్బుల చాటున కూర్చుని అందరి మీద కన్నేసే పోలీసులాంటి వాడని ఖాజా ఊహించుకోవచ్చు.

దైవాన్ని గురించే ఊహల్లో హిందూ వేదాంతానికీ ఇస్లాం సూఫీ తత్వానికీ ఎంత సామీప్యత ఉందో ఖాజాగారు తెలుసుకుంటే బాగుంటుంది.

ఈశావాస్యమిదం సర్వమ్ - ఈ చరాచర సృష్టి యావత్తూ ఈశ్వరమయమేనని ఉపనిషత్తు చెపుతోంది.

ఆర్థర్ అస్‌బర్న్ షిరిడీ సాయిబాబా గురించి రాసిన ఒక గ్రంథంలో - హిందూ ముస్లిం మతాల దృక్పథాల వైవిధ్యం, ఐక్యత గురించి సూఫీ అవగాహన గురించి చాలా ఆసక్తికరంగా రాశారు. సుదీర్ఘమైనా జిజ్ఞాసులను అలరిస్తుందనే ఉద్దేశంతో ఇక్కడ ఉల్లేఖిస్తున్నాను.

"దేవుణ్ణే మాత్రమే కొలవాలనీ ఈ జగత్తునంతనూ ఆయన శూన్యంలోంచి వెలువరించాడనీ మనుషులందరూ ఆయన ముందు శూన్యం లాంటివారేనన్న దృక్పథాన్ని ఇస్లాం వ్యక్తం చేస్తుంది. అన్ని జీవులతోబాటు ఈ జగత్తంతా దేవుడు తాల్చిన రూపమనీ ఆయనకు వ్యక్తీకరణమనీ అయినప్పటికీ ఆయన మాత్రం తన అవ్యక్త సత్తకు భిన్నంగా మారడం కాని తొలగడం కాని జరగదనే దృక్పథాన్ని హిందూమతం వ్యక్తం చేస్తుంది. దేవుడు జగత్తును శూన్యంలోంచి సృష్టించాడని లేదా జగత్తనేది దేవుడనే సత్యాన్ని మరుగుపరిచే భ్రాంతి (మాయ) తప్ప మరేదీ కాదని చెప్పినా అదే అర్థం వస్తుంది. కాబట్టి ఈ రెండు దృక్పథాలూ ఒక సత్యం తాలూకు రెండు పార్శ్వాలు. ఒకే విషయాన్ని చెప్పే రెండు పద్ధతులు. మనిషికి దేవుడిచ్చిన సత్త తప్ప మరేదీ లేనందువల్ల అతని ఉనికి తాలూకు నిగ్గు, అతని సత్త, తదన్యమయినదేదీ లేని సత్తే - అంటే దేవుడే అయి ఉండాలి. మధ్యయుగాల క్రైస్తవులు చెప్పిన ఆత్మశూన్యీ కరణ (*self-naughting*) మాదిరిగా, తన వ్యక్తిత్వపు శూన్యతను గ్రహించిన మీదట మానవుడు, దైవసత్త (*Divine Essence*) విశ్వజనీనతను గ్రహించగలుగుతాడు. కాబట్టి వాస్తవమయిన తనను తెలుసుకొన్నవాడు నిరాకార బ్రహ్మతో తనకుగల ఏకత్వాన్ని తెలుసుకొన్న వాడవుతాడు. హిందువులు దీన్ని గ్రహించి, అలాటివాణ్ణి దేవుడిగా పూజిస్తారు. చాలా మంది ముస్లిములు వాచ్యార్థానికి (*letter of the law*) కట్టుబడి అలాటి పూజను విగ్రహారాధనగా (వ్యక్తి ఆరాధనగా) పరిగణిస్తారు. నిజానికి అది కాదు: దేవుడు కానివాణ్ణి (పూజిస్తున్నట్టు) కాదు. కాకపోగా, పూజ అందుకొంటున్న వాడు పూజిస్తున్నవాణ్ణి ఇంకా కమ్ముకొని ఉన్న - భగవంతుడి కంటె వేరు అన్న - భ్రాంతిని తొలగించాడని గుర్తించడం.

సూఫీలకు ఇదంతా తెలుసు. వారు ఇస్లాం ఆధ్యాత్మిక భావ సంపన్నులు. వారిలో గొప్ప సాధువులున్నారు. హిందువులు బహిరంగంగా బోధించే దాన్నే వారు గోప్యంగా బోధిస్తారు. కాని సామాన్య ముస్లిములు అర్థం చేసుకోరు. ఈ రెండు దృక్పథాలకూ నడుమ చాలా భేదం

ఉందనుకుంటారు. వాళ్ళ దృష్టిలో హిందువులు బహుదేవతారాధకులూ విగ్రహారాధకులూ. అల్ హల్లాజ్ అనే సూఫీ కవి పారవశ్య స్థితిలో ఉన్నప్పుడు 'అన్ అల్ హక్' (నేనే సత్యాన్ని) అనేవాడట. 'సత్యం' అనేది దైవనామాల్లో ఒకటి. (ఈ విధంగా) దైవనింద చేశాడని చెప్పి ఇస్లాం న్యాయ ప్రకారం అతన్ని ఉరితీశారు. కాని సూఫీలు అతను చెప్పింది అర్థం చేసుకున్నారు; అతన్ని గౌరవిస్తూనే వచ్చారు. అబూ సైయద్ అనే మరో సూఫీ, ఇస్లాం న్యాయానికి చిక్కకుండా వ్యతిరేక వచనంలో ఇలా ప్రకటించాడు: 'ఈ బట్టకు దిగువ అల్లా తప్ప మరేమీ లేదు.' ఈ నాటికీ కూడా సూఫీలు సామాన్యంగా చేసే ఒక ప్రార్థన ఇలా ఉంటుంది '(నాలో) దేవుడు తప్ప తదన్యంగా ఉన్నదాన్ని గురించి దేవుడికి క్షమాపణ చెప్పుకుంటున్నాను..."

- (మహా మహిమాన్వితులు సాయిబాబా, పే.49, 50)

ఉపనిషత్తులు, అద్వైతం ఈ ప్రపంచాన్ని దైవ వ్యక్తీకరణగా చూస్తాయి. అద్వైతం వివేకానందుడు, నారాయణ గురు వంటి విప్లవకారులకి స్ఫూర్తి ఇచ్చింది.

వివేకానందుడు ఇలా రాశారు:

*"Whether we call it Vedantism or any ism, the truth is that Advaitism is the last word of religion and thought and the only position from which one can look upon all religions and sects with love. I believe it is the religion of the future enlightened humanity. The Hindus may get the credit of arriving at it earlier than other races, they being older race than either the Hebrew or the Arab; yet practical Advaitism, which looks upon and behaves to all mankind as one's own soul, was never developed among the Hindus universally.*

*On the other hand, my experience is that if ever any religion approached to this equality in an appreciable manner, it is Islam and Islam alone.*

*Therefore I am firmly persuaded that without the help of practical Islam, theories of Vedantism, however fine and wonderful they may be, are entirely valueless to the vast mass of mankind. We want to lead mankind to the place where there is neither the Vedas, nor the Bible, nor the Koran; yet this has to be done by harmonising the Vedas, the Bible and the Koran. Mankind ought to be taught that religions are but the varied expressions of THE RELIGION, which is oneness, so that each may choose the path that suits him best.*

*For our own motherland a junction of the two great systems, Hinduism and Islam - Vedanta brain and Islam body - is the only hope.*

*I see in my mind's eye the future perfect India rising out of this chaos and strife, glorious and invincible, with Vedanta brain and Islam body."*

- *(My India, The India Eternal, Page 115)*

ఆయన ఇంకా ఇలా రాశారు:

*"The Christian is not to become a Hindu or a Buddhist, nor a Hindu or a Buddhist to become a Christian. But each must assimilate the spirit of the others and yet preserve his individuality and grow according to his own law of growth.*

*Sects must be, but sectarianism need not."*

- *(My India...., Page 117)*

వివేకానందుడు 1893లో చికాగాలోని సర్వ మతప్రపంచ మహాసభలో ఇచ్చిన సందేశం ఈ క్రింది వాక్యాలతో ముగిసింది:

*"...If anybody dreams of the exclusive survival of his own religion and the destruction of others, I pity him from the bottom of my heart, and point out to him that upon the banner of every religion will soon be written, in spite of resistance : 'Help and not Fight', 'Assimilation and not Destruction', 'Harmony and Peace and not Dissension'."*

వివేకానందుని శిష్యుడు స్వామి రంగనాథానంద, ప్రస్తుతం రామకృష్ణ మిషన్‌కి నేతృత్వం వహిస్తున్నారు (ప్రభుత్వం 'పద్మవిభూషణ్' ప్రకటిస్తే, వ్యక్తిగా తనకి ఇవ్వకూడదని, సంస్థగా రామకృష్ణ మిషన్‌కి ఇవ్వాలని చెప్పి ఆ అవార్డును తిరస్కరించారాయన). ఆయన రచించిన "ఉపనిషత్తుల సందేశం" గ్రంథంలో మనకి ఈ దిశగా అత్యంత విలువైన ఆలోచనలు కనిపిస్తాయి.

వివేకానందుని భావాల వెలుగులో స్వామి రంగనాథానంద 'శృతి', 'స్మృతి'ల మధ్య భేదాన్ని వివరిస్తూ 'స్మృతు'ల ప్రయోజనం, ప్రాముఖ్యత తాత్కాలికమేనని నిర్భీతిగా ప్రకటించారు. భగవద్గీత, మహాభారతం రామాయణం, పురాణాలు మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి మొదలైనవన్నీ స్మృతులేనంటారు రంగనాథానంద. ఉపనిషత్తులను శృతులుగా పేర్కొంటారు.

"...శృతితో పోలిస్తే స్మృతిదే కింది చెయ్యి. స్మృతులు ఏర్పడతవి, కాలానుగుణంగా మార్పులు చెందుతవి నమసిపోతవి..." అని రంగనాథానంద అత్యంత సాహసోపేతంగా ప్రకటించారు.

ఇటువంటి 'శృతి' 'స్మృతి' విభజన ఇంత స్పష్టంగా అన్ని మతాల్లో లేదని చెపుతారు రంగనాథానంద. అన్ని మతాల్లోనూ శృతి, స్మృతి భాగాలను విశ్లేషించి శృతి భాగానికి ప్రాధాన్యత ఈయాలని ఆయన చెపుతారు.

ఖురాన్ నుంచి భగవన్మహిమని, సహిష్ణుతని, మానవ ప్రేమని మనోహరంగా చాటే అనేక 'సుర'లను ఆయన ఉల్లేఖించారు. ప్రతి మతంలోనూ శృతి భాగాన్ని వెలికి తీసి, ప్రచారం చేయాలని, స్మృతి భాగాల పైన అంత పట్టింపు అవసరం లేదని ఆయన అభిప్రాయం.

భారతదేశంలో ఇస్లాం, హిందూ మతాల చరిత్రలో - సంఘర్షణే కాదు సహజీవనం కూడా ప్రధానంగా ఉంది. మనం కలిసి సంగీతాన్నీ, నాట్యాలనీ, వాస్తునీ, భాషలనీ అభివృద్ధి చేసుకున్నాం. ఒకరి ఆలోచనలని ఒకరు పంచుకుని, ఒకరిపైన ఒకరం ప్రభావం వేసుకున్నాం.

మత ఛాందసాన్ని పట్టుకు కూర్చున్న వాళ్ళని నిరసిస్తూ మహనీయుడు కబీర్ ఇలా చెప్పారు:

"రామరామ అంటూ ప్రాణం విడుస్తారు హిందువులు. ఖుదా పేరు తలుస్తూ తనువులు చాలిస్తారు ముస్లిములు. ఇరువురికీ దూరంగా వున్నవాడే జీవించగలరు అంటారు కబీరు."

ఛాందసవాదులకి మరణం అనీ, ఛాందసానికి దూరంగా సహనం, సామరస్యం ప్రోదిచేసేవారికి జీవితం అని - కబీరు తీర్పు.

"నిర్మల వర్తనం కలవాడే అసలైన హిందువు, నిజమైన ముసల్మాను" అనేది కబీర్ మతం.

ఈ రోజు ఛాందసవాదం, ద్వేషం, పిడివాదం - ప్రగతి వాద సిద్ధాంతాల్లో కూడా తలలు ఎత్తి బుసలు కొట్టడమే ఆశ్చర్యం.

మనసుకి మన చేతులతో స్వయంగా చుట్టుకున్న సంకెళ్ళని బద్దలుకొట్టి, 'తెరచిన మనసు'తో విషయ పరిశీలన చేయడానికి, ఏ కొద్దిమందిని ప్రేరేపించగలిగినా చాలు - అనే భావంతోనే నేను కాస్త విపులంగా ప్రస్తావించేందుకు సాహసిస్తున్నాను.

కబీర్ నుంచి షిర్డీసాయిబాబా దాకా, ఉపనిషత్తుల నుంచి సూఫీ, భక్తి ఉద్యమాల దాకా, అక్బర్ నుంచి శివాజీదాకా, వివేకానందుడి నుంచి గాంధీజీ దాకా ఎందరో మహనీయులు, ఎన్నో మహత్తరమైన ఆలోచనలు.... ఈ మట్టిలో ప్రతీ అణువునీ సహజీవనం, సహనశీలత, సమన్వయం, ప్రేమైక జీవనం వంటి భావాలతో శతాబ్దాలుగా పునీతం, సారవంతం చేశాయి.

నేడు మత ఛాందస భావాలు ఎన్ని గంతులు వేసినా - మైత్రిని, ప్రేమనీ ఐక్యతనీ, సమన్వయాన్నీ కాంక్షించేవారు నిజాయితీగా ప్రయత్నించగలిగితే ఆ స్ఫూర్తిని అందుకోవడం సాధ్యమే, మత ఛాందస భావాలను ఓడించడం సాధ్యమే.

ఎందుకంటే

"సారే జహాఁసే అచ్చా హిందూసితా హమారా"

## పచ్చకామెర్ల వాడికి లోకమంతా...

దృష్టినిబట్టే సృష్టి ఉంటుందని అంటారు. హర్యాలీ మేధావులు కొందరి దృష్టికి చెట్లలో, ఆకుల్లో కనిపించిన ప్రతీ వస్తువులో మతోన్మాదం 'కనిపెట్టగల' నైపుణ్యం అబ్బింది. సైబాబకి మతాంతర వివాహాలు - మతోన్మాదంగా కనిపించాయని ఇందాకే చూశాం. ఇప్పుడు మరికొన్ని ఉదాహరణలు చూడండి -

### పేరులో మతతత్వం(?)

❑ కారణ జన్ములు ఖాజాగారు నా వ్యాసంలో మతతత్వం ఎక్కడ, ఎలా కనిపెట్టగలిగారనుకున్నారు?

Hold your Breath...

- ఈశ్వరానంద అను నా 'కలం పేరు'లోనే

నమ్మలేకపోతున్నారా?, చూడండి:

"...కలం పేరులో కూడా మతాన్ని వొదులుకోలేకపోయాడు. ఆ పేరు - ఈశ్వరానంద.

చూశారా! నరనరాన జీర్ణించుకుపోయిన మతోన్మాదంతో ఎవరు ఊగిపోతున్నారో!..."

ఇదీ ఖాజాగారి పరిశోధన -

ఆహా అద్భుతం! మానవజాతికి గొప్పవరం ఖాజాభాయ్ తాజా పరిశోధన! (ఈ గ్లోబలైజేషన్ దుర్మార్గంలో ఎవరైనా కాజేయగలరు, పేటెంట్ హక్కు తెచ్చుకుంటే బెటర్).

ఇకనించీ మన ప్రజల బతుకులు ఆనందమయం, శుభప్రదం కాబోతున్నాయి. రచనలు చదవకుండా, మాటలు వినకుండా, అర్థం చేసుకోవాల్సిన, ఆలోచించాల్సిన శ్రమలేకుండా, ఆచరణను పరిశీలించకుండా - ఒకే ఒక్క సెకనులో - ఎవరు మతతత్వవాదులో ఎవరు కాదో సులువుగా, చౌకగా, శ్రమతెలియకుండా కనిపెట్టగలిగిన అతిగొప్ప ఉపాయం - ఇదే -

ఈ పద్ధతి అమలులో పెట్టడం చాలా సులువు. ఉదాహరణకి 'శివసాగర్' - అనే పేరు ఉందనుకోండి, పెద్ద మతతత్వవాది అని అర్థం. 'నిఖిలేశ్వర్' - అంటే ఇంకా పెద్ద మతోన్మాది అని. ఈ పరిశోధన ప్రకారం "ఈశ్వర అల్లా తేరే నామ్" అంటే "ఇద్దరు మతోన్మాదుల పేర్లు ఒకటే" అని అర్థం.

(ప్రజలంతా ఈ ఖాజాగారి పరిశోధనలను ఉపయోగించుకుని ఎవరు మతతత్వవాదో ఎవరు కాదో గ్రహించి ప్రయోజనం పొందేందుకు వీలుగా - మేం ఆయన ఫార్ములా ఉపయోగించి తయారు చేసిన మతోన్మాదుల ఫస్ట్ లిస్టు దిగువ ఇస్తున్నాం - ప్రజలు ఈ మతోన్మాదుల ఎడల జాగరూకులై వ్యవహరించడానికి ఈ లిస్టు ఉపయోగపడుతుంది. లిస్టు ఇదీ: 1. ఖాజా, 2. అనంత్, 3. ప్రతాపరెడ్డి, 4. శ్రీనివాస్, 5. రామకృష్ణ, 6. నగేష్, 7. సిద్ధార్థ, 8. అయిలయ్య, 9. సైదిశ్రీ 10. కృపాకర్, 11. షేక్ యూసుఫ్ బాబ.)

ఖాజాగారు కామెడీగా ఇలా చెప్పారని ఎవరైనా భావిస్తారనే అనుమానంతో 'హర్యాలీ' సభలో ఈ సిద్ధాంతాన్ని బల్లగుద్ది అరిచి మరీ చెప్పారు.

(గ్రేట్మెన్ థింక్ అలైక్ అనే విషయంలో అనుమానం ఉన్నవారు - 'హర్యాలీ' పుస్తకంలో మాన్యులు మద్దూరి 'నగేష్'గారు ఇంకా పేరు మార్చుకోనందుకు రావిపూడి వెంకటాద్రి వంటి హేతువాదుల్ని కూకలేసిన విషయం చిత్తగించాలి)

### 'బాబ'గారి దృష్టిలో 'భాయ్ భాయ్' అంటే మతోన్మాది(?)

❑ మతోన్మాద పరిశోధనల విషయంలో సైబాబని మించగలవారు ఇప్పుడు ఇక ఈ మహీతలమందు ఎవరూ ఉండే ఛాన్సే లేదు!

ఎందుకంటే ఈ రంగంలో ఎందరో "మహామహులు" "శత్రువుల" మతతత్వాన్ని ఎన్నోచోట్ల 'కనిపెట్టగలిగారు కానీ సైబాబలా "హిందూ ముస్లిం భాయ్ భాయ్" నినాదంలో కూడా హిందూ మతతత్వాన్ని కనిపెట్టినవారు ఇంకెవరైనా ఉన్నారా? '...ఆ అక్షరాలలో గొప్ప సౌందర్యమున్నది' అని కె.శ్రీనివాస్ లాంటి 'మేధావి' చేత కీర్తించబడిన - సైబాబగారి అక్షరాలు ఇవిగో చూడండి:

"హిందూ ముస్లిం భాయి భాయి అన్న స్లోగన్ తయారు చేసింది హిందువులే అని ఆ స్లోగన్ ముస్లిం భాషల ఉండటాన్ని బట్టే అర్థమవుతున్నది. ఎందుకంటే ముస్లింలు దాన్ని విని హిందువులను భాయి భాయి లెక్క నూడాలె. కాని వాళ్ళు మాత్రం వీళ్ళని శత్రువుల్లెక్కనె చూడాలె..."

'హిందూ ముస్లిం భాయ్ భాయ్' కేవలం ఉర్దులో మాత్రమే లేదని హిందీలో కూడా ఉన్నదని సైబాబ తెలుసుకోవాలి.

ఈ నినాదం, భాష ఏదైనా వందకోట్ల మంది భారతీయులకి (ఆ మాటకొస్తే కోట్లాది పాకిస్తానీలకి, బంగ్లాదేశీయులకి కూడా) శుభ్రంగా అర్థం అవుతుందని, అందుకే దానికి వివిధ భారతీయ భాషల్లో అనువాద నినాదాలు పుట్టలేదని గ్రహించడానికి సైబాబ మతోన్మాద




కబీర్ నుంచి షిర్డీసాయిబాబా దాకా, ఉపనిషత్తుల నుంచి సూఫీ, భక్తి ఉద్యమాల దాకా, అక్బర్ నుంచి శివాజీదాకా, వివేకానందుడి నుంచి గాంధీజీ దాకా ఎందరో మహనీయులు, ఎన్నో మహత్తరమైన ఆలోచనలు...... ఈ మట్టిలో ప్రతీ అణువునీ సహజీవనం, సహనశీలత, సమన్వయం, ప్రేమైక జీవనం వంటి భావాలతో శతాబ్దాలుగా పునీతం, సారవంతం చేశాయి.

చెయ్యగలరు.

ఇదొక విచిత్ర మానసికవ్యాధి - ఆర్.ఎస్.ఎస్.తో పోరాడే సామర్థ్యం లేక, తాము పోరాడిందే ఆర్.ఎస్.ఎస్. అని నమ్మడం.

ఇన్నాళ్ళూ వీళ్ళు ఆడింది ఆట, పాడిందిపాటగా సాగింది.

కాని, వెయ్యి గొడ్లని తిన్న రాబందు కూడా ఒక్క గాలివాన దెబ్బకి మట్టి కరవక తప్పదు కదా - పైగా ఇప్పుడు వర్షాకాలం!

## ఒక సైబాబ 10 మంది గిరీశాలు

❑ విజయవిహారం మే సంచికలో మార్కెట్లోకి రాగానే, "ఒకే రక్తం......" రేపుతున్న కలకలం మా దృష్టికి వచ్చింది. దానిపై అనేకమందికి ఫోన్లు చేస్తూ తిరుగుతూ ఒక తరహా క్యాంపెయిన్‌లా ప్రచారం చేయడం మాకు తెలుసు. బహుశా సైబాబా ప్రతిస్పందన మాకు వస్తుందనే మేము అనుకున్నాం.

మే 3వ వారంలో చివరిగా విజయవిహారం తరుపున యాకూబ్, సైబాబాని అడిగారు, సైబాబా మాకు తన వెర్షన్ ఇవ్వలేదు.

మా పత్రిక సర్వం సిద్ధమైన దశలో, ప్రింటింగ్‌కి మే 29 సాయంత్రం అనంత్ తన వ్యాసం తెచ్చారు. అప్పటికి ప్రింటింగ్‌కి సిద్ధంగా ఉన్న పత్రికలో ఈ వ్యాసాన్ని చేర్చగలిగే పరిస్థితి లేదు. సమయం మించి పోయిందని అనంత్‌కి అప్పుడే చెప్పాం. అప్పట్లో అనంత్‌ని సైబాబా ప్రతినిధిగా కూడా మేం ఎన్నడూ చూడలేదు, 'మూడవ అభిప్రాయం' గానే చూశాం. "ఒకే రక్తం..." వ్యాసానికి




అనుకూలంగా, వ్యతిరేకంగా రాసిన ఉత్తరాలు మాకు వచ్చినా ఉత్తరాల శీర్షికలో వ్యతిరేక లేఖనే ప్రచురించాం.

మే 31 నాటికే మాకు విజయవిహారం వ్యాసంపై చర్చించే నిమిత్తం ఒక పుస్తకం రాబోతోందని తెలిసింది.

మా జూన్ సంచిక విడుదలైన తర్వాత "ఒకే రక్తం..." పైన మేము సైబాబ వెర్షన్ ప్రచురించడానికి తిరస్కరించామనే - ప్రచారం జరుగుతోందని తెలిసి - మేం నిర్ఘాంత పోయాం. ఆఖరి క్షణంలో ప్రింటింగ్‌కి వెళ్తున్న దశలో వచ్చిన 'అనంత్' వ్యాసం వెయ్యలేకపోవడమే - మేము చేసిన 'నేరం'. అభిప్రాయాలు విభేదించవచ్చు. మేం రాసినదాన్ని విమర్శిస్తూ ఒక్క వ్యాసం వచ్చినంతమాత్రాన - మా పత్రిక కూలిపోదు. అవసరమైన దానికి జవాబు రాయగల సత్తా మాకు ఉంది. విజయవిహారం ఏ విషయంలోనైనా భిన్నాభిప్రాయం వెయ్యడానికి, చర్చకీ జంకదని చెప్పేందుకు ఇప్పటివరకూ వచ్చిన 16 సంచికలూ ఋజువు. (ఈ విషయంలో మాపై జరిగిన దుష్ప్రచారంలో అనంత్ పాత్ర ఏదీలేదనే మేము విశ్వసిస్తున్నాం)

'చర్చ'నిమిత్తం పుస్తకం రాబోతోందని, అందులో అనేక మంది రాయబోతున్నారని తెలిసి మాకు చాలా ఆసక్తి కలిగింది.

అయితే మీరు చేసింది ఏమిటి? జూన్ 24న విడుదలైన 'హర్యాలీ' పుస్తకంలో 'అక్బర్' వేసిన ముఖ చిత్రం, యం.టి.ఖాన్ వ్యాసంకాక - చెప్పుకోడానికి ఇంకేం ఉన్నాయి.

'చర్చ' అని చెప్పిన వాళ్ళు సైబాబ కథనీ, మేం రాసిన విమర్శనీ కూడా హర్యాలీలో కలిపి ఉండవచ్చు కదా. పత్రికల్లో కంటే పుస్తకాల్లో విషయాన్ని విస్తారంగా చర్చించే అవకాశం ఉంటుంది. మా అభిప్రాయం కలిపి ఉంటే, బహుశా ఆ 60 పేజీల పుస్తకం మరో 10 పేజీలు పెరిగి ఉండేది. మీరు ఆ పని చేసి ఉంటే మాకు ఈ జవాబు ఇవ్వాల్సిన అవసరం ఏర్పడి ఉండేది కాదు. మీరు చేసిన తప్పుడు ఉల్లేఖనలు, తప్పుడు భాష్యాలని పరిచూసుకోవడానికి పాఠకుడికి అవకాశం కలిగి ఉండేది. కానీ మీకు అంత నిజాయితీ ఉండి ఉంటే వక్రీకరణలకి ఆస్కారం ఎక్కడిది?

'హర్యాలీ' సభకి మమ్మల్ని ఎవరూ పిలవలేదు. పిలిచి ఉంటే వచ్చి మా వాదన సైతం చెప్పి ఉండేవాళ్ళం.

మీరు చేసిందేమిటి? బూతులు, వక్రీకరణలు, అర్ధసత్యాలు, అహంభావ ప్రకటనలతో సభ నిర్వహించారు.

'హర్యాలీ'లో మీరు చేసిన చర్చ ఏమిటి?

మీ ఏకాదశ మేధావుల్లో కనీసం సైబాబకి ఒక 'మతతత్వ నిజాయితీ' అయినా ఉంది. అందరూ విమర్శిస్తున్నా తన మతతత్వాన్ని శుభ్రంగా వల్లిస్తూ తిరుగుతున్నాడు. ఈ 'మేధావు'ల దగ్గిర ఒట్టి అవకాశవాదం తప్ప మరేం లేదు. వాళ్ళు ఏం అనుకుంటున్నారో అది మాట్లాడరు. వక్రీకరణలకి, అబద్ధాలకి దిగుతారు, ఇక బ్రాండులు వేయడం సరేసరి.

మీ 'మేధావులు' చేసిందేమిటి?

కొందరైతే మరీ కామెడీ, (విజయవిహారం వ్యాసంవల్ల సభపెట్టాల్సివచ్చినా, పుస్తకం వెయ్యాల్సిన వచ్చినా) అసలు విజయవిహారం అనే పత్రికేలేనట్టు, దాని విమర్శకి అంత ప్రాధాన్యంలేనట్టు తాము మరేదో వార్షిక సెమినార్‌కి వచ్చినట్టు, ఆ సెమినార్‌కి పత్రం సమర్పించినట్టు అభినయించే ప్రయత్నం చేశారు.

'హిందూమతానికీ, హిందుస్థాన్‌కీ ఆర్.ఎస్.ఎస్. నిజమైన వ్యతిరేకీ, శత్రువు' అని ప్రకటించిన వ్యాసానికి, ఆర్.ఎస్.ఎస్. పైన పోరాడిన చరిత్ర ఉన్న పత్రికకీ - ఆర్.ఎస్.ఎస్. ముద్రవేసే దుస్సాహసం చేశారు.

కంచ ఐలయ్య 'నేను హిందువు నెట్లయిత?' పుస్తకంపై విజయవిహారంలో ఇప్పటికి రెండు విమర్శలు వచ్చాయి. ఒకటి ఆర్.మోహన్ రాశారు. రెండవది అయిదు భాగాల సుదీర్ఘ వ్యాసం ప్రొ. కేశవరావు జాదవ్ రాశారు. ఈ రెండూ ఆర్.ఎస్.ఎస్. దృక్కోణంతో రాసిన వ్యాసాలని చెప్పే సాహసం ఐలయ్య చెయ్యగలరా?

విజయవిహారంలో ఆర్.ఎస్.ఎస్. దృక్పథంతో రాసిన ఒక్క పేరా చూపగలరా?

ఒక మనిషి పుట్టుకని బట్టి అతనికి గొప్పదనమో, హీనత్వమో ఆపాదించి, అమలు చేయడమే మనుధర్మం, అదే బ్రాహ్మణవాదం.

వాక్యానికి 3 సార్లు ఈ మాటలు రాసే మీకు వీటి అర్థం తెలుసా?

ఆర్.ఎస్.ఎస్., బ్రాహ్మణవాదం, హిందూవుల మతోన్మాదం స్టాంపులు మీ గుత్త సొత్తా? వాటిని ఎవరిమీద కావాలంటే వాళ్ళమీద వేయగలనను కుంటున్నారా?

యల్.కే., అటల్, ఠాక్రే, 'నిరింద్రియ మేధావులు, నోరు తెరవనుసేతగాని ప్రతి పిచ్చోడూ కతమీదా, కవిత్వం మీదా మాట్లాడ్డం తేలికైపోయింది, 'శూన్యమేధావి', 'శూన్యశ్రీ' - ఇలాంటి దూషణలు విరివిగా గుప్పించారు, మంచిదే.

మరి వక్రీకరణల సంగతేమిటి?, తప్పుడు ఉల్లేఖనల సంగతేమిటి? మేం రాస్తున్న వ్యాసాల్లో ఇలాంటి తప్పుడు ఉల్లేఖనలు ఎంచేత ఉండట్లేదు?

చివరికి ఏదోభిన్నంగా రాశామనుకుంటున్న కృపాకర్, తెరేష్‌బాబు వంటి వారు కూడా, వక్రీకరణలకి, బ్రాండ్లు వేసేందుకు ఎందుకు ఉత్సాహపడ్డారు?

ముస్లిం యువకులని మేం మాట్లాడనివ్వట్లేదని, బి.జె.పి.లోని ముస్లింలని ఆదర్శంగా చూపించామని, బాబ్రీ కూల్చివేతని సమర్థించామనీ ప్రత్యక్షంగా, పరోక్షంగా ధ్వనిస్తూ సవాలక్ష అబద్ధాలు ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

మీ నిజాయితీ రాహిత్యం, అభినయం, అబద్ధాలు, వక్రీకరణలు, శాపనార్థాలు, ముద్రలు వేయబూనడం చూస్తుంటే మీ మీద మాకు చీదరపుడుతోంది.

మామూలుగా జరగాల్సిన చర్చలోకి మొత్తం పత్రికని లాగి, అన్ని అబద్ధాల్ని 11 మంది 'మేధావులు' కలిసి - పుస్తకంగా అచ్చొత్తించి, ఒక సభ పెట్టి అందులోనూ బూతులు, కేకలతో - విజయవిహారాన్ని దెబ్బతీశామని భ్రమిస్తున్న మిమ్మల్ని చూసి జాలికలుగుతోంది.

మాకు తెలిసి ఒక పత్రికలో వచ్చిన వ్యాసానికి ప్రతిగా ఇంతమంది మేధావులు తిట్లు, వక్రీకరణలు, శాపనార్థాలతో సభలద్వారా, పుస్తకం ద్వారా ప్రతిస్పందించడం ఇదే మొదటిసారి.

పత్రిక జీవన్మరణ సమస్యలుగా తీసుకుని పోరాటం చేస్తున్న అంశాలపైనే, మా వైఖరికి భిన్నంగా ముద్రలు వేయాలని మీరు చేస్తున్న - కుట్రని బట్ట బయలు చేసేందుకు ఇంత విస్తారంగా రాయాల్సివచ్చింది.

మీ మాటలు, చేతలు - దళితులకి వ్యతిరేకమైనవి, స్త్రీలకి వ్యతిరేకమైనవి, హిందువులకి వ్యతిరేకమైనవి, ముస్లింలకి వ్యతిరేకమైనవి, మొత్తంగా ప్రజలకే వ్యతిరేకమైనవి.

మీ అబద్ధపు రాతల్ని ప్రజలు నమ్మేస్తారని, ప్రజల వివేకంపట్ల మీరు వేసుకుంటున్న తెలివితక్కువ అంచనాకి, మిమ్మల్ని చూసి సిన్సియర్‌గా జాలిపడుతున్నాం.

కల్తీలేని మతోన్మాద కథని 'ముస్లింవాదం' నెత్తిన రుద్దాలని ప్రయత్నించడం వ్యర్థం. ఆ 'రాత'ని, సమర్థించే మీ 'చేత'ల్ని - ముస్లిం ప్రజానీకం ఆమోదించడం సాధ్యంకాదు, కనీసం ముస్లిం మేధావులు కూడా అంగీకరించలేరు. ముస్లిం కవుల, ముస్లింవాద కవుల మద్దతు కూడా సైబాబ కథకి లేదని చెప్పడానికి మీరు పెట్టిన సభ, తెచ్చిన పుస్తకం - సాక్ష్యం!

సైబాబ రాతలకి మొత్తం 'ముస్లింవాదం' ఎందుకు బాధ్యత వహించాలి? సైబాబ కథని అడ్డుపెట్టుకుని 'ముస్లింవాదం'ని హైజాక్ చేయడం మీకు సాధ్యంకాదు.

సైబాబ కథకి, మీ రాతలకి ముస్లింల మద్దతు, ఆమోదం లేవు, ఉండబోవు కూడా.

విజయవిహారం - వ్యాసానికి ఇంత మంది 'పీఠాధిపతులు' కదిలిపోయి, సభలకీ, పుస్తకాలకీ దిగారంటే మాకు మస్తు ఖుషీగా వుంది. మీ 'ముద్రల పీఠాల'ను బద్దలు కొట్టడం కూడా మేం చేద్దామనుకుంటున్న పనే.

మీరు ఎంత అరిచి గీపెట్టినా, శాపనార్థాలు పెట్టినా - 'సుల్తానా' వంటి మతోన్మాద కథను ప్రగతివాద వేదికలు ఆక్రమించనీయరాదనే మా లక్ష్యం చాలావరకు నెరవేరినట్టే. ఇటువంటి విద్వేష సాహిత్యం చేయగల నష్టం గురించి ఇపుడు అందరూ అర్థం చేసుకుంటున్నారు.

ఇటువంటి సాహిత్యం ప్రగతివాదంగా చలామణి కాకుండా తద్వారా హిందూ మతోన్మాద శిబిరం ప్రత్యక్ష లబ్ధి పొందకుండా - మా పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం.

మీ 'బ్రాండ్' బెదిరింపులకి మేం భయపడేటోల్లం కాం.

ప్రజల్ని చీల్చేటందుకు మీరు ఒక్క మీటింగు పెడితే, ప్రజల్లో మైత్రిని పెంపొందించేందుకు మేం పది మీటింగులు పెట్టగలం.

ద్వేషం అబద్ధాలు ప్రచారం చేసేటందుకు మీరు ఒక్క పుస్తకం వేస్తే, ప్రేమని, ఐక్యతని పెంచేందుకు మేం 10 పుస్తకాలు వెయ్యగలం.

మీ తిట్లకి అదిరేవాళ్ళమనీ, మీ 'బ్రాండ్'లకి బెదిరేవాళ్లమని మీరు చాలా 'అమాయకంగా' అంచనా వేశారు.

### (ఆర్తనాదములు శ్రవణానందకరముగానున్నవి

❑ 'మాయాబజార్' అంటే నాకెంతో ఇష్టం. దుర్యోధనాది కౌరవుల కుతంత్రాలని తిప్పికొట్టిన ఘటోత్కచుడు, వాళ్ళని మూటకింద చుట్టేసి, తాళ్ళతో కట్టేసి, విసిరిపారేసేముందు, "ఓరోరి! మీ దుష్ట చతుష్టయానికి సమష్టిగా ఇదే తుది హెచ్చరిక-

స్వాతిశయమున త్రుళ్ళు వైశ్వర్యగర్వ
దుర్విదగ్ధులు మీరెల్ల దమ్ముధూళి
కలియుకాలము దగ్గర కలదటంచు
బుద్ధితెచ్చుకు బ్రతుకుడు పొండుపొండు!.."

అని ఫైనల్ వార్నింగ్ ఇచ్చే ఘట్టం నాకెంతో ఇష్టం, అంచేత...)

గిరీశమ్ భాయియో!

గిట్టనివాళ్ళ మీద ఈ బాపతు ముద్రలు వేసుకుంటూ తిరగడం మీకు ఆదత్ గావొచ్చు,

రాతల్లో నీతి నియమాలు మీకు వర్తించవని మీరు భావిస్తూ ఉండొచ్చు,

బ్రాండింగ్ గుండాగిరి మీకు చాలా చేతనయ్యుండొచ్చు.

ఈ స్టయిల్లో మీరు ఎప్పట్నించో ఇలాయిస్తూ ఉండొచ్చు.

గాలిలో పుల్లలు తిప్పుతూ అనేకానేక భీకరయుద్ధాలు గెలిచామని మీరు భుజాలు తట్టుకుంటూ ఉండొచ్చు.

మాతాన గవస్నీనద్వయి, సమజ్‌గాలె?

ఇదే స్టయిల్ *notorious* టెక్నిక్కులతో విజయవిహారానికి అప్రతిష్ట కలిగిద్దామని మళ్ళీ ప్రయత్నిస్తే గాయింత ఇజ్జత్ ఊసిపోతది, జాగర్తమల్ల.

* * *

మీ రాతలమీద మీకు నిలబడే స్థైర్యం ఉంటే, మీ అభిప్రాయాల్ని మీరు నిజాయితీగా నమ్ముతుంటే, 'సుల్తానా' కధని, మా విమర్శని, మీ 12 వ్యాసాల్ని, ఈ సమాధానాన్ని కలిపి పుస్తకంగా తెచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఎవరు రైటో, ఎవరు తప్పో ప్రజల్నే తేల్చుకోనిద్దాం. ఈ సవాల్‌కి మీరు సిద్ధపడితే, జూలై 31 లోపు మీ సమ్మతిని ఒక చిన్న పోస్టుకార్డుపై తెలిపినా సరిపోతుంది.

* * *

మరొక్కసారి చెప్తున్నాను. ఈ ఏకాదశ వ్యాసకర్తల్లో కొందరు విభిన్న రంగాల్లో చేసిన కృషి పట్ల మాకు గౌరవం ఉంది. వీరిలో కొందరు నూరుశాతం మరికొందరు భిన్న శాతాల్లో 'గిరీశ'త్వాన్ని ప్రదర్శించారు. మా జవాబుల్లోని విమర్శలు వారికి ఆయా శాతాల్లో మాత్రమే వర్తిస్తాయి.

వీరు పుస్తకాలు చదివారు, మాటలు నేర్చారు, తమ తెలివి తేటల్ని ప్రజల్లో ద్వేషం, అనహనం, అవనమ్మకం రేకెత్తించడానికి ఉపయోగిస్తున్నారు.

గోథే చెప్పిన ప్రసిద్ధ వాక్యం గుర్తుకు వస్తోంది.

"వారికి జ్ఞాన భాండాన్ని ఇవ్వండి! జ్ఞానాన్ని ఒలకబోసి భాండాన్ని దాచుకుంటారు"●

\- ఈశ్వరానంద

ముస్లిం కవుల, ముస్లింవాద కవుల మద్దతు కూడా సైబాబ కథకి లేదని చెప్పడానికి మీరు పెట్టిన సభ, తెచ్చిన పుస్తకం - సాక్ష్యం!

ఇటువంటి సాహిత్యం ప్రగతివాదంగా చలామణి కాకుండా తద్వారా హిందూ మతోన్మాద శిబిరం ప్రత్యక్ష లబ్ధి పొందకుండా - మా పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం. మీ 'బ్రాండ్' బెదిరింపులకి మేం భయపడేటోల్లం కాం.

# ఈ బురిడీబాబా దేవుడెలా



పరిశోధనాత్మక ధారావాహిక - 16

రచయిత :

# ఆడవాళ్ళని 'ఆ-డోళ్ళు'

## పుట్టబాబా బోధనల చిట్టా -

**(గత సంచిక తరువాయి)**

గతసంచికలో - స్త్రీకి స్వాతంత్ర్యార్హత లేదన్న మనుస్మృతిని బురిడీబాబా భుజాన వేసుకున్న సంగతీ, బాల్యవివాహాలని సమర్థించిన సంగతీ, స్త్రీలు ఉద్యోగం చేయడాన్ని వ్యతిరేకించిన సంగతీ, ఇంటి చాకిరీ స్త్రీల బాధ్యతేనని దబాయించిన సంగతీ వివరంగా చూశాం.

- మరికొన్ని బురిడీ మార్కు స్త్రీ వ్యతిరేకధోరణుల్నీ ఈ సంచికలో చూద్దాం.-

### రియల్ ఎస్టేట్ కెరీర్‌కి ఫుల్ స్టాప్

ఒకప్పుడు ఆడపిల్లల్ని చదివించాల్సిన అవసరం లేదని భావించేవారు. చదివి వాళ్ళేం చెయ్యాలి? ఉద్యోగాలు చెయ్యాలా? ఊళ్ళేలాలా? అని తేలిగ్గా మాట్లాడేవారు.

పుట్టబాబా స్త్రీలకి వంటపని, ఇంటిపనీ ముఖ్యమనీ, ఉద్యోగాలు అనవసరమనీ-అభిప్రాయాలు వ్యక్తం చేయగానే-సహజంగానే ఆ అభిప్రాయాలు లక్షలాది మంది బాబా భక్తులపైన ప్రభావం వేస్తాయి. అందులో పురుష భక్తులంతా తమ ఆడవాళ్ళు ఉద్యోగం చెయ్యడం



రీటా బ్రూస్

దండగనీ ఇంట్లోనే ఉండటం నయమనీ భావిస్తారు. ఆ మేరకి తమ ఆడవాళ్ళని ఉద్యోగాలు చేసే విషయంలో నిరుత్సాహ పరుస్తారు. అలాగే ఆడ భక్తులంతా ఒక వేళ వాళ్ళకి ఉద్యోగం చెయ్యాలనే అభిలాష ఉంటే నిరుత్సాహానికి గురౌతారు. తమ అభిలాష తప్పేమోనను కుంటారు. అప్పటికే ఉద్యోగం చేస్తున్న వారైతే 'అపరాధ భావన'లో కుంగిపోతారు. తీవ్రమైన మానసిక సంఘర్షణకి లోనౌతారు.

ఉదాహరణకి బాబా అమెరికన్ భక్తురాలు రీటాబ్రూస్ సంగతి చూడండి. ఈమె Vision of Sai I, Vision of Sai II అనే రెండు భారీ గ్రంధాల్ని రచించారు.

రీటాబ్రూస్ రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేసే వ్యక్తి. రియల్ ఎస్టేట్ రంగంలో తన కెరీర్ పట్ల ఆమెకి అభిమానం ఉండేది. బాబా భక్తురాలయ్యాక, తనకు కెరీర్ పట్ల ఆకర్షణ ఉండటం తప్పని, గృహిణిగానే ఉండాలని ఆమె భావించారు. రీటాబ్రూస్ ఇలా రాసుకున్నారు :

*"...My girlfriends would call and say, 'You have so much talent, why are you wasting it at home?' This kind of encouragement created dual desire in me, career woman and house wife."* -(*Vision of Sai I, Page. 124,125*)

(...'నీలో చాలా ప్రతిభ వుంది. దాన్ని ఇంటి దగ్గిర కూర్చుని వ్యర్థం చేస్తావెందుకు' అని నా స్నేహితురాళ్ళు కలిసి చెప్తుండేవారు. ఈ రకమైన ప్రోత్సాహం నాలో కెరీర్ పట్ల శ్రద్ధ చూపే మహిళ మరియు గృహిణి కావాలనే ద్వంద్వ వాంఛకి కారణమైంది...

- విజన్ ఆఫ్ సాయి *I*, పే. 124,125)

*"...But before swami entered my life, I succumbed to the desire of working outside my home which simply added another job to my already overtaxed body and mind. I now had a career in real-estate, plus wife, housekeeper and mother. I felt like a marathon runner, trying to reach the finishing line, each day in each job. I had more work allotted to me than humanly possible to achieve. I realized that I couldn't do it all. I had expected more help from my husband and children. That was pure fantasy!"*-(*Vision of Sai I, page 125,126*)

(...కానీ స్వామి నా జీవితంలో ప్రవేశించే ముందు, నేను ఇంటి బయట పని చేయాలనే వాంఛకే లొంగిపోయాను. దానివల్ల, అప్పటికే అధికభారంతో సతమౌతున్న నా మనోదేహాల పైన మరో బాధ్యత వచ్చిపడింది. నా రియల్ ఎస్టేట్ కెరియర్‌కి తోడు, నేను ఇప్పుడు గృహిణిని, ఇంటిని చక్కదిద్దేదాన్ని తల్లిని. దీనివల్ల నేనొక మారథాన్ పరుగుపందెంలో పాల్గొన్నట్టు భావించాను. ప్రతిరోజూ, ప్రతీ బాధ్యతలోనూ ఫినిషింగ్ లైన్‌కు చేరేందుకు ప్రయత్నించేదాన్ని. మానవ ప్రయత్నం ద్వారా సాధ్యమయ్యేదానికంటే నాకు ఎక్కువ పని కేటాయించబడింది. ఆ పనంతా నేను చేయడం సాధ్యం కాదని అర్థం చేసుకున్నాను. నా భర్తనించీ, పిల్లల్నించీ మరింత సహాయం కావాలని నేను ఆశించాను. అది ఒట్టి భ్రమ.. - విజన్ ఆఫ్ సాయి *I*, పేజీ 125,126)

చూడండి, ఒక ఉద్యోగస్థురాలైన గృహిణి పడేవేదన ఎలా ఉందో. ఆమె అలవికాని పని భారంతో సతమతమౌతోంది. తానొక మరథాన్ రన్నర్ లాగే ప్రతీరోజూ ప్రతీ బాధ్యతలోనూ ఫినిషింగ్ లైన్ చేరుకోవడానికి ప్రయత్నిస్తాననే - ఆమె మాటలు ఆమె దీన స్థితికి అద్దం పడుతున్నాయి. ఇటువంటి దీనావస్థ ఏ ఉద్యోగం చేసుకునే పురుషుడికీ తలెత్తదు. ఉద్యోగం పురుషలక్షణమే - అనుకుంటూ కులాసాగా పని చేసుకోవడమే. ఒక స్త్రీ ఉద్యోగం చెయ్యాలంటే మాత్రం ఈ హింస ఎదురౌతోంది. ఇందుకు పరిష్కారంగా తన భర్త, పిల్లలు తనకు ఇంటి పనిలో సాయం చెయ్యాలని ఆమె ఆశిస్తోంది. నిజానికి ఇది చాలా న్యాయమైన కోర్కె.

కాని చివరికి...

'ఉద్యోగములు చేయ ఉవిదలందరు పోవ ఇంటిలో నుండెడి ఇంతులెవరు?', 'పుస్తకాల్ చేపట్టి పురుషులవలె పోవ వంట యింటిలో పని చేయు వనిత ఎవరు?' - అనే



జాయ్‌థామస్

బురిడీ బోధ రీటాబ్రూస్ కూడా తలకెక్కించు కున్నారు. ఫలితంగా కెరీర్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు.

ఇదే బాబా బోధ, మహిళలకి చూపే పరిష్కారం.

అంతకుముందు రీటాబ్రూస్‌కి మహిళల విముక్తి ఉద్యమమంటే అభిమానం ఉండేది. బురిడీ బాబా బోధ కారణంగా ఆమెకి ఆ విముక్తి ఉద్యమమంటే విరక్తి ఏర్పడింది.

*"... my head was repeating the sounds of women's liberation. Strange but true, swami liberated me from the women's liberation movement."* - *Vision of Sai I, page 127*)

(...నా తల మహిళా విముక్తి నినాదాలని ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఆశ్చర్యం, కానీ నిజం, స్వామి నన్ను మహిళా విముక్తి ఉద్యమాన్నుంచి విముక్తి చేశారు... - విజన్ ఆఫ్ సాయి *I*, పేజీ 127)

ఉద్యోగంచేసే మహిళని కుటుంబం ప్రోత్సహించాలని, సహకరించాలని బాబా బోధ చెప్పడు. భర్తగానీ కుటుంబ సభ్యులుగానీ ఆమె ఇంటి పనిని పంచుకోవాలని బాబా పొరపాటున కూడా చెప్పడు. అసలు స్త్రీలు ఉద్యోగం చేయడం అనవసరమన్నట్టే మాట్లాడతాడు.

జనాభాలో సగభాగమైన స్త్రీల ప్రతిభని దేశనిర్మాణానికి ఉపయోగించుకోకుండా కేవలం వాళ్ళని వంట ఇంటికే పరిమితం చేస్తే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది? ఈ పరిస్థితి గురించే చెలం - "యెందరు నర్తకుల్ని, చిత్రకారుల్ని, కవులని, శిల్పుల్ని, యంత్రకారుల్ని స్త్రీలలో తరతరమూ దేశం పోగొట్టు కుంటుందో! రాజ్యమేలగల స్త్రీలు కూడా అంట్లుతోముతున్నారు" అని బాధ పడ్డారు.



రీటా బ్రూస్ తన రియల్ ఎస్టేట్ కెరియర్‌లో ముందుకు వెళ్ళేందుకు కుటుంబ సభ్యులు సహకారాన్ని పొందడంలో బాబా బోధ ఆమెకేమీ సాయపడలేదు. బాబా బోధ ఆమె కెరియర్‌కి ఫుల్ స్టాప్ పెట్టడానికే పనికి వచ్చింది.

స్త్రీని గృహలక్ష్మి అన్నారు, ఆఫీసు లక్ష్మి అనలేదు. ఇంటి స్త్రీ అన్నారు, ఆఫీసు స్త్రీ అనలేదు. - అనే బురిడీ బోధ అమెరికా వంటి పాశ్చాత్య ఆధునిక దేశంలోనే ఇటువంటి ప్రభావం చూపితే ఇక మన దేశంలో లక్షలాది భక్త కుటుంబాల్లోని మహిళల స్థితిగతులపై ఎటువంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పాలా?

ఒక్క ఉద్యోగం సంగతే కాదు, అసలు మొత్తంగా స్త్రీని అదుపాజ్ఞల్లో ఉంచాలని పుట్టబాబా అభిప్రాయం. మనుస్మృతి గొప్పదని పుట్టబాబా ప్రవచిస్తాడు. 'నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అన్న మనుస్మృతి కారుడి ఆదేశాలకు అనుగుణంగా, స్త్రీలపైన నిబంధనలు అవసరమనే ఆయన బోధిస్తున్నాడు.

### హద్దుల్లో ఉండాల్సిందే

శ్రీలంక భక్తుడు 'శ్రీయురత్నాకర' రాసిన Mother Divine పుస్తకంలో 49, 50 పేజీల్లో ఉన్న బాబా ప్రబోధాల ఉల్లేఖనలు చూడండి:

*"...Rajoguna makes women aggressively bold, adventurous and desirous of freedom from restraint..."*

(...రజోగుణం స్త్రీలను దూసుకుపోయే సాహసులను చేస్తుంది. నిర్బంధాన్ని అధిగమించాలనుకునే స్వేచ్ఛాపిపాసిగా చేస్తుంది...)

ఒకవేళ రజోగుణం స్త్రీలను సాహసులుగానూ, స్వేచ్ఛా పిపాసులుగా చేస్తే అందులో బాధపడాల్సిన సంగతేముంది?

కానీ, ఆ తర్వాత వాక్యంలోనే పుట్టబాబా ఇలా తేల్చాడు:

*"... The day Rajoguna is accepted as a mark of womanhood, will mark the beginning of the end of feminity..."*

(... ఏనాడైతే రజోగుణం స్త్రీత్వానికి గీటురాయిగా అంగీకరించబడుతుందో, అదే స్త్రీత్వం అంతానికి ఆరంభం అవుతుంది...)

**గతసంచికల్లో...** పుట్టబాబా దెయ్యాల్ని తోలే నెపంతో, స్త్రీలను జుట్టు పట్టుకుని కొట్టిన సంగతి, గిరగిర తిప్పి గోడకి బంతిలా విసిరి కొట్టిన సంగతి, తల మధ్య భాగం నుంచి వెంట్రుకలు పీకి కింద ముల్లులా పొడవుగా ఉన్న దాన్ని చూపిన సంగతి, కొన్నాళ్ళ తర్వాత ఈ నాటు పద్ధతి మానుకున్న సంగతివివరంగా.



పుట్టపర్తిబాబా తెలుగులో ఒక్క లైనుకి మూడు తప్పులు రాసే సంగతి ఆధారాలతో.

పుట్టపర్తి బాబా తానే దేవుడ్ననీ, ఈ విశ్వమంతా తానే సృష్టించాననీ, కృష్ణావతారంలో కుండల కొద్దీ పాలు త్రాగడం వల్ల ఇప్పుడు పాలమీద విరక్తిగా ఉన్నాననీ, ఆకాశాన్ని భూమిగా, భూమిని ఆకాశంగా మార్చగలుగు తాననీ, వేదాలు తననే వర్ణించాయనీ, త్యాగ రాజుకి తానే సంగీతం నేర్పాననీ... ఎలా పడితే అలా గప్పాలు కొట్టే సంగతులు ఆధారాలతో.


విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ. 10/-, రెండవ సంపుటి (మార్చి 2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ. 15/-

# అయ్యా డు?

చంద్రకౌంస్ సీనియర

# అని వెక్కిరించిన బురిడీ బాబా

(రెండవ భాగం)

## ఒట్టి పురుషాహంకార ప్రవచనాల తుట్ట

దీనర్థం - స్త్రీలు స్వాతంత్ర్య పిపాసులుగానూ, సాహసులుగానూ తయారైన మరుక్షణం స్త్రీత్వం అంతమైపోయినట్టేనని - బురిడీబాబా చెపుతున్నాడన్న మాట. అంటే పురుషులు సాహసులుగా స్వతంత్రులుగా ఉండాలి, స్త్రీలు ఎప్పటికీ అణిగి మణిగి పడి ఉండాలి.

అదే పుస్తకం 51వ పేజీలో బాబా ప్రబోధం చూడండి:

*"...If the women of a country are happy, healthy and holy the men of that country will be hardy, honest and happy..."*

(... దేశంలోని స్త్రీలు సంతోషంగానూ, ఆరోగ్యంగానూ, పవిత్రంగానూ ఉంటే ఆ దేశంలోని పురుషులు దృఢంగానూ, నిజాయితీగానూ సంతోషంగానూ ఉంటారు...)

అంటే పుట్టబాబా దృష్టిలో స్త్రీపురుషులకి వేర్వేరు ఆదర్శాలు!

మంచిదే కానీ, పురుషులు పవిత్రంగా ఉండాల్సిన అవసరం లేదా? పవిత్రత స్త్రీలకి మాత్రమే అవసరమా? అలాగే స్త్రీలు దృఢంగా ఉండటం ఆదర్శం కాదా? (కరణం మల్లీశ్వరి మన దేశానికి ఖ్యాతి తెచ్చింది, స్త్రీలు దృఢంగా ఉండకూడదంటే ఎలా?)

స్త్రీకో ఆదర్శం, పురుషుడికో ఆదర్శం - విడదీసి వేర్వేరుగా ఎందుకు బోధిస్తున్నారు? నిజానికి బలంగా, ఆరోగ్యంగా, సంతోషంగా, నిజాయితీగా, పవిత్రంగా ఉండటం స్త్రీ పురుషులు ఇరువురికీ ఆదర్శాలే అవుతాయి.

స్త్రీలకి హద్దులు అవసరం అని చెప్పినా అది లోకకళ్యాణం కోసమేనని పుట్టబాబా దబాయిస్తాడు.

"...లౌకిక వ్యవహారమందు వారలకు కొన్ని నిబంధనలు అవసరం. ఇదియు ధర్మ రక్షణకొరకే. లోక కళ్యాణ నిమిత్తమే. స్త్రీలు ఈ నిబంధనలు పాటించి తీరవలెను" - (భగవాన్ శ్రీ సత్యసాయి స్త్రీ ధర్మ ప్రబోధం, పేజీ.236)

"...కానీ ధర్మాచరణ నిమిత్తము, ప్రాపంచిక వ్యవస్థలో మంచిని పెంచి పోషించునిమిత్తము వారు కొన్ని నియమములను, హద్దులను పాటించవలెను. సంఘజీవన మర్యాదకొరకు, నీతి నియమములు కలిగి స్త్రీలు ప్రవర్తించవలసి యున్నది..."

- (పూర్ణావతారి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా, పే.179)







*"...But in worldly matters, it is necessary that some limitations are respected by them..."*

*- (Prasnottara Vaahini, page.37)*

(...కానీ లౌకిక వ్యవహారాల్లో కొన్ని హద్దుల్ని పాటించడం అవసరం... - (ప్రశ్నోత్తర వాహిని, పే.37)

స్త్రీలు హద్దుల్లో ఉండటం ఎందుకంటే, ధర్మరక్షణ కోసం అంటున్నారు. మర్యాదల్ని, నీతినియమాల్ని పాటించాలి అంటున్నారు. మంచిదే. కానీ ఇవన్నీ అంటే మర్యాదలు, నీతినియమాలు, ధర్మరక్షణ స్త్రీలకేనా? పురుషులకి అవసరం లేదా?

స్త్రీలు హద్దుల్లో ఉండితీరాలని చెప్పి కూడా మళ్ళీ ఊరడింపుగా స్త్రీ పురుషులు సమానమేనంటాడు బురిడీబాబా.

ఒకళ్ళది హద్దుల్లో ఉండితీరాల్సిన సమానత్వం, మరొకరిది హద్దుల్లేని సమానత్వం.

ఒకళ్ళది అంట్లుతోమాల్సిన సమానత్వం, మరొకళ్ళది ఇంటి బాధ్యత పట్టని సమానత్వం.

ఇలా హద్దుల్లో ఉంచమని చెప్పడమే కాకుండా మరొపక్క స్త్రీల వ్యక్తిత్వాల్లో మరికొన్ని తప్పనిసరి విషయాలను విధిస్తోంది బురిడీబోధ.

### స్త్రీకి సిగ్గుంటే గౌరవమర్యాదల్ని ఆశించదు(?)

"స్త్రీకి సిగ్గు అతి ముఖ్యము. అది ఆమెకు ఒక అలంకారము. సిగ్గు లేకపోయినపుడు ఆమె అందము, నాజూకుతనము లేనట్లుగా కనిపిస్తుంది.... సిగ్గుగల స్త్రీ నిరంతరం ఔచిత్యభావన చేత తన హద్దులోనే ఉంటుంది..."

- (అమృతవాణి, పే.29)



అదీ సంగతి, స్త్రీకి ముఖ్యంగా ఉండవలసింది సిగ్గు, ఎందుకూ, సిగ్గు వున్న స్త్రీ పుట్టబాబా వారు నుడివిన హద్దుల్లోనే ఉంటుంది - అందుకు.

అంటే సూటిగా చెప్పాలంటే తను చెప్పిన హద్దుల్లో ఉండని స్త్రీని 'సిగ్గులేనిది' అనే ముద్రవేసే ప్రయత్నం చేస్తున్నాడు పుట్టబాబా.

స్త్రీ వీరు విధించిన హద్దుల్లో పడిఉండటమే కాదు, ఎటువంటి గౌరవ మర్యాదల్నీ, పేరు ప్రతిష్ఠల్నీ ఆశించకూడదని బురిడీబాబా వారి ఆనతి.

"...సిగ్గుగల స్త్రీ గౌరవ మర్యాదలుగానీ, పేరుప్రతిష్ఠలు గానీ ఆశించదు. ఆమె కేవలం తన హద్దుల్ని మాత్రమే దృష్టియందుంచుకొని ప్రవర్తిస్తుంది..."

- (అమృతవాణి, పే.29)

అంటే ఒక స్త్రీ గౌరవం ఆశించినా,

మర్యాద ఆశించినా,

ప్రతిష్ఠ ఆశించినా,

హద్దుల్ని అంగీకరించకపోయినా,

- ఆమె సిగ్గులేనిది - అని బురిడీబాబా అత్యంత దుస్సాహసంగా ప్రకటిస్తున్నాడు.

బురిడీబాబా స్త్రీలనెత్తిన రుద్దే ఇతర ధర్మాలు 'శీలం'; 'పవిత్రత'.

స్త్రీలకి శీలమే శ్వాస, లజ్జయే ప్రాణం అంటాడు పుట్టబాబా. (ఆధారం : భగవాన్ శ్రీ సత్యసాయి స్త్రీ ధర్మ ప్రబోధం, పే.221)

శీలం, పవిత్రత మంచివే ఇవి స్త్రీ, పురుషులు ఇరువురికీ అవసరమే. కేవలం స్త్రీలకే ఈ లక్షణాల్ని నొక్కి చెప్పడం సమదృష్టి ఎలా అవుతుంది.

అసలు ఈ శీలం, పవిత్రత అనే నీతుల్ని వల్లించి, స్త్రీలని అణిచివేయడమే బురిడీబోధ ఆంతర్యం.

ఇంతకీ స్త్రీలకి బురిడీబాబా పదేపదే ప్రవచించే ఈ 'హద్దులు' ఏమిటి?

"...మీరు మీ గృహసామ్రాజ్యమునకు మహారాణులుగా వుండాలి. మహారాణులు తమ భవనముల నుండి బయటకి రారు. కానీ అంతఃపురములో వుండి గవాక్షములనుండి బయటి ప్రపంచమును చూస్తారు. అటులనే మీరు విచ్చలవిడిగా తిరిగి పరుల దృష్టిలో పడకూడదు..." - (భగవాన్ శ్రీ సత్యసాయి స్త్రీ ధర్మ ప్రబోధం, పే.222)

"...శాస్త్రాల్లో స్త్రీధర్మం గురించి అత్యున్నత స్థాయిలో ఇలా చెప్పబడింది: స్త్రీలు బయటకు కనిపించకూడదు, తమ గురించి మాట్లాడే అవకాశం ఎవరికీ కల్పించకూడదు. నలుగురి దృష్టి తమమీద పడకుండా వారు దూరంగా ఉండాలి..." - (అమృతవాణి, పే.26)

అంటే ఉద్యోగాలు వదులుకోవడం, వంటపనికి

పుట్టపర్తిబాబా చెప్పుకున్న అవతార రహస్యం అనబడే అతుకుల బొంత పిట్ట కథ, తనని పొగుడుతూ పూజించమని చెప్పి, తానే రాసుకున్న స్వంత డబ్బా పాటలు, పద్యాలూ కూడా. పుట్టపర్తి బాబా తనకి ఆహారం అక్కర్లేదని, కేవలం ప్రజలకోసమే తింటున్నాననీ దబాయించిన సంగతి.

పుట్టపర్తి బాబా శ్రీరాముడికంటే, శ్రీకృష్ణుడి కంటే తాను అధికుడినని అహంకరించిన సంగతి. శ్రీకృష్ణుడి కాలంలో కంటేతాను జన్మించిన కాలంలో జన్మించడమే భక్తులకి ఎక్కువ అదృష్టమని గొప్పలు చెప్పుకున్న సంగతి. బురిడీబాబా తన గొప్ప తనం చాటుకునేందుకు పార్వతీ పరమేశ్వరుల, ఇతర దేవతా విగ్రహాలను తన పాదాల దగ్గర ప్రదర్శించుకునే సంగతి.

బుద్ధుడిపైన విమర్శలు, బుద్ధుడి వేషంతో బురిడీ బాబా పాదాలపై పడే నాటకం.

యూదుమతం గురించి పుట్టబాబా అజ్ఞానం. నకిలీ దేవుడికి నకిలీ కవుల స్తోత్రాలు. పుట్టబాబా రాశాడని చెప్పే పద్యంలో గణభంగాలు, యతిప్రాసల నియమభంగాలు.

క్రీస్తు పుట్టిన తేదీపై పుట్టబాబా మాటమార్చడం. మోజెస్ క్రీస్తును పూజించాడనే కబుర్లు. బురిడీబాబా సృష్టించాడని చెప్పే 2000 ఏళ్ళ క్రితంనాటి క్రూసిఫిక్స్ బండారం. క్రీస్తు మరణంపై పుట్టబాబా పొసగని వ్యాఖ్యానాలు. శిలువని వేలాడదీశారని వాదనలు. గొర్రె బా-బా- అని తన పేరే జపిస్తుందని చెప్పటం.

బాబా భక్తిప్రచారంకోసం కోట్ల రూపాయల ప్రభుత్వాదాయానికి తూట్లుపొడిచే జీ.ఓ. బండారం. అలెగ్జాండర్ గురించి పుట్టబాబా అజ్ఞానం.



శ్రీ అరవింద యోగి పైన, వివేకానందుడిపైన బురిడీ బృందం దుష్ప్రచారం వివరాలు.

బురిడీబాబాపై అంతర్జాతీయంగా వెల్లువెత్తుతున్న సెక్స్ ఆరోపణల దుమారం వివరాలు.

షిరిడీ సాయి పేరిట బురిడీ బాబా మోసం వివరాలు.

ఆత్మయోగి రమణ మహర్షిపై బురిడీ క్యాంప్ అసత్య ప్రచారం.


అడ్రసు :12-5-33/2, విజయపురి కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-17. ☎ 7007053, సెల్ నెం.9848019076

అంకితం కావడమే కాదు, స్త్రీలు మహారాణుల్లా ఘోషాల్లో ఉండాలి - అంటే ఇంట్లోనే ఉండిపోవాలి, బయటకి తిరగకూడదు. బహుశా పుట్టబాబా ప్రవచించే హద్దుల్లో ఇది ముఖ్యమైన సంగతే అయివుండాలి.

## కృత్రిమ గర్భనిరోధ సాధనాలు పనికిరావు(?)

జనాభా విస్ఫోటం ఈ రోజు ఒక్క మనదేశమే కాదు యావత్ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య. జనాభా పెరుగుదలని నియంత్రించాలని ఈ రోజు ప్రపంచమంతా యోచిస్తోంది.

మనదేశ జనాభా ప్రస్తుతం వందకోట్లకు మించిపోయింది. జనాభాపెరుగుదల సమస్యని ఎదుర్కోవడం ప్రస్తుతం మనదేశంముందున్న అతి పెద్దసవాల్.

జనాభా పెరుగుదలని అరికట్టాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులని ప్రోత్సాహించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. కృత్రిమ గర్భనిరోధసాధనాలు (కండోమ్స్, పిల్స్, లూప్ విధానం వగైరా) వాడకాన్ని విరివిగా ప్రోత్సహిస్తున్నారు.

ఈ సమస్యపై ప్రభుత్వం మరింత దృఢంగా పనిచేయలేక పోవడానికి, దానికి మత ఛాందస శక్తుల పట్ల ఉన్న భయమే కారణం. కొద్దోగొప్పో కుటుంబ నియంత్రణ పద్ధతులని వ్యతిరేకిస్తూనే వున్నారు.

అయినా నానాటికీ ప్రజలను చైతన్యవంతులౌతున్నారు. కుటుంబ నియంత్రణవలన కలిగే ప్రయోజనాలను గుర్తిస్తున్నారు.

ఇదిలా ఉండగా కుటుంబనియంత్రణ సాధనాలు, పద్ధతులు అందుబాటులోకి రావడం వల్ల స్త్రీలకి పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందనేది ప్రత్యక్ష సత్యం. అధికసంతానం వలన, మాటిమాటికీ గర్భధారణవల్ల స్త్రీలు ఆరోగ్యసమస్యలతో నలిగి శిధిలమై పోయేవారు.

స్త్రీలకి ఇటీవలికాలంలో ఈ గర్భనిరోధ సాధనాల వల్ల కలిగిన ఉపకారం గత శతాబ్దాలుగా సహస్రాబ్దాలుగా ఏనాడూ ఊహించలేనంత అసాధారణమైనది. ఇటీవలికాలంలో స్త్రీలు పాక్షికంగానైనా స్వేచ్ఛావాయువులు పీలుస్తూ అనేకరంగాల్లో పురోగమించడానికి కుటుంబనియంత్రణ ఉద్యమం దోహదం ఎంతోవుంది.

స్త్రీని మళ్ళీ పూర్తిగా వంటింట్లో కట్టెయ్యాలని ఆశించే బురిడీబాబా కృత్రిమ గర్భ నిరోధ సాధనాలపైనా, పద్ధతులపైనా ఆగ్రహం ప్రకటించడంలో ఆశ్చర్యం ఏముంది?

*"...Atrificial means of preventing conception will promote licentiousness and bring down on the country bestial promiscuity. Those who encourage these dangerous tactics should instead encourage sense control and self-restraint..."*

*- (Vision of Sai I, page. 123)*

(...కృత్రిమ గర్భనిరోధక సాధనాలు విశృంఖలమైన చెడునడతని పెంపొందిస్తాయి. దేశంపైన పశుప్రాయమైన సాంకర్యాన్ని తెచ్చివడేస్తాయి. ఈ రకమైన ప్రమాదభరితమైన పద్ధతులని ప్రోత్సహించే వాళ్ళు, వీటికిబదులు ఇంద్రియాలని అదుపు చేయడాన్ని, ఆత్మనిగ్రహాన్ని ప్రోత్సహిస్తే మంచిది...

- విజన్ ఆఫ్ సాయి *I*, పేజీ.123)

గర్భనిరోధ సాధనాలవల్ల చెడునడత, పశుప్రాయమైన సాంకర్యం వస్తాయని ఆయన చెపుతున్నాడు. అంటే స్త్రీలు పిల్లలు పుడతారనే భయానికి ఆగుతున్నారనీ, కృత్రిమ గర్భనిరోధసాధనాలు వినియోగంవల్ల స్త్రీలు విశృంఖలంగా నీతి బాహ్యంగా ప్రవర్తిస్తారని పుట్టబాబా తాత్పర్యం. స్త్రీలని అదుపులో ఉంచడానికి 'గర్భం' భయం ఉండాల్సిందేనని ఆయన ఆంతర్యం. స్త్రీలు స్వభావసిద్ధంగా వ్యభిచార శీలంకలవారని మనుస్మృతి చెప్పినదానికి ఇదిచాలా దగ్గరగా వుంది.

పుట్టబాబా కృత్రిమ గర్భనిరోధక సాధనాలకి, ప్రత్యామ్నాయంగా ఇంద్రియనిగ్రహాన్ని అమలు చేయమంటున్నాడు. ఇది ఎంతవరకు ఆచరణ సాధ్యం? ఎవరో యోగులు, మునులు చేస్తారేమో, కానీ కోట్లాది సాధారణ ప్రజానీకం ఎలా అమలు చేయగలరు?

గర్భనిరోధక సాధనాలు, పద్ధతులకి ప్రత్యామ్నాయంగా ఇంద్రియనిగ్రహాన్ని ప్రభోధించేవారిని 75 సంవత్సరాలక్రితమే చెలం విమర్శించారు.

"....ఇది (నిగ్రహం) చాలా పుణ్యకార్యమనీ, యోగ్యమనీ, సాధ్యమనీ, దొంగమాటలతో పూజిస్తారు. దీన్ని నమ్ముకున్న దౌర్భాగ్యులు చాలాకాలం అతి ప్రయత్నంతో బిగపట్టుకుని యితరత్రా మనసులు తీర్చుకునేవాళ్ళు, అసహజ కార్యాలతో తృప్తిపడేవాళ్ళు, రకరకాలవాళ్ళు బైలుదేరారు. ఆర్నెల్లు బిగబట్టి ఏ మంచి ముహూర్తానో, వాళ్ళు తెలీక జారి, యింక చూడండి, ఒకరిమీద ఒకరికి ద్వేషం, తమ మీదే ద్వేషం, ఆ కార్యం మీదే ద్వేషం. తిట్లూ, ప్రార్థనలూ, నిందలూ, రెండోవారు తమని గోతిలో దింపారని, ఆ పుట్టబోయే పిల్లని యిప్పటినించీ, రాక్షసిగా తలచుకోడం. అనేక ఉద్దేశ్యాలతో నిగ్రహం చెయ్యమనడం రాక్షసం..."

- (స్త్రీ, పే.180)

## భర్త వాంఛల్ని అనుసరించు

మన పురాణాలు, స్మృతుల్లో అధికభాగం (అన్నీ కాదు) స్త్రీని పురుషుడి కాళ్ళకిందకి నెట్టే ప్రయత్నమే చేశాయి. మనుస్మృతి స్త్రీకి స్వతంత్ర్యార్హత లేదని ప్రకటించిందని ఇంతకుముందే చెప్పుకున్నాం.

బాల్యే పితుర్వశే తిష్ఠేత్పాణిగ్రాహస్య యౌవనే,

పుత్రాణాం భర్తరి ప్రేతే న భజేత్ స్త్రీ స్వతంత్రతామ్

స్త్రీ బాల్యంలో తండ్రి వశంలో ఉండాలి. యౌవనంలో భర్త అధీనంలో వుండాలి. భర్త చనిపోయాక పుత్రుల ఆధీనంలో ఉండాలి కానీ, స్వతంత్రంగా ఉండటం మాత్రం కుదరదు - ఇదే మనుస్మృతి ఢంకా బజాయించి చెప్పేవిషయం.

భర్తని లెక్కచేయని స్త్రీ పట్ల మనుస్మృతి ఎటువంటి దాక్షిణ్యం చూపలేదు.



భర్తారం లంఘయేద్యాతు స్త్రీ జాతిగుణదర్పితా,

తాం శ్వభిః ఖాదయే ద్రాజా సంస్థానే బహుసంస్థితే

ఏ స్త్రీ అయినా తండ్రి ధనికుడనే గర్వం చేత, చక్కదనం మొదలైన గుణాల గర్వంచేత, పరపురుష గమనాదుల చేత భర్తని ఉల్లంఘిస్తే ఆ స్త్రీని రాజు తన నిండు కొలువు కూటంలో కుక్కలచేత తినిపించాలి.

- ఇదీ మనుస్మృతి ప్రవచిస్తున్న దారుణమైన అనాగరికమైన, హేయమైన, ఖండనీయమైన, స్త్రీ వ్యతిరేక వైఖరి. (ఈ మనుస్మృతినే బురిడీబాబా బహుగొప్పదని కీర్తిస్తాడు!)

స్త్రీని పురుషుడి అదుపాజ్ఞల్లో ఉంచేందుకు మనుస్మృతి కేవలం దండోపాయాన్నే ఆశ్రయించలేదు, పురుషుడికి లొంగివుంటే 'పతివ్రత' అనే పేరుగడించవచ్చనీ, భర్తతోపాటు పుణ్యలోకాలు చేరవచ్చని ప్రలోభపెట్టింది.

'పతివ్రత' అంటే భర్త ఎటువంటి వాడైనా ఎలాంటి దుర్గుణసంపన్నుడైనా అతడినే దైవంగా పూజించి లొంగిపడివుండాలి.

విశీలః కామవృత్తో వా గుణై ర్వా పరివర్జితః,

ఉపచర్యః స్త్రియా సాధ్వ్యా సతతం దేవవత్పతిః

భర్త శీలహీనుడైనా, వేరొక స్త్రీ పట్ల కాముకుడైనా, విద్యాదిగుణ హీనుడైనా - పతివ్రత అయిన స్త్రీ అతడ్ని ఎల్లప్పుడూ దేవుడనే పూజించాలి.

అలా చేస్తే ఆ స్త్రీకి పుణ్యలోకాలు (అది కూడా భర్తతోపాటే) లభిస్తాయని మనుస్మృతి ఆశ పెడుతోంది.

ఈ పతివ్రతా ధర్మాన్ని గొప్పచేస్తూ అనేక మంది పతివ్రతల కథలు పురాణ సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. సకల దుర్గుణాలతో కుష్ఠురోగంతో ఉన్న కౌశికుడికి పతివ్రత అయిన అతడి భార్య సుమతి సకల సపర్యలు చేయడమే కాకుండా, అతడి కోరిక మేరకు అతడిని బుట్టలో మోసుకుంటూ వేశ్య దగ్గిరకి తీసుకెళ్ళే కథ - ఇలాంటిదే.

ఇలాంటి పురాణ కథలు ఒకప్పుడు సినిమాలుగా తీసేవారు. ఇప్పుడు ఈ పతివ్రతల్ని ఆదర్శంగా చూపడానికి సమాజం కాస్త రోత పడుతోంది.

75 సంవత్సరాల క్రితం చెలం ఇలా రాశారు:

"పూర్వం పురుషుడికి, పొట్టిచేతుల రెవికా, కొప్పూ, అందెలూ, రాగిడీ ఇష్టమైతే స్త్రీ ఆ వేషమే వేసింది. ఇంగ్లీషు విద్య నేర్చిన పురుషుడికి జాకెట్టూ, నాగరం గాజులూ, చిన్న బొట్టూ, కొంచెం సంగీతం, ఇంగ్లీషు ముక్కలూ యిష్టమైతే ఆ స్వరూపమే దాల్చింది - ఆడపిల్ల. జంపర్లూ, పక్కపాపిడీ, మొహం మీదా చెవులమీదా జుట్టూ, లోలకులూ, బోడిముక్కులూ యిష్టమైతే ఆ విధంగానే తయారయింది. బోగంవాళ్ళు చేస్తున్న పనీ యిదేగా! ఏమిటి భేదం? తన చిన్నభార్య యింట్లో అడుగు పెట్టిన నిమిషాన్నించి మొదలు పెడతాడు భర్త, ఆమె మనసుని స్వాధీనపరుచుకునే కార్యం. ఆమె యిష్టాన్ని తాను నిర్ణయిస్తాడు. ఆమె వూహలకి తను అధికారమిస్తాడు. ఆమె అభిరుచులకి తను రంగులేస్తాడు. ఈమె ఏ పుస్తకాలు చదవాలో అసలు చదవాలో లేదో, ఆమె ఎవరితో మాట్లాడాలో అసలు మాట్లాడాలో లేదో, ఎట్లా కూచోవాలో, ఎన్ని గంటలకి లేవాలో, పడుకోవాలో ఆజ్ఞాపిస్తాడు. ఆమె కిదివరకే వున్న పాత అభిప్రాయాలలో తనకి నచ్చనివి వుంటే వాటిని వెక్కిరించి, యేడిపించి వొదిలిస్తాడు. అంత మేరా కత్తిరిస్తాడు, తను చెప్పే కొత్త అభిప్రాయాల్ని వెంటనే నమ్మి అనుసరించకపోయిందంటే తొలిచి అతికిస్తాడు. చివరికి అతని మాటలే పలికే చిలకగా, గ్రామఫోను ప్లేటుగా మారుతుంది. చీర కొనేటప్పుడు కూడా 'ఆ రంగు అతనికిష్టమేనా', పచ్చడి చేసేప్పుడు 'ఆ రుచి అతనికి సయిస్తుందా', యీ 'కొత్త వూహ అతనికి నచ్చుతుందా' అని ఆలోచిస్తుంది. చిన్న భార్య పూర్వపు సహజమైన వుత్సాహం, ఆనందం, కొత్త విషయాలమీద అభిరుచీ, తనంతట తను నిర్ణయించుకునే శక్తి, స్వతంత్రాభిప్రాయాలూ కలిగి వుండే తెలివీ - అన్నీ నశించి, మెదడూ ప్రాణమూలేని ప్రతిమగా, తోడు నీడగా మారుతుంది. హత్య చేసేవాడు శరీరాన్ని చంపుతాడు. ఈ భర్త ఆత్మ నాశనం చేస్తాడు. ఇట్లా తొలుచుకునే ఘోరహత్యని పెళ్ళీ, ప్రేమా, ఐక్యమూ, ఆత్మోన్నతీ, పాతివ్రత్యమూ మొదలైన పవిత్రమైన పేర్లతో పిలుస్తారు. అవును మరి, రెండు ఆత్మలూ వొకటికాక యింకేం చేస్తాయి? ఒక ఆత్మ రెండో దాంట్లో యిష్టంలేని భాగాన్ని కోసేసి లోపల లోపల గుల్లచేసి తినేస్తో వుంటే! - పెళ్లి ఎలకా ఒకటి కావటంలా?

భార్యకి స్వతంత్రపుటాలోచనలుంటే, స్వతంత్రంగా పనులు చేస్తుంది. అది భర్తకి ఇబ్బంది. పోట్లాటలు వస్తాయి. కనక తన శాంతం కోసం పురుషుడు భార్యని యీ విధంగా చంపి ఆమె యాతనా శరీరంతో, కాపరం చేస్తున్నాడు. తెలివిగా ఆరోగ్యంగా బలంగా సంతోషంగా వున్న పిల్లకి మత్తు మందెక్కించి బలవంతపరచి నోరుకట్టి సన్నగా శస్త్రం చేసి అనేక వికార రూపాలతో అతికించి విషపదార్థాలు రక్తంలో తయారు చేసుకోడం - నిజంగా జరిగే పని. ఆ వికృత రూపాలనే పతివ్రతలని ప్రపంచం వ్యవహరిస్తుంది. తిరగపడ్డవారిని కులటలంటుంది."

- (స్త్రీ పే. 43, 44)

పుట్టబాబా దృష్టిలో పతివ్రతా ధర్మం బహు ప్రశస్తమైనది. దాన్ని కీర్తిస్తూ ఆయన పద్యాలు కూడా రాశాడు.

స్త్రీకి భర్తే దైవం - అని ఆయన కుండ బద్దలు కొట్టినట్టు చెపుతాడు.

"నిజం చెప్పాలంటే - భర్తను భగవంతుని ఆహ్వానించినట్టే ఆహ్వానించాలి. భర్తకు సేవ చేస్తూ భగవంతుని ఆరాధిస్తున్నట్టు ఉన్నతంగా భావన చేయాలి. విధినిర్వహణకు అదే సరియైన మార్గం..."

- (అమృతవాణి, పే. 26)

"...భారంవహించవలసింది బాధ్యత వహించవలసింది భర్తయే..."

"... స్త్రీకి ఆమె భర్త వల్లనే శక్తి, ఆనందం, అదృష్టములు కలుగుతుంటాయి. అతడు ఒక్కడు మాత్రమే ఆనందాన్ని, వికాసాన్ని కలిగించగలడు. భర్త తప్ప ఆమె మార్గదర్శకులూ రక్షకులు వేరెవరూ లేరు. అతడే ఆమెకు ఆశ్రయం, ఏకైక శరణ్యం..."

- (అదే పుస్తకం, పే.34)

"...భార్య భర్త కోరికని అనుసరించాలి..."

- (అదే పుస్తకం, పే.30)

"...పురుషుణ్ణి మించిపోవాలని స్త్రీ కోరుకోకూడదు..."

- (అదే పుస్తకం, పే. 35)

*"... Consider your husband as God. Worship him, minister to him, and follow his desires for the fulfillment of your duty. Nourish and increase your humility and your adortion of your husband. This is the reason you incarnated as a woman..." - ('Life is a game. Play it', page 51)*

(... నీ భర్తని దైవంగా భావించు. పూజించు. అతడికి పరిచర్య చెయ్యి. నీ కర్తవ్య పాలన కోసం అతడి వాంఛల్ని అనుసరించు. భర్త పట్ల నీ అణకువనీ, ఆరాధనని పెంచుకో, పెంపొందించుకో. నువ్వు స్త్రీగా జన్మ ఎత్తింది ఇందుకోసమే... - లైఫ్ ఈజ్ ఎ గేమ్. ప్లే ఇట్!' పే.51)

## భర్త దుర్మార్గుడైతే...

భర్త దుర్మార్గుడైనా, భార్య భర్తకి లొంగి పడి ఉండాల్సిందేనని పుట్టబాబా అభిప్రాయం.

"భర్త దుర్మార్గుడై బడయువేళ

మంత్రి యట్టుల మేల్ కీళ్ళు మనవి చేసి

పతికి హితమును గఱుపగా పడతులెపుడు..."

ఇది పుట్టబాబా స్వయంగా రాసిన పద్యంలోని భాగం. (చూడండి: భగవాన్ శ్రీ సత్యసాయి స్త్రీధర్మ ప్రబోధం, పే.126)

భర్త దుర్మార్గుడైనా భార్య మాత్రం మేలు, కీడు వినయంగా 'మనవి' చేస్తూ ఉండాలి! అదీ పుట్టబాబా భావం.

"...ఒకవేళ భర్త దుర్మార్గుడైనప్పటికీ మీరు శాంతంగా మెలగాలి..." - (సనాతన సారధి, నవంబర్ - డిసెంబర్ '95, పేజీ 314)

(ఇదే సనాతన సారధి సంచికలో ఇందాక పేర్కొన్న పద్యాన్ని కూడా ఇచ్చారు.)

అమెరికన్ భక్తురాలు జాయ్‌థామస్ పుట్టబాబాపైన 'లైఫ్ ఈజ్ ఎ గేమ్, ప్లే ఇట్', 'లైఫ్ ఈజ్ ఎ ఛాలెంజ్, మీట్ ఇట్', 'లైఫ్ ఈజ్ ఎ డ్రీమ్, రియలైజ్ ఇట్', 'లైఫ్ ఈజ్ ఎ లవ్, ఎంజాయ్ ఇట్' అనే నాలుగు భారీ గ్రంథాలు భక్తి పురస్సరంగా రచించారు.

భర్త వాంఛల్ని అనుసరించాలి, భర్తని దేవుడిగా ఆరాధించాలి, భర్త ఆజ్ఞని జవదాటకూడదు - అనే పుట్టబాబా నీతులు చూసి జాయ్ థామస్‌కి సందేహం కలిగింది.

ఒకవేళ భర్త ఆజ్ఞల్ని అనుసరించి, బాబా బోధల్ని ఉల్లంఘించాల్సిన పరిస్థితి ఏర్పడితే ఏం చేయాలని జాయ్ థామస్ సందేహం.

తన భక్తికీ, భర్త ఆజ్ఞకీ మధ్య పోటీ వచ్చినా - స్త్రీలు భర్తలకి ఎదురు తిరగకూడదని పుట్టబాబా అభిప్రాయం. అలాంటి సందర్భంలో ప్రత్యక్షంగా పతిసేవ చేసుకుంటూ, హృదయంలో దేవుడ్ని పూజించుకోవాలని - మహిళలకి పుట్టబాబా సలహా. (ఆధారం: 'లైఫ్ ఈజ్ ఎ ఛాలెంజ్ మీట్ ఇట్!', పేజీ 81)

అసలు ఆ మాటకి వస్తే అసలు స్త్రీకి దైవధ్యానం ద్వారా తన మోక్షం కోసం ప్రయత్నించడం కూడా తప్పేనని బురిడీబాబా వారి దివ్య బోధ, చూడండి:

"... అంతే కానీ భర్త ఆధ్యాత్మిక ప్రగతి ఎలా ఉన్నప్పటికీ తాను మాత్రం దైవానుగ్రహాన్ని పొందాలని భావించడం సరియైన ఆలోచన కాదు. పైగా తన భర్త క్షేమం, అతని సంతోషం, అతని కోరిక, అతని మోక్షం ఇవి ఆమె కూడా సాధించవలసిన లక్ష్యాలు..."

- (అమృతవాణి, పే. 31)

భర్త మోక్షానికి కూడా భార్యే బాధ్యత తీసుకోవాలని చెప్పడం, బాబా భక్తురాలు రీటా బ్రూస్‌కి కూడా మింగుడు పడలేదు.

తన విజన్ ఆఫ్ సాయి I పుస్తకంలో 134, 135 పేజీల్లో ఆమె ఈ విధంగా రాసుకున్నారు.

*"... Baba tells us that the woman is responsible for her husband's devotion to God. I have always wondered why women were more motivated than men in this process?..."*

(... భర్త దైవభక్తికి భార్యే బాధ్యురాలని బాబా మనకి చెపుతూ ఉంటారు. ఈ క్రమంలో ఆడవాళ్ళనే ఎందుకు ఎక్కువ లక్ష్యోన్ముఖం చేస్తారని నేను ఎప్పుడూ ఆశ్చర్యపోతాను...)

ఆడవాళ్ళపైన ఎక్కువ బాధ్యత ఉంచడానికి కారణం, బహుశా ఆడవాళ్ళ స్వభావమే అయి ఉండొచ్చని రీటా బ్రూస్ సమాధాన పడ్డారు.

ఆడవాళ్ళు భర్త వాంఛల్ని అనుసరించాలని, దైవంగా భావించి పూజించాలని - చెప్పే పుట్టబాబా ప్రవచనాలను, బాబా భక్తురాలు జాయ్‌థామస్ పూర్తిగా అంగీకరించలేకపోయారు. ఆమె తన అనుభవాన్ని ఇలా పేర్కొన్నారు:

*"In a discussion recently with another devotee, I was asked, 'But what if the wife is mistreated, asked to do foolish or demeaning things, and never allowed to do the things which seem right to her?' this is, of course, a very legitimate question and one which concerns a large percentage of the women on earth today. The answer to this is one which I have had to wrestle with many times in working on myself..." - ('Life is a game, play it!' page 51)*

(... ఈ మధ్య మరో భక్తురాలితో జరిగిన



సంభాషణలో 'ఒకవేళ భార్యపట్ల సరిగ్గా వ్యవహరించకపోతే, ఒకవేళ భార్యని అర్థం పర్థం లేని, చెత్త పనులు చేయమంటే, ఆమెకి సమంజసమైనవని అనిపించిన పనులు ఎప్పటికీ అనుమతించకపోతే?' అని నన్ను ప్రశ్నించారు. నిజానికి ఇది చాలా న్యాయమైన ప్రశ్న. ఈ



సవాల్‌ను ప్రేమించే తరం కోసం సంధించిన గెలుపు బాణం - జనహర్ష గ్రూపు నుంచి నెలనెలా విజయవిహారం!



# తెరపైన మరో మిస్ ఇండియా

అందాల కిరీటాలు గెల్చుకున్న పాత సుందరీమణుల బాటలోనే నడుస్తోంది సెలీనా జైట్లీ కూడా! ఈ మిస్ఇండియా-2001 (మిస్ వరల్డ్ పోటీలలో నాలుగోరన్నరప్ కూడా) వెండితెర మీద అడుగుపెడుతోంది. అజయ్ జడేజా, సునీల్ శెట్టి హీరోలుగా నటిస్తున్న సినిమాలో సెలీనాకి అవకాశం వచ్చింది. దీంతోపాటు 'కలియుగ్', 'దిల్ చురాలియా' అనే మరో రెండు సినిమాలు కూడా చేస్తోంది.



# వొక్క నవ్వే చాలు...

'వొక్క నవ్వే చాలు.. వొజ్జిర వైడూర్యాలు' అని ఎంకి గురించి నాయుడుబావ మురిసిపోయాడు. ఇప్పుడు రేణుకా సహానీ గురించి అశుతోష్‌రాణా డిటో మురిసిపోతున్నాడనటానికి ఈ ఫోటోయే సాక్ష్యం. సినిమాల్లో తక్కువగానే కనిపించినా, సీరియల్స్‌లోనూ, 'సురభి' ద్వారానూ నిండైన నవ్వులు వెదజల్లిన రేణుకా సహానీకి- విలనీని పండిస్తున్న అశుతోష్ రాణాకీ మధ్య మొగ్గ తొడిగిన ప్రేమ ఈ మధ్యనే పెళ్లిగా శుభంకార్డు వేసింది. ఆ మధురఘడియలలో రేణుక నవ్వుల కాంతిలో వెలుగుతున్న రాణా ముఖంలో నాయుడుబావ మాటలే పలుకుతున్నాయనడంలో సందేహం ఎందుకు?

# బాలయ్య సెంటిమెంట్

'సమరసింహారెడ్డి'లోను, 'నరసింహ నాయుడు'లోను బాలకృష్ణ ఉగ్ర నరసింహస్వామి భక్తుడిగా కనిపించాడు. ఆ రెండు సినిమాలూ అతడి నటజీవితంలోనే గొప్ప విజయవంతమైన సినిమాలుగా నిలిచాయి. మరీ ముఖ్యంగా 'నరసింహ నాయుడు' విజయం తర్వాత బాలకృష్ణకి 'సింహం' (నరసింహ స్వామికి ప్రతీక) సెంటిమెంట్ మరింత గట్టిపడిందని అంటున్నారు. అందుకే అడవిరాముడు లైనులో తీసిన 'భలేవాడివిబాసూ' సినిమాలో ఓపెనింగ్ షాట్‌గా బాలయ్య సింహంతో పోరాడే సన్నివేశాన్ని పెట్టాలని దర్శకనిర్మాతలు అనుకున్నారట. బాలకృష్ణ మాత్రం నరసింహ స్వామి మీద వున్న భక్తి ప్రపత్తుల కారణంగా ఆ సీన్ వద్దని చెప్పి తీసేయించాడని పరిశ్రమలో అనుకుంటున్నారు. సింహాన్నివేటాడే కథతో వచ్చిన చిరంజీవి 'మృగరాజు' అట్టర్ ఫ్లాప్ కావడం కూడా ఆయన సెంటిమెంట్‌ను మరింతగా గట్టిపరిచి వుండొచ్చునని గట్టిగా నమ్ముతున్నారు.



# మామా అల్లుళ్ల ఫ్రెండ్స్



నాగార్జున తన ముద్దుల మేనల్లుడు సుమంత్‌కి మొదట్నుంచి చేయూతనిస్తూ వస్తున్నాడు. కానీ సుమంత్ ఒక సక్సెస్‌ఫుల్ హీరోగా ఇంకా నిలదొక్కుకోలేదు. ఈ మధ్యే పూర్తయిన అతడి సినిమా 'రామ్మా చిలకమ్మా'ను నిర్మాతలు హోల్‌సేల్‌గా అమ్మజూపినప్పుడు నాగార్జునే ముందుకెళ్ళి కొనేశాడు. 'ఫ్రెండ్స్' అనే మలయాళ సినిమా ఆధారంగా తీస్తున్న 'స్నేహమంటే ఇదేరా'లో ఈ మామా అల్లుళ్లిద్దరూ కలిసి నటించబోతున్నారు. 'నిన్నే ప్రేమిస్తా', 'నువ్వు వస్తావని' సినిమాలు తీసిన 'సూపర్ గుడ్' చౌదరి సినిమా ఇది. ఇదైనా మేనల్లుడికి లైఫ్ ఇస్తుందేమో చూడాలి.



# బన్‌గయా సూపర్‌గాడ్

అభిమానం అంటే ఏమిటో, ఆరాధన అంటే ఏమిటో తమిళనాడు ప్రజలు అనేక సందర్భాల్లో అనేకమందికి గుళ్ళు కట్టి మరీ చెప్పారు. దేశంలోనే దేవాలయాలు ఎక్కువ వున్న ఆ రాష్ట్రంలో ఎమ్జీ రామచంద్రన్‌కి, ఖుష్బూలాంటి హీరోయిన్లకి గుళ్ళున్నాయి.

కోల్‌కత్తాలోని పదివేల మంది అమితాబ్ అభిమానులు ఇదే రూటులో నడుస్తున్నారు. ప్రపంచంలో ప్రముఖులు మైనం శిల్పాలను వుంచే మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో అమితాబ్‌కి స్థానం దొరికింది. ఇప్పుడు కోల్‌కత్తా అభిమానులు 12 అడుగులు ఎత్తున్న పాలరాతి శిల్పాన్ని చెక్కించి ఆలయాన్ని నిర్మించారు. (ఇది ఈ జూలై 5న ప్రారంభం కాబోతోంది) దీనితో పాటు అమితాబ్ సినిమాల స్టిల్స్, ఫోటోలు, పోస్టర్లు లాంటి వాటితో ఒక మ్యూజియాన్ని ఏర్పాటుచేశారు. దేవుడి గుడిలోకి వెళితే భక్తిగీతాలు, మంత్రాలు వినిపించినట్టే, ఈ సినీ దేవుడి గుడిలో ఆయన నటించిన సినిమాల్లో పాటలూ, మాటలు ఆ ప్రాంగణంలో మంద్ర స్వరంలో వినిపించేస్తారట. అభిమానులు రక్తదానంలాంటి సామాజిక సేవా కార్యక్రమాలుకు కూడా పునుకోబోతున్నారు.



# సచిన్‌నోట తమిళపాట

క్రికెట్ మైదానంలో ఎదురులేని హీరో సచిన్ టెండూల్కర్ ఒక తమిళ సినిమాలో పాట పాడబోతున్నాడు. కొన్ని యాడ్ ఫిలిమ్స్‌లో నటించిన అనుభవమున్న సచిన్ ఇప్పుడు గాయకుడు అవుతున్నాడు. అదీ తనకు తెలియని తమిళభాషలో! క్రికెట్ నేపథ్యంలో తీస్తున్న ఒక చిత్రానికి వైరముత్తు క్రికెట్ మీద రాసిన పాటను పాడటానికి సచిన్ అంగీకరించాడని వార్త. ఈ సినిమాలో హీరో సచిన్ అభిమాని. హీరో హీరోయిన్లు సచిన్‌ను కల్సి ఆటోగ్రాఫ్ తీసుకునే సన్నివేశం కూడా ఉందట. ఆ రకంగా సచిన్ కొన్ని నిమిషాలు తెరమీద కూడా కనిపించబోతున్నాడన్న మాట. తొలిసారిగా క్రికెట్ మసాలా కథాంశంగా రాబోతున్న ఈ సినిమా సెంచరీ కొడుతుందా...?

# కొత్త హీరో కృష్ణమురళి

పోసాని కృష్ణమురళి హీరో అయ్యాడు. ప్రసిద్ధ నిర్మాత జయకృష్ణ తీస్తున్న 'మనవూరి కిట్టయ్య'గా కృష్ణమురళి కనిపించబోతున్నాడు. ఇంతకు ముందు కూడా కొన్ని చిన్న చిన్న పాత్రలలో కనిపించిన కృష్ణమురళి ఇప్పుడు ఇంకో ఘనతను కూడా సొంతం చేసుకున్నాడు. అదేమిటంటే - హీరో అయిన తొలి సినీ రచయిత కూడా ఆయనే కావటం!

పోసాని వ్యక్తిగత జీవితం సగటు తెలుగు సినిమానే పోలి వుండటం మరో విశేషం. 'నా గత జీవితం తీవ్ర నిరాశా నిస్పృహలతో, ఆర్థిక బాధలతో గడిచింది. ఒక దశలో ఆత్మహత్య చేసుకోవాలను కున్నాను. మరో సందర్భంలో ఒకర్ని చంపాలని కత్తి కూడా కొనుక్కున్నాను' అని గతంలో ఆయనే చెప్పుకున్నారు. పదిహేనేళ్ల కిందట చెన్నై చేరి పరుచూరి బ్రదర్స్ దగ్గర సహాయకుడిగా చేరాడు. సినిమాల్లోకి రాకముందూ, వచ్చిన తర్వాతా ఎన్నో అవమానాలను భరించాడు. అన్నింటినీ తట్టుకుని నిలబడిన కృష్ణమురళి కొద్ది కాలంలోనే సక్సెస్‌ఫుల్ రైటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. జీరో నుంచి బయులుదేరి హీరోగా మారిన కృష్ణమురళి నటుడిగా ఏ మేరకు సక్సెస్ అవుతాడో చూడాలి.



# 26 అవమానాల తర్వాత సన్మానాలు మొదలయ్యాయి

## చంద్రబోస్‌తో ఇంటర్వ్యూ




**సినిమా పరిశ్రమలోకి ఎలా వచ్చారు?**

పాటలు పాడడమంటే చాలా ఇష్టం. ఆ ఇష్టం వల్లే సినిమాల్లో పాటలు పాడదామనే కోరిక పుట్టింది. ఇంజనీరింగ్ చేస్తూ... ఆల్ ఇండియా రేడియోకి వెళ్లాను... ఆడిషన్ ఇచ్చారు. ఫెయిలయ్యాను. దూరదర్శన్ వెళ్లాను అక్కడ కూడా ఫెయిలయ్యాను. అక్కడ పరిస్థితులు అంత వుత్సాహకరంగా అనిపించలేదు. నాకు మొదటినుంచీ పాటలు పాడడం కోసం రాసుకునే అలవాటుంది. స్వతహాగా ట్యూన్స్ చేసుకునేవాణ్ణి. రెండు మూడు సింగిల్ ఎపిసోడ్స్‌కి రాసి, పాడాను. అలా... అలా... డెవలప్ చేసుకుంటూ పదిహేను పాటల వరకు రాసుకొని, సినిమాల్లో పాడే అవకాశమివ్వమని ముప్పలనేని శివగారిని కలిసి నా పాటలు వినిపించాను. "బాగుంది... చాలా బాగుంది... పాడడం కంటే రాయడం చాలా బాగుంది" అని మెచ్చుకున్నారు. తర్వాత రామానాయుడు గారి వద్దకు తీసుకెళ్లారు. ఆయన కూడా 'చాలా బాగుంద'న్నారు. సబ్జెక్ట్ చెప్పారు. మ్యూజిక్ సిట్టింగ్స్‌లో కూర్చోబెట్టి ట్యూన్ ఇచ్చి తగ్గట్టుగా రాయమన్నారు. రాశాను. నచ్చింది. అదే "మంచుకొండల్లోన చంద్రమా..."పాట. తాజ్‌మహల్ సినిమా.

**పెళ్ళి సందడి అవకాశమెలా వచ్చింది?**

రామానాయుడిగారి అబ్బాయి సురేష్ నన్ను రాఘవేంద్రరావు గారికి పరిచయం చేశారు. రాఘవేంద్రరావు గారు "నీ గురించి విన్నాను... కలుద్దాం..." అన్నారు. నాకంతా వింతగా అనిపించింది. రాఘవేంద్రరావుగారేమిటి... నాకవకాశమివ్వడమేమిటి... ఏదో మొహమాటానికి అన్నారనుకున్నాను. అయితే ఒకరోజు రాఘవేంద్రరావుగారి దగ్గరనుంచి పిలుపొచ్చింది. తిరుపతికి రమ్మన్నారు. అక్కడ పెళ్లిసందడి షూటింగ్. సన్నివేశం చెప్పారు. రెండు పాటలు రాశాను... బాగా కష్టపడి రాశాను. రాఘవేంద్రరావుగారికి నాలో కొత్తదనమేదో కనిపించింది. తర్వాత ఆ సినిమా హిట్ అవడం... నాక్కూడా మంచి పేరురావడం... దాని తర్వాత బొంబాయి ప్రియుడికి పిలిచారు. ఆ సినిమా రియల్‌గా నన్ను నేను ప్రూవ్ చేసుకునేలా చేసింది. నన్ను ఇండస్ట్రీలో నిలబెట్టింది. అందులో ఆరు పాటలు నేనే రాశాను. పాటలు కూడా పెద్ద హిట్. నాకు సినిమా లైఫిచ్చింది రామానాయుడు గారయితే, నాటాలెంట్‌ను వెలుగులోకి తెచ్చింది రాఘవేంద్రరావుగారు. రాఘవేంద్రరావుగారు నా గాడ్‌ఫాదర్.

**సాహిత్యంతో పరిచయం లేని మీరు ఇంత సులువుగా సినిమా పాటలెలా రాయగలుగుతున్నారు?**

చిన్నప్పుడు ఊళ్లో వున్నప్పుడు మా ఇంటి పక్కనే దేవాలయం వుండేది. అందులో మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారి ప్రార్థనాగీతాలు, ఎం.ఎస్. సుబ్బలక్ష్మిగారి భజగోవిందం పాటలు, ఎం.ఎస్. రామారావు గారి సుందరకాండ, ఘంటసాల గారి భగవద్గీత, బాలుగారి శివస్తోత్రం, శోభారాజ్‌గారి అన్నమయ్య కీర్తనలు... ఉదయాన్నే వినిపించేవారు. నేనూ విని పాడేవాణ్ణి. సో... తెలియకుండానే ఓ బేస్‌మెంట్ ఏర్పడింది. అలా పాడుతూ పాడుతూనే సినిమా పాటలన్నీ వింటూండేవాడిని. అలా పాడుతూ... పాడడం కోసం రాసుకోవడం అలవడింది. అలా సాహిత్యంతో తెలియకుండానే సంబంధం ఏర్పడింది.

**చిన్నచిన్న పదాలతో అలవోకగా రాసినట్లు, అందరికీ అర్థమయ్యేట్లువుంటాయి మీ పాటలు...**

అది పూర్వజన్మ సుకృతం అనుకోవచ్చు. భావముంటే... భావానికి భాష దాసోహం అనక తప్పదు. ఎంత సింపుల్‌గా, ఎంత సూటిగా, ఎంత లలితంగా చెబితే అంత త్వరగా ప్రజలను ఆకట్టుకుంటుంది సినిమా పాట. ఆత్రేయగారి పాటలు ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానడానికి కారణం ఆయన ఉపయోగించిన చిన్న చిన్న పదాలే. అందరికీ అర్థమయ్యేలా సులభంగా రాయడమే. ఆయనకెంతో పాండిత్యం వుంది. అయినా ఆయన సినిమా పాటల్లో తన పాండిత్యాన్ని ప్రదర్శించాలనుకోలేదు. నాకు భాష ఎక్కువగా రాకపోవడం కూడా ఈ సమర్థింపుకు కారణం కావచ్చు. కానీ... అందరికీ అర్థమయ్యేలా రాయడమే నాకిష్టం.

**మీరు రాసిన పాటల్లో మీకు బాగా ఇష్టమైన పాట?**

జిల్ జిల్ జిల్...(పెళ్లిపీటలు), హాయిరే హాయ్... (సిందూరం), తిలోత్తమా...(మాస్టర్), నవమి దశమి... (బావగారూ బాగున్నారా), పరువమా... (బొంబాయి ప్రియుడు), గుప్పెడు గుండెను... (బొంబాయి ప్రియుడు)

**మీరు బాగా కష్టపడి రాసిన పాట ఏది?**

మాస్టర్‌లో 'తిలోత్తమా...' పాట. చిరంజీవి గారి ఇమేజ్‌కు సరిపోదేమోననుకుంటూ, భయపడుతూ రాశాను. స్లోసాంగ్. అయినా పాట ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది.

**ఇమేజ్‌తో సంబంధం లేకుండా కష్టపడి రాసిన పాట...**

శ్రీమతీ వెళ్లొస్తాలో 'తిరుపతిలో...' పాటను పదిహేను రోజులు కష్టపడి రాశాను. ఆ పాట రాసేటపుడు ఆరు సినిమాలు వదులుకున్నాను. వాటిలో 'సమరసింహారెడ్డి' ఒకటి. అయితే శ్రీమతీ వెళ్లొస్తా హిట్ కాకపోవడం వల్ల ఆ పాటకు పడ్డ కష్టానికి ఫలితం లేకుండా పోయింది.

**పాటలు బాగున్నా, సినిమా ఫ్లాప్ అయినప్పుడు ఆ పాటలు ప్రేక్షకులు సరిగ్గా రిసీవ్ చేసుకోకపోతే ఎలా వుంటుంది?**

బాధగానే వుంటుంది. 'పరదేశి' పాటలు బాగా రాశాను. అవి అనుకున్న రేంజ్‌లో ప్రేక్షకుల దగ్గరకు పోలేకపోయాయి. పెళ్లిపీటలు, బడ్జెట్ పద్మనాభం పాటలు కూడా బాగా రాశాను. సినిమాలు అంతగా హిట్ కానందున పాటలు కూడా అనుకున్న రేంజిలో హిట్ కాలేదు.

**ఏ సినిమాలకయినా డబ్బింగ్ రాశారా?**

రాంగోపాల్‌వర్మగారి జంగిల్ - తెలుగులో 'అడవి'గా వచ్చింది. ఆ సినిమాకొక్కదానికే డబ్బింగ్ రాశాను.

**మీకిష్టమైన పాట?**

వేటూరిగారి "మా పెరటి జాంచెట్టు..."- పెళ్లిసందడి సినిమాలోది. ఈ పాటలు శృంగారంతో పాట ఒక విధమైన డిగ్నిటీ వుంది. కృష్ణశాస్త్రిగారి "ఎవరు నేర్పారమ్మ ఈ కొమ్మకు..." పాట కూడా బాగా ఇష్టం.

**ఇప్పటి పాటల్లో... ఆర్కెస్ట్రా పాటను డామినేట్ చేస్తుందనే విమర్శ వుంది.**

తప్పదండి. సముద్రంలో వున్నాం కాబట్టి చచ్చినట్లు ఈదాలి.

**మీరు ఇంజనీరింగ్ చదువుతూనే అతి చిన్న వయసులో ఇండస్ట్రీకి వచ్చారు. ఇక్కడి పరిస్థితులను ఎలా తట్టుకొని నిలబడగలిగారు?**

బేసిక్‌గానేను పుట్టి పెరిగిన వాతావరణం మధ్యతరగతిది. రాజీ అనేది నా రక్తంలోనే వుంది. 'విజయం' లక్ష్యంగా పెట్టుకున్నాను కాబట్టి రాజీ తప్పనిసరి. మొదట్లో రెండు, మూడు సార్లు బాగా ఫీల్ అయ్యాను. ఇంజనీరింగ్ చదివి, చదువురాని మూర్ఖుల ముందర ఇలా వుండవలసి వచ్చిందీ అనిపించింది... కానీ వెంటనే వంద అవమానాల వరకూ ఎదుర్కొని నిలబడాలని నిర్ణయించుకున్నాను. ఆ తర్వాత లక్ష్యం మార్చుకుందామనుకున్నాను. కానీ 26 అవమానాల తర్వాత సన్మానాలు మొదలయ్యాయి.

**మీది లవ్ మేరేజ్ అనుకుంటానూ...?**

కొరియోగ్రాఫర్ సుచిత్ర నా భార్య. 'పెళ్లిపీటలు' సినిమా చేసి ఇద్దరం ఫ్లైట్‌లో పరిచయమయ్యాం. ఆ తొలి పరిచయం ప్రేమగా మారి పెళ్లికి దారి తీసింది. మా ఇంట్లోవాళ్లు కూడా అభ్యంతరం చెప్పలేదు. ఒక కొడుకు. పేరు వనమాలి. శ్రీమతి వెళ్లొస్తాలో 'వనమాలి...' పాట రాశాను. సుచిత్ర కొరియోగ్రఫీ చేసింది. మా ఇద్దరి పరిచయం తర్వాత మేం కలిసి పనిచేసిన పాట అది. అందుకే మా తొలి కలయిక గుర్తుగా ఆ పాటలోని తొలి పదాన్ని మా కొడుకు పేరుగా పెట్టుకున్నాం.

**ఇప్పటి పాట పెడదారి పడుతుందన్న విమర్శకు మీ సమాధానం?**

పాటంటే నా దృష్టిలో పదాల కుంభవృష్టి కాదు. స్వరాల చిరుజల్లు. పేపర్ల మీద పదాలను వాంతి చేసుకుంటే అది పాటెలా అవుతుంది? ఆ పాటలో జీవం వుండదు. అలా రాసిన వారికి సరస్వతీ దేవి శాపమిస్తుంది. బాణీ లేకుండా ఉత్త పాటను చూసినా బాగుంటే అదీ దమ్మున్న పాట.

**లిమిటేషన్స్ ఉంటాయేమో కదా?**

లిమిటేషన్స్‌లోనే మనల్ని మనం ప్రూవ్ చేసుకోవాలి. ఒక ఐఎఎస్ ఆఫీసర్‌కిచ్చే నెలజీతం మేం రెండుపాటలు రాస్తే వస్తుంది. అటువంటప్పుడు ఆ పాటకు న్యాయం చేయాలి కదా. సిరివెన్నెల సీతారామశాస్త్రిగారిలో అంతటి నిబద్ధత చూశాను. 150 వర్షెన్ రాస్తాడు. ప్రతీ ఒక్క పాటకూ అంత కష్టపడతాడు. అంత నిబద్ధత వుందాయనకి.

**మీ లక్ష్యం...**

జాతీయ అవార్డు.

**గాయకుడిగా అవకాశమొస్తే...**

ఇపుడు సింగర్‌గా నా స్థాయి నాకు తెలుసు. సినిమాల్లో సరదాకి కూడా పాడాలని లేదు ●

వయస్సు ఇరవై తొమ్మిది. రాసిన పాటలు ఏడొందల యాభై. చిన్నవయసులోనే సక్సెస్‌ఫుల్ రైటర్‌గా పేరు తెచ్చుకున్న చంద్రబోస్ మొదట గాయకుడవ్వాలన్న తపనతో సినిమా రంగంలోకి అడుగు పెట్టారు. పాండిత్యమూ, సాహిత్యమూ లాంటి పునాదు లేమీ లేకపోయినా విజయవంతమైన సినీ గేయరచయితగా నిలదొక్కుకున్నారు... వరంగల్ జిల్లా చల్లగరిగలో పుట్టిన చంద్రబోస్ ఇంజనీరింగ్ చదువుకున్నారు. మంచి ఉద్యోగావకాశాలను వదులుకుని వెండితెరవైపు చూశారు. చిన్నప్పట్నుంచి ఊరి దేవాలయంలో నుంచి వింటూవచ్చిన కీర్తనలు, భక్తిపాటలూ, సినిమా పాటలూ చంద్రబోస్‌లో ఒక పునాదిని ఏర్పరచాయి. పాత పునాదిని గుండెల్లో పదిలంగా కాపాడుకుంటూ, దాని మీద కొత్తదనంతో సరికొత్తపాటలు కట్టుకుంటూ ముందుకు దూసుకుపోతున్న చంద్రబోస్‌తో 'విజయవిహారం' సంభాషణ ఇది....

## ప్రేమంటే ఇదేరా....!

తెలుగు, తమిళరంగాల్లో నెంబర్‌వన్‌గా వెలుగుతున్న సిమ్రాన్, డ్యాన్స్ మాస్టర్ రాజు సుందరం (ప్రభుదేవా సోదరుడు) ప్రేమికులని, పెళ్ళికూడా చేసుకుంటారని సినీ పరిశ్రమలో పుకార్లు. అదలా ఉంచితే ప్రస్తుతం వీళ్లిద్దరూ ప్రేమికులుగా నటిస్తున్న 'ఐ లవ్‌యు రా' సినిమా తెలుగు, తమిళ భాషల్లో నిర్మాణ మవుతోంది. షూటింగ్ సందర్భంగా ఒకసారి రాజుసుందరం సముద్రజలాల్లో పడిపోతే, అందరికంటే ముందు హీరోయిన్‌గారే నీళ్లలోకి దూకి హీరోను రక్షించే ప్రయత్నం చేసిందట. సగటు సినిమా దృశ్యానికి రివర్స్‌లో పండిన దృశ్యం ఇది. ఈ లెక్కన ప్రేమ కంటే సముద్రం చిన్నదే అయ్యుండాలి.



## రాలిన సుమాలు



అరవయ్యో దశకంలో సినిమా కథాకథనాన్ని మలుపుతిప్పిన గొప్ప దర్శకుడు కె. ప్రత్యగాత్మ. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, పత్రికా రచయితగా జీవితాన్ని ప్రారంభించిన ప్రత్యగాత్మ సినిమా రంగంలో రచయితగా ప్రవేశించారు. అనంతరం దర్శకుడిగా ఎదిగి ఆలోచనాత్మక చిత్రాలను తీశారు. మూసకి భిన్నంగా 'భార్యాభర్తలు', 'కులగోత్రాలు', 'మనుషులు మమతలు' లాంటి అనేక చిత్రాల్లో సామాజిక సంఘర్షణను జనరంజకంగా తెరకెక్కించారు. జయలలిత, కృష్ణంరాజు, శరత్‌బాబు తదితరులను తెరకు పరిచయం చేశారు. ప్రత్యగాత్మ జూన్ 8న అస్వస్థతతో కన్నుమూసారు.



తెలుగు తెరపై నవ్వుల పూవులు పూయించిన హాస్యబ్రహ్మ జంధ్యాల జూన్ 19న గుండెపోటుతో మరణించారు. నాటక రంగంలో పేరుతెచ్చుకున్న జంధ్యాల పాటల రచయితగా సినిమా రంగంలో ప్రవేశించినా, మాటల రచయితగానే గొప్ప పేరు తెచ్చుకున్నారు. 'సిరిసిరి మువ్వ' నుంచి 'శంకరాభరణం' లాంటి కళాత్మక చిత్రాలకు, 'వేటగాడు' నుంచి 'జగదేకవీరుడు అతిలోక సుందరి' వరకు వందలాది హిట్ చిత్రాలకు మాటల్ని అందించారు. 'ముద్ద మందారం'తో దర్శకుడిగా మారి పూర్తిస్థాయి హాస్యకథా చిత్రాలకు బాటవేశారు. 'శ్రీవారికి ప్రేమలేఖ', 'నాలుగు స్తంబాలాట', 'ఆనంద భైరవి', 'పడమటి సంధ్యారాగం' తదితర చిత్రాలు జంధ్యాల దర్శకత్వ ప్రతిభకి తార్కాణాలు. ఇప్పుడు ప్రముఖ హాస్యనటులైన వారిలో అనేకమంది జంధ్యాల పరిచయం చేసినవారే. రచయితగా,దర్శకుడిగా, నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, టి.వి. ప్రయోక్తగా జంధ్యాల అనేక పాత్రలను సమర్థంగా పోషించారు.



అయిదు దశాబ్దాలపాటు ప్రేక్షకులను సంగీత రసానందంలో ఓలలాడించిన 'స్వరబ్రహ్మ' కె.వి. మహదేవన్ జూన్ 19న కన్నుమూశారు. నాలుగు దక్షిణాది భాషల్లో సంగీత దర్శకత్వం వహించిన మహదేవన్ తమిళనాడులోని ఒక సంగీత కుటుంబంలో జన్మించారు. ఆయన సంగీతం కూర్చిన తెలుగు సినిమాల్లో 50కి పైగా చిత్రాలు శతదినోత్సవాలు, రజతోత్సవాలు జరుపుకున్నాయి. ఆనాటి 'మూగమనసులు' దగ్గర్నుంచి 'శంకరాభరణం' వరకు ఎన్నో ఉత్తమ చిత్రాలకు, అత్యుత్తమ బాణీలు సమకూర్చారు. అంతకు ముందే ఒక జాతీయ అవార్డు అందుకున్న మహదేవన్ 'శంకరాభరణం'తో మరో అవార్డు అందుకున్నారు. 'మంచిమనసులు' చిత్రంలో 'మామా మామా' అనే పాట విపరీతంగా పాపులరైంది. తెలుగు పరిశ్రమ అప్పట్నుంచీ ఆయనను ఆత్మీయంగా 'మామ' అని పిలుచుకుంది.



'గణేష్', 'ఆజాద్' - రెండేరెండు చిత్రాలతో సక్సెస్‌ఫుల్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న తిరుపతిస్వామి, జూన్ 10న రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన ఈమధ్యనే తన మూడోచిత్రం 'సెల్యూట్'ని పూర్తి చేశారు. నాలుగోచిత్రం ప్రారంభించే సన్నాహాల్లో ఉండగా రోడ్డు ప్రమాదం తిరుపతిస్వామిని బలితీసుకుంది.



కేవలం 8 నిమిషాల నటనకు ఆస్కార్ అవార్డును అందుకున్న ఘనత బహుశా ఆంథోని క్విన్ ఒక్కడిదే. 'లస్ట్ ఫర్ లైఫ్' (1956) లో ఎనిమిది నిమిషాలు మాత్రమే కనిపించి ఆ అత్యున్నత అవార్డును సొంతం చేసుకున్నాడు. అంతకుముందు 1952లో విడుదలైన 'వివాజపటా'లో మెక్సికన్ విప్లవవీరుడిగా నటించి తొలిసారి ఆస్కార్ గెలుచుకున్నాడు. అరవై యేళ్ళపాటు నటుడిగా కొనసాగిన 86 ఏళ్ళ ఆంథోని క్విన్ జూన్ నెలలో మరణించాడు. 'గన్స్ ఆఫ్ నవరోన్', 'లారెన్స్ ఆఫ్ అరేబియా', 'ఒమర్ ముక్తార్', 'రిక్వియమ్ ఫర్ ఎ హెవీ వెయిట్' లాంటి అనేక చిత్రాల ద్వారా మహోన్నత నటనను ప్రదర్శించిన ఆంథోని క్విన్ విశ్వవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు.

## డేరింగ్ జర్నలిస్ట్ చమేలీ దేవి అవార్డు విన్నర్

# లిండా ఛాక్‌ఛూక్




భారతదేశపు ఈశాన్య రాష్ట్రాల్లో సాహసికురాలైన జర్నలిస్టుగా పేరు తెచ్చుకుంది లిండా ఛాక్‌ఛూక్. లిండా 'నార్త్ ఈస్ట్ పోస్ట్' అనే పత్రికతో జర్నలిజంలోకి అడుగుపెట్టింది. పత్రికల్లో తమ ప్రాంతం గురించిన సమాచారం అనేక వక్రీకరణలతో, అసమగ్రంగా వస్తున్నందుకు ఆవేదన పడింది. "ఈ ప్రాంతపు మనిషిగా వాస్తవాలేమిటో నాకు తెలుసు. వాస్తవాల మీద దృష్టి పెట్టకపోవడమూ, లేదా అనవసరపు సంచలన దృష్టితో రాయడమూ జరుగుతోంది. విషయాలను పైపైన రాసేవారేగానీ సరైన విశ్లేషణ చేయడం కనిపించలేదు. పత్రికలన్నీ మా ప్రాంతంవారిని తీవ్రవాదులుగా, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులుగా, వ్యభిచారులుగా చిత్రిస్తున్నాయి. తీవ్రవాదం వున్నమాట నిజమే గానీ, దానితో పాటు ఇంకా ఇతర సమస్యలు అనేకం వున్నాయి. ఆ విషయాల మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు" అని అంటుంది. అందుకే వాస్తవాలను రాయడానికి సొంతంగా ఒక పత్రిక పెట్టాలన్న నిర్ణయానికి వచ్చింది లిండా. దినపత్రిక అయితే పెట్టుబడి చాలా అవసరమవుతుంది కాబట్టి ఒక మ్యాగజైన్ తీసుకురావాలని నిర్ణయించుకుంది. తనలాంటి మరికొందరు జర్నలిస్టు మిత్రుల సాయం తీసుకుని 'గ్రాస్‌రూట్స్ ఆప్షన్స్' అనే ద్వైమాస పత్రికను మొదలుపెట్టింది. ఇందులో వార్తలు, విశ్లేషణలు అన్నీ ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి మాత్రమే వుంటాయి. వివిధ అంశాల మీద విస్తృతమైన చర్చలకు, విశ్లేషణలకు ఆస్కారం కల్పించే వేదికలాగా ఈ పత్రిక పని చేస్తున్నది. వ్యయ ప్రయాసలకోర్చి పత్రికను తీసుకువస్తున్న లిండా కృషి వృధా పోలేదు. ఇటీవలనే ఆమె, దేశంలో ఉత్తమ మహిళా జర్నలిస్టుకు ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఛమేలీ దేవి అవార్డును అందుకుంది.

నిజానికి ఆమె స్త్రీ కావడం వల్లే ఆ అవార్డు వచ్చిందనుకోవటానికి లేదు. ఎవరితోనైనా పోటీ పడగలిగిన శక్తి సామర్థ్యాలున్న జర్నలిస్టు ఆమె. ఒంటరిగా ఆమె సాగిస్తున్న కృషే అందుకు నిదర్శనం. అందుకే లిండా, "నన్ను జర్నలిస్టుగా చూడండి, మహిళా జర్నలిస్టుగా కాదు' అని చెబుతోంది. లిండా మరోవైపున కలకత్తా నుంచి వెలువడే 'ది టెలిగ్రాఫ్' పత్రికకు ఈశాన్య రాష్ట్రాల కరస్పాండెంట్‌గా కూడా పనిచేస్తోంది. మేఘాలయ జర్నలిస్టు యూనియన్ సెక్రటరీ బాధ్యతలు కూడా మోస్తోంది. ఒక పత్రిక ఎడిటర్‌గా, మరో పత్రికకు కరస్పాండెంట్‌గా, జర్నలిస్టు యూనియన్ లీడర్‌గా ఎప్పుడూ బిజీ బిజీగా ఊళ్లు పట్టుకు తిరుగుతుంది లిండా. సింగిల్ మదర్'గా వుంటున్న లిండాకు ఒక కొడుకు, "నేను చాలా అదృష్టవంతురాల్ని. మా అమ్మకు చాలా కృతజ్ఞతలు చెప్పుకోవాలి" అని చెబుతోంది. ఏమైనా వ్యాపార దృష్టితో కాకుండా, ప్రజాప్రయోజనం దృష్టితో ఒక మంచి పత్రికను నడుపుతున్న లిండా అభినందనీయురాలు ●

---




## సర్పంచ్ అయిన తొలిఅంధురాలు

# సుధా పటేల్

ఎప్పుడూ ఎవరో ఒకరు దారిచూపాల్సిన స్థితి సుధా పటేల్‌ది. అయినా కనులు లేవని ఏనాడూ కలత పడలేదు. కనిపించని విధినో, తన దురదృష్టాన్నో తిట్టుకుంటూ కూర్చోలేదు. తన గ్రామానికి ఆదర్శప్రాయమైన నాయకురాలిగా ఒకమంచి దారిచూపే స్థాయికి ఎదిగింది. గుజరాత్‌లో ఆమెను 'హెలెన్ కెల్లర్ ఆఫ్ చాంగా' అని పిలుస్తారు. ఖేడా జిల్లాలోని చాంగా గ్రామానికి 22 ఏళ్ల వయసులో 1995లో సర్పంచ్‌గా ఎన్నికైంది సుధ.

దేశం మొత్తమ్మీద అతి పిన్నవయసులో సర్పంచ్ అయిన రికార్డు సృష్టించింది. అంధులు సర్పంచ్‌గా ఎన్నికైన మొదటి సంఘటన కూడా అదే. 1999లో సుధకి 'అవుట్‌స్టాండింగ్ యంగ్ పర్సన్ ఆఫ్ ది వరల్డ్' అనే అవార్డు హవాయిలో బహూకరించారు.

సుధ పుట్టుకతో అంధురాలు. వినికిడి జ్ఞానం, జ్ఞాపకశక్తి బాగానే వున్నాయి. ఒక రకంగా ఈ రెండింటి సాయంతో ఆ లోపాన్ని పూడ్చుకుంది. పైగా పట్టుదల, ధైర్యమూవున్న మనిషి కూడా. కాబట్టే ఆనంద్‌లో వున్న సర్దార్ పటేల్ యూనివర్సిటీ నుంచి మొదటి 'బ్లైండ్ పోస్టు గ్రాడ్యుయేట్' (హిందీలో) కాగలిగింది. ఆ తర్వాత లా చదివి పట్టా పొందింది. హిందీలో పి.హెచ్.డి. చేస్తోంది. సుధ సర్పంచ్‌గా గ్రామానికి చాలా చేసింది. ఆమె చొరవతో కుటుంబ నియంత్రణ కార్యక్రమం విజయవంతమైంది. పాఠశాలకి నూతన భవనం నిర్మించే పని మొదలైంది. నీటి అవసరాలను తీర్చడానికి కొత్తగా బోర్‌వెల్స్‌ను వేయించింది. చాంగాలో ఇప్పుడు ఒక ఆసుపత్రి, కాన్ఫరెన్స్ హాల్, కంప్యూటర్ విద్యను అందించే స్కూళ్లు వెలిశాయి. ఒక గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పనిలో తీరిక లేకుండా వున్నప్పటికీ సుధ తనకు ఇష్టమైన పుస్తక పఠనాన్ని వీడలేదు. కవితలు, కథలు రాయడం మానలేదు. ఆమె ఇప్పటికి ఇరవై ఐదు కవితలు, రెండు కథలు రాసి సాహితీవేత్తగా కూడా ఒక గుర్తింపును తెచ్చుకుంది. బతుకును వెలిగించుకోవటానికి అంధత్వం ఆటంకం కాదని నిరూపిస్తున్న సుధ జీవితం స్ఫూర్తిదాయకం●

---




## తెల్లదొరల అహాన్ని బద్దలుకొట్టిన కిల్లర్ ఇన్‌స్టింక్ట్

ఒక ఆశ...

అదిగో వచ్చేస్తున్నాయ్... తోసుకుంటూ... ఒకదాన్నొకటి దాటేసుకుంటూ... అమృతాన్ని మోసుకుని బరువుగా కదులుతూ వస్తున్నాయ్...

సున్నంతో వెల్లవేసినట్టున్న ఆకాశం మీద ఎక్కణ్నించో కమ్ముకొస్తున్న మబ్బుల్ని చూసి ఆ గ్రామీణుల్లో ఎంత సంబరమో!

ఆ స్తబ్దతలో ఎంత కలకలమో!

ఆ గుంపులోంచి -

'కాలేమేఘా కాలేమేఘా పానీతో బర్‌సావో' అంటూ నన్నగా మొదలై, వేయి గొంతుకలొక్కటైన ఓ పాట మిన్నుముట్టుతుంది. ఒకడి డోలు దెబ్బ దిక్కుల్ని అదరగొడుతుంది.

ఆడా మగా, పిల్లా పెద్దా... ! ఏ ఒక్కరి కాళ్ళైనా నేలమీద నిలిస్తేనా?

అవును మరి! రెండేళ్ళయింది. ఆకాశం నుంచి నీటి చుక్క నేలకి జారి...

నెర్రెలు పడి నోళ్ళువిచ్చిన భూమి నుంచి విత్తనం పాటమరించి ఎన్నేళ్లైంది?

అందుకే ఆ హద్దుల్లేని ఆనందం. అదిగో రానే వచ్చాయ్ మబ్బులు - సరిగ్గా నెత్తి మీదికి. మండే సూర్యుడికి అడ్డం పడ్డాయ్.




నేలమీద నీడలు పరుచుకున్నాయ్. అమృతం కురుస్తుందనీ, అందులో తడిసి ముద్దవుదామనీ ఎంత తహతహ ఆ గ్రామీణుల్లో!

కానీ మబ్బులు ఆగలేదు... అమృతం కురవలేదు... మబ్బులు ముందుకు ఉరుకుతూనే ఉన్నాయి ఎవరో తరిమికొట్టినట్టు... మళ్ళీ ఎండ చుర్రుమంటూనే ఉంది. ఆకాశం మళ్ళీ తెల్లబడింది. చూస్తుండగానే మబ్బులు చూపుకి సైతం అందకుండా పారిపోయాయి.

ఆ గ్రామీణుల్లో ఆశ చచ్చిపోయింది. ఎగసినట్టే ఎగసి ఛప్పున కిందపడ్డ కెరటంలా చతికిలబడ్డారు. ఏం ఖర్మ... ఇది ఎవరి శాపం... మళ్ళీ అవే నిట్టూర్పులు.

సినిమాలో చంపారన్ అనే కల్పిత ప్రాంతంలోని పరిస్థితి ఇది. అయినా ఇప్పటికీ రాజస్థాన్‌లోని చాలా గ్రామాల్లో కనిపించే దృశ్యమే ఇది...

'లగాన్'లో - ఆశ నిరాశల వేదనానుభవానికి మనసు పిండేసేలా తీసిన ఓ అద్భుతమైన సీన్ ఇది. ఈ సినిమా నిడివి మూడున్నర గంటలకు పైనే. రాజస్థాన్‌లోని ఏ ఎడారి గ్రామం మధ్యలోనో మనల్ని మనం పోగొట్టుకున్న అనుభూతితోనే ఉంటాం చివరిదాకా... సీటు చివర్న కూర్చుని చూసేంత పట్టు, బిగి ఉన్నాయి కథనంలో. ఏ ఒక్క సీన్ బోరుగా అనిపించదు. మరి ఇంత పొడవైన సినిమాలో. బాలీవుడ్‌కి అలవాటైన మసాలా ఫార్ములాలేవీ జొప్పించలేదు. ఏ న్యూజీలాండ్‌కో, యూరప్‌కో పారిపోయి పాడుకునే పాటలూ, డ్యాన్సులూ లేవు. మట్టిమనుషుల అనుభూతుల్ని పిండుకున్న కల్తీలేని పల్లెపదాలే పాటలన్నీనూ (రెహమాన్‌కి, జావేద్ అఖ్తర్‌కీ ఓ సలాం). కథ చూద్దామా ఏ ప్రేమకథో, చారిత్రిక ఘట్టమో కాదు. క్రికెట్ చుట్టూ తిరిగే మామూలు డ్రై స్టోరీ. అదైనా ఓ ప్రొఫెషనల్ మ్యాచ్ లాంటిదా అంటే అదీ కాదు. క్రికెట్ అన్న మాటే తెలియని గ్రామీణులకి - ఆ క్రీడా వినోదాన్ని ఓ ప్రివిలేజ్డ్ గేమ్‌గా ఆరాధించే తెల్లదొరలకీ మధ్య జరిగే పోటీ. ఇలాంటి పాయింట్‌ని బేస్‌గా చేసి బాలీవుడ్ చరిత్రలోనే ఓ లెంగ్త్ సినిమాను (రాజ్‌కపూర్ 'మేరా నామ్ జోకర్'ని తప్పిస్తే) తీయడం సాహసమో, దుస్సాహసమో తెలియదు కానీ - అమిర్ ఖాన్ మాత్రం నిజంగానే తెగింపు చూపాడు. నిర్మాతగా ఆయనకిది తొలి సినిమా. కావాలని నిర్మాతగా మారలేదు. మొదట్లో ఈ కథ విని చాలా ఎగ్జైట్ అయ్యాడు ఆమిర్. ఇందులోని లైవ్‌లీ ఎలిమెంట్‌ను పసిగట్టాడు. కానీ ఏ మసాలాల్లేని ఈ కథ మీద కోట్లు కుమ్మరించడానికి నిర్మాతలెవరికీ ధైర్యం సరిపోలేదు. అందుకే తానే నెత్తిన వేసుకున్నాడు. చోప్రాలు, కరణ్‌జోహార్‌ల మాదిరిగా ఇప్పుడు ట్రెండ్‌గా మారిపోయిన 'పొడవు టైటిళ్ళ కుటుంబ ప్రేమకథ' చిత్రాన్ని తీసివుంటే మినిమం గ్యారెంటీ అయినా ఉంటుందన్న భరోసా దక్కేది. ఇక రెండవది - గోవారికర్ ఈ సినిమాకి దర్శకుడు. కనీసం ఒకటో అరో హిట్ సినిమాల రికార్డైనా లేదు అతని ఖాతాలో. పైగా ఇప్పటికే రెండు ఫ్లాప్ సినిమాలతో చేతులు కాలి వున్నాయి. మూడవది - మామూలుగా చూస్తే కథలో బలమైన పాయింటు కూడా ఉన్నట్లు అనిపించదు. ఓ ప్రాంతాన్ని నిరంకుశంగా ఏలుతున్న ఇంగ్లీషు దొర - ఓ గ్రామీణుడితో క్రికెట్ ఆడగలవా అని సవాలు చేయడం ఏమిటి? దాన్ని మూడున్నర గంటల సినిమా తీయడమేమిటి? టోటల్లీ అబ్సర్డ్ అనిపిస్తుంది.

కానీ సినిమాని చూస్తేకానీ అర్థం కాదు - ఇంగ్లీషు వాడి సవాలుకి బేస్ ఏమిటో. కథా కాలం దాదాపు 150 ఏళ్ళకు పూర్వం. చంపారన్ అనే మధ్యభారతంలోని ప్రాంతంలో బ్రిటిష్ కంటోన్మెంట్‌కి కెప్టెన్ రస్సెల్ అధిపతి. అతగాడో పచ్చి దురహంకారి. ఇగోయిస్టు. భారతీయులంటే చులకన. పేదవాళ్ళంటే వేళాకోళం. రస్సెల్ ఇగోయిజాన్ని సినిమా ప్రారంభంలోనే చూస్తాం. తనని కలవడానికి వచ్చిన ఆ ప్రాంతం రాజు పూరన్‌సింగ్‌కి (కులభూషణ్ కర్బంద) మాంసం ముక్కల్ని ఆఫర్ చేస్తాడు రస్సెల్. తాను శాకాహారినని చెప్పి సున్నితంగానే వద్దంటాడు సింగ్. ఆమాత్రం దానికే రస్సెల్ అహం దెబ్బతిన్నట్టు ఫీలైపోయి "తింటే మాంసం తిను లేదంటే నీ ప్రాంతం నుంచి రెండు రెట్ల లగాన్‌ని (శిస్తు) వసూలు చేయ్" అని అర్థం లేని లింకు పెడతాడు. ఇదీ అతడి నైజం. ఈ సీన్‌ని చూశాక భారతీయుల్నీ హేళన చేసేందుకు ఎంత అర్థం లేని షరతులైనా, సవాళ్ళనైనా విసురుతాడనే పాయింటు ఎస్టాబ్లిష్ అవుతుంది. ఇదే రాబోయే కథకి బేస్.

క్రికెట్ బాల్ ముట్టుకున్నందుకే - యూ బ్లడీ ఇండియన్, హౌ డేర్ యూ టు టచ్ - అని ఓ తెల్లదొర హుంకరిస్తే

"మా గిల్లీడండా కంటే ఇదేం గొప్ప -"

అని గ్రామీణ పేద యువకుడు భువన్ (అమిర్ ఖాన్) నిలదీస్తే ఏం జరిగింది అనేదే ఈ సినిమాలోని కథంతా.

ఏం జరుగుతుంది?

"అయితే ఆడగలవా?" అని సవాలు చేస్తాడు అహం దెబ్బతిన్న రస్సెల్.

"ఆడి గెలవగలవా?" అని మరో సవాలు. ఈసారి అది సవాలు కాదు. ఈ మట్టివెధవల్ని ఓ ఆటాడిద్దామన్న పరాచకపు ధోరణి.

భువన్ మౌనంగా చూడటం చూసి వాడిలో ఈ ధోరణి ఇంకా ముదురుతుంది. "మీరు గెలిస్తే మూడేళ్ళపాటు లగాన్ (శిస్తు) మాఫీ చేస్తాను. ఓడితే మూడు రెట్లు కడతారా?" అని రెచ్చగొడతాడు. వద్దు హుజూర్. మావల్లే మౌతుంది? అని ఆ గ్రామీణులు కాళ్ళబేరానికి వస్తారన్నది రస్సెల్ ఆశ. కానీ లగాన్ మాఫీ మాట వినగానే భువన్‌లో చురుకు పుడుతుంది. లగాన్ అంటే ఏమిటో వాళ్ళకు తెలుసు.

రెక్కలు ముక్కలు చేసి పండించిందంతా తెల్ల దొరలు 'లగాన్' కింద దోచుకుపోతే పస్తులుతో గడిచే తమ పరిస్థితి గుర్తుకొస్తుంది భువన్‌కి. 'లగాన్ మాఫీ' అన్న మాట వాన చినుకంత కమ్మగా వినిపిస్తుంది. అందుకే దాదాపు అసాధ్యమే అయినా ఆ షరతుకు సైఅంటాడు భువన్. కాళ్ళమీద పడతారని ఆశించిన రస్సెల్‌కి ఇది షాక్‌లా తగులుతుంది. అలా మొదలౌతుంది క్రికెట్ పోరాటానికి నేపథ్యం.

తెల్లదొరలకి అదో క్రీడా వినోదం. కానీ గ్రామీణులకి మాత్రం చావుబతుకుల పోరాటం. గెలిస్తే - లగాన్ మాఫీ అయితే - అంతకంటే అదృష్టం లేదు. ఓడితే - మూడేళ్ళ శిస్తు ఒక్కసారే కక్కమంటే - అంతకంటే నరకం లేదు. రస్సెల్ సవాలుకి భువన్ సై అన్నాక మొదట్లో గ్రామీణులంతా అతని మీద భగ్గుమంటారు. అసలు అప్పటిదాకా క్రికెట్ అన్న మాటే తెలియదు. గిల్లీడండా లాంటిదని అనుకోవడం తప్పితే. అలాంటిది తెల్లదొరలతోనే ఆడి గెలుస్తావా - గ్రామాన్నే పణంగా పెడతావా అని గ్రామం మొత్తం నిలదీసినా, ఎవ్వరూ తోడు రాకున్నా భువన్ మాత్రం తొణకడు. లగాన్ మాఫీ కోసం చావుకైనా సిద్ధమేనంటాడు. జట్టును తయారు చేసేందుకు నానా తిప్పలు పడతాడు. ఆ పట్టుదల చూసి క్రమంగా గ్రామం మొత్తం భువన్ వెనుక నిలుస్తుంది. మరోవైపు పేదవాళ్ళతో రస్సెల్ ఆడుతున్న పరాచకాన్ని ఆయన చెల్లెలు ఎలిజబెత్ అస్సలు సహించదు. అన్నని ఎదిరించి భువన్‌కి అండగా నిలుస్తుంది. క్రికెట్ పాఠాలు చెబుతుంది. ఆనక లోలోపల భువన్‌ని ప్రేమిస్తుంది కూడా. చివరికి పోటీ జరిగే రోజు రానే వస్తుంది. తిరునాళ్ళకి తరలి వచ్చినట్టు ఊరుబైట కొండ మీదంతా జనమే జనం. పోటీ మొదలౌతుంది. నీటైన తెల్లటి క్రికెట్ సూట్‌లో రస్సెల్ జట్టు - గోచీ కట్టు, చింపిరి జుట్టు, మట్టికొట్టుకుపోయిన అతుకుల పేలికల్ని వంటికి చుట్టుకున్న భువన్ జట్టు మైదానంలోకి దిగుతాయి. గెలిచి తీరాలన్న కిల్లర్ ఇన్‌స్టింక్ట్‌తో ఆ పదకొండు మందీ రగిలిపోతారు.

కథాపరంగా ఈ పేదల జట్టే గెలిచినట్టు దర్శకుడు చూపిస్తాడని మనకు ఖచ్చితంగా తెలుస్తూనే ఉంటుంది. అయినా సినిమాలో దాదాపు గంటకు పైగా నిడివితో సాగే ఈ పోటీ ఎక్కడా బోర్ కొట్టించకపోవడం విశేషం. ఇండియా పాకిస్తాన్ లైవ్ మ్యాచ్ చూస్తున్నంతటి ఉత్కంఠకి లోనై - అందులో పూర్తిగా లీనమైపోతాం. చివరగా ఒక బాల్‌కి ఐదు పరుగులు చేయాల్సిన సీన్‌లో నరాలు తెగిపోయేంత టెన్షన్‌కి మనమూ లోనవుతాం. భువన్ జట్టు గెలుస్తుంది. గ్రామీణుల్లో ఆనందం కట్టలు తెంచుకుంటుంది. అది తెల్లదొరలమీద గెలిచిన ఆనందం కాదు. లగాన్ మాఫీ అయిందన్న సంతోషం. మూడేళ్ళు మన పంటని మనమే కడుపునిండా తినచ్చన్న సంతోషం. పస్తులు ఉండక్కర్లేదని సంతోషం. చివరికి ఆ ప్రాంతం నుంచి కంటోన్మెంట్ ఎత్తివేయడం, రస్సెల్ సెంట్రల్ ఆఫ్రికాకి బదిలీ అయ్యి ప్రయాణం కట్టడంతో కథ ముగుస్తుంది.

సినిమా మొదట్లోనే తెల్లదొర కాల్చబోతున్న లేడిపిల్లని చాటుగా వుండి భువన్ అదిలించడం రాబోయే కథకి సూచిక. వర్షం కోసం ఎదురు చూసే ఎమోషనల్ సీన్ సినిమాకే హైలైట్. కోళ్ళుపట్టడం, ఒడిశెల తిప్పడం లాంటి రోజువారీ చేసుకునే పనులను బట్టి - బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌కి పనికొచ్చే టీమ్ మెంబర్లను భువన్ ఎంపిక చేసుకోవడం ఆసక్తికరంగా ఉన్నాయి. ముఖ్యంగా వేలాది జనం మధ్య సాగే పోటీ సీన్‌ని అద్భుతంగా చిత్రీకరించారు. మరో విశేషం ఏమిటంటే పదకొండు మంది జట్టులోని ప్రతి పాత్రకీ ఒక ఐడెంటిటీ కనిపిస్తుంది. ప్రతి పాత్ర గుర్తుండిపోతుంది. అమీర్ ఖాన్ గ్రామీణ యువకుడిగా, గెలిచి తీరాలనే కిల్లర్ ఇన్‌స్టింక్ట్‌తో రగిలిపోయే ఆటగాడిగా అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా చెప్పాల్సింది హీరోయిన్ గ్రేసీ సింగ్ గురించి... పదహారణాల పల్లెటూరి అమ్మాయిలా అందంగా, అమాయకంగా ఉంది. రస్సెల్ పాత్రలో దర్పాన్ని, అహంకారాన్నీ చక్కగా ప్రదర్శించాడు. డైలాగులన్నీ అవధ్ యాసలో ఉన్నా మనసును హత్తుకుంటాయి. అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని, స్వచ్ఛమైన పల్లెపదాలని కూర్చిన రెహమాన్‌కి, రాసిన జావేద్ అఖ్తర్‌కి మరోసారి హేట్సాఫ్. సినిమా కథని నేపథ్యంలో వివరించే అమితాబ్ గంభీర స్వరం హైలైట్. పట్టుదలే వుండాలిగాని అసాధ్యం అన్నది వుండదని చెప్పే 'లగాన్' మనసును హత్తుకుంటుంది ● - శేషు

